ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం  : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

23-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 204, పేజీలు : 10+6 వెల : 6.50

**29న మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు** 5లో

**రెండు రోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్**

జాబిల్లి దక్షిణ ధ్రువాన్ని చంద్రయాన్ ముద్దాడే వేళ..

సాయంత్రం 6.04 గంటలకు ముహూర్తం

**అగ్ర దేశాలకు సాధ్యం కాని అద్భుతం..**

సక్సెస్ సాధిస్తే అమెరికా, రష్యా, చైనా తర్వాత మనమే

**ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న నాసా, ఈసా, ప్రపంచ అంతరిక్ష పరిశోధన సంస్థలు**



# అదిగదిగదిగో.. మన చందమామ!

**రోదసిలో భారత్ కొత్త చరిత్ర**

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు ధీటుగా భారత శాస్త్ర వేత్తలు చంద్రయాన్-3 పరిశోధనలకు శ్రీకా రంచుట్టే సమయం వచ్చేసింది. ఇప్పటికి ఎవరూ టచ్ చేయని జాబిల్లి దక్షిణధ్రువంపై భారత శాస్త్ర వేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం బుధవారం సాయంత్రం 6.04గంటలకు సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది. ఈ క్షణంకోసం 140 కోట్ల మంది భారతీయులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రపంచంలోని నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అం తరిక్ష పరిశోధన సంస్థలు కూడా ఇటువైపు దృష్టి మళ్లించాయి. ఇటీవలే రష్యా ప్రయోగించిన లూనా-25 ఉపగ్రహం చంద్రునిపై కుప్పకూలడంతో ఆ ప్రభావం మన చంద్రయాన్-3పై ఉంటుం దేమో అని కొందరు సందేహం వ్యక్తం చేస్తున్నప్పటికీ ఇస్రోశాస్త్రవేత్తలు మాత్రం ధీమాగాఉన్నారు. జూలై 14న శ్రీహరికోటలోని ≫2



## ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా సచిన్ టెండూల్కర్

**ఓటింగ్‌పై అవగాహనకు ప్రచారం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా నియమించింది. ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచే దిశగా సచిన్ టెండూల్కర్ అవగాహన కల్పిస్తారని, ఎన్నికల ప్రక్రియపై సచిన్ సమగ్ర అవగాహన కల్పిస్తారని ఎన్నికల సంఘంప్రకటించింది. ఇందుకు సంబంధించి ఎన్నికల సంఘం, టెండూల్కర్‌ల మధ్య అవగాహన ఏర్పడింది. మూడేళ్ల పాటు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. ఓటర్లలో చైతన్యం, అవగాహన పెంచేందుకు వీలుగా సచిన్ కృషిచేస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లభాగస్వామ్యం మరింతగా పెంచేదిశగా ఎన్నికల సంఘం కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఓటింగ్‌పట్ల అర్బన్ యువత విముఖత ఎక్కువగా ఉం ≫2



జాగృత సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

**సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ**

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటువేయని వారికి సంక్షేమ పథకాలను రద్దు చేయాలని సీబీఐ మాజీ జెడీ వివి లక్ష్మీనారాయణ సంచలన వ్యాఖ్యలు చేసారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నందిగామలో కాకతీయ-అపోలో, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్ విద్యాసంస్థలు రవీంద్రనాథ్ కాపా నిర్వహించిన జాగృత సదస్సులో ఆయన విద్యార్థులను కార్యోన్ముఖులను చేస్తూ మాట్లాడారు. అంతకు ముందు పున్నవల్లిలో జరిగిన జాగృత కార్యక్రమంలోను ప్రసంగించారు. ఈ సందర్భంగా ≫2

## చెరువులో శవమై తేలిన బాలిక

**బండరాళ్లతో కొట్టిచంపిన వైనం**

**ప్రకాశం జిల్లా కనిగిరిలో దుర్ఘటన**

**కన్నతండ్రే కాలయముడైనట్లు ఫిర్యాదు**

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కనిగిరి మండలం నేలటూరుగొల్లపల్లి చెరువులో 13యేళ్ల మైనర్‌బాలికను చంపి చెరువులో పడవేసిన వైనం మంగళవారం చోటుచేసుకుంది. కనిగిరి పోలీస్‌స్టేషన్ రైటర్ తెలిపిన వివరాల ప్రకారం వెలిగండ్ల మండలం పద్మాపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, నరసమ్మ ≫2

# ప్రపంచ స్థాయిలో వ్యవ'సాయం'



175 చోట్ల హైటెక్ హైవాల్యూం ఫామ్ మెకనైజేషన్ హబ్స్

**ఆక్వా, హార్టికల్చర్, పశుసంవర్ధక, ఆహారశుద్ధికేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత**

**ఆక్వా హాబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం**

రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే)ల వద్ద ఎంపిఎఫ్‌సిలు: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచదృష్టిని ఆకర్షించేదిశలో రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఏపీ సీఎం జగన్ స్పష్టంచేసారు. ఇందులో భాగంగా రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయరంగంలో పలు ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోందని వివరించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లోను ప్రభుత్వం పలు నూతన సాంకేతిక విధానాలతో పాటుగా కీలక సంస్కరణలు చేపడుతుంది. వ్యవసాయ, సమాచార, సీఎంవో శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా ప్రాజెక్టులపై విస్తృత ప్రచారం చేయాలని అధికార యంత్రాంగాన్ని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులు, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (ఎపిడిడిసిఎఫ్), మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పశు సంవర్ధక విభాగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలో పూర్తిస్థాయిలో అమలులోకి రావాలని అవశ్యతను సీఎం జగన్ అధికారులకు ఆదే శించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల మధ్య అనుసంధానం సమర్ధవంతంగా ఉండాలి. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి అన్ని ప్రాజెక్టులు ఏర్పాటు కావాలి. పనుల ప్రగతిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలి. ప్రతి 15రోజుల కొకసారి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అధికారుల స్థాయిలో ప్రతి ఆదివారం సమీక్ష చేయాలి. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ తయారు చేయాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృ ద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన నిర్దేశించారు అగ్రి ఇన్‌ఫ్రాఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రంగాలు, విభాగాల్లో వివిధ ప్రాజెక్టుల, పనుల పురోగతిని సమావేశంలో అధికారులు వివరించారు. ఆ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.15,743 కోట్లు. మల్టీపర్పస్ ఫెసిలిటీ కేంద్రాలు (ఎంపిఎఫ్‌సి) రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే) వద్ద ఎంపిఎఫ్‌సిలు- డ్రైస్టోర్జీఈ -డ్రైయింగ్ ప్లాట్‌ఫా మ్‌లు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గోదా ములు, ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, జనతాబ జార్లు మొదలు ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రా, పశు సంవర్ధక మౌలిక సదుపాయాల వరకు దాదాపు 16 రకాల ప్రాజెక్టులు. ఆ మేరకు 4,277 డ్రై స్టోరేజిలు, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, పిడిఎస్ కోసం 60 గోదాములు, 1,483 సేకరణ కేంద్రాలు, కోల్డ్ రూమ్స్, టర్మరిక్ బాయిలర్లు, టర్మరిక్ పాలిషర్లు. ఇంకా 7,950 ప్రైమరీ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్, 10,678 ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, అలాగే 10,678 సేకరణ కేంద్రాల ఎక్విప్‌మెంట్‌ల ఏర్పాటు. రాష్ట్ర వ్యాప్తంగా 9,899 బల్క్ మిల్లింగ్ కూలింగ్ యూనిట్లు (బిఎంసిఉ), 8,051 ఆటోమేటిక్ పాల సేకరణ కేంద్రాల (ఎఎంసియు) నిర్మాణం. బిఎంసియుల నిర్మాణానికి రూ.1,885.76 కోట్లు, ఎఎంసియుల నిర్మాణానికి రూ.942.77 కోట్ల వ్యయం అంచనాలు. రాష్ట్రంలో ఇప్పటికే 9,051 చోట్ల బిఎంసియుల కోసం భూమి గుర్తించగా, 6,252 యూనిట్ల నిర్మాణం ఇప్పటికే మొదలైంది. ఈ ఏడదాది సెప్టెంబరు 30నాటికి మొత్తం బిఎంసియుల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మత్స్యకారులు, ఆక్వా రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం 10 ప్రాసెసింగ్ యూనిట్లు, 23 ప్రాసెసింగ్ యూనిట్లతోపాటు, 100 ఆక్వా హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. 100 ఆక్వాహబ్‌లలో ఇప్పటికే 25 హబ్‌లు మంజూరుకాగా, ఈ నెలలోనే వాటి పనులు మొదలు పెట్టనున్నారు. మొత్తం 133 ప్రాసెసింగ్, ప్రిప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం అవుతుందని అంచనా తొలి దశలో 4 ఫిషింగ్ హార్బర్లు. ఉప్పాడ (తూ.గో), నిజాంపట్నం(గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జవ్వలదిన్నె (నెల్లూరు)లో వచ్చే ఏడాది (2022) డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం. రెండో దశలో శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం. విశాఖజిల్లా పూడిమడక, పశ్చిమగోదావరిజిల్లా బియ్యపుతిప్ప, ప్రకాశం ≫2



## 'బ్రిక్స్' సమావేశాలకు ప్రధాని మోడీ

**జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 22:** దక్షిణాదిప్రపంచం సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకునేందుకు బ్రిక్స్ అనువైన వేదిక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఐదుదేశాల సమ్మిళిత కూటమి బ్రిక్స్ 15వ సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రధాని దక్షిణాఫ్రికాలోని జోహాన్స్‌బర్గ్‌కు చేరుకున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు 2019 నుంచి ఏకైక కూటమిగా పనిచేస్తున్నాయి. భవిష్యత్తులో పరస్పర సహకారంకు అనువైన రంగాలను కూడా గుర్తించడంతోపాటు సంస్థాగత అభివృద్ధిపైనా సమీక్షించుకునేందుకు ఈసమావేశం దోహదంచేస్తుందన్నారు. దక్షిణాది ప్రపంచం ఎదుర్కొంటున్న మొత్తం అన్ని సవాళ్లను చర్చించేందుకు ఇదే సరైన వేదిక అన్నారు. ఈసదస్సులో భాగంగానే మోడీ బ్రిక్స్ ఆఫ్రికా ఔట్‌రీచ్, బ్రిక్స్ ప్లస్ డైలాగ్ కార్యక్రమాల్లోకూడా పాల్గొంటారు. ఐదుదేశాల నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలుకూడా నిర్వహిస్తారు. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అవుతారాలేదా అన్నది నిర్ధారణకాలేదు. చైనా రాయబారి చెన్ జియావోడాంగ్ ≫2

## ఇక సులభంగా..పారదర్శకంగా భక్తుల లగేజీ నిర్వహణ!

**డిజిటలైజేషన్,ఆటోమేషన్ ద్వారా వేగంగా సేవలు**



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** దేశ విదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకునే భక్తులు కాలినడకన మెట్ల మార్గంలో వచ్చేవారి లగేజీలతో బాటు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్ల ద్వారా ఆలయంలోనికి చేరుకునే భక్తుల విలువైన లగేజీలను సులభంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు నూతన విధానం అమలులోకి వచ్చింది. భక్తులు తమ లగేజీలను, మొబైల్‌ఫోన్లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియను వేగంగా, సులభంగా చేపట్టేందుకు డిజిటలైజేషన్, ఆటోమేషన్ ద్వారా నూతనంగా బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ విధానం అమలుచేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ నూతన విధానం వద్ద లగేజీగానీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండకుండా సులభంగా తిరిగి పొందవచ్చని తెలిపారు. నూతన విధానంలో భక్తులు లగేజీ కౌంటర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్ స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తం చేయడం జరుగుతుంది. దర్శన టిక్కెట్ లేని భక్తులకు వారి వివరాలు, పేరు నమోదు చేసుకుని బ్యాగ్‌కు ఆర్‌ఎఫ్ఐడి నిక్షిప్తమైన ట్యాగ్‌ను టైప్‌క్లిప్ ద్వారా జతపరచి ఆటోమేటిక్ జనరేటెడ్ క్యూ ఆర్‌కోడ్ రశీదును ఇస్తారని చెప్పారు. భక్తులకు లగేజీలకు, మొబైల్‌ఫోన్లకు మరింత భద్రత, వేగంగా సేవలందించేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలుచేస్తున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ విధానంలో లగేజీ డిపాజిట్, సురక్షితంగా తరలింపు, తిరిగి యాత్రికులకు భద్రంగా తిరిగి ఇచ్చేవిధానంపై మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, బెంగుళూరుకు చెందిన దాత వేణుగోపాల్, హైదరాబాద్‌కు చెందిన ట్రాక్ ఇట్‌సంస్థ సిఇఒ వేదాంతం ≫2

## నేటి నుంచి గిడుగు జయంతి వారోత్సవాలు

**అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు**



**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగులో వాడుకభాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి 160వ జయంతిని ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు వారోత్సవాలుగా నిర్వహిస్తున్నారు. వీటితో పాటు తెలుగుభాషా ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. ఏపీ సచివాలయంలో ప్రచార వేదిక ప్రాంగణంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం, భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి. విజయబాబు తెలిపారు. సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా గిడుగు జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రంలో ద్విభాషా విధానాన్ని ప్రోత్సహించేందుకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం ఆంగ్లభాషను ప్రోత్సహిస్తున్నూనే నిత్యజీవితంలోను, పాలనా వ్యవహారాల్లోను తెలుగుభాషను ప్రోత్సహించడానికి గతంలో ఎన్నడు లేని విధంగా వారం రోజులుపాటు తెలుగుభాషా వారోత్స ≫2

## తల్లి, కుమార్తెల హత్య..బాలికపై అత్యాచారం కేసు నిందితునికి ఉరిశిక్ష

**చిత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తల్లి, కుమార్తెలను హత్యచేసి ఆమె కుమార్తెపై అత్యాచారం చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ చిత్తూరు మొదటి అదనపుజిల్లా కోర్టు న్యాయమూర్తి రమేష్ మంగళవారం తీర్పు వెలువరించారు. చిత్తూరుఉమ్మడి జిల్లా తంబళ్ళపల్లి మండలం గంగిరెడ్డిపల్లి గ్రామంలో2020 ఆగస్టులో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్వ పరాలను విచారించిన కోర్టు మేరకు నిందితుడికి ఉరి శిక్ష విధిస్తూ తీర్పు విధించడం సంచలనంగా మారింది. వివరాలిలా వున్నాయి. తంబళ్లపల్లి మండలం గంగిరెడ్డిపల్లికి చెందిన గంగులమ్మ, సరళమ్మలు తల్లి, కుమార్తెలు. సరళమ్మ భర్త లేకపోవడంతో తల్లి గంగులమ్మ వద్దనే వుండేది. సరళమ్మకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నాడు. ఈ క్రమంలో సరళమ్మకు అదే గ్రామానికి చెందిన మౌలాలీతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ వివాహేతర సంబంధం కొంతకాలం సాగిన అనంతరం సరళమ్మపై మౌలాలీకి అనుమానం రావడంతో సర ≫2



నిందితుడు మౌలాలి

## సిఆర్‌డిఎ, సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**రాజధాని ప్రాంత రైతులకు కౌలు చెల్లింపు వ్యవహారం**

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత రైతులకు కౌలు చెల్లింపు అంశంలో మంగళవారం సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తమకు వార్షిక కౌలు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య, రాజధాని పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పిటిషన్ దాఖలైంది. తమకు చెల్లించాల్సిన నిర్దేశిత సమయానికి ఈ ఏడాది కౌలు చెల్లించలేదని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని వలన తమకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తమ పిర్యాదులో పేర్కొన్నారు.. ఈ అంశంపై నేడు ఏపీ హైకోర్టు విచారణ నిర్వహించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఆర్డీఏలను కోరింది. రైతుల తరపున న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు విన్పించారు. రైతులకు కౌలు చెల్లించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా రైతులకు కౌలు చెల్లించలేదని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. ఏటా మే నెలలో కౌలు చెల్లించు వారని రైతులు తరపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు చెల్లింపులు జరప ≫2

23-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:17 AM Page 1



# అదిగదిగో మన చందమామ

≫ సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం-3 ఎం-4 రాకెట్ ద్వారా ప్రయోగించిన చంద్రయాన్-3 నలభై రోజుల సుదీర్ఘ ప్రయాణంలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా గమ్యానికి చేరుకుంది. ప్రస్తుతం చంద్రునిపై దగ్గరగా 25 కిలోమీటర్ల దూరం, దూరంగా 134 కిలోమీటర్ల కక్ష్యలో చంద్రయాన్-3 ప్రదక్షిణ స్తోంది. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు చంద్రునికి దగ్గరగా వచ్చిన సమయాన ఎలాంటి కుదుపులు లేకుండా అత్యంత తక్కువ వేగంతో ఈ ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఇందుకోసం శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 నిర్మాణంలోని పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాఫ్ట్‌ల్యాండింగ్ జరిగేటప్పుడు మార్పులను శ్రీకారంచుట్టారు. చంద్ర పరిశోధనలు ప్రపంచ శాస్త్రవేత్తలకు కొత్త కాకపోయినా దక్షిణ ధ్రువంపై పరిశోధనలు మన చంద్రయాన్-3తోనే ప్రారంభమైతే ఇది ఒక గొప్ప చరిత్రగా నిలిచిపోనుంది. రష్యా, అమెరికా, చైనా దేశాల తర్వాత చంద్రునిపై పరిశోధనలు చేస్తున్న నాలుగో దేశంగా భారత్ అవతరించనుంది. చంద్ర పరిశోధనలు భారత్‌కు కూడా కొత్త కాదు. ఇప్పటికి ప్రయోగించిన రెండు చంద్రయాన్లు కూడా పూర్తిగా విఫలం కాలేదు. మొదటి ప్రయోగం విజయవంతమై కొంతకాలం తర్వాత మాత్రమే భూకేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. రెండో ప్రయోగంలో సాఫ్ట్‌ల్యాండింగ్ విఫలమైనప్పటికీ అప్పట్లో ప్రయోగించిన ఆర్బిటర్ ఇప్పటికీ పరిశోధనలు చేస్తూనే ఉంది. చంద్రయాన్-2లో ఆర్బిటర్ చంద్రునికి 100 కిలోమీటర్ల కక్ష్యలో తిరుగుతూ గత నాలుగేళ్లుగా తాను తీసిన ఛాయాచిత్రాలను భూ కేంద్రానికి పంపిస్తోంది. అప్పట్లో ఎనిమిది పేలోడ్స్‌తో కూడిన ఈ ఆర్బిటర్ ఒక సంవత్సరం పాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు భావించినా అంతకుమించి ఎన్నో సంవత్సరాల పాటు అది సేవలందించే దిశగా పనిచేస్తోంది. ఇటీవల ప్రొపల్షన్‌మాడ్యూల్ నుంచి విడిపోయిన చంద్రయాన్-3లోని విక్రమ్‌ల్యాండర్ ఈ సమీప కక్ష్యకు వెళ్లినప్పుడు తమ్ముడిలాంటి ప్రస్తుత ల్యాండర్‌ని అన్నలాంటి అప్పటి ఆర్బిటర్ స్వాగతం పలికింది. ప్రస్తుతం ఈ రెండూ చంద్రుని చుట్టూ వేర్వేరు కక్ష్యల్లో తిరుగుతూనే ఉన్నాయి. దీనితో చంద్రపరిశోధనలు భారత శాస్త్రవేత్తలు ఎప్పటినుంచో జరుపుతున్నట్లు లెక్క.

**ఆ 17 నిమిషాలు అత్యంత సంక్లిష్టం:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రునిపై దిగడం అంత ఆషామాషీ కాదు. ముఖ్యంగా చివరి క్షణాలు అత్యంత సంక్లిష్టమైనవి. బుధవారం సాయంత్రం 5.47 గంటల నుంచి 6.04 గంటల మధ్యలోని 17 నిమిషాలు ఉత్కంఠభరితంగా ఉండే అవకాశముంది. చంద్రునిపై దిగడమే ఒక క్లిష్టమైతే, చంద్రుని ఆవలి వైపున చీకటి ప్రదేశంలో దిగడం అత్యంత కష్టం. అందులోనూ చంద్రయాన్-3లో ఉన్న కెమెరాలు ముందుగా చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతాలను ఫొటోలు తీసి తాపీగా ఉన్న ప్రదేశాన్ని ఎంచుకొని మరీ సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఈ స్థలాన్ని ఎంపిక చేసిన తర్వాత అత్యంత భద్రంగా ల్యాండింగ్ ప్రదేశానికి తక్కువ వేగంతో కిందికి దిగి సాఫ్ట్ ల్యాండింగ్ అయినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంది. ఏమాత్రం గోతులు, ఎత్తయిన ప్రాంతాలు అక్కడ ఉంటే విక్రమ్ ల్యాండర్ గతంలోలాగే నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంది.

**గంటలోనే రోవర్ దిగవచ్చు:** విక్రమ్ ల్యాండర్ దక్షిణ ధ్రువంపై తాపీగా దిగిన తర్వాత ఒక గంటలోనే అందులోని ప్రజ్ఞాన్ రోవర్ నిచ్చెనలాంటి పరికరం నుంచి మెల్లగా దిగనుంది. ఈ సమయం కొంచెం ఎక్కువ, తక్కువ కూడా కావచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. 1749 కిలోల రోవర్‌తో కూడిన ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగిన తర్వాత తాను ఇప్పటిదాకా మోసుకెళ్లిన రోవర్‌తో కలిసి పరిశోధనలు చేస్తుంది. బుల్లి రోవర్ బరువు 26 కిలోలు కాగా, అందులో రెండు అతి చిన్న పేలోడ్స్‌ను అమర్చి ఉన్నారు. ల్యాండర్‌లోనూ ఇంకో మూడు పేలోడ్లు ఉన్నాయి. ఇవి ఒక లూనార్‌డే అంటే 14రోజుల పాటు చంద్రునిపై కొన్ని మీటర్ల దూరం తిరిగి పరిశోధనలు చేస్తాయి. ఇప్పటికే చంద్ర గ్రహంపై నీటి మడుగులు ఉన్నట్లు గుర్తించిన గత చంద్రయాన్‌లకు తోడుగా తాజా చంద్రయాన్-3 పరిశోధనలు మరిన్ని గుప్తమైన విశేషాలు శాస్త్రవేత్తలకు అందిస్తాయన్నది ఆసక్తికరంగా ఉంది.

# ప్రపంచ స్థాయిలో వ్యవ'సాయం'

≫ జిల్లా ఒడ రేకువలో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,111 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు. గ్రామ పంచాయితీల స్థాయిలో విత్తన మరియు మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. ఇంకా ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా 25 చోట్ల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా 25చోట్ల ఫుడ్ ప్రాసెసింగ్‌కు అవకాశం ఉన్న పంటల గుర్తింపు. ఆ మేరకు యూనిట్ల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు కొనసాగుతోందన్న అధికారులు. వచ్చే ఏడాది (2022) జూన్ చివరి నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యం. కస్టమ్ హైరింగ్ సెంటర్లు (సిహెచ్‌సి), ఆర్బీకేల స్థాయిలో మొత్తం 10,750 కస్టమ్ హైరిర్ సెంటర్ల ఏర్పాటు. ఒకొక్క యూనిట్ వ్యయం రూ.15 లక్షలు. అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో 175 చోట్ల హైటెక్ హైవాల్యూం ఫామ్ మెకనైజేషన్ హబ్స్. ఒక్కో హబ్ వ్యయం దాదాపు రూ.1.5 కోట్లు. అలాగే ధాన్యం ఉత్పత్తి ఎక్కువగా ఉండే నాలుగు జిల్లాల్లో ప్రత్యేక క్లస్టర్ల గుర్తింపు. ఆ మేరకు ఆయా జిల్లాల్లో మండలానికి 5 చొప్పున క్లస్టర్ స్థాయిలో కస్టమ్ హైరింగ్ కేంద్రాలు. ఒక్కోటి రూ.25 లక్షల వ్యయం అంచనాతో మొత్తం 1,035 క్లస్టర్ స్థాయి సిహెచ్‌సిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సీఎం ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖా ఆయా ప్రాజెక్టులపై రైతులకు అవగాహన కల్పించే దిశలో గ్రామ స్థాయి నుంచి ప్రచారాన్ని ప్రారంభించింది. వ్యవసాయ ప్రయోజనాల విషయంలో ఎక్కడ రాజీ పడకూదని ఆయన స్పష్టం చేసారు.ఇదే సందర్భంలో సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కొన్ని కీలకాదేశాలు జారీ చేస్తూ ఆహారశుద్ధికేంద్రాలు,ఆక్వాఫుడ్ ప్రాసెసింగ్,ఉద్యాన పంటల మార్కెటింగ్,ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటుధరలను కల్పించడం ప్రభుత్వ కీలక బాధ్యతగా తీసుకుంటుం దన్నారు.గ్రామీణ వికాసంలో అంతర్భాగంగా ఈ చర్యలు చేపట్టిందన్నారు.పల్లెలు పంటలు,పాడి,మంచి మార్కెటింగ్ వ్యవస్థలతో పాటు అనేక ఆధునీక సాంకేతిక సదుపాయాలతో విరాజిల్లుతాయన్నారు.

## కాలిమడమ నొప్పితో బాధపడుతున్న సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కాలిమడమ నొప్పితో బాధపడుతున్నారు.ఆయన ఇటీవల వ్యాయమం చేస్తున్న సందర్భంలో మడమ మెలికిపడినట్లు సమాచారం.ఈ క్రమంలో మడమ నొప్పికి ఆయన తన వ్యక్తిగత కార్యాలయ పరిధిలోని వ్యక్తిగత ఫిజియోథెరిపిస్టుతో చికిత్స తీసుకుంటున్నారు.అయినప్పటికి ఆయన ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ఆయన బిజీగానే ఉంటున్నారు.ఆయన నొప్పి విషయానికి సంబంధించి ఎంఆర్ఐ స్కాన్ చేయించుకోవాలని వ్యక్తిగత వైద్యులు సూచించారంటునాన్నరు.ఈ క్రమంలో నిన్న విజయవాడ ఎన్జీవోస్ మహాసభలకు వచ్చి వెళ్ళుతూ ఆయన నగరంలోని మొగల్రాజపురంలోని ఓ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వెళ్ళి ఎంఆర్ఐ స్కాన్‌తో పాటు వివిధ రక్త పరీక్షలు చేయించుకున్నట్లు కీలక సమాచారం,ఆయన సుమారు రెండుగంటల పాటు లాబ్‌లో వైద్యపరీక్షలు అనంతరం ఆయన తిరిగి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి వెళ్ళినట్లు సమాచారం.సీఎం జగన్ సతీమణి భారతీరెడ్డి ఆయన వెంట ఉన్నారు.సీఎం జగన్ ప్రతినిత్యం తన వ్యక్తిగత జిమ్‌లో వ్యాయమం చేస్తారని సమాచారం.ఈ క్రమంలోనే ఆయనకు మడప నొప్పి వచ్చినట్లు సమాచారం.సీఎం జగన్ సెప్టెంబరు నుంచి అక్టోబరు నెల వరకు వివిధ జిల్లాల్లో పర్యటించేందుకు సన్నద్ధమవుతున్నారు.ఈ క్రమంలో మడమ నొప్పి సమస్య ఏర్పడినట్లు తెలుస్తోంది.సీఎం జగన్ ఈ నొప్పికి సంబంధించి వైద్యచికిత్స అందుతున్న దశలో తనకు నిర్దేశించే షెడ్యూల్‌ను అనుసరించి సీఎం జగన్ జిల్లాల టూర్‌ను నిర్వహించాలనే నిశ్చయంతో ఉన్నట్లు చెబుతున్నారు.

# 28న ఢిల్లీకి చంద్రబాబు

## ఎపిలో ఓట్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఈనెల 28న ఢిల్లీలో పర్యటించనున్నారు.. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆయన ఫిర్యాదు చేయనున్నారు. ఓట్ల తొలగింపులో ఉరవకొండ తరహా ఘటనలు చాలా ఉన్నాయని ఆయన సిఇసి దృష్టికి తీసుకెళ్లనున్నారు.. వైకాపా సానుభూతి పరులకు సంబంధించిన దొంగ ఓట్లను చేర్చడం, తెదేపా అనుకూల ఓట్లను తొలగించటం తదితర అంశాలను ప్రస్తావించనున్నారు. వలంటీర్లతో తెదేపా, వైకాపా అనుకూల ఓట్ల సమాచారాన్ని ప్రభుత్వం సేకరిస్తోందని, తద్వారా అధి కార దుర్వినియోగానికి పాల్పడుతోందని సిఇసికి చంద్రబాబు తెలియజేయనున్నారు. ఓట్ల అక్రమాలపై ఉరవకొండ, పర్చూరు, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన సాక్ష్యాలను కూడ ఆయన అందజేయనున్నారు. ఉరవకొండలో అవకతవకలకు పాల్పడ్డ ఇద్దరు అధికారుల సస్పెషన్ విషయాన్ని కూడ బాబు సిఇసికి తెలియజేయనున్నారు. కాగా తెదేపా నేతల ఫిర్యాదులును అధికారులు పట్టించుకోవటం లేదని కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు ఫిర్యాదు చేయనున్నారు. అక్రమాలు నివారించాలని, బాధ్యులైన ప్రతి ఒక్కరిపైనా ఉరవకొండ తరహా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సిఇసిని కోరనున్నారు.

## హైకోర్టు నోటీసులు

≫లేదన్నారు.ఈ విషయంలో ప్రభుత్వానికి, సీఆర్డీఏకు విజ్ఞప్తి చేసినా తగిన రీతిలో స్పందించలేదని కోర్టుకు వివరించారు.రైతుల తరపు వాదనలు విన్న హైకోర్టు రైతులకు కౌలు చెల్లించడం లేదని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయంలో వివరణ కోరుతూ సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.తదుపరి విచారణను నాలుగువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:22/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 158497
2nd Prize Rs.7000/- 81714
3rd Prize Rs.3500/-
01863 05566 33486 44665 48400
53365 62252 69660 72894 92850
4th Prize Rs.200/-
0758 0799 0912 6162 6725 7435 7822
7884 8692 9335
5th Prize Rs.100/-
0501 0599 2616 4002 6340 7121 7144
7879 7984 8791
6th Prize Rs.50/-
0160 2167 3789 4667 6357 7644 9356
0286 2215 3940 4830 6402 7734 9413
0449 2366 3981 4864 6540 7763 9537
0562 2412 3984 4972 6723 7769 9605
0809 2761 4061 5151 6746 7891 9645
0840 2839 4113 5397 6838 7998 9647
0990 2955 4200 5583 7091 8283 9689
1015 3009 4201 5605 7113 8360 9823
1226 3072 4204 5758 7210 8455 9864
1391 3150 4320 5911 7221 8541 9935
1529 3220 4383 5917 7273 8641
1535 3303 4451 5939 7302 8776
1568 3411 4502 6007 7594 8898
1586 3615 4513 6072 7637 8946
1795 3765 4519 6102 7639 9269

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 465321
2nd Prize Rs.7000/- 70773
3rd Prize Rs.3500/-
00826 02561 12998 15342 22239
24589 29983 37231 41280 88997
4th Prize Rs.200/-
0496 0512 1781 4663 6769 6815 7426
7591 7843 8667
5th Prize Rs.100/-
0530 3324 4232 5433 6025 6637 7053
7469 7756 8574
6th Prize Rs.50/-
0045 1395 3180 4416 6138 7829 9190
0204 1415 3220 4460 6643 7891 9228
0281 1443 3222 4568 6686 8092 9245
0378 1469 3267 4583 6950 8283 9307
0499 1775 3402 5057 6996 8349 9377
0598 2050 3494 5092 7058 8378 9573
0764 2131 3610 5250 7290 8398 9628
0832 2212 3615 5328 7400 8414 9635
0843 2363 3650 5354 7412 8602 9707
0857 2604 3695 5445 7498 8620 9740
0908 2695 3834 5478 7507 8650
0951 2824 4090 5741 7508 9038
1157 2838 4155 5825 7558 9181
1329 3055 4178 5994 7564 9182
1375 3062 4190 6014 7707 9187

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:22/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 841352
2nd Prize Rs.7000/- 13667
3rd Prize Rs.3500/-
09582 26552 34284 40874 49986
56249 76246 85694 89211 99032
4th Prize Rs.200/-
0478 0787 3450 6516 6704 7945 7972
8353 9487 9773
5th Prize Rs.100/-
1149 1446 3393 4208 4578 4947 6063
8131 8767 9749
6th Prize Rs.50/-
0022 1025 2550 4385 6391 7637 9422
0027 1233 2717 4669 6459 7709 9552
0102 1262 2803 4728 6481 8065 9578
0139 1304 2838 4754 6703 8276 9684
0144 1360 3024 4792 6722 8465 9706
0173 1655 3041 5228 6726 8483 9732
0174 1780 3153 5302 6753 8539 9766
0290 1825 3175 5341 6754 8690 9845
0597 1963 3425 5495 6811 8843 9938
0625 2155 3583 5654 6888 8890 9939
0710 2400 3630 5958 7346 8931
0779 2477 3694 6024 7401 8941
0836 2513 3852 6147 7470 8987
0837 2527 3865 6318 7494 9051
0856 2549 4342 6359 7523 9258

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 275528
2nd Prize Rs.7000/- 63921
3rd Prize Rs.3500/-
11843 17007 17069 18383 33172
33753 50742 85875 91162 95582
4th Prize Rs.200/-
0015 0138 1133 1302 3105 5319 5887
9016 9113 9483
5th Prize Rs.100/-
0877 2782 2799 2810 3470 5336 5952
8843 8861 8874
6th Prize Rs.50/-
0025 1896 3028 4269 6126 7500 9445
0157 1902 3142 4274 6142 7710 9471
0159 1937 3304 4394 6502 7957 9533
0517 2064 3319 4586 6555 8179 9573
0782 2131 3390 4627 6582 8567 9580
0836 2198 3419 4720 6639 8604 9688
0955 2246 3571 4806 6705 8705 9794
1069 2384 3614 4895 6854 8749 9809
1116 2413 3727 4934 6894 8771 9892
1334 2444 3894 5285 7135 8910 9930
1363 2680 3939 5469 7136 8979
1524 2767 3993 5474 7231 8997
1660 2797 3998 5501 7258 9104
1737 2854 4028 5507 7334 9324
1776 2978 4138 5669 7352 9382

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:22/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 464189
2nd Prize Rs.7000/- 85235
3rd Prize Rs.3500/-
00978 06242 10930 12446 26351
36032 42832 46374 49069 56773
4th Prize Rs.200/-
0332 4732 5107 5593 5625 6268 7074
7275 7845 8228
5th Prize Rs.100/-
0508 0960 1134 2819 2872 4192 5770
5857 6373 8861
6th Prize Rs.50/-
0234 1218 2381 4402 5624 6846 8513
0258 1244 2806 4488 5726 7083 8536
0429 1287 2853 4549 5788 7185 8991
0552 1299 2891 4611 5878 7261 9324
0562 1393 3060 4721 5967 7280 9383
0576 1522 3128 4781 6046 7289 9444
0586 1550 3227 4796 6136 7300 9462
0595 1680 3256 5045 6262 7310 9733
0611 1740 3362 5068 6329 7469 9735
0640 1842 3387 5090 6436 7560 9962
0776 1879 3420 5319 6555 7647
0851 1981 3762 5325 6622 7850
0869 2136 3831 5359 6661 7881
0896 2310 3844 5538 6715 7967
1018 2373 4388 5617 6777 8212

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 558746
2nd Prize Rs.7000/- 50537
3rd Prize Rs.3500/-
04972 23315 36784 40310 43539
49665 70077 71436 82021 87528
4th Prize Rs.200/-
0796 1022 1317 1712 2608 3296 3697
4743 6260 8594
5th Prize Rs.100/-
2580 4044 4627 5784 6331 7102 8007
8255 9568 9636
6th Prize Rs.50/-
0076 1110 2510 3482 5055 6876 8950
0133 1196 2575 3642 5212 7067 8955
0338 1205 2755 3681 5414 7193 9047
0438 1370 2771 3735 5554 7211 9175
0447 1371 2796 3826 5722 7310 9514
0509 1561 2917 3842 5792 7739 9532
0617 1968 2920 4247 5793 7858 9547
0682 1978 2983 4284 5929 7966 9745
0774 2005 3010 4288 5973 7990 9840
0888 2044 3232 4344 6414 8016 9852
0932 2113 3276 4617 6598 8093
0936 2195 3331 4740 6609 8332
0982 2240 3446 4828 6708 8587
1004 2244 3467 4834 6848 8591
1010 2349 3469 4958 6850 8660

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:22/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 755137
2nd Prize Rs.7000/- 31469
3rd Prize Rs.3500/-
00296 21754 27107 32339 41609
57236 79567 88997 91222 97138
4th Prize Rs.200/-
0348 1113 2607 2636 2806 3936 4963
7724 9075 9354
5th Prize Rs.100/-
0489 5099 5284 5666 5984 6001 6497
6842 8998 9979
6th Prize Rs.50/-
0120 1942 3566 5002 6125 7485 8952
0142 1962 3686 5039 6171 7546 8980
0157 2182 3696 5097 6218 7668 9158
0307 2290 3776 5109 6329 7674 9255
0337 2292 3878 5193 6346 7797 9334
0479 2412 3918 5212 6440 7812 9565
0586 2423 4055 5308 6480 7979 9572
0666 2523 4057 5435 6500 7985 9621
0667 2751 4141 5505 6838 8092 9628
0882 2802 4251 5565 6912 8099 9652
1152 2884 4468 5740 7090 8429
1281 2953 4499 5745 7129 8507
1504 2982 4826 5765 7191 8551
1512 3373 4848 5848 7265 8563
1607 3538 4913 6037 7384 8789

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 436439
2nd Prize Rs.7000/- 73561
3rd Prize Rs.3500/-
04730 09168 16260 32764 44792
47748 62346 78973 82867 92181
4th Prize Rs.200/-
0696 1431 1514 1574 2205 2463 2965
4098 5424 5783
5th Prize Rs.100/-
0697 1261 1724 3450 5425 5485 6014
6884 8820 9141
6th Prize Rs.50/-
0018 1455 3325 4485 5799 7627 9154
0095 1465 3337 4941 5955 7661 9232
0181 1501 3613 5001 6121 7711 9244
0220 1785 3671 5081 6174 8092 9342
0234 1803 3681 5116 6487 8164 9443
0291 1893 3933 5188 6493 8315 9571
0389 2230 4068 5456 6510 8419 9636
0514 2317 4103 5498 6676 8508 9691
0515 2386 4133 5533 6729 8516 9837
0716 2415 4161 5537 6865 8680 9912
0870 2453 4164 5557 7223 8764
0930 2731 4332 5578 7485 8968
1140 2906 4338 5594 7538 9117
1391 2983 4347 5650 7595 9128
1410 3164 4453 5682 7624 9144

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:22/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 947299
2nd Prize Rs.7000/- 48906
3rd Prize Rs.3500/-
26434 27517 52885 53965 54207
58576 78139 84248 88003 94356
4th Prize Rs.200/-
0490 0903 1714 2044 2473 2809 4638
4864 8886 9946
5th Prize Rs.100/-
3650 3810 4453 4629 5240 5577 6142
6209 8126 9799
6th Prize Rs.50/-
0104 2303 3159 4379 6110 7711 8654
0779 2409 3213 4526 6128 7783 8726
0828 2480 3238 4535 6178 7815 8737
0901 2608 3313 4650 6252 7816 8766
0961 2612 3347 4720 6258 7876 8863
1002 2614 3476 5223 6477 7893 9004
1027 2697 3510 5289 6559 7905 9301
1075 2869 3514 5298 6641 8163 9720
1155 2906 3656 5336 6771 8178 9905
1483 3024 3935 5363 6943 8290 9971
1583 3051 3979 5444 6997 8308
1818 3059 4016 5503 7049 8367
1870 3082 4023 5812 7554 8463
1937 3121 4085 5894 7673 8535
2082 3133 4089 5913 7679 8605

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 785353
2nd Prize Rs.7000/- 62165
3rd Prize Rs.3500/-
18860 22665 26277 26622 42581
50249 52465 69139 81002 83439
4th Prize Rs.200/-
0331 1602 2260 2534 3736 7148 7739
7989 8937 9833
5th Prize Rs.100/-
0484 0513 0540 1628 2229 4358 4519
5585 5733 7795
6th Prize Rs.50/-
0162 1088 2494 3760 5260 7125 8612
0203 1206 2501 3766 5463 7255 8749
0306 1261 2517 3779 5534 7297 9015
0308 1290 2602 3836 5681 7363 9070
0417 1460 2616 3917 5682 7405 9178
0554 1578 2691 3964 5711 7730 9284
0565 1760 2939 4062 5744 7759 9373
0569 1857 2951 4122 5941 7789 9549
0617 2016 3275 4335 6129 7832 9890
0626 2061 3343 4495 6169 7876 9899
0788 2111 3383 4757 6288 7904
0818 2135 3491 4860 6631 7985
0891 2140 3559 4879 6987 8025
0935 2327 3585 4945 6995 8218
1004 2464 3681 5027 7081 8435

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:22/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 126812
2nd Prize Rs.7000/- 72333
3rd Prize Rs.3500/-
15621 26373 37206 48254 59105
61788 72941 83547 94225 94834
4th Prize Rs.200/-
2019 2587 2789 4308 4347 4455 7435
8094 8996 9823
5th Prize Rs.100/-
2754 4276 4499 5335 6384 6609 6676
8689 8901 9692
6th Prize Rs.50/-
0022 0973 2484 4285 5710 6741 9103
0282 1247 2600 4474 5763 7175 9109
0330 1293 2618 4525 5823 7186 9121
0363 1322 2706 4538 5994 7556 9155
0485 1355 2792 4572 6024 8006 9482
0564 1446 2830 4671 6096 8184 9649
0618 1507 3018 4765 6210 8220 9667
0666 1508 3126 4926 6260 8385 9807
0671 1538 3387 4970 6302 8426 9927
0688 1632 3410 5009 6458 8539 9947
0755 1789 3483 5049 6466 8765
0793 1890 3820 5076 6480 8909
0858 2183 3920 5365 6487 8976
0880 2208 3976 5414 6534 9050
0893 2446 4089 5704 6620 9102

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 836750
2nd Prize Rs.7000/- 47853
3rd Prize Rs.3500/-
14515 25447 25615 36484 47457
58218 69294 71125 82429 93660
4th Prize Rs.200/-
0420 0431 1390 3733 5866 6636 7644
8792 8853 9957
5th Prize Rs.100/-
1781 2693 3287 4585 6273 6320 7532
7584 7714 8109
6th Prize Rs.50/-
0119 1791 2894 4859 6208 7258 8810
0147 1866 3112 4926 6212 7335 8924
0179 1920 3250 4952 6216 7379 9107
0276 1984 3328 4965 6265 7389 9271
0303 2033 3527 5083 6305 7718 9407
0412 2089 3732 5149 6329 7738 9476
0949 2248 3759 5204 6340 7778 9608
1237 2261 3979 5345 6355 7981 9677
1244 2303 4121 5402 6378 8118 9707
1270 2354 4226 5442 6562 8300 9875
1470 2455 4244 5540 6714 8303
1567 2552 4392 5656 6769 8305
1569 2672 4505 6100 6966 8366
1592 2682 4570 6130 7055 8421
1763 2811 4578 6172 7210 8597

# నన్ను ఇబ్బంది పెడితే ఊరుకోను..బదులిస్తా!



## నా కుమారుడే నాకు ముఖ్యం

## రెండోరోజు తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి ఘాటు వ్యాఖ్యలు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** భారాసలో నన్ను ఇబ్బందిపెడితే చూస్తూ ఊరుకోనని, తగిన సమాధానంతో బదులిస్తానని తెలంగాణా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాకు నాకుమారుడే ముఖ్యమని, జీవితంలో నేను ఎవరినీ ఇబ్బందిపెట్టలేదు, నన్ను ఇబ్బంది పెడితే ఖచ్చితంగా బదులిస్తానన్నారు. మెదక్,మల్కాజ్‌గిరి కార్యకర్తలే నాకు ప్రాధాన్యం.నేను ఏ పార్టీని విమర్శించను. పార్టీలకు అతీతంగా ఉంటానన్నారు. నా కుమారుడికి టిక్కెట్ ఇస్తే గెలిపించుకుని వస్తానని అన్నారు. తనకు మల్కాజ్‌గిరితోబాటు మెదక్ టిక్కెట్ రోహిత్‌కు ఇస్తేనే బిఆర్‌ఎస్ తరపున పోటీచేస్తానని తేల్చిచెప్పారు. లేకుంటే స్వతంత్రంగా బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ టిక్కెట్‌ల కేటాయింపుపై మాల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి మంగళవారం ఉదయంతిరుమలలో మరోసారి ఘాటుగా స్పందించారు. తాను సోమవారం వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించానన్నారు.మంగళవారం ఉదయం మరోసారి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.అవసరమైతే హరీష్‌రావుపై పోటీచేస్తానని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో తన కుమారుడు ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజాసేవ చేశాడనితెలిపారు.మంగళవారం ఉదయం మరోసారి తిరుమలేశుని విఐపిబ్రేక్ దర్శనంలో దర్శించుకున్నారు.టిటిడిఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తుల లగేజీ నిర్వహణ!

≫సోమశేఖర్,హార్డ్‌వేర్ కోసం చెన్నైకి చెందిన చార్లెస్ మార్టిన్‌తో కలసి వివరించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమలకు వచ్చిన భక్తులు తమ ఫోన్‌లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియ ఆలస్యమవుతోందని భావించి కొందరు భక్తులు తమవెంట ఫోన్లను ఆలయంలోనికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రస్తుత విధానంలో లగేజీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండకుండా సులభంగా తిరిగి పొందవచ్చన్నారు. నూతన విధానంలో భక్తులు లగేజీ కౌంటర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్‌ను స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ డిపాజిట్ సమయంలో దర్శన టిక్కెట్, ఆధార్, భక్తుల వివరాలు సేకరిస్తామని ,వారి మొబైల్‌ను ఫౌచ్‌లో జాగ్రత్తగా ఉంచి వాటిని క్యూఆర్ కోడ్‌కు అనుసంధానం చేసి భక్తులకు రశీదు అందజేస్తారని ఇఒ చెప్పారు. లగేజీ వాహనాలకు జిపిఎస్ అమర్చడం వల్ల భక్తులకు వారి లగేజీ చేరు సమయం మెసేజ్ రూపంలో అందుతుందన్నారు. అదేవిధంగా లగేజీ కౌంటర్ బయట వున్న డిస్‌ప్లే కియోస్కుల ద్వారా రసీదులను స్కాన్‌చేస్తే లగేజీ చేరిందా లేదా తెలుసుకునే వెసలుబాటు కలిగిందన్నారు. వాహనం ద్వారా లగేజీ తిరిగి ఇచ్చే కేంద్రాలకు లగేజీ చేరుకోగానే ట్రాలీ సహాయంలో కలర్‌కోడింగ్ విధానంలో కౌంటర్లకు పంపుతారని వివరించారు. వారి మొబైల్,లగేజీ భద్రపరచిన సెల్ఫ్‌రాక్ నంబర్ తెలుస్తుందని, తద్వారా సులభంగా లగేజీ పొందవచ్చని తెలిపారు. నూతన విధానం నెలరోజుల నుండి అమలులో ఉందని, రోజూ 60వేల మొబైల్‌ఫోన్లు, 40వేలకు పైగా బ్యాగులను డిపాజిట్ ,డెలివరీ చేయడం జరగుతోందని వివరించారు.ప్రస్తుత విధానంలో 16 కేంద్రాలద్వారా 44 కౌంటర్లలో ఈ ప్రక్రియ జరుగుతోందన్నారు. తిరుమలలో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, దివ్యదర్శనం, సర్వదర్శనం, సుపథం, శ్రీవారి మెట్టు, అలిపిరి లగేజీ డిపాజిట్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. కామన్‌లగేజీ కేంద్రాల వద్ద 20 కౌంటర్లు, జిఎన్‌సి వద్ద 6కౌంటర్లు, టిబిసి వద్ద 2లగేజీ తిరిగి ఇచ్చే కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

# నిందితునికి ఉరిశిక్ష

≫ శమ్మను హత్య చేసి సమీపంలోని ఓ చెరువులో పూడ్చి పెట్టివేశాడు. కుమార్తె సరళమ్మ ఆచూకీ కన్పించకపోవడంతో గంగులమ్మ ఈ విషయంపై మౌలాలీని నిలదీ యడంతో సరళమ్మకు కరోనా సోకడంతో ఆసు పత్రిలో వైద్యం చేయించుకొంటోందని నమ్మించి ఆపై మౌలాలీ గంగులమ్మను సైతం హత్య చేశా డు. తల్లి, కుమార్తెలు ఇద్దరిని హత్య చేయడంతో వారికి చెందిన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు అనాధలు అయ్యారు. అయితే మౌలాలీ ఎప్పటి నుండో గంగులమ్మ, సరళమ్మల వారి ఇంట్లోనే వుండటంతో పిల్లలు మౌలాలీ మాటలు వినేవారు. అక్కడే వుంటే గంగులమ్మ, సరళమ్మల హత్య విషయం బహిర్గతం అవుతుందని భావించిన మౌలాలీ ముగ్గురు పిల్లలను తీసుకొని కర్నాటకకు వెళ్ళి అక్కడే ఒక అద్దె ఇల్లు తీసుకొని పిల్లలను అక్కడే వుంచాడు. ఈ క్రమంలో సరళమ్మ కుమార్తెను మౌలాలీ కర్నాటక రాష్ట్రంలో వున్న అద్దె ఇంట్లో అత్యాచారం చేశాడు. ఈ పరిస్థితుల్లో గంగులమ్మ, సరళమ్మలతో పాటు వారి పిల్లలు కన్పించకపోవడంతో వారి సమీప బంధువు ధనమ్మ తంబళ్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మొదట్లో మిస్సింగ్ కేసును నమోదు చేసిన తంబళ్ళపల్లి పోలీసులు ఆపై ఈ కేసు విచారణకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలో రెండు హత్యల విషయం వెలుగులోకి వస్తే తాను పీకలోపు కష్టాల్లోకి వెళ్ళడం ఖాయమని భావించిన మౌలాలీ గ్రామ విఆర్‌ఓ వద్ద తన గుట్టు మొత్తం చెప్పివేశాడు. ఈ మేరకు విఆర్‌ఓ పోలీసులకు సమాచారం అందించడంతో ఈ మేరకు కేసు నమోదు చేసి తంబళ్ళపల్లి పోలీసులు నిందితుడిని కోర్టుకు హాజరుపరిచారు. కేసు మొత్తం పూర్వపరాలను విచారించిన న్యాయమూర్తి ఈ కేసుకు సంబంధించి నిందితుడు మౌలాలీకి ఉరిశిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

≫ ఆయన మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.ఎక్కడ నుంచి తాను పోటీ చేసిన విషయం త్వరలోనే చెబుతానని స్పష్టం చేసారు.ఓటు హక్కును వాడనప్పుడు ఓటు బ్యాంకింగ్‌గా మారుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు కొనసాగేదన్నారు.ఓటు హక్కును వినియోగించుకొని వారి ఇ ప్రభుత్వ పథకాలు రద్దు చేయాల్సిన అవసరాన్ని పదే,పదే స్పష్టం చేసారు.ఓటు హక్కుతో మంచి నాయకున్ని ఎంచుకోవాలన్నారు.అది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు.

# నేటి నుంచి గిడుగు జయంతి వారోత్సవాలు

≫ వాలను అన్ని జిల్లా కేంద్రాలతో పాటు తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాలతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రధానంగా గుంటూరు.విజయవాడ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వారోత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు, రాష్ట్ర సచివాలయంలోని ఉద్యోగులకు కథలు, కవితలు ,అంత్యాక్షరీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అదే విధంగా సాహితీ స్రష్టలను, భాషా సేవకులను.:భాషా వారసత్వాన్ని పరిపుష్టం చేసేందుకు కృషి చేస్తున్న వారిని పెద్ద ఎత్తున గుర్తించి సముచిత స్థాయిలో సత్కరించడం జరుగుతుందన్నారు.ఈ నెల 23వ తేదిన ఉదయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ వారోత్సవాలు ప్రారంభమవుతాయి.29వ తేదిన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మధ్యాహ్నం 3గంటలకు జరిగే కార్యక్రమంతో ముగుస్తాయన్నారు.24వ తేది గురువారం ఉదయం 11.30గంటలకు విజయవాడ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలోను, 25వ తేదిన మధ్యాహ్నం ఆంధ్రా లయోలా కళాశాలల్లోను.26వ తేది ఉదయం విజయవాడ న్యాయవాదుల సంఘం సమావేశ మందిరంలోను, సాయంత్రం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరంలోను, ఈ నెల 27వ తేది ఆదివారం సాయంత్రం 5గంటలకు విజయవాడ ఘంటసాల సంగీత విశ్వవిద్యాలయంలోను,ఈ నెల28వ తేదీన సాయంత్రం 4గంటలకు వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోను పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# చెరువులో శవమై తేలిన బాలిక

≫ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. కొంతకాలంగా భర్త వేధింపులు తట్టుకోలేక నరసమ్మ తన ఇరువురు పిల్లలతో వేరే చోట కాపురం ఉంటుంది. రెండవ కుమార్తె మంజుల కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. ఎప్పటిలాగే పాఠశాలకు వెళ్ళిన మంజుల ఇంటికి తిరిగి రాకపోయేసరికి తల్లి నరసమ్మ ఆందోళనకు గురైంది. ఈ నేపథ్యంలో గొల్లపల్లి చెరువులో మైనర్ బాలిక మంజుల మృతదేహం ఉన్నట్లు బంధువులు తెలుసుకుని కనిగిరి పోలీసులకు సమాచారం అందించారు. ముఖంపై బండరాళ్ళతో కొట్టినందున స్కూల్ యూనిఫాం ద్వారా మంజుల మృతదేహాన్ని గుర్తించడం జరిగింది. బంధువులు తెలియజేస్తూ కన్నతండ్రే కర్కసంగా కుమార్తెను హతమార్చినట్లు ఫిర్యాదుచేశారు. కనిగిరి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపి, కేసునమోదుచేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీస్ రైటర్ తెలిపారు.

# 'బ్రిక్స్' సమావేశాలకు ప్రధాని మోడీ

≫ మాట్లాడుతూ భేటీ జరిగే అవకాశం ఉందన్నారు. భారత విదేశాంగశాఖ మాత్రం ఈసమావేశం ఉంటుందని ధృవీకరించలేదు. బ్రిక్స్ సదస్సు తర్వాత ఏథెన్స్, గ్రీస్ దేశాల్లో పర్యటిస్తారు. గ్రీస్ ప్రధాని కైరియాకోస్ మిట్సోటాకిస్ ఆహ్వానం మేరకు ఆయన గ్రీస్‌లో తొలిసారి పర్యటనచేస్తున్నారు. 40 ఏళ్ల తర్వాత ఈ దేశంలో ప్రధాని పర్యటన కొత్తబంధానికి తెరతీస్తుందని చెప్పారు.రక్షణ, సాంస్కృతిక రంగాలపరంగా పరస్పర సహకారం,అలాగే రెండుదేశాలప్రజలను మరింతచేరువచేస్తామని చెప్పారు.

# నేషనల్ ఐకాన్‌గా సచిన్ టెండూల్కర్

≫డటాన్ని ఎన్నికల సంఘం గుర్తించింది. ఇందుకోసం ప్రముఖ సెలబ్రిటీలసాయంతో అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. వారిని నేషనల్ ఐకాన్స్‌గా సంభోదిస్తోంది. గత ఏడాది కూడా పంకజ్ త్రిపాఠిని నియమించింది. అంతకు ముందు ఎంఎస్ ధోనీ, అమీర్‌ఖాన్,మేరికోమ్ వంటి ప్రముఖలను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌లుగా నియమించి అవగాహన పెంచే కార్యాచరణను అమలు చేసింది.

## వారం - వర్జ్యం

**23-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
సప్తమి రా.09-46; విశాఖ తె.04-50
వర్జ్యం ఉ.10-03 ల 11-40
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఉత్సాహంగా గడుస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** ఖర్చులధికం. రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభాలు అధికం.

**తుల:** రుణాలు తీరుస్తారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించండి. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు మంజూరవుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## మదనపల్లెలో మూడు నియోజకవర్గాల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి




మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కాకాని గోవర్ధనన్ రెడ్డి,హాజరైన వివిధశాఖల అధికారులు

**మదనపల్లె, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు వేగవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్‌శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో పీలేరు, తంబళ్ళపల్లె, మదనపల్లె నియోజకవర్గాల అధికారులతో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్‌బాషా, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా నవరత్నాలు పేదలందరికి అందేలా చూడాలన్నారు. ఇండ్ల నిర్మాణలు వేగవంతం చేసి గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. జగనన్న హౌసింగ్ లేవుట్లలో మౌలలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాల న్నారు. నాడు-నేడు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యాభివృద్ధి ద్వారా ప్రగతి సాధ్యం అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వేల కోట్ల రుపాయలను ఖర్చు చేస్తొందన్నారు. అధికారులు బాధ్యతతో పనులు చేయించాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఇంటి ముంగిటికే వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం ప్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తొందని, 104 వాహనం ద్వారా డాక్టర్లు ప్రజల వద్దకు చేరి ఆరోగ్యచికిత్సలు నిర్వహించాలన్నారు. ప్రతిరోజూ వైద్యచికిత్సల కోసం ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారు. ఎంతమందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. తదితర వివరాలను తమకు రిపోర్ట్ పంపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ, వ్యవసాయం, పండ్లతోటల పెంపకంపై సమీక్షించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. రాయితీతో రైతులకు బిందు తుంపర్ల సేద్యంకు సంబంధించి పరికరాలను అందజేయాలన్నారు. పిఎస్‌సి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చేసిన పనులకు ఎప్పటికప్పుడు బిల్లులను అపులోడ్ చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు విన్నవించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఉపాధిహామీ పథకంకింద పనిదినాలు పెంచి పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్‌ఖాన్, మూడు నియోజకవర్గాలకు చెందిన వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలతో సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు వేగవంతానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

### పోస్టులరద్దులో సైతం బోర్డు లక్ష్యాన్ని అధిగమించిన దక్షిణ మధ్య రైల్వే

## తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 2,195 పోస్టుల రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను అధిగ మించడంలో నిత్యం రికార్డు సృష్టించే, తెలుగురాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పోస్టులరద్దు ప్రక్రియలోనూ సైతం రైల్వే శాఖ నిర్వేశిత లక్ష్యాన్ని అధిగమించి మరో రికార్డును నమోదు కూడా చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 2,071 పోస్టులను రద్దు చేయాలని రైల్లే బోర్డు మన రైల్వే జోన్‌కు లక్ష్యాన్ని నిర్దేశించగా మన జోన్ మాత్రం అదనంగా మరో 124 పోస్టులను కలిపి మొత్తం 2,195 పోస్టులను రద్దు చేశారు. నీటిలో వర్క్ స్టడీ పోస్టులు సైతం ఉండటం గమనార్హం. ఈ ఏడాది జులై 01 నాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 77 గెజిటెడ్ పోస్టులు, మరో 10వేల 338 నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో తాజాగా దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న 2,195 పోస్టులను రద్దు చేశారు. వీటిలో వర్క్ స్టడీ పోస్టులు సైతం ఉండటం గమనార్హం. ఈ ఏడాది జులై 01 నాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 77 గెజిటెడ్ పోస్టులు, మరో 10వేల 338 నాన్ గెజిటెడ్ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో తాజాగా దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న 2,195 పోస్టుల రద్దు నిర్ణయం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అన్న చందంలా ఉంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని ఆయా డివిజన్‌లు, విభాగాలు, వర్క్‌షాపులు, యూనిట్లలో రద్దు చేసిన పోస్టుల రద్దు వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ డివిజన్‌లో 187, హైదరాబాద్‌లో 130, విజయ వాడ-247, గుంతకల్లు-214, గుంటూరు-06, నాందేడ్-94, లాలాగూడ వర్క్‌షాప్-60, గుంటుపల్లి వర్క్‌షాప్-43, తిరుపతి వర్క్‌షాప్-58, ఎలక్ట్రికల్ వర్క్‌షాప్-42, మెట్టుగూడ యస్ అండ్ టి వర్క్‌షాప్-60, స్టోర్స్ విభాగం ( రైల్వేప్రింటింగ్ ప్రెస్‌మినహా)-272 పోస్టులను రద్దు చేయాలని నిర్ణయించారు.

**జోనల్‌ప్రధాన కార్యాలయంలో**

జనరల్ అడ్మినిస్ట్రేషన్, విజిలెన్స్, సిపిఆర్‌ఓ, క్యాంటీన్‌లలో-34, పర్సనల్, రైల్వే డిగ్రీ కళాశాల-31, సివిల్ ఇంజినీరింగ్-16, మెకానికల్ (సిఎంఇ, పవన్, యస్‌టిసి)-14, ఆపరేటింగ్, జెడ్ఆర్ టిఐ-29, కమర్షియల్-47, యస్ అండ్‌టి, యస్‌టిటి- 20 ఎలక్ట్రికల్-10, మెడికల్(సిఎండి, లాలాగూడ సెం ట్రల్‌ఆసుపత్రి)-65,యస్‌అండ్‌ఏఓ-11, అకౌంట్స్-390, రైల్వే పాఠశాలలు-20, నిర్మాణాల విభాగంలో-95, చొప్పున మొత్తం 2,195 పోస్టులను రద్దు చేశారు. దీంతో ఉన్న సిబ్బందిపై అదనపు పనిభారం పడనుంది.

## రాష్ట్రంలో త్రిప్లింగ్ రైలు మార్గం పనులు

# సీమాంధ్రలో రైళ్ల రద్దు..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ గుణదల- విజయవాడ-విజయవాడ ఈశాన్యం రైల్వే స్టేషన్లలో జరుగుతున్న త్రిప్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున రాయలసీమ వైపు నుంచి ఈశాన్యం వైపు వెళ్లేరైళ్లను ఈ నెల 31 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228, ఈ నెల 29 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 పాసింజర్‌ను ఈనెల 30వరకు రద్దు చేశారు. ఈ నెల 23, 25, 28 తేదీల్లో మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్‌కు బయలుదేరే నెంబర్ 17211 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24, 26, 29 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నంకు బయలుదేరే నెంబర్ 17212 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేశారు. తిరుపతి నుంచి కాకినాడ పోర్ట్‌కు వెళ్లే నెంబర్ 17249 పాసింజర్‌ను ఈ నెల 29 వరకు, కాకినాడ పోర్ట్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17250 పాసింజర్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, కడప నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17487 తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, విశాఖపట్నం నుంచి కడప వెళ్లే నెంబర్ 17488 తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29వరకు, ఈ నెల 26, 28, 31 తేదీల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22707 ఎసి డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25, 27, 30 తేదీల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708 ఎసి డబుల్‌డెక్కర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 26న భువనేశ్వర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 02809 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27న తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28న విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 08583 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 29న తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08584 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 24, 26, 28, 29 తేదీల్లో ధర్మవరం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 07096 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 25, 27, 28 తేదీల్లో మచిలీపట్నం నుంచి ధర్మ వరంకు బయల్దేరే నెంబర్ 07095 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రోక్షణ



ఇఓ కెవి.సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుస అపశృతులు చోటు చేసుకున్నాయి.పరిహారార్థం సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఇఓ కెవి సాగర్‌బాబు వివరించారు.ఆర్చకులు పరిశీలకుల సలహాల మేరకు పరిహార్థం అంటూ సంప్రోక్షణ జరిపించినట్లు తెలిపారు. మంగళవారం రాహుకాల సమయం తరువాత ఆలయార్చకులు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత వారం ధర్మప్రచార రథం మాసోత్సవాలను ప్రారంభించటానికి సంబంధిత శాఖ మంత్రి రాక సందర్బంగా ఆలయాన్ని ముస్తాబు చేయటానికి చేపట్టిన శుభ్రతలో భాగంగా పనులు చేపట్టిన నరేంద్ర అనే కార్మికుడు కాలభైరవ ఆలయం వద్ద విద్యుత్ షాక్‌కు గురయ్యారు. అయితే ఆతను ఆలయంలో మృతి చెందలేదని ఆలయాధికారులు సమర్థించుకున్నారు. వారంలో శానిటరీ విభాగానికి చెందిన అధికారి రఘునాథ్‌రెడ్డి, తరువాత ఆలయ అర్చకులు మృతి చెందారు. దాంతో ఆలయంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో అర్చకుల సలహాల మేరకు యాగశాల వద్ద కలశస్థాపన గావించారు. స్థానిక ఆచారాలు, సంప్రదాయాల మేరకు హోమాలు నిర్వహించారు. తెలిసి తెలియక ఒక వేళ తప్పిదం జరిగి ఉంటే ఉపశనం కల్పించాలని కోరుతూ పూజలు నిర్వహించి కలశ నీటితో సంప్రోక్షణ చేయటం జరిగింది.ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి సారథ్యంలో పరిహార పూజలు నిర్వహించి ఆలయాన్ని శుద్ది చేసామని ఇఓ సాగర్‌బాబు వివరించారు.

**అర్చకుని కుటుంబానికి సహాయం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద నిత్యం పూజలు నిర్వహించే అర్చకులు శ్రీపాదరావు(44) గుండెపోటుతో మృతి చెందినారని ఆయన కుటుంబాన్ని అదుకొనుటకు చర్యలు తీసుకుంటామని ఇఓ కెవి సాగర్‌బాబు మంగళవారం వివరించారు. సోమవారం శ్రీపాదరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం వివరిస్తూ అర్చకుని కుటుంబానికి ఆలయం తరఫున సంతాపం తెలిపామన్నారు. అలాగే ఆతని కుటుంబాన్ని ఆదుకొనుటకు కుటుంబంలోని ఆతని సతీమణి అభ్యర్థన మేరకు అవకాశం కల్పిస్తామని ఇఓ సాగర్‌బాబు వివరించారు.ఆలయంలో పని చేసే ఉద్యోగుల సంక్షేమానికి వెనుకడుగువేసే ప్రసక్తి లేదన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యుత్తమ భద్రత

### కొండపై అవసరమైనచోట్ల పోలీసు పికెటింగ్‌లు: జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యుత్తమ భద్రత కల్పించనున్నట్లు తిరుపతి జిల్లా ఎస్‌పి



పి.పరమేశ్వరరెడ్డి తెలిపారు. శ్రీవారి భక్తుల భద్రతే ధ్యేయంగా దేవుని బ్రహ్మోత్సవాల నిర్వహణకు తిరుపతి పోలీసుశాఖ సిద్ధంగా ఉందన్నారు. టిటిడి అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ బందోబస్తు ఏర్పాటుచేయనున్నామన్నారు. గత బ్రహ్మోత్సవాల్లో ఎదురైన చిన్నచిన్న లోటుపాట్లను బేరీజువేసుకుని ఈ సంవత్సరం రెండు బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించామాన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్, అక్టోబర్‌లో జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో అటు ఆలయం భద్రత ఇటు తరలివచ్చే లక్షలాదిమంది భక్తులరక్షణకు అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం పోలీసు అధికారులతో ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సమీక్షించారు. తిరుమల పుణ్య క్షేత్రాన్ని పూర్తిగా భద్రతాపరమైన అష్టదిగ్బంధనం చేసి, పోలీసుల నియంత్రణలోనికి తీసుకుని అవసరమైన చోట్ల పోలీసు పికెట్లు ఏర్పాటుచేయాలన్నారు. క్రైమ్ పార్టీ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి భక్తులతో కలిసిపోయి నేరాలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీల్లో ప్రవేశం, నిష్క్రమణ వద్ద ఎలాంటి ఘటనలు జరగ కుండా ఎస్ఐ ఆపై స్థాయి అధికారులను నియమిస్తూ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమలలో ప్రస్తుతం అవసరమైన అన్నిచోట్ల సిసికెమెరాలు ఏర్పాటుచేసి సిసిటివిలను కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా నేరాలు జరిగిన వెంటనే గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకుని నేరాలు అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. తిరుమల, తిరుపతి తోబాటు ఘాట్‌రోడ్లలో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్దీకరణ, భక్తులకు ట్రాఫిక్ సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు పటిష్టంగా చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వారికి కేటా యించిన పాయింట్‌వదలి ఎట్టిపరి స్థితుల్లో కూడా పక్కకు వెళ్ళకూడదన్నారు. మానవసేవామాధవసేవగా బావించి విధులు నిర్వహించాలని ఎస్‌పి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పిలు మునిరామయ్య, కులశేఖర్, వెంకట రావు, విమలకుమారి, ఎస్‌బి డిఎస్‌పి గిరిధర్, తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ధార్మిక భావాలు పెంపొందించండి

### టిటిడి ఛైర్మన్ భూమనతో విశాఖ శారదాపీఠాధిపతి

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** యువతలో ధార్మిక భావాలు పెంపొందించేలా ధార్మిక కార్యక్రమాలను రూపొందించాలని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి సూచించారు. భక్తులకు,వన్యప్రాణులకు రక్షణ జోన్‌గా తిరుమల నడకదారులను అభివృద్ధిచేయాలని సూచించారు. మంగళవారం ఉదయం రుషికేశ్‌లోని స్వరూపానందస్వామిని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు గౌరవపూర్వకంగా కలిశారు. స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఛైర్మన్ దంపతులు స్వామి ఆశీస్సులందుకున్నారు. టిటిడిలో వేదపారాయణదారుల ఖాళీలను భర్తీచేయాలని, ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీటవేయాలని కోరారు. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వరూపానందస్వామి టిటిడి ఛైర్మన్ దంపతులను శాలువతో సన్మానించారు.



## యానాంలో నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త:** యానాం నియోజకవర్గం యానాంలోని యూకేవి నగర్‌కి చెందిన మీసాల మౌనిక తల్లి దండ్రులు పది సంవత్సరాల క్రితం చనిపోయారు. ఈమెకు ఓ అక్క, చెల్లి ఉన్నారు. మౌనిక కాకినాడజిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగిలోని రాయల్ కాలేజీలో నర్సింగ్ చదువుతోంది. ఈమె అక్క, చెల్లికి వివాహాలై అత్తవారింట్లో ఉంటున్నారు. మౌనిక ప్రస్తుతం మేనమామ త్రిమూర్తులు సంరక్షణలో ఉంటోంది. రెండు సంవత్సరాలుగా కురసాంపేటకు చెందిన నిమ్మకాయల చిన్నాతో ప్రేమలో ఉంది. గంజాయికి బానిసైన చిన్నా రెండు నెలల క్రితం రూ.500 రూపాయలు అడిగితే తన సోదరుడు ఇవ్వలేదనో కోపంతో ఒంటికి నిప్పంటించుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు మంటలు ఆర్పి కాకినాడ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.



మౌనిక(ఫైల్)

**చిన్నాను తలుచుకుని కుమిలిపోతూ..** తాను ప్రేమించిన చిన్నా మరణించడంతో షాక్‌కు గురైన మౌనిక అప్పటినుంచి కాలేజీకి వెళ్లడం మానేసింది. నిత్యం చిన్నాను తలచుకుని కుంగిపోయింది.అతనికి సంబంధించిన వస్తువులు, దుస్తులు, ఫోటోలు తన గదిలోని గోడలకు అతికించి చూసుకుంటోంది. కనీసం గది దాటి బయటకు రావడం లేదు. అలానే మానసిక కుంగుబాటుతో సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. మేనమామ త్రిమూర్తులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, యువతి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత బంధువులకు అప్పగించారు. అనంతరం ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**వెంకటగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాక్షస పాలన తలపిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం వెంకటగిరిలోసని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నివాస గృహంలో తిరుపతి జిల్లాలోని టీడీపీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. తనపై కూడా 8 కేసులు పెట్టారని, నేను బెయిల్ కూడా తెచ్చుకోలేదని, అరెస్టు చేసుకోమన్నారు. మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, 18 మంది నాయకులపై అత్యాయత్నం కేసు పెట్టడం దారుణమన్నారు. దిష్టి బొమ్మను దగ్ధం చేస్తే 307 సెక్షన్ ఎలా పెడతారని ప్రశ్నించారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లపై కూడా అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. 2024లో వైసీపీ ప్రభుత్వం పతనం తప్పదన్నారు. అక్రమ కేసులు ఎత్తివేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు నరసింహయాదవ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుధీర్‌రెడ్డి, తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుగుణమ్మ, సీనియర్ టీడీపీ నాయకులు గంగా ప్రసాద్ మాట్లాడుతూ వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జి.నాగేశ్వరరావు,నాయకులు మస్తాన్‌యాదవ్, చంద్రమౌళిరెడ్డి, కోటేశ్వరంరెడ్డి, ఏలేశ్వరం రామచంద్రనాయుడు, చెంగారావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు హైదరాబాద్ త్రిపుల్‌ఐటి సిల్వర్ జూబ్లీ వేడుక

### చంద్రబాబు ముఖ్యఅతిథిగా విద్యార్థులతో ముఖాముఖి

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్ త్రిపుల్ ఐటి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబునాయుడు పాల్గొనున్నారు. త్రిపుల్‌ఐటి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఈనెల 23న (బుధవారం) సాయంత్రం 5 గంటలకు క్యాంపస్‌లో నిర్వహించనున్న ఇంట్రాక్షన్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. త్రిపుల్ ఐటి ఆవిర్భావం, ఐటీ సెక్టార్ గ్రోత్ వంటి అంశాలపై విద్యార్థులతో చర్చలో చంద్రబాబు మాట్లాడతారు. ఇదిలా ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా చంద్రబాబు హయాంలో 1998లో ట్రిబుల్ ఐటి హైదరాబాద్ ఏర్పాటైంది.కాగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా కొద్ది రోజులుగా త్రిపుల్‌ఐటి యాజమాన్యం పలు ఈవెంట్లను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా బుధవారం చంద్రబాబు ముఖ్యఅతిథిగా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్,గెజిటెడ్ ఆఫీసర్సు అసోషియేషన్‌గా ఎపిఎన్జీవోస్

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎన్‌జీవోస్ ఇకపై ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్,గెజిటెడ్ ఆఫీసర్సు అసోషియేషన్(ఏపీఎన్‌జీజీవో)గా మారనుంది.ఆ మేరకు విజయవాడలో జరుగుతున్న ఏపీఎన్‌జీవోస్ 21వ మహాసభలో రెండవ రోజైన మంగళవారం కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఏపీఎన్‌జీవోస్ బైలాస్‌లోను ఇందుకు సంబంధించిన కీలక మార్పులు చేసామని ఏపీ నాన్‌గేజిటేడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు తెలిపారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ సంఘం విధి విధానాలు,నిబంధనలు తదితరంశాల్లో మార్పులు, చేర్పులు చేసామన్నారు.సంఘంలో సభ్యత్వం అధికంగా పెరిగిందన్నారు.ఇందుకు అనుగుణంగా కార్యవర్గంలో పోస్టులు పెంచుతున్నామన్నారు.రాష్ట్రంలో అయిదు పోస్టులు,జిల్లాల్లో రెండు,తాలుకాల్లోని విభాగాలకు సంబంధించి రెండుపోస్టులు పెంచుతున్నట్లు ఆయన వివరించారు.ఏపీఎన్‌జీజీవో 26శాఖలుగా ఉంటుందన్నారు. తమ సంఘంలో చోటు చేసుకున్న మార్పులు,బైలాలో సవరణలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాల్సివుందన్నారు. ప్రభుత్వం ఆమోదించిన తరువాత తాము చేసిన మార్పులు అమల్లోకి వస్తామని శ్రీనివాసరావు వివరించారు.ఏపీఎన్‌జీవోస్ కీలక నేతల్లో ఒకరైన విద్యాసాగర్ మాట్లాడుతూ తమ సంఘంలోని చాలా ఎన్‌జీవో పోస్టులు గెజిటెడ్ అయ్యాయన్నారు.అందువలన గెజిటెడ్‌ను కుడా తమ సంఘంలో కొనసాగించే విధంగా సంఘంలో మార్పులు చేసామ్నారు.ఇకపై తమ సంఘం ఏపీ ఎన్‌జీజీవో కొనసాగుతుందన్నారు.గతంలో ప్రకటించినట్లు తమ సంఘంలో మహిళా నాయకులకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.26 జిల్లాల్లో 250 పోస్టులను మహిళలకు కేటాయించడం జరుగుతుందన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రస్తుత తమ సంఘం మహాసభ ఒక చారిత్రాత్మక పరిణామన్నారు.

## చిరంజీవిని విమర్శించినట్లు నిరూపించాలి: మాజీ మంత్రి కొడాలి



**గుడివాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా స్టార్ చిరంజీవిని తాను విమర్శించినట్లు నిరూపించాలని మాజీ మంత్రి,గుడివాడ ఎంఎల్ఏ కొడాలి వెంకటేశ్వ రరావు (నాని) సవాల్ విసిరారు. నేనేం మాట్లాడానో చిరంజీవి ,ఆయన అభిమానులకు తెలుసునన్నారు.ఈ విషయంలో తామంతా ఒక స్పష్టతతో ఉన్నామన్నారు. గుడివాడలో నిర్వహించిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో కొడాలినాని పాల్గొని,భారీ కేక్‌ను కోసారు.చిరు అభిమానులకు పంచారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎవరి జోలికి వెళ్లని పెద్దాయన చిరంజీవిని విమర్శించేంత సంస్కారహీనుడని కాదన్నారు. ఆయన అభిమానులు ముసుగులో తెలుగుదేశంపార్టీ, జనసేన శ్రేణులు గుడివాడ రోడ్లపై దొర్లారన్నారు.చిరంజీవి, మాకు మధ్యఅగాథం సృష్టించాలని కుట్రలు చేస్తున్నారన్నారు.పెద్దాయనగా ఆయన చెప్పేసూచనలు పాటిస్తామన్నారు. డ్యాన్సులు, నటన చేతగాని వాళ్లకు చిరంజీవి సలహాలు ఇవ్వాలనే చెప్పానన్నారు. పకోడి గాళ్లలంటే ఎవ్వరనేది ఆయనకు, అభిమానులకు అర్థమైందన్నారు.ఈ విషయంలో చిరంజీవి అభిమానులకు పూర్తి అవగాహన ఉందన్నారు.తన వెంట ఉండే వ్యక్తుల్లో 60శాతం మంది చిరంజీవి అభిమానులన్నారు. రాజకీయాలకతీతంగా చిరంజీవికి అభిమానులున్నారన్నారు. తనకు ఆయనకు ఎటువంటి విబేధాలు లేవు అన్నారు. చిరంజీవిని వ్యక్తిగతంగా గౌరవిస్తామన్నారు.ప్రజారాజ్యం పార్టీ ప్రచార సమయంలో గుడివాడలోని తన కార్యాలయం మీదుగా చిరంజీవి వెళ్తే రాజకీయాలకు అతీతంగా ఆయనకు చేతులు ఎత్తి నమస్కరించానన్నారు. ఆయనను అనేక సందర్భాల్లో కలిసినట్లు తెలిపారు.ఈ విషయంలో వివాదాలను సృష్టించాలని ప్రయత్నించే వారు అభాసుపాలవుతారన్నారు.తాను ముక్కుసూటిగా మాట్లాడతానన్నారు. అయినప్పటికీ ఆలోచించే మాట్లాడుతున్నారు.

## చెంగల్వరాయునికి కోటి దండాలు షణ్ముఖునికి షోడశాభిషేకాలు

### కిటకిట లాడిన సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీ శ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరు వీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తుల తో కిటకిటలాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయ స్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహిం చారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడ షాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.



VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 6/2023-24/EE-VII/VMRDA, Dt. 21-08-2023 | 24,93,884/- | 25-08-2023 by 10.30 AM |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

23-8Pg4 :Layout 1 1/1/02 6:17 AM Page 1



వార్త


విన‌డం నేర్చుకుంటే అవివేకుల మాటలలో కూడా అనేక యదార్థాలు లభిస్తాయి.

-కొల్లిపర పాండురంగారావు

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన


ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపు ఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతుందేమోననిపిస్తున్నది. హైదరాబాద్ నగరాన్ని అడ్డాగా మార్చుకొని భిక్షాటనే సంపాదన మార్గంగా మలుచుకున్న అంతర్‌రాష్ట్ర ముఠాను నగర పోలీసులు మొన్న శనివారం పట్టుకున్నారు. పిల్లలు, దివ్యాంగులనుయాచన వృత్తిలోకి దింపుకున్న ముఠాను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కర్ణాటకలోని గుల్బార్గా ప్రాంతం నుంచి వచ్చి ఇరవైమూడు మందితో భిక్షాటన చేయిస్తున్న ముఠా నాయకుడు ఒకరిని అరెస్టు చేసినట్లు దక్షిణ మండల పోలీసులు వెల్లడించారు. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో పదుల సంఖ్యలో ఇలాంటి ముఠాలు పట్టుబడుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో జరిపిన దాడుల్లో పట్టుబడిన ముప్ఫైమంది యాచకులను పునరావాస కేంద్రాలకు పంపించారు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో భిక్షాటనే వృత్తిగా జీవించే వారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు, వాటి అమలు విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వృత్తి, వ్యాపారం మరొకటి లేదనే చెప్పొచ్చు. ఎందుకంటే పెట్టుబడి ఉండదు. నష్టాలువచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వఅవస్థలయందు ఈవృత్తి ఆగేపరిస్థితి రాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా దీనికి ఢోకా ఉండదు. అందుకే ఈ వృత్తిలోనికి దిగినవారు ఎవరైనా వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. వదిలిపెట్టరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా వాటిని త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకు మించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై అంగవికలురై మరే పని చేయలేక, పొట్టగడవక, నా అనేవారు లేక, మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గు చూపుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవుడిగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దానిని ఆసరాగా చేసుకొని కాళ్లు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చివేశారు. చిన్న పిల్లలను, వృద్ధులను సమీకరించి ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు.వీటి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయి.తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్షప్రాంతాలకు ఈముఠాలు వెళ్లి అక్కడి నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకు వస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పే కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దించుతున్నారు. వారికిచింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వివిధకూడళ్ల వద్ద దించితిరిగి సాయంత్రం బస్సుకు తీసుకువస్తున్నారు. తాజాగా పోలీసుదాడుల్లో మరికొన్ని విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి, పడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నారు. పొరుగునున్న రాష్ట్రాల్లో భిక్షాటన అంతగా లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని ఆ యాచకులే పోలీసుల దర్యాప్తుల్లో ఎన్నోసార్లు వెల్లడించారు. దీనికితోడు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా చట్టం లేదని కాదు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగాతీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. 1970 నుంచి ఆ కోణంలో ప్రభుత్వం ఆలోచించి అనేక తర్జనభర్జనల అనంతరం 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. కానీ దాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్ర హైకోర్టుకూడా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. భిక్షాటన వృత్తిని నియంత్రించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం బహిరంగ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్రస్థాయి ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఆరుమాసాలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. ఆ కమిటీలో హోంశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, వైద్యఆరోగ్య శాఖను, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, ఆర్థిక శాఖ కార్యదర్శి తదితరులు సభ్యులుగా ఉంటారు.అలాగే ప్రతి జిల్లాల్లోనూ జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లాస్థాయి సలహా సంఘాన్ని ఆర్డీఓ ఛైర్మన్‌గా, రెవెన్యూ డివిజన్ స్థాయిలో స్థానిక అడ్వయిజరీ కమిటీల్లో వివిధ శాఖల అధికారులతో పాటు పోలీసు అధికారులను కూడా భాగస్వామ్యం చేశారు. అయినా అవన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. చిన్న పిల్లలతో ఈవ్యాపారం చేయిస్తున్నవారు మరింత లాభదాయకంగా మార్చుకునేందుకు ఆ పిల్లలను బలవంతంగా అంగవికలురుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగే అవకాశాలున్నాయి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలు చేసేందుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారి లేక యాచకులైనవారి సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

పరుల దయ కోరడం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే అవుతుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### మహిళలకు ప్రాధాన్యమివ్వండి

కోయిల ముందే కూసినట్లుగా కెసిఆర్ గారు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. చాలా వరకు ప్రస్తుతం వున్న వారికే కేటాయించారు. కానీ మహిళల సంఖ్య చూస్తే అత్యంత తక్కువ. గత రెండు ఎన్నికలలో కూడా మహిళల సంఖ్య చాలాతక్కువ.గతంలో ఎం.ఎల్‌సి కవిత చట్టసభలలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని ఢిల్లీలో ధర్నాచేసి చాలామంది అనుకూల మహిళానాయకులను రప్పించుకున్నారు. ఎంతో కొంత చైతన్యం తీసుకువచ్చారు. చాలా సంతోషం. కానీ ఆ స్ఫూర్తి ఢిల్లీలోనే వదిలినట్లు తెలుస్తుంది. నిన్న ప్రకటించిన బిఆర్ఎస్ జాబితాలో ఎంత మంది మహిళలకు చోటుదక్కింది? 30శాతంఉందా? సగానికి పైగా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు కేవలం పదిలోపే అవకాశమా? ఎంత అన్యాయం? పార్టీలోని మహిళలు ఎందుకు మౌనంగా ఉన్నారు?తమ అధిష్టానం ఎక్కువ మంది మహిళల కోసం ఎందుకు పోరాడ లేదు? కొంత మంది చేసేమహిళల కోసంపోరాటం కేవలం ప్రచారానికేనా?చిత్తశుద్ధి లేదా?చట్టసభలలోమహిళలకు ఎప్పుడుప్రాధాన్యం వస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### అధికారులను నియమించాలి

చాలా మండలాలకు రెగ్యులర్ మండల విద్యాధికారులు లేరు. చాలా చోట్ల సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జ్ విద్య అధికారులుగా కొనసాగుతున్నారు. ఇన్‌ఛార్జ్ వల్ల రెండు పడవలపై ప్రయాణం అన్న విధంగా పరిస్థితి మారింది. ఒక వైపు పాఠశాలనిర్వహణ,మరోవైపు మండలంలోని పాఠశాలల సందర్శన,మధ్యాహ్నభోజన పథకం పరిశీలన,నివేదికలు సకాలంలో ఉన్నత అధికారులకు పంపడం, ప్రైవేట్ పాఠశాలల తనిఖీ ఇవన్నీ కత్తిపై సాములా మారాయి. కొన్ని చోట్ల రెండు, మూడు మండలాలకు ఒక్కరే యంఇఓగా కొనసాగుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ప్రతి మండలానికి ఒకే యంఇఓను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

నేటి కాలంలో యువత ఎక్కువగా కులాంతర వివాహాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.లింగ నిష్పత్తికారణం అబ్బాయిలసంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉండటం వలన కులాంతర వివాహాలపై చూపుపడింది.ప్రేమ వివాహాలు కూడా కులనిర్మూలనకు దోహదపడుతుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి.

-ఆర్. శశికుమార్, నల్గొండజిల్లా

### నిప్పుతో చెలగాటం

భారతదేశ సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి, ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడం జవాన్‌లపై, భూభాగంపై కానీ కయ్యానికి కాలు దువ్వుతుండడంఎంతమాత్రం సహించేది లేదని ప్రధానమంత్రి, రక్షణ మంత్రి ఘాటుగా స్పందించారు. ఇక నుంచయినా నిప్పుతో చెలగాటం ఎంత చేటో గ్రహించగలరు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### ఆధ్యాత్మిక విలువ ఆధారిత విద్య

ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. అతని భవిష్యత్తును నిర్దేశం చేస్తూ అతని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి రూపుదిద్దేది ఈ దశే. ఆధ్యాత్మిక ఆదర్శమే ఎల్లప్పుడూ భారత్ స్వభావం, ఆకాంక్ష. ఆత్మశక్తితో జీవితాన్ని జయించడం మన ఆదర్శం.దైవ అభివృద్ధికి జరిగే ప్రయత్నంగా ప్రపంచాన్ని అంగీకరించాలి. ఇంతవరకు సాధించని అభివృద్ధికై జరిగే ప్రయత్నంగా ఆధ్యాత్మిక విద్యాకృషిని అంగీకరించాలి. సత్యం, వెలుగు, ధర్మ, ఆత్మశక్తితో మన విద్యావిధానం పోత పోయాలి. ఆధునిక పోకడలను ఆకలింపు చేసుకుంటూనే మానవతా విలువలు పెంపొందించే పాఠ్యప్రణాళికలను సిద్ధం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్‌శక్తితో యువత ముందుకుసాగాలి. ఈ విషయాన్ని సదా మననం చేసుకోవాలి. ఈ గొప్ప పరివర్తన దిశగా పనిచేయడం భారత్‌కే సాధ్యం. వ్యక్తికొరకు అతని వికాసం కోసం అంతర ఆధ్యాత్మిక జీవనాన్ని భారత్ ఆవిష్కరణ చేసింది. కనుక ఇప్పుడు జాతికి సమగ్ర సాముదాయక విద్యారూపాన్ని ఆవిష్కరించడం, మానవాళికి నూతన ఆధ్యాత్మిక, శాస్త్రీయ విద్యతోపాటు సామాజిక న్యాయాన్ని అందించాలి.

-డా. ముట్నూరు ఉపేంద్రశర్మ, శ్రీకాకుళంజిల్లా

### వృద్ధులను కాపాడండి

కంటికి రెప్పలా కాపాడాల్సిన జననీ జనకులను వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు కొంత మంది సుపుత్రులు. తమ కష్టార్జితంతో రెక్కలు ముక్కలు చేసుకొని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తునుఅందించిన తల్లిదండ్రుల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంగా కర్కశంగా వ్యవహరిస్తున్నారు. నేటి తరం యువత కళ్లు తెరచి జరుగుతున్న దారుణాలను చూసిచూడనట్లుగా వ్యవహరించకుండా వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ వారికి ఉన్నంతలో ఎలాంటి లోటు లేకుండా చూడాల్సిన కనీస ధర్మం బాధ్యత యువత భుజస్కంధాలపై ఉంది.

- బి.మధుపాళి, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిజెపి ముందు ప్రాంతీయ పార్టీలు నిలబడగలవా?

**నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నారు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురు చూస్తున్నాయి. అందువల ననే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతి పక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

భారత రాజకీయాలలో బిజెపి పార్టీ ఏకసామ్య ధోరణులకు ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ నిలబడగలవా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. బిజెపి తన లోపాలతో ప్రాంతీయ పార్టీలకు, కాంగ్రెస్‌కు మార్గాన్ని సులభం చేస్తుంది. తప్పు మీద తప్పు చేసుకొంటూ తన ఓటమిని కొనితెచ్చుకొంటుంది. నరేంద్రమోడ, అదానీ అనుబంధం నేటిది కాదు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఇదే తరహాలో అదానికే రాష్ట్ర కాంట్రాక్టులన్నీ కట్టబెట్టడం. అదానిని చైనా కంపెనీలకు పరిచయం చేసి గుజరాత్-చైనాల మధ్య జరిగిన వాణిజ్య వ్యాపార ఒప్పందాలు అన్నీ ముఖ్యమంత్రి వ్యాపారవేత్త అదానికే కట్టబెట్టడం జరిగింది. ఆ రీతిలోనే 2014లో మోడీ ప్రధాన మంత్రి అయినాక మొత్తం దేశంలోని కాంట్రాక్టులన్నీ ఆయిల్ ఎగుమతులు, ఆయిల్ ఉత్పత్తులు, ఓడరేవులు, విద్యుత్ ప్రాజెక్టులు, ఉక్కు దిగుమతులు, బొగ్గు దిగుమతులు అన్నీ అదానికే కట్టబెట్టి తన పార్టీ కావలసిన నిధులలో రూ.35,000 కోట్లు సమకూర్చినట్లు ఫండింగ్ లెక్కలు తెలుపుతున్నాయి. ఇక దేశంలో బిజెపిని ఎదుర్కొనగల సత్తా ఉన్న పార్టీ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో బిజెపిని ఢీకొట్టగల సత్తా ఉన్నా బిజెపి 2018లో యిచ్చిన స్లోగన్ 'ముక్త్ కాంగ్రెస్' ద్వారా కాంగ్రెస్‌ను బిజెపిని ఎదుర్కొనే శక్తి లేకుండా చేస్తుంది. ఎన్నికలలోగానీ, పొత్తులలో గానీ కాంగ్రెస్‌ను ఎదగకుండా అవకాశాలన్నింటినీ లాగేసుకుంటుంది. కాంగ్రెస్ సరైన సమయంలో గట్టిగా తన అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వెనుకబడిపోవడంతో ఆయా రాష్ట్రాలలో అధికారాన్ని చేజార్చుకొంటుంది. అదే బిజెపి తన అధికారంతో వీలులేకపోయినా ప్రాంతీయ పార్టీలలో దూరిపోయి నేనే ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని చాటుకొంటుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలను కోల్పోయింది, కోల్పోతుంది. ఉదా: ఈశాన్య రాష్ట్రాలలో నాగాలండ్, మేఘాలయ, త్రిపుర తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ స్థితిని నిలబెట్టలేకపోవడంతో బిజెపి ఆయా రాష్ట్రాలలో దూరిపోతూ అందుకు కారణం కాంగ్రెస్ పాత తరం నాయకుల అలసత్వం, చేతగానితనం, సమయస్ఫూర్తితో సరైన సమయంలో స్పందించకపోవడం. కాంగ్రెస్ నూతన తరం నాయకత్వాన్ని స్వాగతించి అధికారాన్ని కట్టబెట్టటంలో వెనుకాడడంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ అధినాయకత్వం నమ్ముకున్న నాయకులు చురుకుదనంతో వ్యవహరించకపోవడంతో చేతికి వచ్చిన అవకాశాలను కూడా నిలుపుకోలేకపోవడం. కాంగ్రెస్ గాంధీ, నెహ్రూల వారసులు ప్రత్యక్షంగా రాజకీయ రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దుకోలేని నిస్సహాయత, అజ్ఞానం అని చెప్పక తప్పదు.ఇంకా కాంగ్రెస్ నాయకత్వం దేశంలో అధికారంలో ఉన్నామని భ్రమ నుండి బయట పడకపోవడమే ఇందుకు కారణం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సోనియా గాంధీ చుట్టూ వున్న నాయకులు తెలివిగా, సమయస్ఫూర్తితో బిజెపిని జాతీయ స్థాయిలో ఎదుర్కొనకపోవడం. గతంలో కాంగ్రెస్ అంటే పరిస్థితులు వాటంతటవే సర్దుకొనేవి. నేడు అలా జరగదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం నిధులు రాష్ట్రాలకు అందించటం లేదు. దాంతో రాష్ట్రాలలో బిజెపినిగానీ, ప్రాంతీయ పార్టీలనుగానీ ఎదు



ర్కోవటంలో కాంగ్రెస్ సత్తా చూపటం లేదు. అందుకే కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోవటానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని ముందుకుపోవాల్సిన స్థితి ఏర్పడింది. ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌ను జాతీయ పార్టీగా చూస్తూ పొత్తుకు వెనుకాడుతున్నాయి. అంతేగాక కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంటే ప్రాంతీయ పార్టీల మనుగడ చిక్కుల్లో పడుతుందని భావించి ఆచితూచి కాంగ్రెస్ పొత్తుకు ముందుకు వస్తున్నాయి. నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నారు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురు చూస్తున్నాయి. అందువలననే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతి పక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎం.పి, యువనేత రాహుల్ గాంధీని పరువునష్టం కేసులో ఇరికించి కోర్టు ద్వారా ఎం.పి.గా తొలగించడం, 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం, ఢిల్లీలో రాహుల్‌గాంధీ నివాసాన్ని ఖాళీ చేయించడం ద్వారా బిజెపియే కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి అవకాశాలను కల్పించినట్లయింది. బిజెపి అక్రమ చర్యను ఎండగడుతూ వచ్చిన విమర్శలను ప్రధాని మోడీ ఎదుర్కోలేక రాహుల్ గాంధీని లోక్‌సభ సభ్యత్వం నుండి బహిష్కరణకు అతివేగంగా గురిచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.రాహుల్ గాంధీ లాంటి బర్తరఫ్ ఏ పార్టీ కైనా జరగవచ్చు. ఇది అప్రజాస్వామికం, నియంతృత్వం చర్య అని దేశంలోని ప్రాంతీయ పార్టీలు 15 కలిసి కాంగ్రెస్‌తో కలిసి బిజెపిని ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా పని చేయడానికి ముందు కువచ్చాయి. అదే సత్తా 2024 సాధారణ ఎన్నికలలో ఐక్యత చూపించినట్లయితే కేంద్రంలో అధికారాన్ని దక్కించుకోవటం చాలా సులువవుతుంది. బిజెపి నియంతృత్వ ధోరణిని, అప్రజాస్వామికంగా కేంద్ర స్వయంప్రతిపత్తిగల సంస్థలో ఈ.డి, సి.బి.ఐ.లను బిజెపిని తనను వ్యతిరేకించిన వారిపై దాడులు జరిపించి, భయపెట్టి నోరుమూయించడం/బిజెపిలో చేరేటట్లు ప్రేరేపించడం వంటివి చేయడం అసంబద్ధం, అన్యాయం. ప్రాంతీయ పార్టీల మీద, కాంగ్రెస్ మీద అక్కసు కురిపిస్తూ ప్రతిపక్షం ఎదగకుండా చేయడం సబబు కాదు. మైనారిటీలో ఉంటే బిజెపి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చు. బిజెపిబలమైన జాతీయ పార్టీగా ఎదిగాక కూడా దుశ్చర్యలకు పాల్పడరాదు. ఏదిఏమైనా బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు అవకాశాలు కల్పిస్తుంది. అందులో పెద్ద నోట్లరద్దు, రాఫెల్ అక్రమాలు, జమ్ముకాశ్మీరు విభజన ప్రకరణం రద్దు చేయడం, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను ప్రయివేటు వారికి అమ్మకం, ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టడం, గుజరాత్ వ్యాపారుల అప్పుల రద్దు, బిజెపి ఎగ్జిస్టెన్స్ కోసం పాకులాడడం, ప్రాంతీయ పార్టీల డొమైన్‌లో చొరబడడం వంటి చర్యలు బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు బలాన్ని అందిస్తుంది. అదానికి ఆస్ట్రేలియా, శ్రీలంకలో బొగ్గు విద్యుత్ కాంట్రాక్టులు లభ్యమయ్యేలా చేయడం. ప్రతిపక్ష పార్టీల మీద ఇ.డి, సిబిఐ కేసులు, కక్షపూరితంగా బనాయించి అరెస్టులు చేయడం, ఇది గత పదిసంవత్సరాల బిజెపి.బెదిరించి, అదిరించి నాయకులను తమ బిజెపిలో చేర్చుకొంటుంది. ఈ స్థితి నుండి బయట పడాలంటే ప్రతిపక్షాలు బిజెపికి లొంగిపోవాలి. అలా అనిపొరులు తటాయిస్తున్నారు.కనుక జాతీయ పార్టీల కలయికతో బిజెపిని అధిగమించాలని చర్చలు, ప్రొటెస్టు సమావేశాలు నిర్వహించి బిజెపికి దీటుగా నిలబడి ప్రజాస్వామ్యం ఇండియాలో పునరుద్ధరించాలనే గట్టి ప్రయత్నంలో ఉన్నాయి. ●

# జనారణ్యంలోకి వన్యమృగాల వలస!

ఐ.పి.రావు

ఇటీవల కాలంలో మన తెలుగు ఉభయ రాష్ట్రాల్లో దినపత్రికల్లో, దూరదర్శన్ అనేక ఛానెల్స్‌ల్లో జనావాసాలపై జంతువులు దాడి చేస్తున్న సంఘటనలు నిరంతరం నిర్విరామంగా ప్రసారం చేయడం జరుగుతుంది. గత వారంలో తిరుపతి కాలినడక మార్గంలో చిరుతదాడిలో చిన్నారి మరణించడంతో యావత్ ప్రజలు దుఃఖంలో మునిగిపోయారు. దీంతో ఈ వన్యమృగాలు సంచారం పట్ల ప్రభుత్వం, ప్రజలు దృష్టి పెట్టారు. గత శతాబ్ద కాలంగా దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చాలా నివాస గృహాలు, పొలాలపై వానరాలు, ఏనుగులు దాడులుచేస్తూ ఇటు మనుషులు, అటు వంటచేలు దెబ్బతింటున్న మాట వాస్తవం. ఇక వీధికుక్కలు దాడులు చెప్పనవసరం లేదు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ పాముకాటు కూడా ఎక్కువగా నమోదు అవుతూ ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీనికితోడు ప్రస్తుతం అడవుల్లో సంచరించే పులులు, సింహాలు, చిరుతల ఎలుగుబంటి వంటి క్రూరమృగాలు వాటి నివాస స్థావరాలు అయిన అడవులను వదిలి జనావాసాలపైకి రావడం చర్చనీయాంశం అయింది. ముఖ్యంగా దట్టమైన అడవులు కొండలు గుట్టలు మధ్య నివసించే ఈ మృగాలు ఈ రోజు గ్రామాల్లోకి, పట్టణాల్లో నగరాల్లో ఎక్కువగా రాత్రి పూట సంచరిస్తూ అనేక మందిని గాయపరుస్తూ, కొంత మంది మృతికి కారణం అవడానికి కారణం ఏమిటి? సూక్ష్మంగా పరిశీలిస్తే అభివృద్ధి పేరుతో అడవులను ధ్వంసం చేయడమే అని తెలుస్తోంది. అడవుల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. మంచిదే కానీ ఇదే సాకుతో మొత్తం అడవులను నరికి మైదానాలుగా మార్చడం సబబా? పర్యావరణం జీవవైవిధ్యం దెబ్బ తింటుంది అని గ్రహించాలి. దంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. అదే సమయంలో టూరిజం పుంజుకుంది. అనేకమంది విహారయాత్ర లకు సిద్ధపడుతున్నారు. కొండలు కోనలు దర్శించడానికి ముందు కు వస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పర్యా టకానికి ప్రాధాన్యత ఇస్తుంది. దీంతో అటవీ ప్రాంతంలో కొత్త కొత్త భవనాలు రిసార్ట్‌లు, హోటల్స్ నిర్మిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, పని ఒత్తిడి నుంచి రిలాక్స్ అవడానికి అనేక మంది వీకెండ్, సెలవుల్లో కుటుంబ సభ్యులతో, స్నేహితులతో వివిధ పర్యాటక ప్రదేశాలు ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో పర్యటించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. దీంతో అడవులు నరికి వేత ఎక్కువగా ఉంటుంది. ప్రైవేటీకరణ ఆధునీకరణ పేరుతో కార్పొరేట్ వ్యక్తులు మొత్తం అడవులను నిర్వీర్యం చేస్తున్నారు. దీంతో వన్యమృగాలకు నివాస ప్రాంతాలు కరవయ్యాయి. దీనికి తోడు, వాటికి కావలసిన ఆహారం జింకలు, దుప్పులు వంటివి లభ్యంకాకపోవడంతో జనావాసాలపైకి చొచ్చుకు వస్తున్నాయి. ఇక ముఖ్యంగా అడవుల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంది. రంగు రాళ్లు, విలువైన ఖనిజాల కోసం అడవులను ధ్వంసం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా 'ఎర్రచందనం' అక్రమార్కులు తిరుపతి చుట్టుపక్కల ఉన్న అడవులను నిర్మూలిస్తున్నారు. ఇటువంటి అక్రమార్కులకు, స్మగ్లర్లకు అనేక రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో ఈ అడవులు దోపిడీకి అంతులేకుండాపోతుంది. చివరికి అడవుల్లో నివసించే జంతువులు మనుషులపై దాడి చేస్తున్నాయి. మన ఆవాసాలను ఆక్రమించడానికి వస్తున్నాయి. తస్మాత్ జాగ్రత్త. ముఖ్యంగా ప్రభుత్వాలు అటవీ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. అటవీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి.అటవీ సరిహద్దు ప్రాంతంలో ఫెన్సింగ్‌ను బలోపేతం చేయాలి.అటవీ పోలీసు, నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి. అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. నూతన టెక్నాలజీ, సాధనాలు ఆయా సిబ్బందికి అందించాలి. ముఖ్యంగా పుణ్యక్షేత్రాలు, సందర్శనా ప్రదేశాలువద్ద రక్షణ భద్రత కల్పించాలి. అదే సమయంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. తమతో వచ్చే పిల్లలు, వృద్ధులను తమతో పాటు దగ్గర ఉంచుకొని ప్రయాణం చేయాలి. ప్రజలు ప్రభుత్వం, ఆయా అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు పాటించి, శుభయాత్రగా తమతమ పర్యటనలు ముగించాలి. ముమ్మాటికీ జంతువులు మనుషులపై దాడి చేయడానికి ప్రధాన కారణం అడవులను ధ్వంసం చేయడమే అని అందరూ గ్రహించాలి. అడవుల మనుగడపై మానవ మనుగడ ఆధారపడి ఉంటుందని గ్రహించాలి. ●

# చైతన్యంతోనే వినియోగదారుల హక్కుల రక్షణ

డాక్టర్ పి.ఎస్.చారి

వినియోగదారు హక్కు అనేది ఒక నిర్వచనం ప్రకారం వినియోగదారుడు ఉపయోగిస్తున్న వస్తువు నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక వినియోగదారుగా ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు. వినియోగదారులు మార్కెట్లో రాజుగా చెప్పబడుతున్నందున అతను ప్రాథమిక అవసరాల హక్కు, భద్రతా హక్కు, సమాచార హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, ప్రాతినిధ్య హక్కు, పరిహారంపొందే హక్కు, విద్యా హక్కు,ఆరోగ్యకరమైన పర్యావరణహక్కు పేరుతో ఎనిమిది హక్కులను వినియోగించుకోవాలి. ప్రముఖ అమెరికన్ రాజకీయ కార్యకర్త రచయిత రాల్ఫ్ నాడెర్ అనే మేధావిని వినియోగదారుల ఉద్యమ పితామహుడుగా పేర్కొంటారు. 40 సంవత్సరాలుగా కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ వినియోగదారుల ఉద్యమాన్ని కలిపి జరుపుకోవడానికి ప్రచారాన్ని నిర్వహిస్తోంది. వినియోగదారులను ప్రభావితం చేసే సమస్యలపై ప్రపంచవ్యాప్త చర్యను సమీకరించడంలో సహాయపడటానికి వినియోగదారుల అంతర్జాతీయ సభ్యులు ప్రతి సంవత్సరం ప్రచార అంశాన్ని ఎంచుకోవడానికి సహాయంచేస్తారు. వినియోగదారుల హక్కుల సారాంశంగా 2018లో డిజిటల్ మార్కెట్ ప్లేస్‌లను ఫెయిరర్ చేయడం,2019లో విశ్వసనీయ స్మార్ట్ ఉత్పత్తులు, 2020లో సస్టయినబుల్ కన్స్యూమర్, 2021లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం, 2022లో ఫెయిర్ డిజిటల్ ఫైనాన్స్, 2023 వినియోగదారులకు సాధికారత కల్పించేలా నిర్ణయించారు. కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రభుత్వ విధానం, కార్పొరేట్ ప్రవర్తనలో మార్పులను సాధించడానికి ప్రయత్నిస్తుంది. అదే సమయంలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహనను పెంచుతుంది. దీని ప్రచారాలు తరచుగా వినియోగదారుల న్యాయం, రక్షణ,ఆహార విధానం, డిజిటల్ వినియోగదారు హక్కులు స్థిరత్వం వంటి అంశాలపై ఉంటాయి. జంక్‌ఫుడ్ మార్కెటింగ్, అనైతిక ఔషధ ప్రమోషన్, కార్పొరేట్ సామాజిక బాధ్యత, ప్రభుత్వాల అనైతిక లేదా నిలకడలేని ప్రవర్తన వంటి సమస్యలపై కూడా కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రచారం చేసింది. 1980ల నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువుల పరిశ్రమలో గణనీయమైన పురోగతి, విస్తరణ జరిగింది. ఇది వివిధ రకాల వినియోగ వస్తువులను మార్కెట్‌కు ఆకర్షించింది. అయితే లోపభూయిష్టమైన సమాచారం, వ్యాపారులు, తయారీదారులు నియంత్రణ కారణంగా వినియోగదారుల సార్వభౌమాధికారాన్ని కూడాప్రభావితం చేసింది. టెలివిజన్, వార్తాపత్రిక, లేదా మ్యాగజైన్‌లపై వారిప్రకటనలపై పరిమిత పర్యవేక్షణ ఉండేది. అయితే ఈ తయారీదారులు అందించిన సేవలు అనుకున్నంత తృప్తిగా లేవు. భారతీయ మార్కెట్‌లో కల్తీ, తక్కువ ప్రామాణిక కథనాల సంఖ్యను జోడించే విధంగా సంస్థలచే వినియోగదారుల వస్తువులను తయారు చేశారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి, వినియోగదారులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం అనేక నిబంధనలను ప్రవేశపెట్టింది. అందులో ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872, సేల్ ఆఫ్ గూడ్స్ యాక్ట్ 1930, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976మొదలైనవి ఉన్నాయి. ఈ చర్యలు వినియోగదారునికి కొంత ఉపశమనాన్ని అందించాయి. అయితే కల్తీ నాణ్యత లేని వస్తువుల సమస్యలను పరిష్కరించడానికి 1986 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకువచ్చారు. 1986లో వినియోగదా



రుల రక్షణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. ఈబిల్లు డిసెంబర్ 24,1986 రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. భారతదేశంలో వినియోగదారుల హక్కు నినాదం మీ ఉత్పత్తులు, మీ హక్కులు, వినియోగదారుల రక్షణ చట్టం ఉద్దేశ్యం వినియోగదారుల వివాదాలను పరిష్కరించడం. ఈ వివాదాల పరిష్కారం కోసం వినియోగదారుల కౌన్సిల్‌లు,ఇతర అధికారాలను ఏర్పాటు చేయడంలో సహాయం చేయడం. సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఇది విజయవంతం అయినప్పటికీ, ఆన్‌లైన్ లావాదేవీలు లేదా టెలిషాపింగ్‌కు సంబంధించిన నిబంధనలు లేకపోవడం, అనేక రకాల మోసపూరిత అన్యాయమైన పద్ధతుల పరిష్కారించడానికి ఈ చట్టంలో చర్యలు చేర్చబడలేదు. ఉత్పత్తి బాధ్యతకు సంబంధించిన కేటాయింపు లేకపోవడం, నిబంధనలు లేకపోవడం వంటి కొన్నిలోపాలు ఉన్నాయి. అన్యాయమైన ఒప్పందాలకు సంబంధించినది, ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లకు కేటాయింపు లేకపోవడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగం కోసం ఎటువంటి నిబంధనలు లేవు. అందువలన వినియోగదారుల రక్షణ చట్టం 2019 తీసుకువచ్చారు. ఈ విభాగంలో మూడు కొత్త పద్ధతులు జోడించబడ్డాయి. అమ్మకం, ఇ-కామర్స్ కోసం కొత్త నిబంధన,రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి కమిషన్‌లను జతచేయాలని ఆదేశిస్తుంది. జిల్లా కమిషన్‌లు ఫిర్యాదులను స్వీకరించడానికి విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు, ఉత్పత్తులు 50 లక్షల రూపాయలకు మించకూడదు.విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ 50 లక్షల రూపాయలకు మించినప్పటికీ రెండు కోట్ల రూపాయలకు మించని పక్షంలో ఫిర్యాదులను స్వీకరించడానికి రాష్ట్ర కమిషన్లకు అధికార పరిధి ఉంటుంది.విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ రెండు కోట్ల రూపాయలు మించి ఉంటే ఫిర్యాదులను స్వీకరించడానికి జాతీయ కమిషన్ అధికార పరిధిని కలిగి ఉంటుంది.వినియోగదారుల వివాదానికి సంబంధించిన ప్రతి ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని చట్టం పేర్కొంది. ఈచట్టంకింద దాఖలు చేయబడినఫిర్యాదు, ఫిర్యాదుకు వస్తువులు, సేవల విశ్లేషణ లేదా పరీక్ష అవసరం లేని సందర్భాలలో వ్యతిరేక పక్షం నోటీసు అందిన తేదీ నుండి మూడు నెలల వ్యవధిలో, ఐదు నెలల వ్యధిలో నిర్ణయించబడుతుంది. అవసరమైతే వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారులను ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను దాఖలు చేయడానికి కూడా వీలుకల్పిస్తుంది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం పోర్టల్‌ను ఏర్పాటు చేసింది.ఇది భారతదేశం అంతటా వినియోగదారులకు, అనుకూలమైన, వేగవంతమైన చవకైన సౌకర్యాన్ని అందిస్తుంది. తద్వారా ఏదైనా వివాదం తలెత్తినప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరమ్‌లను సంప్రదించవచ్చు.వినియోగదారుల రక్షణచట్టం 2019 మధ్యవర్తిత్వం, ప్రత్యామ్నాయ వివాదపరిష్కారం కోసం నిబంధనలను నిర్దేశిస్తుంది. తద్వారా పార్టీలు వ్యాజ్యం, ఇబ్బంది లేకుండా కేసును సౌకర్యవంతంగా పరిష్కరించగలుగుతారు.2019 చట్టం వినియోగదారుల హక్కుల ప్రమోషన్ రక్షణకోసం సలహా సంస్థగా పనిచేస్తుంది.వినియోగదారుల రక్షణచట్టం, 2019 ప్రకారం ఎంపిక కమిటీలకు అవకాశంలేదు. ఈ చట్టం సభ్యులను నియమించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, అన్యాయమైన వ్యాపార విధానాలు, తప్పుడు లేదా తప్పుదోవపట్టించే ప్రకటనలకు సంబంధించిన విషయాలనునియంత్రించడానికి వినియోగదారుల రక్షణ చట్టం 2019లోని సెక్షన్ 10 ప్రకారం సెంట్రల్ ఆథారిటీగా పిలువబడే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆథారిటీని కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ చట్టం కింద చేయబడిన నేరాలు, జరిమానాలు తప్పుడు, తప్పుదోవ పట్టించేప్రకటనలకు శిక్షఉంది.చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేసే తయారీదారులు లేదా సేవాప్రదాత ఎవరైనా రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించబడుతుంది. అంతేకాక జరిమానా తోపాటు పదిలక్షల రూపాయల వరకు పొడిగించవచ్చు. కల్తీపదార్థాలతో కూడిన ఉత్పత్తులను తయారు చేయడం, విక్రయించడం, పంపిణీ చేయడం వంటి వాటికి శిక్ష, జరిమానా విధించబడుతుంది. ●

# కర్ణాటకలో మళ్లీ మొదలయిన ఫిరాయింపుల పర్వం
## ఈసారి బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి రావాలని తహతహ

**బెంగళూరు, ఆగస్టు 22:** కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ రాజకీయ ఫిరాయింపులు మొదలయ్యాయి. కాంగ్రెస్ బిజెపిలమధ్యనే ఎక్కువ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కాషాయం పార్టీకి చెందిన మాజీ మంత్రి బిజెపి ఎమ్మెల్యే ఎస్టీసోమశేఖర్; జనతాదళ్‌ఎస్ నేత ఆయనూర్ మంజునాథ్‌లు కాంగ్రెస్‌నేతలను కలిసి చర్చించడం ఇపుడు రాజకీయ చర్చలకు తావిస్తోంది. బిజెపిఎల్ప సోమశేఖర్ అనంతస్ఫూర్తితో ఉన్నా రని తెలుస్తోంది. ఆయన న కాంగ్రెస్‌లో చేరేందుకే ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కలిసారని అంటినా. అలాగే మాజీ ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకూడా అయిన మంజునాథ్ బిజెపినుండే ఎన్నికయినా ఇపుడు జెడిఎస్‌లో ఉన్నారు. ఆయన కూడా డిప్యూటీసిఎం డికెశివకుమార్‌ను కలిసి చర్చలుజరిపారు. 2019లో ఆనాడు జరిగిన 14 మంది ఎమ్మెల్యేల



తిరుగుబాటులో సోమశేఖర్‌కూడా ఉన్నారు. అధికారికంగా తాను ముఖ్యమంత్రిని తననియోజకవర్గం యశ్వంతపూర్‌లో అభివృద్ధి పనులకోసం కలిసినట్లు చెపుతున్నారు. ఇపుడు బిజెపి పరంగా ఉన్న ఎమ్మెల్యేల్లో కొందరు కాంగ్రెస్‌ను వీడి వెళ్లినవారే. తిరిగి వారంతా మళ్లీ ఘర్‌వాపసీ అవ్వాలనిచూస్తున్నారు. అయితే స్థానికంగా ఉన్న పార్టీనేతలు మాత్రం తనను కాంగ్రెస్‌లోకి వెళ్లాలని ఒత్తిడితెస్తున్నారని చెప్పారు. పార్టీ నాయకులతో రాష్ట్రస్థాయిలోతనకు మంచి సంబంధాలున్నాయని, స్థానిక నాయకులనుంచే తమ్మునా ఉందన్నారు. కొందరు తనను ఎన్నికల్లో ఓడించేందుకు సైతం కృషిచేసారన్నారు. భవిష్యత్తుకోసం తన పార్టీవనపాచారులతోచర్చలుజరుపుతానని అన్నారు. యెల్లాపూర్‌ఎమ్మెల్యే శివరామ్ హెబ్బార్‌కూడా ఇపుడు అదేపరిస్థితిలోఉన్నారు.

ఆనాటి తిరుగుబాటులో బిజెపికి మద్దతు తెలిపి మంత్రికూడా అయ్యారు. ఇక మహాలక్ష్మి లే ఔట్ ఎమ్మెల్యే గోపాలయ్య కూడా కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే ఆయన తాను పార్టీమారే ఉద్దేశ్యంలేదని చెపుతున్నా మదిలో ఉన్నట్లు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇక వ్యవసాయ మంత్రి చెలువరాయస్వామి మాట్లాడుతూ బిజెపి, జెడిఎస్‌లనుంచి సుమారు 15 మంది ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారన్నారు. హోంమంత్రి పరమేశ్వర మాట్లాడుతూ ఎవరైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కనీసం 20 స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో ఉందన్నారు. ఈ ఫిరాయింపులపైనే శివకుమార్ స్పందించారు. తనకు224 మంది ఎమ్మెల్యేలతోను మంచి సంబంధాలున్నాయని 13 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేల ఘర్‌వాపసిపై తనకు సమాచారం లేదని అన్నారు. రాజకీయసంబంధాలకంటే తనకు వ్యక్తిగత సంబంధాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం 40 శాతం కమిషన్ నినాదంపై దర్యాప్తునకు నియమించింది. ఇందుకోసం ఒక విచారణకమిషన్ ఏర్పాటుచేస్తామని డికెఎస్ చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నాగ్‌మోహన్‌దాస్ నేతృత్వంలో ఒక కమిటీ ఈ విచారణచేస్తుందన్నారు. కర్ణాటక కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి కెంపన్న చేసిన ఆరోపణలపై వాస్తవాలు వెలికితీయనున్నట్లు చెప్పారు. అలాగే ప్రజాపనులశాఖ డిప్యూటీ కార్యదర్శి ఈ 40 శాతం కమిషన్‌పై సమగ్ర విచారణకు కూడా ఆదేశించారు.

# ఓ నాలుగు నెలలు ఉల్లి తినకుంటే పోలా!
## మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



**ముంబయి, ఆగస్టు 22:** పెరుగుతున్న ఉల్లి ధరలను కట్టడి చేసి దేశీయంగా సరఫరాను పెంచేందుకు కేంద్రం చర్యలుచేపడుతోంది. ఈ క్రమంలోనే ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకాన్ని విధించింది. దాంతోపాటు జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కిలో ఉల్లిని రూ.25కే సరఫరా చేస్తామని ప్రకటించింది. కానీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఉల్లి ధరలో ఎలాంటి మార్పులేదు. ఈ నేపథ్యంలో ఉల్లి ధరలపై మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎక్కువ ధరకు ఉల్లి కొనుగోలు చేయలేని వారు కొన్ని నెలలపాటు వాటిని తినకుంటే ఎలాంటి వ్యత్యాసం ఉండదని మహారాష్ట్ర మంత్రి దాదాభూసే వ్యాఖ్యానించారు. రూ.10 లక్షల విలువైన కారును ఉపయోగిస్తున్నప్పుడు రిటైల్ ధర కంటే రూ.10, 20 ఎక్కువ ధరకు ఉల్లిని కొనుగోలు చేయవచ్చు. ఒకవేళ పెరిగిన ధరల ప్రకారం ఉల్లిని కొనుగోలు చేస్తే స్థోమత లేకుండా రెండు, మూడు నెలలు వాటిని తినకుంటే ఎలాంటి తేడా ఉండదు. కొన్నిసార్లు క్వింటాల్ ఉల్లి ధర రూ.200 పలికితే మరికొన్ని సందర్భాల్లో క్వింటాల్ ధర రూ.2,000గా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని దాదాభూసే అన్నారు. ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధించిన 40 శాతం సుంకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తీరుకు నిరసనగా నాసిక్‌లో వ్యాపారులు వేలాన్ని నిలిపేశారు. దేశంలో పెద్ద ఉల్లి మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఉంది.

# నూహ్ హింస
## కీలక నిందితుడి అరెస్టు!

**గురుగావ్, ఆగస్టు 22:** హర్యానాలోని నూహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగడానికి కారణమైన కీలక నిందితుల్లో ఒకరిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చెలరేగడానికి కారణమైన నిందితుల కోసం పోలీసులు గత వారం గాలింపు చర్యలు చేపట్టిన విషయం విదితమే. ఆరావళిలో నిందితులు తల దాచుకున్నారని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దిధరా గ్రామానికి చెందిన ఆమీర్ అనే నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వారిపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో అతడి కాలులోకి బుల్లెట్ దూసుకుపోయింది. దీంతో అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతడి నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఆమీర్‌పై లూటీలు, హత్యలకు సంబంధించి 100 కేసులు నమోదయ్యాయి. దీంతో ఇతడిపై రూ.25వేల రివార్డును కూడా ప్రకటించారు. స్థానికంగా ఓ మతపరమైన ఊరేగింపుపై కొంత మంది రాళ్లు రువ్వడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘర్షణలు గురుగావ్ వరకు వ్యాపించాయి. ఇప్పటి వరకు ఈ ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందారు. పోలీసులు 280 మంది నిందితులను అరెస్టు చేశారు.

# తాలిబన్ల రెండేళ్ల పాలనలో 200 మంది
## మాజీ ప్రభుత్వాధికారుల హత్య!

**కాబుల్, ఆగస్టు 22:** అఫ్గానిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకుని ఇటీవలే రెండేళ్లు పూర్తయింది. ఈ మధ్య కాలంలో దాదాపు 200కుపైగా మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా సిబ్బంది తాలిబన్ల చేతిలో హతమైనట్లు ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొంది. సైన్యం, పోలీసు, ఇంటెలిజెన్స్ వర్గాలను ఎక్కువగా లక్ష్యం చేసుకున్నట్లు అఫ్గానిస్థాన్‌లో ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ తెలిపింది. 2021 ఆగస్టు 15 నుంచి ఈ యేడాది జూన్ వరకు అఫ్గాన్ మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా బలగాల విషయంలో 800కుపైగా హక్కుల ఉల్లంఘనల కేసులను యుఎన్‌ఎఎంఎ నమోదు చేసింది. విచారణ లేకుండా హత్యలు, ఏకపక్ష అరెస్టులు, నిర్బంధం, చిత్రహింసలు వంటివి ఇందులో ఉన్నాయి. తాలిబన్లు చుట్టుముట్టడంతో అప్పటి దేశాధ్యక్షుడు అష్రఫ్ ఘనీ తన పదవికి రాజీనామా చేసి, విదేశాలకు వెళ్లిపోయిన విషయం విదితమే.



'ఈ క్రమంలోనే అధికారం చేజిక్కించుకున్న తాలిబన్లు, మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతాబలగాలపై విరుచుకుపడ్డారు. వందల మందిని అక్రమంగా నిర్బంధించారు. చిత్రహింసలు పెట్టారు. కొందరిని నిర్బంధ కేంద్రాల్లోనే చంపేశారు. మరికొందరిని గుర్తుతెలియని ప్రదేశాలకు తీసుకెళ్లి హతమార్చారు. హత్యల్లో దాదాపు సగం కేసులు మొదటి నాలుగు నెలల్లోనే చోటు చేసుకున్నాయి. కాబుల్, కాందహార్, భాల్క్ ప్రావిన్స్‌లలో అత్యధికంగా ఉల్లంఘనలు నమోదయ్యాయి. 424కుపైగా ఏకపక్ష అరెస్టులు, 144కుపైగా చిత్రహింసలు, దాదాపు 14 అదృశ్య ఘటనలు ఇందులో ఉన్నాయి' అని నివేదిక పేర్కొంది. మాజీ ప్రభుత్వం, సైన్యంతో సంబంధం ఉన్న వ్యక్తుల దుస్థితిని ఈ నివేదిక ప్రదర్శిస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ తెలిపారు. అందరికీ క్షమాభిక్ష ప్రసాదిస్తామని బహిరంగ ప్రకటన చేసిన తాలిబన్లు, మాట తప్పి, నమ్మక ద్రోహానికి పాల్పడ్డారన్నారు. హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నావారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ పరిణామాలతో దేశ భవిష్యత్తు స్థిరత్వానికి ముప్పు పొంచి ఉందని నివేదిక పేర్కొంది. మరోవైపు తాలిబన్ నేతృత్వంలోని అఫ్గాన్ విదేశాంగ శాఖ ఈ నివేదికను తోసిపుచ్చింది. తాలిబన్ల చేతాలో మాజీ ప్రభుత్వ సిబ్బంది. సైన్యంపై హక్కుల ఉల్లంఘనల గురించి తమకు తెలియదని పేర్కొంది. అసలు ఇటువంటి ఘటనలే నమోదు కాలేదని తెలిపడం విశేషం.

# ఆసుపత్రిలోనే రాత్రంతా మహిళా కమిషన్ చీఫ్ బైఠాయింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** ఢిల్లీ సేవల అధికారి ప్రేమోదయ్‌ఖాఖాచేతిలో లైంగిక హింసకు గురయి చికిత్స పొందుతున్న టీనేజర్‌ను పరామర్శించేందుకు వెళ్లిన ఢిల్లీ మహిళా హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌ను అనుమ తించక పోవడంపై ఆమె తీవ్ర నిర సన వ్యక్తంచేసారు. సెయింట్ స్టీఫెన్ ఆసుపత్రిలోనే ఆమె నిద్రించి



తనను బాలికను కలిసేందుకు అనుమతించే వరకూ తిరిగి వెళ్లనని ధర్నా నిర్వహించారు. సోమవారంనుంచి ఆమె ఆసుపత్రిలోనే ఉండిపోయారు. పోలీసులు మాత్రం బాలిక తల్లి తమను ఎవ్వరూ కలిసేందుకు ఇష్టపడటంలేదని చెప్పిందని అందువల్లనే ఆమెనుఅనుమతించలేదని చెప్పారు. బాధితురాలు ఇప్పటికీ వైద్యులపర్యవేక్షణలోనే ఉందని చెప్పారు. సోమవారం ఉదయం 11 గంటలకు తానిక్కడకు వచ్చానని, ఢిల్లీపోలీసులు తనను బాధితురాలిని కలిసేందుకు అనుమతించలేదన్నారు. రాత్రంతా కూడా ఇక్కడే ఉన్నానన్నారు. పోలీసులు ఎందుకు తనను కలవనీయడంలేదో తనకు తెలియడంలేదని స్వాతిమలివాల్ చెప్పారు. కమిషన్ ఢిల్లీ పోలీసులకు నోటీస్ ఇచ్చిందని, స్థానిక ప్రభుత్వ మహిళా శిశుసంక్షేమశాఖకు కూడా నోటీసులు ఇచ్చిందని చర్యలు ఏం తీసుకున్నారో తెలియజేయాలని పంపించినట్లు తెలిపారు. ఢిల్లీ ఉత్తర విభాగం డిసిపి సాగర్‌సింగ్ కల్సి మాట్లాడుతూ సీమారాణిని కోర్టులో హాజరుపరిచామని, ఖాఖాను ఈరోజే హాజరుపరిచినట్లు చెప్పారు.

# మరో 48 గంటల్లో సముద్రంలోకి అణు జలాలు!

**టోక్యో, ఆగస్టు 22:** జపాన్‌లో సునామీ కారణంగా దెబ్బతిన్న పుకుషిమా అణు రియాక్టర్‌లో పేరుకుపోయిన వ్యర్థ జలాలను మరో 48 గంటల్లో పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టనున్నారు. ఈ విషయాన్ని జపాన్ ప్రధాని పుమియో కిషిదా మంగళవారం



వెల్లడించారు. ఇప్పటికే జపాన్ నిర్ణయాన్ని చుట్టుపక్కల దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి పర్యవేక్షక సంస్థ ఐఎఇఎ మాత్రం ఇప్పటికే ఈ ప్లాన్‌కు అనుమతి మంజూరు చేసింది. జపాన్ వద్ద శుద్ధి చేసినట్లుగా చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణు జలాలు ఉన్నాయి. అంటే ఇవి 500 ఒలింపిక్ సైజు స్విమ్మింగ్ పూల్స్‌కు సమానం. 2011 సునామీలో రియాక్టర్ దెబ్బతిన్న నాటి నుంచి జపాన్ ఈ అణుజలాలను నిల్వచేసి ఉంచింది. కానీ ఇప్పుడు చోటు సరిపోని పరిస్థితికి చేరుకొంది. దీంతో వీటిని వివిధ దశల్లో శుద్ధి చేసి రానున్న 30 యేళ్లపాటు నీటిలోకి విడుదల చేయనున్నారు. విడుదల చేసే నీరు, సముద్ర పరిస్థితులు అన్నీ అనుకూలంగా ఉంటే, ఆగస్టు 24 నుంచి నీటి విడుదలకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఇప్పటికే అధికారులు ప్లాంట్ నిర్వాహకులను కోరారు. ఆదివారం జపాన్ ప్రధాని ఈ ప్లాంట్‌ను సందర్శించాఇరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీటి విడుదల చేయక తప్పని పరిస్థితి అని పేర్కొన్నారు. ఈ ప్లాంట్‌ను మూసివేయాలంటే నీటి విడుదల చేయాల్సిందేనన్నారు. టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) ఈ నీటిని వడగట్టి 60 రకాల రేడియో యాక్టివ్ పదార్థాలను తొలగిస్తున్నట్లు చెబుతున్నారు. కానీ ఈ నీటిలో ట్రీటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2011లో సుమారు 9 తీవ్రతతో వచ్చిన భూకంపం ఈ ప్లాంట్‌ను దెబ్బతీసింది. ఒకప్పటి సోవియట్‌లోని చర్నోబిల్ తర్వాత ఇదే అతిపెద్ద అణు ప్రమాదం. వెంటనే అధికారులు సుమారు 1.50 లక్షల మంది ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. తాజాగా ఈ నీటి విడుదల ఆసియా-పసిఫిక్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఈ నీటి కారణంగా ఇక్కడి మత్స్య సంపదకు డిమాండ్ పడిపోతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలు ఈ నీటి బాధితుల్లో ఉన్నాయి. జపాన్ ఈ సముద్రాన్ని తన వ్యక్తిగత మురుగుకాల్వగా భావిస్తోందని బీజింగ్ తీవ్రంగా విమర్శించింది. దక్షిణ కొరియాలో ప్రజలు ఆందోళనకు దిగారు. ఇప్పటికే పుకుషిమా అణుకేంద్రం సమీపంలోని జలాల నుంచి పట్టిన చేపల దిగుమతిపై ఈ రెండు దేశాలు నిషేధం విధించాయి.

# బాలాకోట్ సెక్టార్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం
## పిఒకెలో మెరుపుదాడులు అవాస్తవం- ఆర్మీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోమరోసారి మెరుపుదాడులు నిర్వహించారన్న సమాచారాన్ని భారత ఆర్మీ అధికారులు ఖండించారు. ఈనెల 21, 22 తేదీల్లో ఈ మెరుపుదాడులుచేసారని వార్తలు వెలువడ్డాయి. భారత ఆర్మీ పాకిస్థాన్ సరిహద్దులు దాటి ఆక్రమిత కాశ్మీర్‌లోకి రెండునుంచి 2.5 కిలోమీటర్లు చొచ్చుకువెళ్లారని ఒకపత్రిక రాసింది. పీఓకేలోని నైకల్‌సెక్టార్‌లోని కోట్లీ ప్రాంతంలో నాలుగు ఉగ్రస్థావరాలు, లాంచింగ్ ప్యాడ్‌లను ధ్వంసంచేసిందని వార్త వచ్చింది. అయితే ఈ వార్తలను ఆర్మీ ధృవీకరించలేదు. అయితే ఇద్దరు ఉగ్రవాదులు మాత్రం చొరబాటుకు ప్రయత్నిస్తే వారిని మట్టుబెట్టినట్లు తెలిపింది. పూంచ్‌జిల్లా బాలాకోట్‌సెక్టార్‌లోని వాస్తవాధీనరేఖను దాటుకుని



వచ్చేందుకు యత్నించారని వారిని మట్టుపెట్టినట్లు తెలిపింది. అలాగే భారీఎత్తున ఆయుధాలు, ఆయుధ సామగ్రి, ఒక ఎకె47, రెండు మ్యాగజైన్లు, 30 రౌండ్ల బుల్లెట్లు లభించాయి. రెండు చేతిగ్రెనేడ్‌లు కూడా ఉన్నట్లు తెలిపారు. వారిద్ద పాకిస్థాన్ తయారీ ఉనన మందులు కూడా లభించాయి. బాలకోట్‌సెక్టార్‌లోని సరిహద్దురేఖను దాటుకుని వచ్చేందుకు ఉగ్రవాదులు వేచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చిందని అందువల్లనే మరింత అప్రమత్తం అయినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితులు సక్రమంగా లేవు. దీనిని సాకుగా తీసుకుని ఉగ్రవాదులుప్రవేశించేందుకు యత్నించారని ఆర్మీ వెల్లడించింది. ఆర్మీ వారిపై కాల్పులుప్రారంభించిందని ఇద్దరిలో ఒకరు చనిపోయినట్లు తెలిపింది. అదనపు బలగాలను ఆప్రాంతానికి రప్పించి మొత్తం గాలింపుచేసామని ఈ కాల్పుల్లో మొత్తం ఇద్దరు తీవ్ర గాయాలపాలుకాగా ఇద్దరూ చనిపోయినట్లు తేలింది.



# ప్రభుత్వ పాఠశాలల్లో చంద్రయాన్ 3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారం!

**లక్నో, ఆగస్టు 22:** చంద్రయాన్3 వ్యోమనౌక చంద్రుడి ఉపరితలంపై కాలుమోపే అపురూప ఘట్టాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం చేయించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 23న సాయంత్రం 5.27 గంటల సమయానికి చంద్రయాన్ 3 చంద్రుడిపై దిగే ప్రక్రియ ఇస్రో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. వెబ్‌సైట్, యూట్యూబ్ ఛానల్, డిడినేషనల్ మాధ్యమాల ద్వారా ఆ అరుదైన దృశ్యాలను వీక్షించవచ్చు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, విద్యాసంస్థల్లో సాయంత్రం 5.15 గంటల నుంచి 6.15 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలపై అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ హుల్గీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను సాయంత్రం ఆ సమయం వరకు తెరిచి ఉంచడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు.

చారిత్రక ఘట్టాన్ని విద్యార్థులకు చూపించి వారికి అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ప్రయోగం విద్యార్థుల్లో ఉత్సుకతను రేకెత్తించడమే కాకుండా అన్వేషణ పట్ల ఇష్టాన్ని ప్రేరేపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జులై 14న శ్రీహరికోటలోని షార్ ప్రయోగ వేదిక నుంచి చంద్రయాన్ 3 రోదసిలోకి దూసుకెళ్లింది. చంద్రయాన్ 3కి సంబంధించిన విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది.

ఆ తరువాత విక్రమ్ ల్యాండర్‌లో నుంచి ప్రజ్ఞాన్ రోవర్ విడిపోనుంది. రెండు వారాల పాటు ల్యాండర్, రోవర్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు సాగిస్తాయి. ఈ ప్రయోగం విజయ వంతమైతే అమెరికా, రష్యా, చైనా తర్వాత జాబిల్లిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారత్ అవతరించనుంది. ఇక, దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంలో సరికొత్త చరిత్రను లిఃంచనుంది.

# థాయిలాండ్ ప్రధానిగా రియల్ ఎస్టేట్ కింగ్ శ్రెత్తా థావిసిన్

**బ్యాంకాక్, ఆగస్టు 22:** థాయిలాండ్ పాపులిస్టు ఫ్యూథాయ్‌పార్టీ ప్రధాని అభ్యర్థిగా శ్రెత్తా థావిసిన్ మెజార్టీ ఓట్లు సాధించారు. దేశ 30వ ప్రధాన మంత్రిగా మంగళవారం ఆయన ఎన్నికయ్యేందుకు అసవరమైన ఓట్లను రాబట్టారు. ఓట్లలెక్కింపు ఇంకా కొనసాగుతున్నా ఆయన మద్దతుదారులు మాత్రం థావిసిన్ విజయంపై అనిశ్చితికి తెరదించారు. ఎందుకంటే ఆయన విజయబాటలను ఫార్వార్డ్ పార్టీ, కన్సర్వేటివ్‌సెనేటర్లతోకలిసి స్తంభింపచేసేందుకు యత్నించింది. రియల్‌ఎస్టేట్ దిగ్గజంగా పేరున్న శ్రెత్తా పార్లమెంటులో 11 పార్టీల సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపిస్తారు. వీటిలో రెండు మిలిటరీ సానుకూల పార్టీలుకూడా ఉన్నాయి. ఈ పార్టీలకు గద్దెదిగుతున్న ప్రధాని ప్రయూత్‌ఛాన్ ఓఛాతో కూడా అనుబంధం ఉంది. మూవ్‌ఫార్వార్డ్ పార్టీని ఈ సంకీర్ణం నుంచి మినహాయించారు. కొత్తప్రభుత్వం ఎన్నికల ఫలితాలకు ద్రోహంచేయడమేనని, విమర్శలుచేస్తే ఫ్యూథాయ్‌పార్టీ నాయకులు రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడంకోసం ఈ సంకీర్ణం అనివార్యం అవుతున్నదని అన్నారు. ఈ ఎన్నికల క్రమంలోనే మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రా కూడా



తన పోయిన వలస ఆశ్రయంనుంచి ఎనిమిదేళ్ల జైలుశిక్షను కూడా ప్రారంభించాల్సివస్తోంది. అయితే ఇపుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వంతో తనకున్న సంబంధాల కారణంగా జైలుశిక్షను తగ్గించడం, లేదా తక్సిన్ జైలుఏశిక్షను రద్దుచేయడం వంటివిచేయవచ్చునిఇతర పార్టీలు పేర్కొంటున్నాయి. మాజీప్రధాని దేశానికి వస్తున్నట్లు సమాచారం రావడంతో వందలాదిమంది అభిమానులు ఎర్రటి దుస్తులతో ప్లకార్డులుధరించి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈపరిస్థితుల్లో థాయిలాండ్‌లోని రాజకీయ పరిస్థితులు అస్థిరంగా మారాయి. అయితే ఫ్యూథాయ్ పార్టీపైనా మద్దతుదారులు కొందరు విమర్శలుచేస్తున్నారు. మిలిటరీ సానుకూల పార్టీలతో కలిసి వెళ్లకూడదన్న నిర్ణయాన్ని షెత్రా పక్కదారిపట్టించారని మాజీ శత్రువులతోక లిసి వెళ్లడం మంచిదికాదన్నారు. మాజీ ప్రధాని థక్సిన్ మరికొన్ని పార్టీలు మిలిటరీ మద్దతుతో ఏళ్లతరబడి సమస్యలు ఎదుర్కొన్నాయి. 15ఏళ్లక్రితమే థక్సిన్ థాయిలాండ్‌ను వదిలివెళ్లిపోయారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో ఆయన తన రెండోసారి ప్రధాని పదవీకాలాన్ని తగ్గించుకుని విదేశాలకువెళ్లిపోయారు. అప్పటినుంచి థక్సిన్ సోదరి యింగ్లక్ షినవత్రా పాలించారుఏ. అప్పటి ఆర్మీచీఫ్‌ప్రయూత్‌ఛాన్‌ఓఛా ఆమెప్రభుత్వాన్ని గద్దెదించి తానే పాలనపగ్గాలుచేపట్టారు.

# ఉక్రెయిన్ డ్రోన్ల ఎఫెక్ట్
## మాస్కో ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిపివేత



**మాస్కో, ఆగస్టు 22:** ఇటీవల కాలంలో రష్యాపై వరుసగా డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. ఉక్రెయిన్‌వైపు నుంచి వస్తోన్న ఈ దాడిని పుతిన్ సేనలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. తాజాగా మాస్కో సమీపంలో, సరిహద్దుల్లోని బ్రియాన్స్క్ ప్రాంతంలోకి మంగళవారం నాలుగు ఉక్రెయిన్ డ్రోన్లు దూసుకురాగా, రష్యా సైన్యం వాటిని కూల్చేసింది. ఈ నేపథ్యంలోనే ముందు జాగ్రత్త చర్యగా మాస్కోలోని నాలుగు ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో విమానాల రాకపోకలను అధికారులు నిలిపివేసినట్లు రష్యా అధికారిక మీడియా వెల్లడించింది. 'వుకోవో, షెరెమెటివో, దొమోదెడొవో, జుకోవ్‌స్కీ ప్రాంతాల్లో గగనతలాన్నిర మూసివేశాం. ఈ నాలుగు ఎయిర్‌పోర్టుల్లో విమానాల ల్యాండింగ్‌ను అనుమతించట్లేదు. ఇక్కడి నుంచి బయల్దేరే విమానాలు కూడా ఆలస్యం కానున్నాయి' అని ఓ అధికారి చెప్పినట్లు ఒక కథనం వెలువడింది. దీంతో దాదాపు 50 విమానాల రాకపోకలపై ఈ ప్రభావం పడింది. మరోవైపు ఉక్రెయిన్ జరిపిన తాజా డ్రోన్ దాడుల్లో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని రష్యా రక్షణ శాఖ ధ్రువీకరించింది. గత కొద్ది రోజులుగా రష్యా భూభాగాలను లక్ష్యంగా చేసుకుని తరచూ డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. గత ఆదివారం కూడా ఉక్రెయిన్‌కు చెందిన ఓ డ్రోన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ఘటనలో రైల్వే స్టేషన్ పైకప్పు కూలి ఐదుగురు గాయపడ్డారు. గతవారం మాస్కోలో అధ్యక్ష భవనానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. కీవ్ ప్రయోగించిన డ్రోన్‌ను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసినట్లు మాస్కో వర్గాలు తెలిపాయి. డ్రోన్ శకలాలు పడి మాస్కో ఎక్స్‌పో సెంటర్ కాంప్లెక్స్ భవనం పాక్షికంగా ధ్వంసమైనట్లు పేర్కొన్నాయి. అప్పుడు కూడా సమీపంలోకి విమానాశ్రయాల్లో రాకపోకలు నిలిపివేశారు. అయితే ఈ దాడులకు బాధ్యత వహిస్తూ ఉక్రెయిన్ ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు.

# రెండురోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఎన్నికల ముందు అరెస్టు భయం వెంటాడుతోంది. తాజాగా ఆయన జార్జియాలో ఎదుర్కొంటున్న' ఎన్నికల ఫలితాల్లో జోక్యం' ఆరోపణలపై లొంగిపోవాల్సి ఉంది. ఇప్పటికే ఆయన స్వయంగా ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్ని ఫాని విల్లీస్ అనుమతించారు. ట్రంప్ ఈ బెయిల్ పొందాక సాక్షులను ప్రభావితం చేయనంతవరకు స్వేచ్ఛగా ఉండవచ్చు. ట్రంప్‌పై వ్యవస్థీకృతంగా పనిచేయడం, తప్పుడు ప్రకటనలు ఇవ్వడం వంటి 13 ఆరోపణలున్నాయి.



'నేను జార్జియాలోని అట్లాంటాకు గురువారం వెళతాను. అక్కడ రాడికల్ వామపక్ష డిస్ట్రిక్ట్ అటార్ని ఫాని విల్లీస్ నన్ను అరెస్టు చేస్తారు' అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో వెల్లడించారు. ఫాని విల్లీస్ దీనిని ప్రచారం చేసుకుని డబ్బు పోగుచేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని మొత్తం జెబైడెన్ ఆధీనంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సమన్వయం చేస్తోందని ఆరోపించారు. ఈ యేడాది ట్రంప్ ఎదుర్కొంటున్న నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇది ఒకటి. గత కేసుల్లో కూడా ఆయన బెయిల్ పొందారు. ఇప్పటికే ట్రంప్‌పై చట్టపరంగా భారీగా ఆంక్షలున్నాయి.

ట్రంప్ ఈ ఆరోపణలు మొత్తం పూర్తిగా అవాస్తవాలని అంటున్నారు. పూర్తిగా రాజకీయ దురుద్దేశపూర్వకంగానే వీటిని చేపట్టి నట్లు ఆయన చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న వారితో బుధవారం ఫాక్స్ న్యూస్ నిర్వహించే టివి చర్చలో తాను పాల్గొనబోనని ప్రకటించారు. బుధవారమే కాదు ఆపైన జరిగే చర్చల్లోనూ పాల్గొనేది లేదని స్పష్టంచేశారు. రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదైన వారు, తమ పార్టీ తరపున దేశాధ్యక్ష పదవికి అంతిమ అభ్యర్థి ఎవరో తేల్చడానికి ప్రైమరీ ఎన్నికలు నిర్వహిస్తారు.

# ఇండియా బ్లాక్ కన్వీనర్ పదవిపై లాలూ సెటైర్!

**పాట్నా, ఆగస్టు 22:** ఇండియా కూటమి కన్వీనర్ ఎంపికలో ఎలాంటి సందిగ్ధం లేదని ఆర్జేడి అధినేత కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ స్పష్టంచేసారు. గోపాల్‌గంజ్ జిల్లాలోని తన స్వస్థలం ఫుల్వారియాగ్రామంలో మీడియాతో మాట్లాడిన లాలూ ఇప్పటివరకూ కన్వీనర్‌పేరును నిర్ణయించలేదని, ఎవరినయినా ఈ కూటమికి నియమించవచ్చని అన్నారు. బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు ఇండియా బ్లాక్ కన్వీనర్‌బాధ్యతలు అప్పగిస్తారా అన్న సమచారంపై స్పందించేందుకు ఆయన సమాధానం దాటవేసారు. అయితే ఈ



కన్వీనర్‌పదవివిపరంగా విపక్షాలు, నితీష్ మధ్య ఎలాంటి ఒప్పందం లేదని, ఇండియాగా అవతరించక ముందునుంచి కూడా ఎలాంటి డీల్ లేదన్నారు. బిజెపి నాయకులు పదేపదే తరచూ నితీష్‌కుమార్ తన సిఎం పోస్టును తేజస్వియాదవ్‌కు ఇస్తారని, ఆయన ఇపుడు జాతీయ రాజకీయాల్లోకి వస్తారని పలేపదే పోస్టులుపెట్టారు. దీనిపై సిఎం పదవిని తేజస్వికి అప్పగించి ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీష్‌కుమార్ వస్తారా అన్న ప్రశ్నలపై లాలూ యాదవ్ ఇందుకోసం ప్రత్యేక డీల్ ఏదీ లేదన్నారు.

# 29న మణిపూర్‌అసెంబ్లీ సమావేశాలు

**ఇంఫాల్, ఆగస్టు 22:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు ఇప్పటికే ఒకసారి వాయిదాపడ్డాయి. ఈనెల 21 వతేదీ జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలు కుకీల హైవే స్తంభన కార్యక్రమం వల్ల నిలిచిపోయింది. తిరిగి ఈనెల 29వ తేదీ నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. మంగళవారం ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. 12వ మణిపూర్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు 29నుంచి జరుగుతాయని ముఖ్యమంత్రి కార్యాలయం కేబినెట్ సమావేశం తర్వాత ట్విట్టర్‌లోప్రకటించింది. సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు మణిపూర్ కేబినెట్ ప్రతిపాదనలను గవర్నర్ అనసూయా ఉయికేకు పంపించినప్పటికీ సమావేశం జరగలేదు. అయితే రాజ్‌భవన్‌నుంచి ఎలాంటి నోటిఫికేషన్ మాత్రం రాలేదు. దీనితో ఎమ్మెల్యేలు డైలమాలో పడ్డారు. పది మంది కుకీ ఎమ్మెల్యేలు పార్టీ రహితంగా ఒకప్రకటనచేస్తూ అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నామని, ఈశాన్యరాష్ట్రంలో జరుగుతున్న హింసను కట్టడిచేయడంలో కేంద్రం, రాష్ట్రం విఫలం అయ్యాయన్నారు.

23-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:19 AM Page 1



# రాష్ట్రానికి, యువతకు భవిష్యత్ లేకుండా చేసిన జగన్‌రెడ్డి

## - విశాఖ తుర్లవాడ కొండ భూమిని ఎ2కి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం

## - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యన్నపాత్రుడు

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** దోపిడీతో రాష్ట్రానికి, యువతకు భవిష్యత్ లేకుండా చేసిన జగన్‌రెడ్డి వినాశకరపాలనతో ఎంతో పేరు ప్రఖ్యాతులు, విలువైన ఖనిజసంపద, ప్రకృతి వనరులున్న ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చూశాక కూడా మేధావులు, విజ్ఞులు, ప్రజా సంఘాలు, ప్రజలు స్పందించక పోతే ఎలాగని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు.. మంగళవారం ఇక్కడ పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వల్లో సమర్థంగా పనిచేసిన అనేకమంది ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు జగన్‌రెడ్డి విధానాలను, ప్రభుత్వం దోపిడీని ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అన్నారు.. రాష్ట్రంలో జరిగే దోపిడీపై ప్రజలందరూ గట్టిగా పాలకుల్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు.. విశాఖలో విజయసాయిరెడ్డికి, భీమునిపట్నం ప్రాంతంలో రూ.300 కోట్ల విలువైన తుర్లవాడ కొండ భూమిని కట్టబెట్టేందుకు జగన్ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు.. తుర్లవాడ కొండ ఈ ప్రాంతంలో ఎంతో పవిత్రమైంద న్నారు.. విశేషమైందన్నారు.. ఆ కొండపై దేవుని పాదాలు ఉన్నాయని అక్కడి ప్రజలు విశ్వసిస్తుంటారని అన్నారు. అలాంటి కొండను కబ్జా చేయటానికి విజయసాయిరెడ్డి అతని గ్యాంగ్ సిద్ధమైందన్నారు. రెండు రోజులక్రితం ఆయన కొండను పరిశీలించటానికి వెళ్లినపుడు అక్కడి ప్రజలకు అనుమానం వచ్చిందన్నారు.. ఆ తర్వాత ప్రభుత్వ సహకారంతో ఆ కొండను కబ్జా చేయటానికి సిద్ధమయ్యారని అర్థమైందన్నారు. ఆయన కూతురు ప్రైవేటు యూనివర్శిటీని కడుతుందని కాబట్టి దానిపై 120 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వానికి దరఖాస్తుచేశారన్నారు. సదరు దరఖాస్తుపై అధికార యంత్రాంగం ఆఘమేఘాలపై స్పందించి, చకచకా ఫైల్‌సిద్ధం చేసి సిఎం ఎందుట ఉంచిందన్నారు. విశాఖ సమీపంలో ఉన్న ఆ కొండ భూమి ఎకరం రూ.2నుంచి రూ.3కోట్లు ఉంటుందని, 120 ఎకరాలు రూ.300 కోట్ల వరకు విలువ ఉంటే. కేవలం రూ.20 కోట్ల నామమాత్రపు ధరకే జగన్‌రెడ్డి దాన్ని ఆయనకు కట్టబెట్టటానికి సిద్ధమయ్యారని దుయ్యబట్టారు.



# లోకేష్ నన్ను చంపాలనుకుంటున్నారు

## అందుకే పరువు నష్టం కేసు వేసాను - పోసాని కృష్ణ మురళి సంచలన ఆరోపణలు

**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిపై రాష్ట్ర చలనచిత్ర,నాటక,టీవీ రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్,చలనచిత్ర నటుడు పోసాని కృష్ణ మురళీ సంచలన ఆరోపణలు చేసారు.పరువు నష్టం దావా కేసు వేసి,తనను మంగళగిరి కోర్టు తిప్పుతూ అదును చూసి,తనను హత్య చేయాలని లోకేష్ ప్రయత్నిస్తున్నారని అబియోగించారు.ఇందుకు తన వద్ద బలీయమైన ఆధారాలున్నాయన్నారు.తనను చంపేందుకు లోకేష్ ప్లాన్ చేసారని,తాను చావుకు భయపడనన్నారు.ఒక వేళ తాను చనిపోతే అందుకు లోకేష్ బాధ్యుడన్నారు.లోకేష్‌పై తాను చేసిన ఆరోపణలన్నింటికి ఆధారాలున్నాయన్నారు.మంగళవారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోసాని తనదైన శైలిలో టీడీపీపై విరుచుకుని పడ్డారు.టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తనపై పరువు నష్టం దావా వేయడంపై స్పందిస్తూ చంద్రబాబు అక్రమాలు బయట పెట్టినందుకే తనపై పగబట్టి ఆయన,ఆయన కొడుకు నారా లోకేష్‌లు తనపై రూ .4కోట్లకు పరువు నష్టం దావా వేసారు.ఇలా చేయడం ద్వారా తనను మంగళగిరి కోర్టు తిప్పాలన్నది వాళ్ళ ఆలోచన అన్నారు.ఆయా సందర్భాలో అవకాశం చూసి,తనను చంపేందామనుకుంటున్నారు.తాను ఎవ్వరికి భయపడనన్నారు.కంతేరులో తాను 18 ఎకరాలు కొన్నారని తాను అన్నందుకు తనపై ఈ కేసు వేసారన్నారు.ఆల్‌ఖైదా పేరు చెబితే బిన్‌లాడెన్ గుర్తుకు వచ్చినట్లు హెరిటేజ్ అంటే చంద్రబాబు గుర్తుకు రాడా ? అన్నారు.హెరిటేజ్ ఆస్తులు నీవి కావా? అన్నారు.హెరిటేజ్ సంస్థ పేరుతో భూములు కొన న్నమాట నిజం కాదా? అన్నారు.అసలు లోకేష్ ఎవరిపై విమర్శలు చేయలేదా ? బూతులు మాట్లాడలేదా అని ప్రశ్నించారు.ఇందుకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు.సీఎం జగన్‌పై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన లోకేష్‌పై పరువు నష్టం దావా వేయకూడదా? అని పోసాని నిలదీసారు.లోకేష్ పీఏ చైతన్య తనకు ఫోన్ చేసాడన్నారు.టీడీపీలోకి ఆహ్వానించాడనా న్నరు.తాను అమ్ముడు పోయే వ్యక్తిని కాదన్నారు.వైఎస్ జగన్ వ్యక్తిత్వం నచ్చి ఆయన చెంతకు చేరానన్నారు,తన జీవితాంతం వైఎస్ జగన్ వెంట ఉంటానన్నారు.చావుకు భయపడని వ్యక్తిని తానన్నారు.ఏ వ్యవస్థనైనా మేనేజ్ చేయగల సమర్థుడు చంద్రబాబు అన్నారు.అందుకే ఎన్ని కేసులున్నా జైలుకు వెళ్ళలేదన్నారు.పుంగనూరులో ఏకంగా పోలీసులపై కుడా హత్యా ప్రయత్నం చేసారన్నారు.కొంతమందికి కులం పిచ్చి ఎక్కించి నన్ను తిట్టిస్తున్నారు.సీఎం జగన్ కాన్వాయ్ వెళ్ళినప్పుడు పసుపు నీళ్ళతో కడిగించారు,ఇదీ దేనికి సంకేతమన్నారు.సీఎం విషయంలో ఇలా జరిగితే సామాన్య పరిస్థితేమీటీ? అన్నారు.కులాభిమానం ఉండొచ్చు, దురాభిమానం ఉండకూడదన్నారు. గెలిచిందెవ్వరైనా,ముఖ్యమంత్రి ఎవ్వరైనా, ప్రజలకు మంచి చేస్తున్నారా!లేదా అన్నదే చూడాలన్నారు. పెద కాకానిలో నాకు 16 ఎకరాలు ఉన్నాయని టీడీపీ ఆరోపించిందనా న్నరు.



# చిరంజీవి అభిమాని పొర్లు దండాలతో తిరుమలకు



తిరుమలకు శ్రీవారి మెట్టు మార్గంలో పొర్లు దండాలతో వెలుతున్న ఈశ్వర్

**చంద్రగిరి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న పద్మశ్రీ చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమాని తిరుమల శ్రీవారి దర్శనానికి పొర్లు దండాలతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.రామచంద్రాపురం మండలం బలిజపల్లికి చెందిన ఈశ్వర్ మెగాస్టార్ చిరంజీవికి వీరాభిమాని కావడంతో ఏటా ఆయన పుట్టిన రోజున వివిధ పుణ్యక్షేత్రాలలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగానే ఈ ఏడాది మంగళవారం రోజున శ్రీవారి మెట్టు మార్గంలో పొర్లు దండాలతో తిరుమలకు చేరుకున్నారు.ఈ క్రమంలో శ్రీవారి మెట్టు వద్ద స్వామివారి పాదాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.తన మిత్రుల సహాయంతో శ్రీవారి మెట్టు మార్గంలోని 2388 మెట్లపై పొర్లు దండాలతో తిరుమలకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2003 నుండి చిరంజీవి,వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పలు దేవాలయాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గతంలో సైకిల్‌పై తిరుమల కొండకు యాత్ర సాగించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం చిరంజీవి మోకాళ్ల శస్త్ర చికిత్స చేసుకున్నందున ఆయన త్వరగా కోలుకోవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ పొర్లు దండాలతో మొక్కులు తీర్చుకుంటున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు భారీ విరాళాలు



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులు కాలినడకన మెట్లమార్గంలో నడచివచ్చే వారి లగేజీలతో పాటు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్లద్వారా ఆలయంలోనికి చేరుకునే భక్తుల విలువైన లగేజీలను సులభంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు టిటిడి నూతన విధానం అమలులోకి వచ్చింది. ఈ నూతన విధానం సాఫ్ట్‌వేర్ కోసం బెంగుళూరుకు చెందిన దాత వేణుగోపాల్ కోటిరూపాయలు, హైదరాబాద్‌కు చెందిన ట్రాక్ ఇట్ సంస్థ సిఇఒ వేదాంతం సోమశేఖర్ 17లక్షలు, హార్డ్‌వేర్ కోసం చెన్నైకి చెందిన చార్లెస్ మార్టిన్ 2కోట్లు రూపాయలు విరాళంగా అందించినట్లు టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్ వెల్లడించారు. లగేజీ,మొబైల్ డిపాజిట్, డెలివరీని ఇకేచోట చేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ వల్లీదేవసేన సుబ్రమ్మాణ్య స్వామివార్ల కళ్యాణోత్సవం



**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 22, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఉపాలయంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రమ్మాణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్టి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు పాల్గొన్నారు.

# ఎపిపిఎస్‌సి గ్రూప్-1లో తప్పుడు ధృవపత్రాలు సమర్పించిన వ్యక్తిపై కేసు నమోదు

**విజయవాడ క్రైం,ఆగస్టు 21,ప్రభాతవార్త** ఎపిపిఎస్‌సి గ్రూప్-1లో సెలక్ట్ అయి ఇంటర్వ్యూలో తప్పుడు ధృవపత్రాలు దాఖలు చేసిన అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కొత్తవారి పల్లి,గుండవనపల్లి గ్రామానికి చెందిన ఎ.లోకేష్‌ను అరెస్ట్ చేసినట్లు సౌత్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపిపిఎస్‌సి గ్రూప్-1 పరీక్షలలో ఫేక్ మెజర్మెంట్స్ సర్టిఫికెట్లను దాఖలు చేశాడని వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎపిపిఎస్‌సపిలో గ్రూప్-1 పోస్టుల కోసం మొత్తం 111 పోస్టులకు నోటిఫికేషన్‌ను గత సంవత్సరం జారీ చేసినట్లు వివరించారు. ఈ నెల 2 నుండి 11 వరకు కమీషన్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. అభ్యర్థి అయిన అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కొత్తవారి పల్లి పోస్టు,గుండవనపల్లి గ్రామానికి చెందిన ఎ.లోకేష్ ఈ నెల 9న ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. అనంతరం ఈ నెల 10న ఇతరులతో కలిసి వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ లోని గవర్నమెంట్ ఆస్పత్రికి రిఫర్ చేయగా అతను అదే రోజున వైద్య పరీక్షకు హాజరై,167.7 సెం.మీ.ఉన్నట్లుగాను, అందువల్ల అతను యూనిఫాం సేవలకు అర్హులని ప్రకటించినందున తప్పుడు ఎత్తు ధృవీకరణ పత్రాన్ని పొందినట్లుగా గుర్తించిన కమీషన్ లోకేష్‌ను ఈ నెల 12న వేర్వేరు వైద్య అధికారుల నుండి సెకెండ్ మెడికల్ ఒపీనియన్ కోసం జిజిహెచ్,విజయవాడకు పంపారు.వారిచ్చిన ధృవీకరణ పత్రం ప్రకారం అతను 167 సెం.మీ కంటే తక్కువ ఎత్తు ఉన్నాడు. ఈ విధంగా వేర్వేరు కొలతలతో జారీ చేసిన మెడికల్ సర్టిఫికెట్‌లు ఉన్నందున,ఎపిపిఎస్‌సి సరైన ఎత్తును నిర్ధారించుకోడానికి అదే రోజున పోలీసు అధికారులు,లీగల్ మెట్రాలజీ సహాయంతో ఎత్తును మరోసారి కొలిచేందుకు అతని కేసును విజయవాడ పోలీసు అధికారులకు రిఫర్ చేశారు. తదుపరి పోలీసు,




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

లీగల్ మెట్రాలజీ చేసిన సర్టిఫికెట్ ప్రకారం ఎత్తు చాలా తక్కువగా ఉన్నందున తద్వారా అభ్యర్థి లోకేష్ పబ్లిక్ పరీక్షణ నిర్వహణ ప్రక్రియలో తప్పుడు ధృవపత్రాలను సమర్పించి ఉద్యోగం పొందడం కోసం ఎపిపిఎస్‌సి వారి కార్యకలాపాలను నిరోధించడం వలన సదరు అభ్యర్థిపై పోలీస్ వారికరిచ్చిన ఫిర్యాదు పేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేకు లోకేష్‌పై ఎపి మాల్‌ప్రాక్టీసెస్ నిరోధక చట్టం,ఇతర సంబంధిత చట్టాల సెక్షన్‌ల క్రింద సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసామని ఆయన తెలిపారు.కేసు లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఇంకా దీనిలో ఎవరెవరి ప్రమేయముందో దర్యాప్తులో తేలనుందని ఆయన తెలిపారు.

# టిడిపి అధికారంలోకి రాగానే ఇసుక, సిమెంట్, ఇనుముధరలు తగ్గిస్తాం : నారా లోకేష్

**గన్నవరం(కృష్ణా), ఆగష్టు 22, ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక, సిమెంట్, ఇనుము ధరలు తగ్గించి, ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్న భవననిర్మాణ కార్మికులకు ఊరటకల్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. తప్పులు చేసే అధికారులు, వై.కాంగ్రెస్ నాయకుల్ని వదలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. చేసిన తప్పులకు దండన తప్పదని టిడిపి నాయకులు, కార్యకర్తలను వేధించిన వారికి తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం సాయంత్రం గన్నవరంలో జరిగిన భారీ బహిరంగసభలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రసంగిస్తూ జగన్ పాదయాత్రకు తమ ప్రభుత్వంలో పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వటంతోపాటు భారీ భద్రత కల్పించామని, అదే తాను పాదయాత్ర చేపడితే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని ఆరోజే చెప్పానని భయం అనేది తన రక్తంలోనే తేల్చిచెప్పారు. తాను పాదయాత్ర చేస్తుంటే జగన్‌కి కాలునొప్పి రావటం ఏమిటని ప్రశ్నించారు. యువగళం పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి కాలుని గోడకి కొట్టడంతో కాలు నొప్పి వచ్చిందేమో అన్న అనుమానం వ్యక్తం చేసారు. విద్యాలవాడ అయిన విజయవాడ, కనకదుర్గమ్మ, గుణదల మేరిమాత ఉన్న ఈకృష్ణాజిల్లాలో ఎన్‌టిఆర్ జన్మించిన ఈజిల్లా మనుమడిగా, ఈజిల్లా అల్లుడిగా ఈజిల్లాలో పాదయాత్ర చేయటం ఆనందంగా ఉందన్నారు. జగన్ ఇసుక తింటున్నాడని, ప్రతిరోజూ ఇసుక ద్వారా జగన్ రూ.3కోట్లు దండుకుంటున్నాడని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.700వందలకు ఇచ్చేవారిమని, ఇప్పుడు ట్రాక్టర్ రూ.5వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక, సిమెంట్, ఇనుము ధరలు తగ్గించి భవననిర్మాణ కార్మికులకు ఊరట కల్పిస్తామని హామీ ఇచ్చారు. తిరుమల కాలిదారిలో చిరుతలు దాడి చేస్తున్నాయని కాలిదారిని మూసేస్తామంటున్నారని లేకుంటే భక్తులకు కర్రలు ఇస్తామంటున్నారని, తాడేపల్లి జగన్ ఇంట్లో పులిని వదులుతానని ఈకర్రలతో జగన్ పులిని తరమాలని చలోర్తులు విసిరారు. కరంటు చార్జీలు 9సార్లు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారని ఆరోపించారు. కరంటుబిల్లు పట్టుకుని బిల్లులోని వివరాలను వెల్లడిస్తూ 18 యూనిట్లుకి కరెంటు చార్జీలు రూ.72 కాగా ఇతర చార్జీలు కలిపి మొత్తం రూ.365లుకి చేరిందని ధ్వజమెత్తారు. ఆర్టీసి చార్జీలు, మద్యం ధరలు పెంచటంతోపాటు అన్నిధరలు పెరిగి ప్రజలపై మోయలేని బారం మోపారని నిప్పులు చెరిగారు. భవిష్యత్‌కు గ్యారంటి పేరుతో తాము అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే పధకాలను వివరించారు. మహిళలను తమ ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. జాబ్‌క్యాలెండర్ ఇవ్వలేదని నిరుద్యోగులకు మోసం చేసారని మండిపడ్డారు. నిరుద్యోగ యువతీయువకులకు తాము అధికారంలోకి రాగానే ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో మొత్తం కలిపి 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఓవైపు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఒక్కోరైతుకు రూ.2.45లక్షలు రుణం ఉందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతిరైతుకి సంవత్సరానికి రూ.25వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. బిసిలకు ఈప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, తాము అధికారంలోకి వచ్చిన బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. కార్పోరేషన్‌లను బలోపేతం చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో దళితులపై దౌర్జన్యకాండ కొనసాగుతుందని, 27సంక్షేమ పధకాలు నిలిపివేసారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టిలపైనా దాడులు జరుగుతున్నాయని వారిని ఆదుకుంటామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయలేదని, ప్రతినెల ఒకటవతేదీ జీతాలు ఇవ్వాలని వేడుకునే దుస్థితికి జగన్ వచ్చారని మండిపడ్డారు. పోలీసులకు రావాల్సిన ఎలవెన్స్‌ల్లో కోత విధించారని వాటిని జిఓ నెంబర్ 79ని రద్దుచేస్తామని హామీ ఇచ్చారు. పందికి పాండ్స్ వాసన తెలియనట్లే వై.కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి తెలియని నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా గన్నవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కంపెనీల వివరాలను వెల్లడించారు. తమ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని విజయవాడలో 100 కిలోమీటర్లు వరద కాలువలు తవ్వామని చెప్పారు. సాగునీటి ఇబ్బందులు తొలగించటానికి రూ.4900కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పధకాన్ని చేపట్టగా దానిని నిలిపివేసాడని ఆరోపించారు. బస్టాండ్ మాదిరిగా ఉన్న గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయస్థాయికి తీసుకువెళితే విమానాశ్రయం ముందు మొక్కలను కూడా బతికించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. కృష్ణాజిల్లా అభివృద్ధి చేసింది ఎవరో చర్చకు వై.కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. సన్నబియ్యం సన్నాసి శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించాడని, రానున్నది తమ ప్రభుత్వమేనని గుడివాడలో కట్‌డ్రాయర్‌తో తిప్పుతానని హెచ్చరించారు. కొబ్బరిచిప్పల దొంగకు దేవాదాయశాఖామంత్రిని చేయటం దారుణమన్నారు. టిడిపి కంచుకోట గన్నవరం ఈనియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టిడిపి అని పేర్కొన్నారు. తాము చేసిన తప్పువల్ల పిల్లసైకో ఇక్కడ ఎమ్మెల్యే అయ్యాడని మరోసారి తాము ఈ తప్పుచేయమని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంపై దాడులు చేయటంతోపాటు, తన గెలుపుకు కృషిచేసిన నాయకులను అక్రమకేసులు పెట్టి వేధించారని, పిల్లసైకోకి షాక్ ట్రీట్‌మెంట్ తప్పదని వంశీని ఉద్దేశించి వాఖ్యానించారు. తమ పార్టీ నాయకులు కార్యకర్తలను వేధించిన నాయకులకు దండన తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 16స్థానాల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తాము రాగానే అమరావతిని పూర్తి చేయటంతోపాటు, విజయవాడలో అండర్‌గ్రౌండ్ డ్రేనేజి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలు నాయకులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న పోలీసులు, అధికారులకు దండన తప్పదని హెచ్చరించారు. ఎర్రడైరీలో తప్పులు చేస్తున్న అధికారుల పేర్లు నమోదు చేస్తున్నాని అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సంగతి చూస్తానని హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెరువక లోకేష్ బహిరంగసభకు స్థలం ఇచ్చిన భూ యజమానులను లోకేష్ శాలువాలు కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు యార్లగడ్డ వెంకట్రావ్, కొనకళ్ళ నారాయణరావు, పత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమా, వర్ల రామయ్య, రావి వెంకటేశ్వరావు, పంచుమర్తి అనురాధ, యలమంచిలి బాబూరాజేంద్రప్రసాద్, గద్దె రామ్మోహనరావు, గద్దె అనురాధ, మండలి బుద్ధప్రసాద్, బొండా ఉమామహేశ్వరావు, చింతమనేని ప్రభాకర్, బుద్దా వెంకన్న, చింతకాయల అయ్యన్నపాత్రుడు, జలీల్‌ఖాన్, పరుచూరి అశోక్‌బాబు, నిమ్మల రామానాయుడు, కంభంపాటి రామ్మోహనరావు, బేడె ప్రసాద్, కేశినేని చిన్ని, యరపతినేని శ్రీనివాసరావు, ఉగ్రనరసింహారెడ్డి, కొల్లు రవీంద్ర, కనకమేడల రవీందర్, ముద్దరబోయిన వెంకటేశ్వరావు, మాగంటి బాబు, బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు ప్రసంగించారు. బహిరంగసభకు భారీసంఖ్యలో టిడిపి కార్యకర్తలు హాజరవటంతో టిడిపి శ్రేణుల్లో జోష్‌ను పెంచింది.



# 'అరసం' జాతీయ అధ్యక్షునిగా 'పెనుగొండ' జబల్‌పూర్‌లోఘనంగా ముగిసిన 18వ మహాసభలు

**అమరావతి, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్ పట్టణంలోని సత్యరక్ష కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న అఃల భారత అభ్యుదయ రచయితల సంఘం 18వ మహాసభలు మంగళవారంతో ముగిశాయి.. వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. పలు పుస్తకాలను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మణి పూర్‌లో సాగుతున్న హింసాకాండ నివారణ, శాంతిని నెల కొల్పటంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని , సమాజ ప్రగతిని కోరుకునే రచయితలకు స్వేచ్ఛ, రక్షణ కల్పించాలని, జబల్‌పూర్‌లో నిర్మితమవుతున్న అణు కర్మాగారాన్ని తక్షణమే నిలిపివేయాలని తీర్మానంచేశారు.. కవులు, రచయితలు, తమ కలం గళానికి మరింతగా పదునుపెట్టాలని, క్లార్‌మార్క్స్, అంబేద్కర్ ఆలోచనావిధానంతో సాహిత్యం రావాలని, సామాజిక సమస్యకు అద్దంపట్టే సాహిత్యం రావాలని, కొత్తతరం రచయితలను ప్రోత్సహించాలని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.' అరసం' ఆలిండియా కమిటీ నూతన అధ్యక్షునిగా గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.. ప్రధానకార్యదర్శిగా సుఖదేవ్ సింగ్ శిర్సా మరొకరు ఎన్నియ్యారు. జాతీయ కార్యదర్శిగా తెలంగాణ నుంచి వేల్పుల నారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, వల్లూరి శివప్రసాద్ ఎన్నికయ్యారు.. ఈసందర్భంగా ఎపి ప్రతినిధులు ఎఎంఆర్ ఆనంద్, బొల్లినేని నాగార్జునసాగర్, మోతుకూరి అరుణకుమార్, శిఖా ఆకాష్, బంగారు, ఆచార్యులు, ఉప్పల అప్పలరాజు, చెరుకుమల్లి సింగా తదితరులు పెనుగొండను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



నూతన అధ్యక్షుడు పెనుగొండను సత్కరిస్తున్న చిత్రం

# రుషికొండపై ప్రభుత్వ కట్టడాలు జరగడంలో తప్పేంటో చెప్పాలి : ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ


**విజయవాడ,ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి:** రుషికొండపై ప్రభుత్వ కట్టడాలు జరగడంలో తప్పేంటో చెప్పాలని ఏపీ ఉపముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) ప్రశ్నించారు.రుషికొండపై అక్రమ కట్టడాలంటూ ఊగిపోయిన చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు ఏమీ నిరూపించారన్నారు.టీడీపీ నేత అయ్యన్న పాత్రుడికి ఇంకా మైకం దిగలేదన్నారు.ఆయన భ్రమల్లో నుంచి బయటపడలేదన్నారు.రాష్ట్రంలో టీడీపీ పని అయిపోయిందని ఈ విషయాన్ని పాత్రుడు గురించాలన్నారు.మంగళవారం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పవన్ గ్రాఫ్ తగ్గిపోయిందన్నారు.విడిగా పోటీ చేసే దమ్ములేద్నారు.టీడీపీని నమ్మే పరిస్దితుల్లో జనం లేరన్నారు.అందుకే జనసేన,టీడీపీ కలిసి పోటీ చేస్తున్నట్లు వ్యాఖ్యానించారు.ఈ విషయంలో తమ పార్టీ నైతికంగా విజయం సాధించిం దన్నా రరు. లోకేష్‌ది యువ గళం కాదన్నారు. గందరగోళ యాత్ర, యువ గళంలో బౌన్స ర్లుతో, కిరాయి కూలీలతో చేసేది పాదయాత్ర అంటారా? అని ప్రశ్నిం చారు. లోకేష్ పాద యాత్రకి రూ. 250కోట్లు ఖర్చు పెట్టార న్నారు.ఈ విష యం టీడీపీ నే చెబుతుందన్నారు .లోకేష్ పాదయా త్రతో టీడీపీ నేతలు భయపడుతున్నారన్నారు. చంద్రబాబు గతంలో ఓటర్ల విషయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఎన్నికల కమీషన్ ఓటర్ల జాబితాపై ఇంటింటి సర్వే చేస్తున్నారు.పాదయాత్ర ద్వారా లోకేష్ సాధించేదేమీటన్నారరు.ఎక్కువ కేసులు ఉన్నవారికి పదవులు ఇస్తామని లోకేష్ చెప్పడం ఎటువంటి విఫత్కర పరిస్దితులక సంకేతం అన్నారు. చంద్రబాబు పిట్టలదొర వంటి వాడన్నారు.ఆయన మాటలు ఎవ్వరు నమ్మరన్నారు.ఆయన కొత్త అవతారం రాఖీ బాబా అన్నారు.చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మోసపోరన్నారు.సీఎం జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందన్నారు.వచ్చే ఎన్నికలు తరువాత పవన్,చంద్రబాబు ప్రజలకు కన్పించరన్నారు.



# వామపక్షాలు ఎటువైపో?

**మునుగోడు ఉపఎన్నికల తర్వాత సిఎం పిలుపునకు నోచుకోని కామ్రేడ్స్ కాంగ్రెస్‌తో పొత్తు ఉండేనా? మజ్లిస్ మా మిత్రపక్షం అన్న సిఎం కెసిఆర్**

**శాలిగౌరారం 22, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సోమవారం తెలంగాణ భవన్‌లో 119 నియోజకవర్గాలకు 115 అభ్యర్థులను ప్రకటించడంతో వామపక్షాలకు సిఎం కెసిఆర్ నుంచి ఊహించని షాక్ తగిలింది. అనుకున్నాదొకటి అయిందొకటి అన్న చందంగా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్‌లు ఉన్నాయి. నియోజకవర్గాల్లో వామపక్షాలకు క్యాడర్ ఉంది. గతంలో పలు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహించాయి. తెలంగాణలో బిజెపిపై బలంగా పోరాడేది బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఆ స్థితిలో లేదని వామపక్షాల అభిప్రాయం. అందులో భాగంగా ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఐ, సిపిఎం మద్దతు ప్రకటించింది. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓడించడంలో కీలక పాత్ర పోషించాయి. మునుగోడు ఉప ఎన్నిక కోసమే బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సిపిఎం, సిపిఐలతో పొత్తు పెట్టుకున్నారని ఆ తర్వాత వామపక్షాలను పట్టించుకోవడం లేదని పార్టీ అగ్ర నేతలే బహిరంగ విమర్శలు చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల సిపిఐ చేపట్టిన ప్రజా పోరు యాత్రలు సిఎం కెసిఆర్ ఏకపక్ష ధోరణి ఎంతో ప్రమాదకరమని ఏరు దాటే దాకా ఓడ మల్లయ్య అని ఏరు దాటాక దోడ మల్లయ్య అనే తీరు కెసిఆర్‌ది అని సిపిఎం జాతీయ కార్యదర్శి ఘాటుగా వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ అధిష్టానంపై సిపిఐ అసంతృప్తిని చెప్పకుండానే చెప్పినట్టుగా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో వామపక్షాలకు కంచుకోటలాగా ఉండేది.



# జాబిలిపై చంద్రయాన్ -3 నేడే ల్యాండింగ్

- ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ - చంద్రుని దక్షిణ ధృవంపై వాతావరణం అనుకూలం కూడా అవసరమే ... వాతావరణం అనుకూలం లేకపోతే ఈనెల 27న రోవర్ ల్యాండింగ్ ?

- మహానగరంలో చంద్రయాన్ -3 విజయం కోసం ప్రత్యేక పూజలు చేస్తున్న నగరవాసులు

జ్ఞానాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

భారత్ వైపు ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయి. చంద్రయాన్-3 భారత్ ఖ్యాతిని ఖండాంతరాలకు చేర్చనుందా... అంటే శాస్త్రవేత్తలు అవునని సమాధానం ఇస్తున్నారు. చంద్రుని దక్షిణ ధృవంపై కాలు మోపే తొలి దేశంగా భారత్ తన ఖాతాలో వేసుకోనుంది. చంద్రునిపై దిగిన తొలి మూడు దేశాల వరుసలో నాలుగో దేశంగా భారత్ చేరనుంది. చంద్రయాన్-3 చంద్రుని వాతావరణాన్ని తట్టుకుని జాబిలిపై కాలుమోపితే ఇస్రో సరికొత్త అధ్యయనానికి నాంధి పలుకనుంది. ఇస్రో మరో మైలు రాయిని మిగతా 11లో

కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో

# గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ రోడ్ షో




విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

న్యూఢిల్లీ కేంద్రంగా కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. మూడవ విడత గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు తరువాత మారీటైం పరిశ్రమ రూపురేఖలు మారుతాయని అంచనా వేస్తున్నారు. ఫిక్కి ఈ ఈవెంట్ కు అధికారిక భాగస్వామిగా మిగతా 11లో

# జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

- కొన్ని విభాగాలకే సమావేశం పరిమితం - కానరాని ఎమ్మెల్యేలు, ఎంపీలు, అటవీశాఖ అధికారులు

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

జిల్లాపరిషత్ సర్వసభ సమావేశం మంగళవారం ఉదయం ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ జే.సుభద్ర అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున వివిధ జిల్లాల కలెక్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సమావేశంలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానాల్లేవు. ప్రతిపక్ష పార్టీల సభ్యులు చేసిన ఆరోపణలకు వివరణ లేదు. మూడ్నెళ్ల తర్వాత నిర్వహించిన సమావేశంలోనూ అధికారులు నీళ్లు నమలడం ప్రజాప్రతినిధులు నిందించడంతోనే సరి. జిల్లాల కలెక్టర్లు సహా ప్రభుత్వాన్ని పొగడడంతోనే సరిపోయింది. ఆర్ అండ్ బీ వ్యవసాయ, సాగునీరు వైద్యం వంటి కొన్ని ప్రభుత్వ విభాగాలపై చర్చ జరిగేసరికే దాదాపు సగం సమయం ముగిసిపోయింది ఇదీ క్లుప్తంగా మంగళవారం చైర్‌పర్సన్ జలేపల్లి సుభద్ర అధ్యక్షతన నిర్వహించిన జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం తీరు ఉమ్మడి విశాఖ జిల్లాల సమస్యలపై నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇద్దరు మిగతా 9లో




# తొలిసారిగా సందర్శించిన భారత ప్రభుత్వ కార్యదర్శి మంత్రి నాగేంద్రనాధ్ సిన్హా

యావత్ రినైల్ సిబ్బంది కృషిని ప్రశంసించిన ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి


11లో



# టిడ్కో ఇల్లు పరిశీలించిన జివిఎంసి కమిషనర్


11లో

# విశాఖ ఉక్కుకు రెండేళ్ళే ఆయుర్ధాయం



ఉక్కు సెక్రటరీ సిన్హా

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఒక పక్క విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నిద్రహారాలు లేకుండా ఆందోళన చేస్తుంటే రెండేళ్లకు మించి విశాఖ ఉక్కులో ఉత్పాదకత ఉండదు...అని కేంద్ర ఉక్కు కార్యదర్శి ఎన్ఎన్ సిన్హా నిర్భయంగా ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ నుంచి దిగిన సిన్హా ఈ మాటలన్నది ఎక్కడో కాదు ప్లాంట్ ఆవరణలో నిలబడి సందర్శకుల సందేశంలో అక్షరాలా ఈ వ్యాక్యాన్ని నిర్భయంగా రాసి సంతకం కూడా చేసేశారు. ఈ ప్లాంట్ ఎంతో పరిశుభ్రంగా ఉండడమే కాదు అంతే స్థాయిలో ప్రేమగా పనిచేసే సిబ్బంది ఉన్నారు. నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రం ఈ ప్లాంట్‌ను మరో రెండేళ్ళ ఆయుర్ధాయం మాత్రమే వుంది ఇలా అంటూనే ఆర్ఐఎన్ఎల్ జాతీయ స్థాయిలో మంచి ఉత్పత్తిని సాధించాలని కోరుకుంటున్నాను అంటూ స్టీల్ కార్మికులకు శుభాకా ంక్షలు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం చూడ్డానికి వచ్చి ఈ విధంగా అభిప్రాయం రాయడంపై కార్మిక నాయకులు మండి పడుతున్నారు. అసలు ఏ ధైర్య చూసుకొని స్టీల్ సెక్రటరీ మాట్లాడారంటూ ప్రశ్నిస్తున్నారు.

# నా గుండెల్లో నా తల్లిదండ్రులకున్న స్థానం కార్యకర్తలకు ఉంది

-ఎవరి మాటలో నమ్మి నన్ను దూరం చేసుకోవద్దు - అనకాపల్లి నుంచే పోటీ చేస్తా... నా ఎలక్షన్ నిర్వహణ బాధ్యత మీదే

-ఐదు నెలల కష్టపడితే మళ్ళీ ఐదేళ్ల అధికారం మనదే - ప్రాణం పోయినా అవినీతికి పాల్పడను : మంత్రి అమర్నాథ్ వెల్లడి




9లో

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



జిల్లా కలెక్టర్, ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ చైర్మన్ డా.ఎ.మల్లిఖార్జున

డాబాగార్డెన్స్, ఆగస్టు 22, ప్రభాతవార్త

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మరింత ప్రోత్సాహకాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ చైర్మన్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లాకలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వివిధ అంశాలతో పాటు గత సమావేశంలో చర్చించిన అంశాలను చర్చించారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు అనకాపల్లి జిల్లా కోడూరు గ్రామంలో స్థల మంజూరు కోసం నిర్ణయం తీసకున్నట్టు తెలిపారు. జివిఎంసి పరిధిలో గాజువాక పరిసర ప్రాంతాల్లో 105 మంచినీటి కనెక్షన్లకుగాను 53 హస్ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేసినట్టు, మిగిలినవి త్వరలో చేయనున్నట్టు తెలిపారు. ఐలా గాజువాక, ఐలాకంచరపాలెం ప్రాంతాల్లో డంపింగ్ యార్డులో చెత్తను తరలింపునకు జివిఎంసి వాహనాల ద్వారా వారం రోజుల్లో ఏర్పాట్లు పూర్తిచేయాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ నుంచి ఐలాలకు బదిలీ కావాల్సిన సుమారు రూ.8.36.76,064 నిధులను ఈ నెలాఖరు నుంచి విడతల వారీగా మిగతా 11లో

# బైక్ దొంగకు రెండేళ్ళ జైలుశిక్ష

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

బైక్ దొంగకు రెండేళ్ళజైలు శిక్ష పడింది. పోలీసుల సమాచారం మేరకు గత ఏడాది మే నెలలో గాజువాక కణితి రోడ్డు, క్రాస్‌రోడ్ ఫిట్నెస్ జిమ్ వద్ద కెనఅనీల్‌కుమార్ అనే వ్యక్తి తన కెటిఎం బైక్‌నుపార్క్ చేసి అతనిస్నేహితుని బైక్ పైన వడ్లపూడిలో వివాహానికి వెళ్ళాడు. తర్వాత తిరిగి వచ్చి చూడగా బైక్ కనిపించకపోవడంతో గాజువాక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం ముద్దాయి పంకజ్‌కుమార్ యాదవ్ బైక్ దొంగిలించినట్టు పోలీసులు గుర్తించారు. ఈమేరకు బైక్ దొంగలించిన కేసులో విశాఖపట్నం మూడవ ఎసిఎంఎం కోర్టు నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్షరూ, 5000 జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పిపి వాణిని, కేసు ట్రయల్ జరగడంలో పురోగతి చూపించిన నగరపోలీస్ అధికారులను, కోర్టు కానిస్టేబుల్ పిసి 1273 ఎస్.శివకుమార్‌ని నగర పోలీస్ కమిషనర్ డా.సియం త్రివిక్రమ వర్మ అభినందించారు. డిజిపి ఆదేశాలను అనుసరించి ఎంతో ప్రతిస్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటి కేసులలో కోర్టులో ట్రయల్‌కు వచ్చి కన్విక్షన్ పడేంతవరకు ఉన్నతాధికారులు ప్రతీ కేసును కన్విక్షన్: పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతి ఉన్నతాధికారి 5 కేసులు మోనటరింగ్‌చేసే విధంగా ఆదేశాలు ఇచ్చామని కేసుల విషయంలో క్రమం తప్పకుండా స్టేషన్‌ఇన్స్పెక్టర్లుతో మాట్లాడుతు ఉడాలని, ఎక్కువ కేసులు గల రౌడీసీటర్స్, సస్పెక్ట్ సీటర్స్‌పై నిరంతరం దృష్టి పెట్టాలని సిపి ఆదేశించారు. ప్రతినెల కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

# లోయలో పడిన బస్సును బయటకు తీసిన షుగర్ ఫ్యాక్టరీ నానిబాబు బృందం




- బస్సును తీయడానికి తొమ్మిది గంటల పాటు శ్రమించిన సిబ్బంది - అందరి సమన్వయంతో బస్సు బయటకు తీసాం : ఆర్టీసి ఈడి పి.రవికుమార్ - నానిబాబు సభ్యుల బృందం

పాడేరు, ఆగస్టు 22,ప్రభాతవార్త

పాడేరు ఘాట్ వ్యూపాయింట్ సమీప లోయలోకి దూసుకు పోయిన పాడేరు ఆర్టీసి డిపో చెందిన బస్సును లోయలో నుంచి సుమారు తొమ్మిది గంటల పాటు గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి చెందిన నానిబాబు నేతృత్వంలో 13 మంది బృంధంతో ఎట్టికేలకు లోయలోని నుంచి బయటకు తీశారు. సోమవారం లోయలో ఉన్న బస్సును మయటకు తీయడానికి ప్రయత్నించగా వర్షం అడ్డంకిగా మారినా సాయంత్రం వరకూ బస్సు తీయడానికి ప్రయత్నించారు. అయితే భారీ వర్షంతో పాటు రాత్రి కావడంతో ప్రమాదానికి గురైన బస్సు రోజంతా లోయలోనే ఉంది. మంగళవారం ఉదయం పాడేరు ఘాట్ వ్యూపాయింట్ వద్దకు ఆర్టీసి జోన్ -1 ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పి.రవికుమార్,డిప్యూటీ చీఫ్ మేకానికల్ ఇంజనీర్ కణితి వెంకటరావు, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ డి.అప్పలనాయుడు, పాడేరు డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు ఆర్టీసి సిబ్బందితో పాటు లోయలో పడిన బస్సును మయటకు తీయడానికి గోవాడ షుగర్ ఫ్యాక్టరీ నుంచి వచ్చిన నానిబాబు నేతృత్వంలో వచ్చిన 13 మంది ఉద్యోగులు, ఆర్‌అండ్‌బి అధికారులు, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బందితో మంగళవారం ఉదయం 7గంటలకు చేరుకున్నారు. లోయలో పడిన 150 అడుగుల ఉన్న ఆర్టీసి బస్సు వద్దకు రోప్ సహకారంతో షుగర్ ఫ్యాక్టరీ నానిబాబు నాయత్వంలో సభ్యుల బృందం 13 మంది లోయలో ఇరుక్కు పోయి ఉన్న బస్సు వద్దకు వెళ్లారు.ప్రమాదానికి గురైన బస్సు పొజిషన్‌ను గమనించి ఏవిధంగా సంఘటనా ప్రదేశం నుంచి బయటకు తీయాలో బృంధ సభ్యులు చర్చించుకుని బస్సును బయటకు తీసే పనిలో నిమగ్నం అయ్యారు.బస్సు యడానికి సమీపంలో ఉన్న రోడ్డు వద్దకు చేర్చడానికి ఒక జెసిబిని అందుబాటులో ఉంచుకుని ము oదుగా బస్సుకు మిగతా 11లో



# సీతమ్మవారి మెట్టపై అల్లూరి సీతారామరాజు ఫిరమిడ్ ధ్యానమందిరం ఏర్పాటు

## ప్రతి సోమవారం ఆత్మజ్ఞాన శిక్షణా తరగతులు



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 22 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం గోపాలపట్నం గ్రామప్రాంత సీతమ్మవారి మెట్టపై అల్లూరి సీతారామరాజు పేరిట ఫిరమిడ్ ధ్యానమందిరం నిర్మాణం చేపట్టేందుకు స్థలపరిశీలన అనంతరం ఫిరమిడ్ నిర్మాణప్రదేశం వద్ద టెంకాయకొట్టి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడ ప్రదేశంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 3ఏళ్ళు తపస్సు ఆచరించినట్లు చెపుతున్నారు. నేటిఆధునిక సమాజంలో మానవుడు అనేక ఒత్తిళ్ళకు లోనై శారీరక మానశికంగా అనేక రుగ్మతలకు గురౌతున్నాడు. ఇప్పటికే దేశాలతో పాటుగా అనేక రాష్ట్రాల నలుమూలలూ ఫిరమిడ్ ధ్యానకేంద్రాల ఏర్పాటు ద్వారా అనేకమంది మానశికప్రశాంతత ధ్యానం, జ్ఞానం ద్వారా పొందుతున్నారు. ఈ నేపధ్యంలో అల్లూరిసీతారామరాజు ఫిరమిడ్ ధ్యానకేంద్రం ఏర్పాటు ద్వారా ప్రతి సోమవారం నిర్వహించనున్న జ్ఞాన శిక్షణా తరగతులతో సన్మార్గంవైపుగా మేల్కొలిపి మానవునిలో ఆశాంతిని తొలగించేందుకు ఫిరమిడ్ ధ్యానులు ముందుకు వచ్చారు. ఉదయం ఆత్మజ్ఞానంతో పాటుగా మధ్యాహ్నం ధ్యానప్రసాదం ఉంటుందన్నారు. ప్రతిపౌర్ణమి రోజున ఉదయం 6గంటల నుంచి గిరిప్రదక్షిణ, 8కిలోమీటర్లు ట్రెక్కింగ్, మధ్యాహ్నం ఆత్మజ్ఞానసందేశం అనంతరం ధ్యానప్రసాదం ఉంటుందన్నారు. గతరోజు అసురసంధ్యవేళ వరకూ అనేకమంది ధ్యానులు ఫిరమిడ్ ధ్యానమందిరం ఏర్పాటుపట్ల మంచి ఆలోచనలు చేస్తూ వాటిని ఆచరించేందుకు ఇందుకు సంభందించిన అనేక విషయాలపై చర్చించుకున్నారు. ఈ సంధర్భంగా వీరు తెలియచేస్తూ ధ్యానసాధకులకు ఈ స్థలం ఏంతోశ్రేష్టమైనదిగా తెలిపారు. ప్రశాంతమైన వాతావరణం, 3 కిలోమీటర్ల వ్యత్యాసంలో ఉన్న సముద్రంనుంచే వచ్చే చల్లనిగాలి ఇక్కడప్రదేశం వద్ద సాధకులు సాధనచేసుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. అటు కాకినాడజిల్లా తుని ఇటు అనకాపల్లిజిల్లా పాయకరావుపేటనుండి ఇక్కడ ప్రాంతం సుమారు 11 కిలోమీటర్లు దూరం ఉంటు ఒదన్నారు. అనంతరం కొంతసేపు ధ్యానం ఆచరించారు. ఈకార్యక్రమంలో ధ్యానులు ధ్యానోపాసకులు ఈదటం బాబా, రిటైర్డులెక్చరర్ రామరాజు, ఇంజనీర్ చంటిబాబు, ఎంశేషయ్య, జానకిరామయ్య, వేంపాడుకృష్ణంరాజు, రాజానగరంశ్రీను, కిషోర్, ఏసుబాబు, ప్రకాశరావు తదితరులు ఉన్నారు.

# మనసున్న మహారాజు మెగాస్టార్ చిరంజీవి

## చిరంజీవి భర్త్ డే కేక్ కటింగ్‌లో గెడ్డం బుజ్జి-గూటూరు శ్రీనివాస్

పాయకరావుపేట, ఆగష్టు 22 ప్రభాతవార్త



నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో మనసున్న మహారాజు మెగాస్థార్ చిరంజీవిగా ఆయన అభిమానులు గెడ్డంబుజ్జి, గూటూరుశ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అంగూరిలక్ష్మి శివకుమారి అన్నారు. చిరంజీవి తనబ్లడ్ బ్యాంకు ద్వారా అనేకమందికి రక్తదానాలు చేసారని అదేవిధంగా కరోనా సమయంలో అనేకమందికి ఆక్సిజన్ సిలిండర్లు సప్లైచేసి పలువురి ప్రాణాలను కాపాడారన్నారు. చిరంజీవి పుట్టినరోజు సంధర్భంగా గౌతమ్ ధియేటర్ ఆవరణలో కేక్‌కట్‌చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ చిరంజీవి ప్రత్యక్షంగా చేసే సేవా కార్యక్రమాలకంటే పరోక్షంగా అనేకమందికి సేవా కార్యక్రమాలు చేసి అనేకమంది పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సినీరంగంలో తన నటనాప్రతిభతో ఉన్నతశిఖరాలు అధిరోహించారన్నారు. చిరంజీవిని ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ ముందుకు నడవాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీశివకుమారి మాట్లాడుతూ చిరంజీవికి కష్టం విలువతెలుసునని ఆయన చిన్నస్థాయి కుటుంబంనుండి వచ్చిన వ్యక్తి అని తాను ఎమ్మెల్సీగా మరోసారి కొనసాగడానికి చిరంజీవి కారణమన్నారు. కాగా చిరంజీవి పుట్టినరోజునే పుట్టిన వ్యాపారవేత్త కంభంపాటిరమణను చిరంజీవి అభిమానులు పూలమాలవేసి సత్కరించారు. ఈకార్యక్రమాన్ని పురస్కరించుకుని అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గెడ్డం ఆకాష్, గెడ్డంచైతన్య. రాజారమేష్, చోడిపల్లిగణేష్, ఇంజరపుసూరిబాబు, ఎందుర్గాప్రసాద్, ఐఎన్‌మూర్తి, జగ్గన్నదొర, బిఎస్ఎన్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బకాయి పడ్డ జీతాలు చెల్లించాలంటూ కాంట్రాక్టు కార్మికుల నిరసన

చోడవరం, ఆగష్టు 22, ప్రభాతవార్త




పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి పడిన అయిదు నెలల జీతాలు చెల్లించాలని చోడవరం పంచాయతీ కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, జిల్లా నాయకులు కశిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైటాయించి అధికారులు తాలూకా నిరంకుశతనం వ్యతిరేకంగా జరిగిన ఈ నిరసన కార్యక్రమం పంచాయతీ అధికారులు మరియు పాలకవర్గం కాంట్రాక్టు కార్మికులకు బకాయి పడ్డ అయిదు నెలల జీతాలు ఇవ్వడంలో వైఫల్యం చెందిందని కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు అధికారులు పాలకవర్గం గుర్తించకుండా వాళ్లని జీతాలను ఇవ్వకుండా కక్ష సాధిస్తున్నారని నేటికీ కూడా పీఎఫ్, ఈఎస్ఐ లేకపోవడం వల్ల పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యానికి గురవుతున్న వైద్య సదుపాయాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చోడవరం జనాభా సుమారుగా 30వేల మంది వుండగా 65మందితో పారిశుద్ధ్య పనులు ఏయడం దుర్మార్గమైన చర్య అని అధికారులు పాలకవర్గం స్పందించి సిబ్బందిని పెంచాలని మరియు పెరిగిన జీతాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వున్న కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు పాలకవర్గ దిగివచ్చి 25వేల మొదటిగా చెల్లించడానికి వచ్చే నెల పదో తారీకు ఒకటైన జీతం ఇవ్వడానికి మరియు బట్టలు సబ్బులు పీఎఫ్ఈఎస్ఐ పంచాయతీ నుంచి కార్మికులకు కట్టడానికి ఆమోదం తెలుపుతూ రాతపూర్వకంగా ఇవ్వగా సమ్మెను విరమించి విధులకు హాజరవడానికి కార్మికులకు అంగీకరించారు. కార్యక్రమంలో పోట్నూరు అప్పారావు, గణేష్, సోమవారం అప్పలరాజు, నాగరాజు, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 28 నుంచి ఏఎస్ఆర్ జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల వాలీబాల్ పోటీలు

## స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి



అరకులోయ, ఆగష్టు 22, ప్రభాతవార్త

అరకులోయ ఏపిటిడబ్ల్యూఆర్ స్పోర్ట్స్ స్కూలు లో ఈనెల 28, 29 తేదీల్లో ప్రముఖ హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని అల్లూరి జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు స్థానిక స్పోర్ట్స్ స్కూలు ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రముఖ హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయని చెప్పారు. ఏఎస్ఆర్ జిల్లా లో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల బాలురు మాత్రమే ఈ పోటీలకు అర్హులని తెలిపారు. ఆశక్తి కలిగిన జట్లు ప్రవేశానికి 9701737424 అలాగే 9177474231 మరియు 799587433 అనె నెంబర్లను సంప్రదించాలన్నారు.

# 25న అరకులోయలో మెగా జాబ్‌మేళా

## గోడపత్రికను విడుదల చేసిన వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్

అరకులోయ, ఆగష్టు 22, ప్రభాతవార్త



అరకులోయ గవర్నమెంట్ ఐటిఐ కాలేజి లో ఈనెల 25 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి), జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సిడాప్ సంయుక్త ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా జరగనున్నట్లు వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మెగా జాబ్ మేళా కు సంబందించిన గోడత్రికను జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్ కుమార్ తదితరులతో కలిసి విడుదల చేసారు. అనంతరం చెట్టి వినయ్, ప్రశాంత్ కుమార్ లు విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకుల సౌకర్యార్థం ఈనెల 25 న ఉదయం 10 గంటల సమయంలో మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందన్నారు. ఈ మేళాలో 10 కంపెనీలు పాల్గొంటాయని, జిల్లాలోని 18 సంవత్సరాల నుండి 30 ఏళ్ళ మద్య గల అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన వచ్చునని తెలిపారు. ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, బి టెక్, మురియు ఆపై విధ్యనభ్యసించిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇంటర్వ్యూలకు బయోడేటా, ఆధార్ కార్డు మరియు సర్టిఫికేట్లు జెరాక్స్ కాఫీలతో హాజరుకావాలని తెలిపారు. ఇంటర్వ్యూల్లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు పది వేల రూపాయిల నుండి 30 వేల రూపాయిల వరకు ఇవ్వడం జరుగుతుందని వారు చెప్పారు. వివరాలకు డబ్ల్యూడబ్ల్యూ ౹డబ్ల్యూ.ఏపిఎస్ఎస్‌డిసి.ఇన్ లేదా 9491786463 లేదా 6304634447 అనే నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

# విద్య, వైద్యం, వ్యవసాయం.. మాకు ప్రధానం

## జెడ్పీసర్వ సమావేశంలో మండల సమస్యలపై గళమెత్తిన ఎంపిపి



కొయ్యూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలోని విద్య, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల సమస్యలపై ఉన్నతాధికారులు దృష్టిసారించి మండలప్రజలకు న్యాయం చేయాలంటూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశంలో కొయ్యూరు ఎంపిపి బదుగ ౹రమేష్ కోరారు. మంత్రులు అమర్నాధ్, బూడి ముత్యాలనాయుడు, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లు, జెడ్పీచైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల నేతృత్వంలో మంగళవారం జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి బదుగురమేష్ గళమిప్పి మండలసమస్యలను వారి ముందు ఏకరువుపెట్టారు. మండలంలోని వ్యవసాయానికి అవసరమైన చెక్‌ధ్యాంలను త్వరితగతిన మరమ్మతులు చేయించాలని, తద్వారా రైతులకు సాగునీరు అందించాలని కోరారు. నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఇటీవల ఎటపాక, చింతూరు తదితర వరదముంపు ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సత్వరచర్యలు చేపట్టారని, అతను ప్రత్యేకదృష్టిసారించి మండలంలోని విద్య, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల సమస్యలను పరిష్కరించగలరని తమకు విశ్వాసముందన్నారు. ఇప్పటికే మండలంలోని అనేక సమస్యలు, అగ్నిప్రమాదాలు వంటి సంఘటనలపై ప్రత్యేకదృష్టిపెట్టి పరిష్కరించారంటూ, బాధితులకు న్యాయంచేసారంటూ జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌కు సభలో ఎంపిపి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిపి రమేష్ లేవనెత్తిన సమస్యల పరిష్కారంపట్ల మంత్రులు, అధికారులు సానుకూలత వ్యక్తంచేసినట్టు ఎంపిపి రమేష్ ఒకప్రకటనలో వివరించారు.

# ఇది మౌనమా? భవిష్యత్ రాజకీయ 'వ్యూహమా?

## జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ తీరుపై ఆసక్తికర చర్చ



కొయ్యూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

నియోజవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేకగుర్తింపు తెచ్చుకున్న జిసిసిమాజీచైర్మన్, టిడిపిఎస్టీసెల్‌రాష్ట్రస్థాయినేత ఎంవివి ప్రసాద్ ఇటీవలకాలంలో కాస్త మౌనంపాటించడంపై స్థానికంగా ఆసక్తికరచర్చకు దారితీసింది. ఇది మౌనమా?లేక భవిష్యత: రాజకీయవ్యూహమా? అర్థంకాక రాజకీయ అభిమానులు అయోమయం వ్యక్తం చేస్తున్నారు. దివంగత మాజీఎమ్మెల్యే ఎంవివిసత్యనారాయణ కుమారుడుగా రాజకీయారంగేట్రం చేసిన ఎంవివిప్రసాద్ నియోజకవర్గ టిడిపిలో తనకంటూ ప్రత్యేకగుర్తింపు తెచ్చుకున్నారు. యువకుడైన ఎంవివిప్రసాద్‌కున్న ఫాలోయింగ్ గత టిడిపిప్రభుత్వ హయాంలో అతనికి జిసిసిచైర్మన్ పదవి తెచ్చిపెట్టింది. ప్రస్తుతం ఇతను నియోజకవర్గ టిడిపిలో మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరితో సమానమైన ఛరిష్మా ఉన్ననేతగా ఉన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో గిడ్డిఈశ్వరితో సహా టికెట్ రేసులో ఉన్ననేతగా టిడిపిలో పేరుసంపాదించారు. ఇతనికి పార్టీలో ప్రత్యేకంగా అభిమానగణం కూడా ఉంది. ఇటువంటి సమయంలో పార్టీకార్యక్రమాల్లో మరింత చురుగ్గా ఉండాల్సిన ఎంవివిప్రసాద్ ఇటీవల కాస్త మౌనందాల్చినట్టు కనబడుతోంది. ఎంవివిప్రసాద్ కలుగజేసుకుంటే మండలంలోని ఇటీవల జరిగిన పంచాయితీవార్డుమెంబర్ల ఎన్నికల ఫలితాలు భిన్నంగా ఉండేవేమో?నన్న చర్చకూడా లేకపోలేదు. మరి ఇది ఎంవివి ప్రసాద్ మౌనమో? లేక రాజకీయ వ్యూహమో? తెలియక అతని అభిమానులేకాక, ఇతర రాజకీయ పార్టీల నేతలు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 22 ప్రభాతవార్త

గుర్తుతెలియని వాహనం ఢీకొన్నసంఘటనలో ఒకవ్యక్తి మృతిచెందినట్లు పాయకరావుపేట పోలీసులు మంగళవారం తెలియచేసారు. గతరోజు రాత్రి 11.30సమయంలో తుని నెహ్రూనగర్ 1వ వార్డుకు చెందిన ముత్తాశంకర్రావు (41) తాండవాజంక్షన్ వద్ద రోడ్డుదాటుతుండగా ప్రమాదవశాత్తూ నక్కపల్లి నుండి తునివైపుగా వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో తీవ్రగాయాలతో శంకర్రావు మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు భార్య రూప ఇచ్చిన పిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తుసాగిస్తున్నట్లు ఎస్ జోగారావు తెలియచేసారు.

# రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం


## గర్భిణీలు బాలింతలు ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలి : హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ కొత్తవెలగలపాలెం, పాతవెలగలపాలెం గ్రామాల్లో మంగళవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. బిపి, సుగర్, గర్భివతులు, బాలింతలు కలిపి 44 మందికి యం.యల్.హెచ్.పి రమ్య వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్ గర్భవతులు, బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. ప్రసవ సమయానికి ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యసేవలను పొందాలని సుధాకర్ అన్నారు. బాలింతలు శిశు సంరక్షణలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో యం.యల్.హెచ్.పి రమ్య, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి భూముల వెంకటరమణ, ఎఎన్ఎమ్ కొప్పు శేషారత్నం, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, హెల్త్‌అసిస్టెంట్ సింగిరెడ్డి పద్ధరాజు, అంగన్‌వాడీ వర్కర్లు చిన్నతల్లి, సూర్యకుమారి, ఆశవర్కర్లు సీతాదేవి, మడకం లక్ష్మి విధులను నిర్వహించారు.

# సమాచారచట్టం హక్కు కింద పూర్తి వివరాలు అందజేయాలి



పాయకరావుపేట, ఆగష్టు 22 ప్రభాతవార్త

సమాచారచట్టం క్రింద స్థానిక ఆర్‌సిఎం చర్చి ఎదురుగా గల సర్వేనెంబర్ 137/1లో భూమికి సంభందించిన పూర్తివివరాలను తమకు తెలియచెయ్యాలని రెవెన్యూ అధికారులకు పిసిసి డెలిగేట్ జగతాశ్రీనివాస్ వినతిపత్రం అందచేసారు. ఈసర్వేనెంబర్‌లో గల 79సెంట్లు భూమిలో 40సెంట్లు ప్రభుత్వభూమి ఉందని దీనిని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఎలాంటి అనుమతులు లేకుండా కట్టడాలు నిర్మించడంతో పాటు గ్రావెల్‌కూడా తోలుతున్నారన్నారు. తక్షణం అధికారులు స్పందించి సమాచారచట్టం క్రింద ఈ సర్వేనెంబర్ ఈ భూమికి సంభందించిన పూర్తివివరాలు వెల్లడించాలని కోరారు.

# వర్షాలు కోసం గిరిజన గ్రామాల్లో కొనసాగుతున్న పూజలు



రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో వర్షాలు కోసం గిరిజన గ్రామాల్లో గ్రామదేవతలకు చేస్తున్న పూజలు కొనసాగుతున్నాయి. గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో మంగళవారం సర్పంచ్ సవిరాల చంద్రుడు, గ్రామస్థులు గ్రామ నలుమూలల వారిధిగా నీటిని పోసి గ్రామదేవతలకు పూజలను చేసారు. గంగాలమ్మ, ఏడూళ్ళమ్మతల్లి, రామాలయంలో జలాభిషేకాలను చేసి దీప, దూప, నైవేద్యాలతో పూజలను చేసి వర్షాలు కురవాలని దేవతలను గ్రామస్థులు కోరారు. దూసరపాము గ్రామంలో మంగళవారం మూడో రోజూ పట్టాలమ్మ తల్లి, వానాలమ్మతల్లిలకు పూజలను చేసారు. జలాభిషేకాలను చేసి పసుపు, కుంకుమ, గాజులుతో దేవతల విగ్రహాల వద్ద పెట్టి వర్షాలు కురవాలని గ్రామస్థులు కోరుకున్నారు. సర్పంచ్ చీడి శివ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన



ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, కనిగిరి వీరబాబు, కంచెం దుర్గ, గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులకు స్పందించిన జె.సి ఆకస్మిక పర్యటన

మాకవరపాలెం అగష్టు 22 ప్రభాతవార్త



మాకవరపాలెం తహశీల్ధార్ కార్యాలయాన్ని అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈమేరకు మంగళవారం జె.సి పర్యటనతో ఒక్కసారిగా అధికారుల్లో అలజడి చెలరేగింది. కాగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో మాకవరపాలెం మండలం నుంచి ఫిర్యాధులు రావడంతో దీనిపై కలెక్టర్ స్పందించడం వెనువెంటనే జె.సి రావడం జరిగింది. జె.సి వచ్చే సమయానికే ఫిర్యాధు దారులు తహశీల్ధార్ కార్యాలయానికి చేరుకోవడంతో అధికారుల్లో మరింత అంధోళన కలిగించింది. జె.సి వచ్చి తహశీల్ధార్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తులు పరిశీలించారు. అనంతరం స్పంధనలో వచ్చిన ఫిర్యాధులపై అధికారులను ఒక్కరొక్కరుగా పిలిపించి పిర్యాధులుపై క్షుణంగా పరిశీలించి దానిపై సంబందిత అధికారులను అమె ప్రశ్నించారు. విధులను భాద్యతగా నిర్వహించాలని ఎటువంటి అవకతవకు జరిగినా సంబందిత అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. తహశీల్ధార్ కార్యాలయంలో ఇటీవల జరుగుతున్న పరిణామాలుపై జాయింట్ కలెక్టర్ పూర్తిస్థాయిలో దృష్టిచారించినట్లు స్పష్టమౌతుంది. మంగళవారం సుమారు మూడు గంటల పాటు పరిశీలించిన అమె తహశీల్ధార్ ప్రసాద్‌తో పాటు ఇతర సిబ్బందిని అమె తీవ్రస్థాయిలో అగ్రహం వ్యక్తపరిచారు. సర్వేవకరిచేసి వేరొకరు పేరున అన్-లైన్ నమోదు చేయడం పట్ల జె.సి తీవ్రఅసహనం వ్యక్తపరుస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావలసిందిగా అదేశించారు.

# వాలంటీర్లతో రివ్యూ సమావేశం నిర్వహించిన పంచాయితీ ఈవో చంద్రశేఖర్

పాయకరావుపేట, ఆగష్టు 22 ప్రభాతవార్త



సచివాలయం-1పరిధిలోని వాలంటీర్లతో స్థానిక మేజర్ పంచాయితీ ఈవో చంద్రశేఖర్ మంగళవారం సచివాలయం ఆవరణ లో రివ్యూసమావేశం నిర్వహించారు. రివ్యూ సమావేశంలో కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పాలవెల్లువ కార్యక్రమం పట్ల వాలంటీర్లతో చర్చించారు. ఈస్కీం యొక ఉద్దేశ్యాలను వాలంటీర్లకు వివరించారు. అదేవిధంగా వాలంటీర్లంతా బాధ్యతగా పనిచేసి ప్రభుత్వపధకాలకు అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా అందించాలన్నారు. విధినిర్వహణలో ప్రజల్లో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమస్థా సాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విఓఏలు కొనసాగింపుపై తీర్మానాలను అందించండి : వెలుగు ఏపిఎం ఆదినారాయణ



రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదవరం డివిజన్ రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం మంగళవారం మండల సమైఖ్య అద్యక్షులు కొనకం వరలక్ష్మి అద్యక్షతన జరిగింది. గ్రామమహిళా సమైఖ్యలో పనిచేస్తున్న విఓఏలు మూడు సంవత్సరాలు పూర్తయ్యితే వారిని తిరిగి కొనసాగిస్తున్నారా లేక కొత్త వారిని నియమించుకుంటున్నారా అనే విషయంపై విఓ తీర్మాన కాఫీలను మండల మహిళా సమైఖ్య కార్యాలయానికి అందించాలని వెలుగు ఏపియం ఆదినారాయణ విఓ లీడర్లుకు సూచించారు. ప్రతీ ఇంటా పెరట్లో కూరగాయలు పెంచుకుని వాటిని వినియోగించుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని హెచ్‌డి సిసి నిర్మల అన్నారు. ఆకుకూరలు తయారు చేసి ఆహార పదార్థాలకు వినియోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిర్మల అవగాహన కల్పించారు. రైతు ఉత్పాదక సంఘాల్లో 15 మంది మహిళలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వివరాలను ఇవ్వాలని సిసిలకు ఏపియం సూచించారు. అభయ హస్తం, ఆదరణ.2, హెచ్‌డి రికవరీ, కొత్త అప్పులు మంజూరుపై సమావేశం కొనసాగింది. ఈకార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షులు కొనకం వరలక్ష్మి, సెక్రటరీ పూసం లింగమ్మ, ట్రెజరర్ బీరబోయిన జోగారత్నం, జాయింట్ ట్రెజరర్ సాయిపురెడ్డి దేవి, సిసిలు పూర్ణిమ, నిర్మల, గౌరమ్మ, సింహాచలం, సూర్యనారాయణ, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, విఓ లీడర్లు పాల్గొన్నారు.

# సారా బట్టీపై దాడి : 50 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం : 10 లీటర్లు సారాతో వ్యక్తి అరెస్టు

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ ఒగిపాలెం గ్రామ శివారున అటవీప్రాంతంలో ఉన్న సారాబట్టీపై మంగళవారం ఉదయం జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాదరావు ఆద్వర్యంలో పోలీసులు దాడులను చేసి 50 లీటర్లు బెల్లం ఊటను ద్వంసం చేసారు. 10 లీటర్లు సారాతో ఒగిపాలెం గ్రామానికి చెందిన ఓవ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్‌లు సురేష్, ప్రసాద్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు..

# ఎపిఆర్ కళాశాల కిచెన్ హెల్పర్ సత్యవతి మృతి

రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై కిచెన్‌హెల్పరుగా పనిచేస్తున్న రాజవొమ్మంగి కన్నయ్యమ్మపేటకు చెందిన పాతర సత్యవతి (40)సం. మంగళవారం నర్సీపట్నం ఏరియా హాస్పటల్‌లో వైద్యసేవలు పొందుతూ మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. మంగళవారం జ్వరంతో రాజవొమ్మంగి పిహెచ్‌సికి తీసుకుని వెళ్ళగా. డా.లిఖిత వైద్యపరీక్షలను చేసి వైద్యసేవలు అనంతరం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసారు. అక్కడ వైద్యసేవలు పొందుతూ మరణించడం జరిగింది. ఎపిఆర్ ప్రిన్సిపాల్ సలోమి, లెక్చలర్లు సత్యవతి మృతి పట్ల నివాళులను అర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

# వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలను పాటించాలి



రాజవొమ్మంగి, అగష్టు 22, ప్రభాతవార్త

వాహనాలు నడిపేటప్పుడు నిబందనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని వాహనదారులకు రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్ సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి సెంటర్ వద్ద వాహన తనిఖీలను నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపరాదని జాన్‌కుమార్ వెల్లడించారు. రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలను విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్, ఎపియస్ పోలీసులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు పూర్తిస్థాయి నిర్మూలనలో ప్రజాప్రతినిధుల కీలకపాత్ర పోషించాలి

## ప్రజా ప్రతినిధుల సహకారం పేరిట పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలనచేయాలంటే ప్రజాప్రతినిధులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు , సభ్యుడు డా.గొందుసీతారాం తెలిపారు. మంగళవారం జిల్లాపరిషత్ సమీక్షా సమావేశంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఐటి పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, విశాఖజిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపఠాన్‌సెట్టి, ఎఎస్సార్ జిల్లా కలెక్టర్‌సుమిత్ ఆధ్వర్యంలో జిల్లాల్లో గల జెడ్పీటిసి, ఎంపిపిలు, జిల్లా, మండల స్థాయి అధికారులతో బాల్యవివాహాలు నిర్మూలన కోసం చేపట్టాల్సిన చర్యలు కార్యక్రమాలపై విశదీకరించారు. బాల్య వివాహాల నిలుపుదలలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సహకారం పేరిట రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి కేసలిఅప్పారావు, సీతారాంలు మాట్లాడుతూ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అధికారుల, అనధికారులు, ప్రజా ప్రతినిధులు బాలలతో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్తలు, సంఘాలతో అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలోప్రభుత్వం బాల్య వివాహాలునిర్మూలనకోసం జిఒ నంబర్ 31 తీసుకుని రావడం జరిగిందని దీనిలో వార్డు, గ్రామస్తాయిలోగల మహిళా సంక్షేమ కార్యదర్శులకు కన్వీనర్‌గా భాధ్యతలను అప్పగించడం జరిగిందని గుర్తుచేసారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అన్ని జిల్లల్లోని నియోజకవర్గాల పరిధిలో మహిళా పోలీస్ సిబ్బందితో బాల్యవివాహాల నిర్మూలనకోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలనురూపిందించి అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. శతశాతం లక్ష్యంనెరవేరాలంటే స్తానికసంస్తల ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు ఎంతో అవసరమని తమ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ భావిస్తున్నట్టు తెలిపారు. పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌లులేకుండా అధికారులుచర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో బాలల మత్తుపదార్థాలు వినియోగం కమిషన్ దృష్టికిరావడం జరిగిందని, దీనిపై జిల్లాయంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిషత్ సిఇఒ శ్రీరామ్మూర్తి, మహిళా శిశుసంక్షేమ విభాగం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ బి.అనూరాధ, విశాఖసిడిఎస్, పిడి వెంకటేశ్వరి, అనకాపల్లి పిడిలు జిల్లా బాలల సంరక్షణాధికారి రమేష్, పిఒఎన్‌ఐసి.మమత, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కోస్టల్ రైడర్స్ జట్టు విజయం

**-ఏపీఎల్ -2 మ్యాచ్‌లో తలపడిన గోదావరి టైటాన్స్ కోస్టల్ రైడర్స్**

**-మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇ.ధరణికుమార్**

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఆంధ్ర క్రికెట్ ఆధ్వర్యంలో వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఏపీఎల్ సీజన్-2 మ్యాచ్ మంగళవారం మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో గాదావరి టైటాన్స్ కోస్టల్ రైడర్స్ జట్టు తలపడ్డాయి. 35పరుగుల తేడాతో కోస్టల్ రైడర్స్ విజయం సాధించింది. తొలుత టాస్ గెలుచుకున్న గోదావరి టైటాన్స్ ఫీల్డింగ్ ఎన్నుకొని బరిలోకి దిగారు బ్యాటింగ్ తీసుకున్న కోస్టల్ రైడర్స్ జట్టు బ్యాట్స్మన్లు 20ఓవర్లలో 9వికెట్లను కోల్పోయి. 173పరుగులు సాధించారు. ఓపెనర్ బ్యాట్స్ మ్యాన్‌గా దిగిన ధరణి కుమార్ 32బంతుల్లో 3సిక్స్‌లు 8ఫోర్లు తో 59పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. అనంతరం మిడిల్ ఆర్డర లో దిగిన ఎం హార్షవర్ధన్ 22 బంతుల్లో 35 పరుగులు చేశారు. మిగతా వారంతా సమష్టిగా రాణించలేక పోయారు. దీంతో 173 పరుగులు టార్గెట్ ను గోదావరి టైటాన్స్ జట్టు ముందు నిలిపారు. బ్యాటింగ్ బరిలోకి దిగిన గోదావరి టైటాన్స్ మ్యాన్ లు గడిచిన 18.1ఓవర్లలో 138పరుగులు మాత్రమే చేసి ఆల్ ఔట్ అయ్యి ఓటమి పాలయ్యారు. 3వ స్థానంలో దిగిన ఎం



హేమంత్‌రెడ్డి మాత్రమే 4సిక్స్‌లు, 5ఫోర్లుతో 49బంతుల్లో 58పరుగులు చేశాడు. మిగతా జట్టు సభ్యులు అంతగా రాణించ లేకపోయారు. కోస్టల్ రైడర్స్ జట్టు బౌలర్లు అందరూ సమిష్టిగా రాణించి గోదావరి టైటాన్స్ జట్టుని 138 పరుగుల వద్ద ఆల్ ఔట్ చేశారు. 35పరుగుల వద్ద ఆల్ ఒట్ చేశారు. 35పరుగుల తేడాతో కోస్టల్ రైడర్స్ విజయం కైవసం చేసుకుంది.

# ఓ నేతన్నా మేలుకో-హక్కుల సాధనకై...

**- ఆగస్టు 27న ఛలో గాజువాక**

**- ఏపీ ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనంద్‌ప్రసాద్ పిలుపు**

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



చేనేత వృత్తిని పరిరక్షించుకుంటూ వచ్చిన ఆదాయంతో వనరులు, వసతులు, సమకూర్చుకుంటా సమాజంలో ఒదిగి ఆర్థికంగా ఎదిగి ఆ ఆర్థిక భరోసాతో వృత్తి ఉపాధి, రాజకీయ రంగాల్లో ఉన్నతమైన స్థానంలో వుండాలని చేనేత కార్మికుల సమస్యలు భవష్యత్ కార్యక్రమాలు గురించి చర్చించుకోవడానికి ఆగస్టు 27వ తారీఖున చేనేత మహాసభ ఏర్పాటు చేయాలని నిర్ణయంతో సభ ఏర్పాటు చేశామని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ బండారు ఆనంద్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం శంకరమఠం రోడ్డులో ఉన్న పద్మశాలి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం 27న ఛలో గాజువాక సభను విజయవంతం చేయాలని పోస్టరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27న టీఎన్ఆర్ కళ్యాణ మండపం బీసీ రోడ్డు గాజువాకలో ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చేనేత కార్మికులు అనేక సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో చేనేత కార్మిక సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. చేనేత జాతికి సకల రంగాల్లో సమన్యాయం కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో చేనేత కార్మికుల సమస్యలను చర్చించుకుని అన్ని రాజకీయపార్టీల నాయకుల దృష్టికి తీసుకెళ్తామని, చేనేత కార్మికులకు రాబోయే శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో ప్రముఖ స్థానం కల్పించే విధంగా పోరాటం చేస్తామన్నారు. చేనేతన్నల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను సులభతరం చేసి, కాలాను గుణంగా మరెన్నో చేనేత పథకాలు రూపకల్పన చేసి, వాటి అమలకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి అర్హులైన వారందరికీ అందేవిధంగా ప్రాతినిధ్యం చేసే మహత్కారాన్ని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తన కనీస బాధ్యతగా భావించి అంకితమే పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎనమల శివరాం ప్రసాద్ ఏపీ వీవర్స్ ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు,ఏపీపద్మశాలి సంఘం పెద్దల కమిటీ చైర్మన్ తెడ్లపు వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా వీవర్స్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, విశాఖ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పల రాముకుమార్, ఉత్తర నియోజకవర్గం సంఘం అధ్యక్షులు గుదేవేణ్ణు, గుదే రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన జానపద సంబరం

**-జానపద కళలను తప్పనిసరిగా ప్రోత్సహించాలి**

**-చాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు**




జగదాంబ,ఆగస్టు 22,ప్రభాతవార్త

నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవం వివిధ నృత్యాంశాలతో సంబరం అంబరాన్ని తాకింది. ఈ కార్యక్రమాన్ని సెంచూరియన్ యూనివర్శిటి చాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ మన తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమైన జానపద కళలను తప్పనిసరిగా ప్రోత్సహించాలన్నారు. మన జానపద నృత్యకళలకు తమ జీవితాలను అంకితం చేస్తున్న కళాకారులు ప్రశంసనీయులని పేర్కొన్నారు. అతిథులుగా కళాభారతి అధ్యక్షులు మంతెన సత్యనారాయణరాజు, ఆకాశవాణి కార్యక్రమ నిర్వహణాధికారి బి.రామసూర్య ప్రకాశరావు, కెఎ రాజు, విష్ణుసాయిదీప్ పాల్గొని ప్రసంగించి కళాకారుల సేవలను కొనియాడారు. ప్రపంచ జానపది దినోత్సవం



సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన వివిధ జానపద నృత్యాంశాలు ప్రత్యేకతను సంప్రదించుకున్నాయి. ఈ కార్యక్రమంలో నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం ప్రతినిధులు పి.వీర్రాజు, చిన్నరెడ్డి, వి.ప్రభాకర్, సత్యనారాయణ, కొణతాల రాజు, ఎంఎస్ మాధవ్, ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినోదంతో కూడిన సందేశాత్మక చిత్రం 'గాండీవధారి అర్జున'

**హీరో వరుణ్‌తేజ్, డైరెక్టర్ ప్రవీణ్ సత్తార్**

జగదాంబ, ఆగస్టు 22,ప్రభాతవార్త



'గాండీవధారిఅర్జున' సినిమా బృందం విశాఖనగరంలో సందడి చేసింది. ఈ సినిమా ఈనెల 25 తేదీన విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ సినిమా ప్రమోషన్‌లో భాగంగా విశాఖ చేరుకున్నారు. ఎస్వీసిసి బ్యానర్‌పై మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్‌హీరోగా సాక్షివైద్య హీరోయిన్‌గా నటించిన గాండివధారి అర్జున మూవీ చిత్ర యూనిట్ మీడియా సమావేశం బీచ్‌రోడ్‌లో గల నోవాటెల్ హోటల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా చిత్రహీరో వరుణ్‌తేజ్ మాట్లాడుతూ సినిమా ప్రమోషన్‌కోసం విశాఖ రావడం సంతోషంగా ఉందన్నారు. తాను విశాఖలోనే స్టార్‌మేకర్ ఎల్.సత్యానంద్ వద్ద శిక్షణ పొందానని గుర్తు చేసారు.విశాఖ తన మసులో ప్రత్యేక స్థానం ఉంటుందని చెప్పారు. ఈ సినిమా వినోదం,యాక్షన్‌తో కూడి ఉంటుంది అన్నారు.సినిమాలలోసందేశం ఇచ్చే సినిమాలు తక్కువగా వస్తాయి. గ్లోబల్ వార్మింగ్,కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో వచ్చే తరాలకోసం ఏదయినా చేయాలి అన్న సందేశం ఉండే సినిమా ఇది అని వివరించారు. ఈ సినిమా వినోదంతో కూడిన సందేశాత్మక సినిమా అవుతుందన్నారు.ప్రైవేట్ ఏజెన్సీ వ్యక్తికి సంబంధించిన కథాంశంతో సినిమా ఉంటుందన్నారు. అలాగే కాలుష్యం ఎలా పేరుకుపోతుంది అని ఎవరూ ఆలోచించరు అన్న కోణంలో చిత్రకథ సాగుతుందన్నారు. నటుడికి ఒకే జోనర్ అన్నది ఉండకూడదు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తదుపరి సినిమా ఎయిర్‌ఫోర్స్ కధాంశంగా ఉండే చిత్రం చేస్తున్నాను అని తెలిపారు.నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ఈసినిమా యూత్ సహా అన్ని వర్గాల ప్రేక్షకుఉలను అలరిస్తుందన్నారు. కాలుష్యం నేపథ్యంలో సాగే కథతో సినిమా ఉంటుందన్నారు. మీడియాసమావేశంలో ఇతర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# నా గుండెల్లో నా తల్లిదండ్రులకున్న స్థానం కార్యకర్తలకు ఉంది

**-ఎవరి మాటలో నమ్మి నన్ను దూరం చేసుకోవద్దు -అనకాపల్లి నుంచే పోటీ చేస్తా...నా ఎలక్షన్ నిర్వహణ బాధ్యత మీదే! -ఐదు నెలల కష్టపడితే మళ్ళీ ఐదేళ్ల అధికారం మనదే**

**-ప్రాణం పోయినా అవినీతికి పాల్పడను : మంత్రి అమర్నాథ్ వెల్లడి**

అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఇప్పటివరకు ఒక లెక్క ...ఇప్పటినుంచి ఒక లెక్క ఇది సినిమా డైలాగ్ కావచ్చు..కానీ ఇప్పుడు ఇది మంత్రి అమర్నాథ్ ట్యాగ్లైన్‌గా మారింది. మంగళవారం స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో సచివాలయం కన్వీనర్లు గృహ సారధులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన ప్రసంగం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎప్పుడు కూల్‌గా సాగే ఆయన ప్రసంగం ఈరోజు ప్రత్యర్థులకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్టుగా కనిపించింది. సుదీర్ఘంగా సాగిన తన ప్రసంగంలో అమర్నాథ్ అనేక విషయాలపై క్లారిటీ ఇచ్చారు. అనకాపల్లి నుంచి పోటీ చేస్తానని కార్యకర్తలే తన బలమని చెప్పుడు మాటలు విని తనను దూరం చేసుకోవద్ద అంటూ భావోద్వేగంతో చేఇస ప్రసంగం పలువురిని ఆలోచింపచేసే విధంగా చేసింది దీనికి సంబంధించినపూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నా మీద నమ్మకం ఉంటే నాతో ఉండండి నన్ను నమ్మిన వారిని నేను ఎప్పుడూ దూరం చేసుకోను పలకరించలేదనో లేక పట్టించుకోలేదనో ...లేక పలకరించలేదనో...నన్ను దూరం చేసుకోవద్దు నాగుండెల్లో నా తల్లిదండ్రులకు స్థానంఉందో అంతకుమించి నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు ఉంది అని అన్నారు. మీపై ఉన్న అభిమానాన్ని బహిర్గతం చేయలేకపోయినా మీకు కష్టం వస్తే ఆదుకోవడానికి నేనన్నాను. వారందరికీ ఏదో ఒక సమయంలో తగిన హోదా కల్పిస్తామని ఇప్పటికే ఇది పలు సందర్భాల్లో రుజువైందని తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పదవుల కేటాయింపులలో తాను ఎప్పుడా జోక్యం చేసుకోలేదని ఆయా నాయకులు, కార్యకర్తలు సంప్రదింపలు జరుపుకొని తన దగ్గరికి వచ్చిన తర్వాతే ఆయా పదవులను భర్తీ చేసామని ఇది ఇలా ఉండగా వచ్చే ఎన్నికల్లో తన అనకాపల్లి నుంచే పోటీ చేస్తానని కార్యకర్తలే నా ఎలక్షణ నిర్వహణ బాధ్యతను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2018లో నావెంట 26మంది మాత్రమే ఉన్నారు నా వెంట తిరగడానికి చాలామంది భయపడ్డారు కానీ మొక్కవోని ధైర్యంతో రాజకీయ ప్రయాణం సాగించిన తనతోఒక్కరుగా కలిసి వచ్చారని అమర్నాథ్ అన్నారు పార్టీపై నాయకులలో నమ్మకం ఉంటే కార్యకర్తలో ఉండగా తాను అవినీతికి పాల్పడుతున్నట్లు చేస్తున్నప్రచారాన్ని తీవ్రంగా కంఢిస్తున్నానని ప్రాణం పోయినా అవినీతికి పాల్పడబోనని స్పష్టం చేశారు. ఈ విషయానిన కార్యకర్తలంతా కాలర్ ఎగరేసి మరీ చెప్పవచ్చని అమర్నాథ్ అన్నారు. తానేదో భూ కుంబకోణానికి పాల్పడ్డానని అంటూ దానిన నిరూపించదానికి వచ్చిన ఒక సినిమా యాక్టర్ కేవలం నాలుగు నిమిషాలు ఇక్కడ ఉండి నిరూపించలేక పటాయనం చిత్తగించారని ఆయన అన్నారు. నోరు ఉందని ఇష్టానుసారంగా తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తనపై అవినీతి మరక పడకూడదని ఎదుటివారి వద్ద తలదించుకోకూడదన్న భావన తనలో ఇప్పటికకీ ఎప్పటికీ ఉంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు మా తాత తండ్రి ఇచ్చిన రాజకీయ వారసత్వాన్ని నాకు కొనసాగిస్తూ వస్తున్నారని వారికి మచ్చ తేచ్చే పని చేయనని చెప్పారు. త్వరలోనే అనకాపల్లికి తాను మకాం మారుస్తానని అమర్నాథ్ తెలియజేశారు.ముఖ్యమంత్రి పాలనలో వ్యవస్థలో అనేక మార్పులు జరిగాయని సంక్షేమం అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగిందని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను తాము అధికారంలోకి వస్తే తొలగిస్తామని ఏ రాజకీయపార్టీకైనా దమ్ముంటే చెప్పాలని జగన్మోహన్‌రెడ్డి పథకాలను ముట్టుకునే ధైర్యం ఎవరు చేయలేరని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రతి పక్షాల మాటలను జనం నమ్మడం మానేశారని జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పైనే ప్రజలు నమ్మకం ఉంచారని ఆయన చెప్పారు. తమకు కష్టం వస్తే జగనన్న ఉన్నాడన్న ధైర్యంరపనజల్లో ఉందని అన్నారు. తమకు కష్టం వస్తే జగనన్న ఉన్నాడన్న ధైర్యం ప్రజల్లో ఉందని అన్నారు. జగన్ కళ్ళలో ఎప్పుడుభయం చూడలేదు అని చాలదా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి వచ్చే ఎన్నికలలో పార్టీని గెలిపించడానికి అని అన్నారు. వచ్చే ఐదు నెలలు కష్టపడితే ఆ వచ్చే ఐదు నెలలు కష్టపడితే ఆ వచ్చే ఐదు ఏళ్ళు మనదే అధికారం అని నాయకులను, కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేశారు.

# చిత్రకారుడు సూర్యనారాయణ ఇకలేరు

**-కళాకారులు, కుటుంబసభ్యుల తుదివీడ్కోలు**

జగదాంబ,ఆగస్టు 22,ప్రభాతవార్త



చిత్రకారుడిగా,రచయితగా,రేడియో డబ్బింగ్ ఆర్టిస్టుగా సేవలందిస్తున్న గొండేల సూర్యనారాయణ (72) సోమవారం అర్థరాత్రి రామ్‌నగర్‌లోని తననివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు.కోరమాండల్ ఫెర్టిలైజర్‌లో పనిచేస్తూ విభిన్న కళారంగాలకుసేవలందించారు.సురేష్ ఆర్ట్స్ అధినేత అయిన ఆయన 'ది విశాఖ పెయింటింగ ఆర్టిస్ట్సు అసోసియేషన్ అధ్యక్షుడిగా చిత్రకారుల సంక్షేమానికి కృషిచేసారు. నవలా రచయితగా ఆకాశవాణిలో నాటకాలు, పద్యాలు, సూక్తిముక్తావళి, ఏకపాత్రాభినయం వంటివి అందించారు. జాషువా అవార్డు,డా.సినారె స్మారక పురస్కరాలు పొందారు. ఆయనకు భార్య అరుణ, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కళాకారులు,కుటుం సభ్యులు, అభిమానుల అశ్రు నయనాలతో జ్ఞానాపురం హిందూ శ్మశానంలో అంత్య క్రియలు జరిగాయి. వార్డుకార్పొరేటర్‌పల్లాదుర్గారావు, విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి చెన్నాతిరుమలరావు, సంపంగి సురేష్, చిత్రకారులు గొండేల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె.అనంతలక్ష్మీ**

అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

జిల్లాలోని అనకాపల్లి నర్సీపట్నం డివిజన్లలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టుల లో ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్త సహాయకురాలు పోస్టులకు ఈనెల 14వ తేదీ నాటికి ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె అనంతలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కమ్యూనల్ రోస్టర్ అనుసరించి ఐసిడిఎస్ ప్రాజెక్టును ఒక యూనిట్ గా పరిగణించి సంబంధిత కేటగిరి అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఒక ప్రాజెక్టు యూనిట్ గా రిజర్వేషన్ నిర్ధారించబడిందని సదరు ప్రాజెక్టు పరిధిలో గల పోస్టులకు అర్హత గ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కార్యకర్త పోస్టులు ఎలమంచిలి పరిధిలో 1, గొలుగొండ లో 2, ఆయా పోస్టులు ఎలమంచిలిలో 9సబ్బవరం , గొలుగొండ రావకమతం లలో 5చొప్పున అనకాపల్లి నక్కపల్లిలలో 3చొపన అనకాపల్లి నక్కపల్లిలలో 3 చొప్పున వీ మాడుగులలో 2 పోస్టులకు దరఖాస్తులు కోరుకున్నటుల చెప్పారు. 35సంవత్సరాలలోపు ఉండాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత వితంతువులకు అనాథలకు వికలాంగులకు వెయిటేజ్ మార్కులు కలపబడతాయని తెలిపారు. అభ్యర్థులు స్థానిక గ్రామ నివాసులైవివాహిత స్త్రీ అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జతపరిచి దరఖాస్తులను ఈనెల 23వ తేదీ నుంచి 29వ తేదీ సాయంత్రం 5గంటల లోపు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వారి కార్యాలయానికి పంపించవలసి ఉంటుందన్నారు. అర్హత పొందిన వారు కాల్ లెటర్ నందు పొందుపరిచిన తేదీనాడు నిర్దేశింత ప్రదేశంలో ఎంపిక కమిటీ మౌఖిక పరీక్షకు హాజరవలి ఉంటుందన్నారు. వివరాలకు వారి పరిధిలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

# వర్జిన్ కోకోనట్ ఆయిల్తో చిన్నారులకు అత్యుత్తమ పోషణ

జగదాంబ,ఆగస్టు 22,ప్రభాతవార్త

చిన్నారులకు అత్యుత్తమ పోషణను పారాచ్యూట్ అడ్వాన్స్‌డ్ వర్జిన్ కోకోనట్ ఆయిల్ అందించనుందని మారికో లిమిటెడ్ ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీబోస్ అవస్తి తెలిపారు. తరతరాలుగా చక్కని సంరక్షణ, పోషణకు మారుపేరుగా ఉన్న పారాచూట్ అడ్వాన్స్‌డ్ ఇప్పుడు బేబీ శ్రేణిని సగర్వంగా ఆవిష్కరించిందన్నారు. ఏళ్ల తరబడి మహిళలకు నమ్మకమైనదిగా ఉన్న పారాచూట్ ఇప్పుడు శిశువుల సంరక్షణను కూడా అందిస్తోందన్నారు. నవజాత శిశువులకు సురక్షితమైనదిగా పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులు ఆరు రకాలుగా..అవిమసాజ్ ఆయిల్, పోషణతో కూడిన సబ్బు,సాంపూ, లోషన్,క్రీమ్, రిఫ్రెషింగ్ పౌడర్లు ఉన్నాయన్నారు. ఇవి శిశువుల సున్నితమైన చర్మానికి సరైన సంరక్షణను అందించడానికిరూపొందించామని తెలిపారు. అన్ని ఉత్పత్తులు వందశాతం వర్జిన్ కోకోనట్ ఆయిల్ గుణాలతోసమృద్ధిగా ఉంటాయన్నారు. వీటిలో కొన్ని పోషకాలుసహజమూలాలు తల్లిపాలలో కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బ్రాండ్ (పారాచూట్ అడ్వాన్స్‌డ్) స్వచ్ఛతనున కలిగి ఉంటుందన్నారు. ప్రతీ ఉత్పత్తి డాక్టర్‌సర్టిఫికేట్ పొంది శిశువులకు సురక్షితమైనదిగా ఉందన్నారు.

# వైన్‌షాప్ ఏర్పాటును నిలుపుదల చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

జగదాంబ,ఆగస్టు 22,ప్రభాతవార్త




39వ వార్డుపరిధిలో గల వాడవీధి ఏరియాలో డా.జగన్నాథరావు క్లినిక్ పక్కన ప్రభుత్వం వైన్‌షాప్‌ఏర్పాటు చేయాలని సర్వే జరిగిందని అలాజరిగితే చుట్టుపక్కల ప్రజలుచాలా ఇబ్బందులు పడతారని వివేకానంద సొసైటీ సభ్యులు, ప్రజలు స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రంఅందచేసారు. వెంటనే ఆయన ఎక్సైజ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి నిలుపుదల చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మట్టి-మేరా దేశ్

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్స్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ఆవరణంలో మేరీ మట్టి-మేరా దేశ్ నినాదంతో వనసంరక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. దేశం



కోసం అసువులు బాసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు జన్మభూమి పట్ల యువతో ప్రేమాభిమానాలను పెంచడానికి, స్ఫూర్తి ని నింపడానికి నిర్దేసించిన మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం ప్రాధాన్యతను తెలుపుతు ర్యాలీని నిర్వహించారు ఈకార్యక్రమంలో జిమ్‌సర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ, గీతం స్కూల్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ చంద్ర భన్సాలి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.భరద్వాజ్ పాల్గొని పారామెడికల్ విద్యార్థులను అభినందించారు.

# గ్రామాలలో దొంగ ఓట్ల తొలగించడంపై టీడీపీ శ్రేణులు దృష్టిసారించాలి

**మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**



అనకాపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

ప్రతి 120ఓటర్లకు కుంటుం సాధికార సారదుల నియామిస్తామని , గ్రామాలలో దొంగ ఓట్లు తొలగించడంపై టీడీపీ శ్రేణులు దృష్టిసారించాలని మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను టీడీపీ శ్రేణులు వేగవంతం చేయాలని కోరారు. సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొనని బిఎల్ఓ లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులును కోరారు. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మొదటి విడత భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వివరించాలని కోరారు ప్రతీ వంద ఓటర్లను సమన్వయం చేయడానికి ఒక క్యాకర్తను నియమిస్తున్నామని అన్నారు మంగళవారం అనకాపల్లి పట్టణంలోని స్థానిక పార్టీ కారా ్యలయంలో సమగ్ర ఓటరు వెరిఫికేషన్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలపై బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు టీడీపీ శ్రేణులతో మండల పార్టీ అధ్యక్షత జరిగిన అనకాపల్లి మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో 2450ఓట్లు ఎటువంటి డోర్‌నెంబర్ లేకుండా జీరో నెంబర్ పై నమోదుఅయ్యాయని ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని అన్నారు. సమగ్ర ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి అవకతవకులు జరిగిన ఎన్నికల అధికారులకు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రతీ మహిళకు టీడీపీ ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాని వివరించాలని కోరారు. 18ఏళ్ళు దాటిన యువతీ యువకులందరూ ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈకార ్యక్రమంలో అనకాపల్లి మండలం టీడీపీ నాయకులు పచ్చికురా రాము, క్లస్టర్ ఇంచార్జిలు సేనపతి స్వరూపా తలారి కాశీ నాయుడు, బత్తుల రమేష్,ఎంపీటీసీ తోటాడ విజయ్, అక్కిరెడ్డి రమణబాబు, కోటిని ఈశ్వరరావు పూడి చిన్నారావు, నూకరాజు, కోనా శ్రీను సేనాపతి స్వరూపా, తలారి కాశీనాయుడు, కొత్తపల్లి జయరాజు బోసుబాబు, రేబాక ప్రసాద్, సైనిక్ కార ్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఘాట్ రోడ్డులో కూలిన భారీ వృక్షం

**ఘాట్‌లో స్తంభించిన వాహన రాకపోకలు**

పాడేరు,ఆగస్టు 22,ప్రభాతవార్త



పాడేరు ఘాట్ లో కురుస్తున్న భారీ వర్షానికి ఘాట్ రోడ్డులో ఉన్న డైమన్‌పార్కు సమీపంలో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో రోడ్డు కడ్డంగా భారీ వృక్షం కూలిపోయింది. దీంతో అరగంటకు పైగా ట్రాఫిక్ స్థంభించుకుపోయింది.అయితే చెట్టు పడిన రోడ్డు ప్రక్క నుంచి చిన్నవాహనాలు వెళ్లడానికి వీలుగా ఉండటంతో ట్రాఫిక్ పెద్దగా స్తంభించలేదు.చెట్టు కూలడంతో మైదాన ప్రాంతం నుంచి జిల్లా కలెక్టర్ వాహనం కూడా అదే సమయంలో రావడంతో వాహనాలు వెళ్లడానికి వీలుగా ఉండటంతో కలెక్టర్ వాహనంతో పాటు ఇతర వాహనాలు వెళ్లాయి.అయితే బస్సులు,లారీలు,భారీ వాహనాలు వెళ్లడానికి వీలు లేకపోవడంతో ఇరువైపుల నుంచి వచ్చే వాహనాలు



నిలిచిపోయాయి.ఘాట్‌లో రోడ్డు కడ్డంగా చెట్టు కూలిందనే సమాచారం తెలుసుకొని ఆర్‌అండ్‌బి అధికారులు,సిబ్బంది అక్కడకు చేరుకుని చెట్టును కట్ చేసి ట్రాఫిక్ క్లీయర్ చేసారు.చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లీయర్ చేసేందుకు ఆర్‌అండ్‌బి పాడేరు డిఈ విజయ్‌కుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్ చందు,సిబ్బంది,పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు,సిబ్బందితో సంఘటనా ప్రదేశానికి వెళ్లి చెట్టును యుద్ధ ప్రాతిపధికన తొలగించి యధావిధిగా వాహనాలు రాకపోకలు జరిగేలా చేసారు.

# జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

7వ పేజీ తరువాయి

మినహాలు వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు గైరహాజరయ్యారు. విశాఖ, అనకాపల్లి అల్లూరి జిల్లాల కలెక్టర్లు ఏ మల్లికార్జున, రవిపట్టాన్‌శెట్టి సమిత్‌లను పొగడ్తలతో ముంచెత్తడమే పనిగా పెట్టుకున్నారు. కొంతమంది అటు అధికారులతో పాటు ఇటు ప్రభుత్వాన్ని కొనియాడుతూ మధ్యాహ్నం వరకూ సభను కొనసాగించారు. కొన్ని సమస్యలపై సత్వర పరిష్కారానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జెడ్పీ సీఈవో శ్రీరామ్మూర్తి ఈసమావేశపు తీర్మానాల్ని రాసుకున్నారు. అనంతరం సీలేరు రోడ్లు దారుణంగా ఉన్నాయని మొన్నటి పాడేరు ఘటన కూడా రోడ్ల నిర్వాహణా లోపాల కారణంగానే జరిగిందని లోతేరు పాచిపెంట రోడ్డుకు సత్వర పరిష్కారం కల్పించాలని ఘాట్ రోడ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలంటూ ఆర్ అండ్ బీ అధికారుల్ని అనంతగిరి అరుకు, కొయ్యిరు జెడ్పీటీసీలు డిమాండ్ చేశారు. బుచ్చయ్యపేట మండలంలో రోడ్ల మరమ్మత్తులు కొత్తగా రోడ్లు వేసే సమయంలో అడ్డుగా ఉన్నాయనే కారణంతో తొలగించిన వివిధ రకాల మొక్కల్ని అధికారులు దుర్వినియోగం చేశారంటూ జెడ్పీటీసీ దొండా రాంబాబు ఆరోపించారు.ఆర్‌బీకేలు లేని చోట పీఏసీఎల్‌ల ద్వారా విత్తనాలు వంటివి సరఫరా చేయించాలని సభ్యులు కోరగా అందుకు అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ మద్దతు పలికారు. అదేవిధంగా 22/ఏ నుంచి డీ పట్టా భూముల్ని తొలగించినందుకు సీఎం జగన్‌ను కొనియాడారు. చాలా చోట్ల డీ పట్టాలున్న భూములు సాగులో ఉన్నప్పటికి ఆయా రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదని సభ్యులు అడిగిన ప్రశ్నకు వివిధ విభాగాల అధికారుల నుంచి స్పష్టత కొరవడింది. దీంతో ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారించాలని జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర ఆదేశించారు. క్రాప్‌లోన్లు ఇవ్వవచ్చంటూ డీసీసీబీ కోఆపరేటివ్ అధికారులు వివరణ ఇచ్చుకున్నారు. పంటను సివిల్ సప్లయ్స్‌కు సరఫరా చేసిన వాటికే ఆలోన్లంటూ సభ్యులు సభ మధ్యలో అంశాన్ని లేవనెత్తారు.సర్టిఫికెట్లు మంజూరులో లోపాలున్నాయని అర్హత లేనివారకి కూడా మద్యవర్తులు దళారీలు ఏకమై మెడికల్ పెన్షన్ ఇప్పించేస్తున్నారని ముఖ్యంగా కొన్నిచోటల ఏఎన్ఎం లే మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారని 50శాతం అంగవైకల్యం ఉన్నవారు తమకు పెన్షన్ ఇవ్వాలని కోరుతుండగా అది టెంపరరీ అన్నట్టు రాస్తున్నారని సభ్యులు లేవనెత్తగా డీఎంహెచ్ వోలో వివరణ ఇచ్చారు. అయినా సంతృప్తి చెందకపోడంతో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఈ విషయమై దరా ్యప్తునకు ఆదేశించారు.అనకాపల్లి ప్రాంతంలో కొన్నిచోట్ల కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికంగా ఉన్న నీటిని శ్యాంపిల్ తీయించి సమస్య పరిష్కరించాలని జెడ్పీటీసీ కోరగా, ఆర్‌డబ్ల్యూఎస్ వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా శిబిరాలు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అరుకు ఎమ్మెల్యే శెట్టి ఫల్గుణ, జిల్లా ఫారెస్టు అధికారి అనంత్ శంకర్, జడ్పీ సీఈఓ శ్రీరామ్మూర్తి, పలువురు జడ్పిటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో చంద్రయాన్- 3 ల్యాండింగ్ విజయవంతం కావాలని వినూత్న ప్రదర్శన



కోటవురట్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం స్థానిక కేజీబీవీ విద్యాలయంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరితా దేవి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థినులు, ఉపాధ్యాయ్యినులు ఆగస్టు 23న చంద్రునిపై చంద్రయాన్–3 సురక్షి తంగా, విజయవంతంగా దిగాలంటూ, అంతరిక్ష రంగంలో భారతదేశ ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసేలా విజయ వంతంగా దిగాలని వినూత రీతిలో ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది ప్లకార్డులతో పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవో స్పెషల్ ఆఫీసర్ సరితా దేవి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ గడువు పెంచాలని వినతి



పీఎం పాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ఓటర్ వెరిఫికేషన్ జరుగుతున్న సందర్భంగా జూలై 21 నుంచి ఆగస్టు 23 వరకు ఎలక్షన్ కమిషన్ వారు గడువు విధించగా స్థానిక బిఎల్వోలు వారి పరిధిలో మధురవాడ, పీఎం పాలెం, ఎండాడ, సాగర్ నగర్, కొమ్మాది తదితర ప్రాంతాలలో ఇంకా చాలా కాలనీల్లో అపార్ట్మెంట్స్ ఈరోజు వరకు సందర్శించలేదని కావున ఎలక్షన్ కమిషన్ వారు 100% ఓటర్స్, ఓటర్ లిస్ట్‌లోకి సక్రమంగా తీసుకోవాలంటే మరో 15 రోజులు గడువు పెంచాల్సిందిగా జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం బూత్ కన్వీనర్‌గా, స్థానిక రత్నగిరి కాలనీ ఇళ్ల యజమానుల సంఘం అధ్యక్షులుగా విన్నవించుకొంటున్నామని తెలిపారు.

## పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



పీఎం పాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రం పాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకుడుగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శోభకృత్ నామ సంవత్సరం నిజ శ్రావణ మాసం షష్ఠి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు అలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరిస్వాములు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి సుప్రభాత సేవతో ప్రారంభమై సుగంధ ద్రవ్య జలాభిషేకములు జరిపి అనంతరం స్వామివారికి అలంకరణ చేసి అనంతరం నాగవల్లీ దళార్చనలు సుంధూరార్చనలు పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పిల్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పోతిన పైడిరాజు, పిల్లా రమణ, పి.రాంబాబు భక్తులు పాల్గొన్నారు.

## పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు



హుకుంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

పిల్లలను బాల కార్మికులుగా వెట్టిచాకరి చేయించుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కార్మిక శాఖ ఇన్‌చార్జ్ టి.సుజాత హెచ్చరించారు. విజయవాడ కార్మిక శాఖ కమిషనర్ విజయవాడ వారి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పలు ఇటుక బట్టీలలో, స్టోన్ క్రేసారులలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో భాగంగా హుకుంపేట షాపుల్లో పనిచేయుచున్న కొంతమంది బాలకార్మికులను గుర్తించడం జరిగిందని అన్నారు. వారిలో హర్యానా స్వీట్ షాపులో పనిచేయుచున్న బాల కార్మికులను గుర్తించి షాపు యజమానిపై కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. బాల కార్మికులను నిరోధించే దిశగా ప్రభుత్వం ఎన్నో చట్టాలను తయారు చేసిందన్నారు. వాటిలో భాగంగా విద్యార్థులకు ఉన్నత విద్య దిశగా ప్రతి పాఠశాలలో డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే యజమానుల ఆర్థిక లాభాల కోసం నేటి బాలలను వెట్టి చాకిరిగా వినియోగించుకుని తక్కువ జీతాలు ఇస్తూ అధిక లాభాలు అర్జిస్తూ ఆర్థిక ధనవంతులుగా తయారవుతున్నారని ఆలపించారు. బాల కార్మికులను నిర్మించడంలో తల్లిదండ్రులు ముందు తరం ఆలోచించి పిల్లలను చక్కటి చదువులను చదివించి వారికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని ఆమె కోరారు. ఏదైనా హోటల్లో బాల కార్మికులుగా పనులు చేయిస్తున్నట్టు తమకు సమాచారం అందిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా ఇన్‌చార్జి సహాయ అధికారి టి.సూర్యనారాయణ, ఐసిపిఎస్ అధికారి కే.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాతపాడేరు ఎంపీపీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ రామచంద్రరావు

పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



మండల విద్యాశాఖ అధికారి రామచంద్రరావు పాత పాడేరు ఎంపీపీ స్కూల్‌ను మంగళవారం సందర్శించారు. నాడు -నేడు ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. తరగతి గది, మరుగు దొడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని హెచ్ ఎం సుజాతను ఎంఈఓ ఆదేశించారు. సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని, వర్క్ బుక్స్ ఎప్పటికప్పుడు కరెక్షన్ చేయాలని, ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. బోధనకు సంబంధించిన పలు సూచనలు ఉపాధ్యాయులకు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొబ్బ శంకర్రావు, ఎం.గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.



## 25 వరకు ఓటర్ వెరిఫికేషన్ పొడిగింపు

### మాడుగుల మండలంలో 97% పూర్తి

మాడుగుల, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఈనెల 25వ తేదీ వరకు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పొడిగించినట్లు స్థానిక తహశీల్దార్ మంగళవారం తెలిపారు. గత నెల 21న ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈనెల 21వ తేదీతో ముగించాల్సింది. అయితే విధి నిర్వహణలో సాంకేతికపరమైన సమస్యలు ఎదురవడంతోపాటు సకాలంలో అప్లోడ్ కాకపోవడంతో ఎన్నికల సంఘం మరో నాలుగు రోజులు పొడిగించడం జరిగిందని చెప్పారు. మాడుగుల మండలంలో మొత్తం 69 పోలింగ్ కేంద్రాల పరిధిలో 55,687 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 97% వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తయిందని చెప్పారు. ముఖ్యంగా నూతన ఓటర్ల నమోదు, వలసలు తొలగింపు, మృతుల తొలగింపు వంటి వాటితో పాటు మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే వాటిని కూడా పరిశీలించి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అయితే సిస్టమ్‌లో అప్లోడ్ చేసేటప్పుడు సాంకేతికమైన సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు. అలాగే అధికంగా ఎక్కువ ఓట్లు ఉన్న ఇళ్లను గుర్తించి పరిశీలిస్తున్నామని చెప్పారు. కొన్ని ఇళ్లకు డోర్ నెంబర్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిపై కూడా పరిశీలన జరుగుతున్నాయని ఆయన చెప్పారు. మొత్తం మీద గడువులోగా మాడుగుల మండలంలో వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తవుతుందని తహశీల్దార్ చెప్పారు.

### నాతవరం నుంచి తాండవ వరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభం

నర్సీపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



నాతవరం నుండి తాండవ వరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాతవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నా స్థానిక ఎమ్మెల్యే కనీసం పట్టించుకోలేదన్నారు. ఈ రోడ్డు వర్షాకాలంలో మరింత దారుణంగా తయారైందన్నారు. దీంతో ప్రజలు, ప్రయాణీకులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాలు పడే సమయంలో ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు చేరి మరి దారుణంగా తయారవుతుందన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్ ఈ రోడ్డుకు కనీసం మరమ్మతులు చేయించలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే నిత్యం ఈ రోడ్డుపై చెకుతున్నా సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో గతంలో పలుమార్లు ఆందోళనలు, నిరసనలు, పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టామన్నారు. అలాగే తమ సొంత నిధులతో గోతులను పూడ్చించే కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఎన్నిసార్లు వివిధ రూపాల్లో నిరసనలు తెలిపినా అధికారులలో గానీ, ప్రజాప్రతి నిధుల్లో కానీ కనీసం స్పందన రాలేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తక్షణమే నాతవరం నుండి తాండవకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, లేకుంటే ఆందోళనలు మరింత ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం, మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంటు చిరంజీవి, వాసం వెంకటేష్, నర్సీపట్నం ప్రోగ్రాం కమిటీ నాయకులు పినపోల నాగు, కొత్తకోట రామశేఖర్, నర్సీపట్నం నాయకులు మారిశెట్టి రాజా, 12వ వార్డు ఇన్‌చార్జ్ గూడెపు తాతాబాయి, శ్రీకర్, నాయుడు, బద్రినాథ్, చినరాజు, అప్పన్న, మహేష్, నర్సీపట్నం మండల రూరల్ నాయకులు బోళెం గంగాధర్, బంగారు నాయుడు, మహిళలు పాల్గొన్నారు.

## 2024లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఐక్యంగా పని చేద్దాం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త


ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని అందరికీ వివరించాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం బొయితిలి గ్రామ సచివాలయం పరిధిలోని దిగరపల్లి, దిగర పల్లి కాలనీ, జాముల వీధి, జాముల వీధి కాలనీ, మద్దిగరువు, బొయితిలి గ్రామాలలో మంగళవారం భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 260 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గడప గడపలోనూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి సాదర స్వాగతం లభించింది. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యుల వారికి విన్నవించారు. వాటి పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలని సచివాలయ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్ల కాలంలో బడుగు, బలహీన వర్గాల వారికి ఇస్తున్న సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఒకపక్క సంక్షేమానికి మరోపక్క అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం చేసిన ప్రగతిని చాటిచెప్పినప్పుడే గెలుపు మరింత సులభతరం కానుందని భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం ఒకపక్క పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమ పథకాలు అందిస్తుందని మరోపక్క మౌళిక వసతుల కల్పనలో భాగంగా విద్య, ఆరోగ్య రంగాల్లోనూ మౌళిక వసతులను కల్పిస్తుందని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ సందర్భంగా వివరించారు. మరోపక్క ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు నిర్మాణానికి, త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. ఈ విషయాన్ని విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మనమంతా తలెత్తుకునేలా సీఎం పరిపాలిస్తున్నారని దీనిని అందరితో పంచుకోవాలని సూచించారు. 2019లో ఎలా పనిచేశామో మళ్ళీ అలాగే 2024లో ప్రతి కార్యకర్త జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లసంగి మాలన్న, సీనియర్ నాయకులు సచివాలయం కన్వీనర్లు గావేలి రావణబాబు, బుటారి భగవాన్, బోయితీలి మాజీ సర్పంచ్ తమర్భ రాంబాబు, పార్టీ మండల అధ్యక్షులు నుర్మని మత్స్యకొండం నాయుడు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, జి.మాడుగుల ఎంపీటీసీ మత్స్యరాస విజయ కుమారి, సొలభం ఎంపీటీసీ కూడ చిన్నారావు, మండల కన్వీనర్ లంకెలా కళ్యాణ్, సింగర్భ సచివాలయం కన్వీనర్ వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు, గెమ్మెలి సచివాలయం కన్వీనర్ బోనంగి బాలయ్య పడాల్, సీనియర్ నాయకులు పాంగి ఆంధ్రయ్య, వంతల కృష్ణారావు, ఎంపీడీఓ చంద్రశేఖర్, పాస్టర్ కరిదేశీ సన్యాసయ్య, వార్డు మెంబర్లు వడేలి రెడ్డి, కరిదేశీ కామేశ్వరరావు, బూటరి సుబ్బారావు, కొల్పరి లక్ష్మణరావు, తోటపల్లి దేవి, తోటపల్లి సింహాచలం, గావేడి సత్యబాబు, బూటరీ వెంకటరావు, (కిల్లం కోట), సచివాలయం కన్వీనర్‌లు బాలయ్య పాడల్, సూర్య ప్రకాష్ నాయుడు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కాంటాక్ట్ కార్మికుల బకాయిలు చెల్లించండి

చోడవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త



పంచాయితీ కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి పడిన ఐదు నెలల జీతాలు చెల్లించాలని చోడవరం పంచాయితీ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు జిల్లా నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి రోడ్డుపై బైఠాయించారు. అధికారులు తాలూక నిరంకుసత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఈ నిరసన కార్యక్రమం పంచాయతీ అధికారులు, పాలక వర్గం కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల జీతాలు ఇవ్వడంలో వైఫల్యం చెందిందని. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు అధికారులు పాలకవర్గం గుర్తించకుండా వాళ్ళని జీతాలను ఇవ్వకుండా కక్ష సాధిస్తున్నారని మండిపడ్డారు. నేటికీ కూడా పిఎఫ్ ఈఎస్ఐ లేకపోవడం వల్ల పారిశుధ్య కార్మికులు అనారోగ్యానికి గురవుతున్న వైద్య సదుపాయాలు అందక ఇబ్బందులు గురవుతు న్నారన్నారు. చోడవరం జనాభా సుమారుగా 60,000 మంది ఉండగా 65 మందితో పారిశుధ్య పనులు చేయించడం దుర్మార్గమైన చర్యని అధికారులు విమర్శించారు పాలకవర్గం స్పందించి సిబ్బందిని పెంచాలని, పెరిగిన జీతాల్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పందించిన పంచాయితీ కార్యదర్శి, పాలక వర్గం దిగివచ్చి 25 వేల రూపాయలు మొదటగా చెల్లించడానికి వచ్చే నెల పదో తారీకు ఒకటైన జీవితం ఇవ్వడానికి బట్టలు సభ్యులు, పిఎఫ్ ఈఎస్ఐ పంచాయతీ నుండి కార్మికులకు కట్టడానికి ఆమోదం తెలుపుతూ రాతపూర్వకంగా ఇవ్వగా సమ్మెను విరమించి విధులకు హాజరవడానికి కార్మికులు అంగీకరించారు. పోటునురు అప్పారావు గణేష్ సోమవారం అప్పలరాజు నాగరాజు రామలక్ష్మి పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ గురై హెల్పర్‌కు తీవ్ర గాయాలు

చోడవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త

చోడవరం ద్వారకా నగర్‌లో ఆంజనేయస్వామి గుడి వద్ద సిమెంట్ షాప్ ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం వద్ద లైన్మెన్ ప్రసాదు బోర్డు బిగిస్తుండగా హెల్పర్ సేవ లక్ష్మణరావు వైర్ కలపడానికి స్తంభం పైకి ఎక్కి వైర్ కలుపుతుండగా అటుగా వెళ్తున్న వ్యక్తితో మాట్లాడుతూ పక్కనే ఉన్న మరో విద్యుత్ తీగకి తగిలి కాళ్లుతో పాటు ఒళ్లంతా కాలిపోవడంతో చోడ వరం గాయత్రీ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా మారడంతో అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కి తరలించారు.

## భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ల హక్కుపొందిన తొలి ఆదివాసి ప్రొఫెసర్ కోడా దిలీప్ కుమార్

### ఎలక్ట్రికల్ వాహనాల టెక్నాలజీ రంగంలో కొత్త ఆవిష్కరణలు చేసిన ఆదివాసి ఆణిముత్యం ప్రొ.కోడా దిలీప్ కుమార్

అరకులోయ/హుకుంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలుకు చెందిన చెందిన కోడా దిలీప్ కుమార్ డీప్ లెర్నింగ్ ఉపయోగించి ఎలక్ట్రికల్ వాహనాలను వేగంగా, సురక్షితంగా చార్జింగ్ చేయడానికి డైనమిక్ పవర్ కేటాయింపు అనే పరిశోధనపై పరిశోధించి విజయం సాధించిన ఆదివాసి ఆణిముత్యం. ఈ పరిశోధనకు గాను భారత ప్రభుత్వం పేటెంట్ల కంట్రోలర్ జనరల్ కార్యాలయం ద్వారా పేటెంట్ హక్కును జారీ చేయడం గొప్ప అద్భుతమైన విజయమని ఈ ఆవిష్కరణ యావత్ ఆదివాసులకే కాకుండా యావత్ భారతదేశం ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని ఆదివాసులుగా కుటుంబ సభ్యులుగా గర్వపడుతున్నామని ఆదివాసి హక్కుల ఉద్యమ నేత కోడా సింహాద్రి పాత్రికేయులకు తెలియజేశారు. ఈ విజయం సాంకేతికత సరిహద్దులను అభివృద్ధి చేయడంలో ప్రొఫెసర్ కోడా దిలీప్ కుమార్ నిబద్ధతకు పేటెంట్ రైట్స్ ఇవ్వడం ఒక గొప్ప చిహ్నమని అలాగే ప్రస్తుతం ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచంపై అతని చేసిన ఆవిష్కరణ గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని ప్రముఖ మేధావులు ప్రొఫెసర్‌ను అభినందిస్తున్నారని ప్రొఫెసర్ వాళ్ళ చిన నాన్న ఆదివాసి హక్కుల ఉద్యమ నేత కోడా సింహాద్రి పాత్రికేయులకు తెలియజేశారు. భారత ప్రభుత్వం ఆర్థికంగా ప్రొఫెసర్‌కు ప్రోత్సహిస్తే ఈ రంగంలో మరిన్ని అద్భుతాలు ఆవిష్కరిస్తారని ఆదివాసీలందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని కోడా సింహాద్రి తెలిపారు.

## దోమల ఉత్పత్తిని తగ్గించే గంబుషియా చేపలు

### ఎఎస్సార్ జిల్లా మలేరియా అధికారి ప్రసాద్

పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఏఎస్ఆర్ జిల్లా మలేరియా అధికారి పి.ప్రసాద్ ఆధ్వ ర్యంలో మంగళవారం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మినుములూరు, చింతలవీధి, తుంపాడ గ్రామాల్లోని చెరువులు- బావుల్లో స్థానిక ప్రజల ద్వారా గంబుషియా చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శిల్లా మలేరియా అధికారి పి.ప్రసాద్ మాట్లాడుతూ గంబుషియా చేపలు నీటి నిలువ ఉన్న చెరువుల్లో, బావుల్లో పెంచడం వలన దోమ ఉత్పత్తి లార్వదశను తన ఆహారంగా తీసుకొని దోమ జాతి పెరగకుండా నివారిస్తుందని, కావున ప్రజలందరూ నీరు నిలువ ఉన్న చెరువుల్లో, బావుల్లో గంబూషియా చేపలను పెంచవలసిన అవసరం ఉందని ఆయన ప్రజలకు అవగా హన కల్పించారు. డా.ప్రవీణ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో దోమలు ద్వారా వ్యాపిస్తున్న వ్యాధుల వలన ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దోమల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్న ప్రజలు దాన్ని ఉపయోగించుకోవడంలేదని, ప్రజల్లో తమకు తాముగా ఆరోగ్య, అవగాహన జాగ్రత్తలు పాటించవలసిన అవసరం ఉందని, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహిస్తు, దోమతెరలు కట్టుకుంటూ అందరూ అందులో భాగస్వాములు కావాలని, అప్పుడే దోమలను నివారించడం సాధ్యమవుతుందని దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడగలమని ఆయన తెలియజేశారు. కన్స ల్టెంట్ శ్రీని వాసరావు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా డెంగ్యూ మొదలగు ప్రాంతమున వ్యాధులు ప్రజలకు సోకినప్పుడు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఉచిత సేవలు పొందాలని చాలామంది ప్రైవేట్ హాస్పిటల్లో చేరి డబ్బును వృధాగా ఖర్చు పెట్టుకుంటున్నారని, దీనివలన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని కావున ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలు పొందాలని ప్రజలను కోరారు. సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, హెచ్‌వి.వరలక్ష్మి, హెల్త్ సెంట్లు నాగరాజు, లక్ష్మణ్, చలం, పడాల్ వెంకటరమణ ఎంపిహెచ్‌ఈఓ ప్రభాకర్, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## లేగ దూడల ప్రదర్శన... రైతులకు ప్రోత్సహికాలు



గొలుగొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలో పాకలపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు, గిర్ దేశవాళి రకాలతో పాటు హెచ్.ఫ్, జెర్సీలకు సంబంధించిన సంకరజాతి 90 లేగదూడలను ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో 6సం.ల లోపు లేగదూడలు, 6సం.ల పైబడిన లేగదూడలుగా 2 కేటగిరీలుగా విభజించి జాతి లక్షణాలను బట్టి, ఎదుగుదలనుబట్టి, మరిగ్‌ను ఆధారంగా మొదటి, 2వ, 3వ బహుమతులు పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ ద్వారా ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతిగా మేడిశెట్టి బెన్నినాయుడు(గిర్) రెండవ బహుమతిగా మేడిశెట్టి గంగాధర్ (ఒంగోలు) మూడవ బహుమతిగా పోలిరెడ్డి అడవి(హెచ్.ఫ్)లను మరియు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి రైతుకి ప్రొత్సహాకరమైన బహుమతులు స్థానిక సర్పంచ్ రాజాన పద్మ అప్పలనాయుడు, పశుగణాభివృద్ధి సంస్థ ఇ.ఓ డా.రాంమోహన్, ఎ.వి.హెచ్ ఏడి డా.రాంబాబు, విశాఖ డైరీ మేనేజర్ సత్యనారాయణ, వారి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఇ.ఓ రాంమోహన్ మాట్లాడుతూ 90% ఆడపెయ్యలు ఇచ్చెటటువంటి సెక్షుడుసెమెన్ అందుబాటులోకి తేవడం జరిగిందని కావున రైతులు ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో డా.రమేష్, డా.పుష్ప, డా.శిరీష, డా.బాను అంబలెన్సు డాక్టర్ హరిత మండల పశుసహాయకులు, గోపాలమిత్రలు అప్పల నాయుడు, పెద్దినాయుడు డైరీ సెక్రెటరీలు, డిసీజ్ డయగ్నోష్టిక్ టెక్నిషియన్స్ పాల్గొన్నారు.

## శ్రీ మాధవస్వామి శ్రీవారి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

మాధవధార, ఆగస్టు 22, ప్రభాతవార్త

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం శ్రావణ శుద్ధ దశమి శనివారం అనగా ఈ నెల 26 నుండి ఏకాదశమి ఆదివారం 27 వరకు (రెండు రోజులు) శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శ్రీ మాధవస్వామి కళ్యాణ మండపం, మాధవధార, విశాఖపట్నం నందు వైభవంగా జరుపబడునని శ్రీవారి భక్తులు, పుర జనులు ఈ ఉత్సవంలో పాల్గొని స్వామివారి కరుణ కటాక్షమునకు పాత్రులై తరించగలరని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా 26న ఉ9.30 గం.లకు రాత్రి అమ్మవారి ఆలయం నుండి స్వామి ఊరేగింపుతో శ్రీ మాధవస్వామి కళ్యాణ మండపం ప్రవేశం, స్వామి వారి అలంకరణ, పూజ జరుపబడునని సా.4.30గం. నుండి 5.30గం. వరకు కుంకుమ పూజ (పూజా ద్రవ్యములు శ్రీవారి సేవా కమిటీ వారు సమకూర్చెదరు) సా.6గం.ల నుండి 7గం.ల వరకు దీపారాధన, భక్తులకు దీపసామాగ్రి శ్రీవారి సేవా కమిటీ ఏర్పాటు చేయుదురు. సా.7.30గం.ల నుండి 8.30గం.ల వరకు శ్రీ సనపల జగదీశ్వరరావు మాస్టరు (భరద్వాజ కళాక్షేత్రం) ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణము, ప్రసాద వితరణ నిర్వహించబడును. 27న ఉ.7 గం.లకు సుప్రభాత సేవ, సుప్రభాత సేవ దర్శనం ఉ.8గం.లకు సహస్ర కలశాభిషేకం (పాలు, పెరుగు, తేనె, హరిద్రా చందన, శుద్ధోదక స్నానం ఉ.9గం.లకు శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం (శ్రీ మాధవస్వామి శ్రీవారి సేవా సంఘం ఆధ్వర్యంలో) 12.30గం.లకు అన్నీ ప్రసాద్ వికిరణ (భోజనాలు) సా.4.30గం.లకు ఊంజలసేవ సా.5.30గం.లకు స్వామి వారి ఊరేగింపు, కోలాట ప్రదర్శన, శ్రీ కోదండ రామాలయం మాధవధార భజన మండలి, వారిచే మేళతాళాలతో పురవీధులలో జరుపబడును. రాత్రి 9గం.లకు ఏకాంతసేవ మంగళహారతి, తీర్థప్రసాద వితరణ, శ్రీవారి భక్తులు, పుర జనులు యావన్మంది వస్తు రూపేణా, ధనధాన్య రూపేణా, పండ్లు, పుష్పములుపై కార్యక్రమునకు విరాళముగా సమర్పించువారు 9704959358 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## మోతుగూడెంలో 3 లక్షల విలువ చేసే 60 కేజీల గంజాయి పట్టివేత

మోతుగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సి.ఐ అప్పల నాయుడు సూచనలతో మోతు గూడెం చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా కెఎల్ 05 ఎన్ 5680 నెంబరు కల్గిన మహెంద్ర బొలెరా వాహనంలో తరలి స్తున్న 60 కేజీల గంజాయి పట్టుబడింది. ఎస్సై గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారంగా ఒడిస్సా రాష్ట్రంలో వున్నా సుందర్ వద్ద కేరళ రాష్ట్రంనకు చెందిన మోహనదాస్ కొనుగోలు చేసి కేరళ రాష్ట్రంలో అధిక రేటుకు అమ్ము కునే వాడని గతంలో కూడా ఇతను మూడు పర్యాయాలు పట్టుకెళ్లి అమ్మినట్లు విచారణలో తెలిపాడన్నారు. ఈ క్రమంలో కేరళకు చెందిన నలుగురు మోహన దాసు సెల్వరాజు విష్ణు నిషిద్, ఒడిస్సాకు చెందిన సుందర్ త్రినాథ్ నీల కాంత్ రమేష్‌లు అనే మరో నలుగురు మొత్తం 8 మందిని అరెస్టు చేశామని వారిని రంపచోడవరం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. బోలేరో వాహనంతో పాటు మూడు మోటారు బైకులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని తెలిపారు. ఏస్సై పట్టాభిరామయ్య రాజు సుధాకర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య ట్రాక్టర్‌లోనే చెత్తా, చెదారాలు వేయాలి : ఈఓ రాజ్ కుమార్



అరకులోయ, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఆంధ్ర ఊటీ అరకలోయను మరింత అందంగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుధ్య చర్యలను చేపట్టినట్లు స్థానిక కార్యనిర్వహణ అధికారి (ఈవో) రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పారిశుధ్య చర్యల్లో భాగంగా వర్తక, వ్యాపారులు, ప్రజలు చెత్తా, చెదారాలను రోడ్డుపైన వేయకుండా కేవలం పారిశుధ్య ట్రాక్టర్‌లోనే వేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు ముందుగా మైక్ ద్వారా ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు. సాయంత్రం సమయంలో ఏడున్నర గంటల నుండి ఎనిమిది గంటల లోపు పంచాయితీకి చెందిన పారిశుధ్య ట్రాక్టర్లు తిరుగుతాయని, వాటిలో మాత్రమే ప్రజలు, వ్యాపారులు చెత్తా, చెదారాలు వేయాలని ప్రచారం ద్వారా విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఒకవేళ ఎవరైనా చెత్త చెదారాలను రోడ్డుపైన పారవేసినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. అరకులోయ ప్రజలు దీనిని గమనించి తూచా తప్పకుండా తమ ఇళ్లల్లో, తమ వ్యాపార సముదాయాలు వద్ద ఉన్న చెత్తాచెదారాలను పంచాయితీకి చెందిన పారిశుధ్య ట్రాక్టర్లుల్లో మాత్రమే వేయాలని కోరారు.


## విద్యుత్ కనెక్షన్‌కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

నర్సీపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు విధిగా తమ విద్యుత్ కనెక్షన్‌కు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని నర్సీపట్నం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ నెంబరు జెరాక్స్ కాపీని విద్యుత్ సిబ్బందికి ఇచ్చి సహకరించాలన్నారు. పూర్వీకులు పేరు మీద విద్యుత్ సర్వీసు ఉన్నట్లు అయితే ప్రస్తుతం ఉన్న వారసులు, తమ వారసత్వానికి సంబంధించిన ఆధారాలతో సమీపంలోని విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఎలాంటి సందేహాలున్నా 1921కు కాల్ చేసి నివృత్తి చేసుకోవచ్చునన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు విద్యుత్ సంస్థ ఆన్లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో ఈస్టర్న్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించే వెసులబాటు కల్పించామన్నారు.

## నర్సీపట్నం నూతన తహశీల్దార్ రవికుమార్

నర్సీపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



నర్సీపట్నం మండల నూతన తహశీల్దార్ బి.రవికుమార్ మంగళవారం బాధ్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రస్తుతం మండలంలో జరుగుతున్న జగనన్న రీ సర్వే పనులు వేగవంతం కావాలని సూచించారు. రెవెన్యూ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిటి అన్నాజీరావు పాల్గొన్నారు.

## ప్రకృతి అమ్మా లాంటిది...



మోతుగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త

సృష్టిలో జీవించే ప్రతి జీవజాతికి అమ్మా అనే పిలుపు ఓ అద్భుతమైన ఓ స్వరాలపన అమ్మ ఒడిలో వున్న పసిపాపను లాలించే లాలత్వానికి బొసి నవ్వులతో కేరింతలు కొట్టి పసిబిడ్డా ఆ దృశ్యం చూసే వారికే ఎలాంటి ఆనంధానుభూతుల పోందుతారో కదా!! అలాగే పశుపక్షాదులు సైతం తమ జాతి పిల్లలను ప్రేమానుభూతులతో నాలికతో స్పర్శచుంబనంతో నిమిరే క్షణాలను చూస్తున్న సందర్భ దృష్యాలు కూడా అలానే వుంటాయి కదా!! అలాంటి ఆక్షణాలు చూస్తున్న ప్పుడు మన హృదయం స్వర్గసీమాలో విహరించిన అనుభూతి కలుగుతుంది. నాకైతే అలా అని పిస్తుంది మరి మీకు అనిపిస్తుందని నేను అనుకోవచ్చా!! మరి అలాంటి అనుభూతులే కావాలంటే మోతుగూడెం పోల్లూరు పోరుబాయి డొంకరాయి సీలేరు పరిసరాల్లో విహరించవలసిందే!! ఈ సమయంలో భలే వుందీలే ఈ ప్రకృతి సర్గసీమాను తలపించేలా వుంది వర్ష ఋతువుతో వృక్షజాతి తడసి ముద్దైయ్యింది. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఎటుచూసిన పచ్చని అడవి పసిడి కాంతులు వెదజల్లే లా అరుణకాంతులు పక్షులు కిలకిలలు కూనిరాగలు వర్ణణాతీతమై అలరిస్తుంది. పర్యటకులను అబ్బుర పరుస్తు కట్టిపడెస్తున్నయి. ఈ దృశ్యలను తమ కెమేరాలులో బందించేందుకు ఫోటోగ్రాఫర్స్ ప్రీ వెడ్డింగ్ షూట్ల కోసం తరలివస్తున్నారు. నవవధువు వరుడు కొత్తజీవితం లోకి అడుగెడు శుభసమంలో ప్రేమ లేఖలు అన్నీ చిత్రరూపంగా మలసి ఆనందావిక్షణాలను సన్నివేశాలను కెమేరా షాట్లుతో పెళ్లీఘడి యల కోసం తీపి జ్ఞాపకాలు తమ జీవితాంతం గుర్తు వుండిపోయేలా క్లిక్ క్లిక్ మంటు షూట్ చెస్తూ చిత్రించుకుంటున్నారు. ప్రీ వెడ్డింగ్ షూట్లతో కళ కళలాడుతుందీ... ఇది మా మన్య అందాలు ఎందరికో అమ్మ ఒడిలా జీవనోపాధి కల్పిస్తూ అందాలతో ఈ అరణ్యభాగం ప్రకృతి ప్రేమికులను పర్యాటకులతో ఆకర్షిస్తూ శోభిల్లుతుంది. మరి మీరు కూడా వచ్చి చూసి వెళతారా!!

## జాబిలిపై చంద్రయాన్ -3 నేడే ల్యాండింగ్

7వ పేజీ తరువాయి

దాటేందుకు కూత వేటు దూరంలో నిలిచింది. చంద్రుని దక్షిణవైపున ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో) చేస్తున్న ప్రయోగం మంచి ఫలితాలను ఇవ్వనుందనడంలో సందేహం లేదనిపిస్తోంది. ఈనెల 23వ తేదీన భారత్‌కు ఎంతో అరుదైన, ప్రతిష్టాత్మకమైన దినంగా కీర్తించాల్సిన తరుణం. ఈ ఏడాది జూలై 14వ తేదీన ఇస్రో అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రునివైపు దూసుకెళ్లిన చంద్రయాన్ -3 బుధవారం సుమారు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో చంద్రునిపై కాలుమోపనుంది. ఈ ప్రయోగం విజయవంతం కావాలంటూ విశాఖ మహానగరంలో ప్రజలు పూజలు నిర్వహిస్తున్నారు. ఎన్ఎస్‌టిఎల్, నావికాదళంలో ఉద్యోగాలు చేస్తున్న శాస్త్రవేత్తలు చంద్రయాన్–3 మంచి ఫలితాలను భారత్‌కు అందిస్తుందన్న ఆశాబావాన్ని వ్యక్తం చేస్తున్నారు. భారత్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన చంద్రయాన్–3ని ఈ ఏడాది జూలై 14వ తేదీన ఇండియన్ స్పేస్ రీసెర్చి ఆర్గనైజేషన్ (ఇస్రో) నుంచి నింగిలోకి దూసుకెళ్ళింది. బుధవారం సాయంత్రం దక్షణ ధృవంపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా ల్యాండ్ అయ్యేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. బుధవారం జరిగే ల్యాండింగ్ కోసం పాఠశాల, కళాశాలలో లింక్‌లు ఏర్పాటు చేసుకుని వీక్షించాలని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. చంద్రయాన్–3 ప్రారంభమైన తర్వాత 40 రోజుల పాటు ప్రయాణం సాగించి ఇప్పటివరకు భూమి, చంద్రుని చుట్టు పరిభ్రమించి చివరగా చందునికి చేరువగా అంటే సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ల్యాండర్‌ను కక్ష్యలో తిరిగేలా చూసుకుంటూ నేరుగా జాబిలివైపు అంటే ముందుగా అనుకున్నట్టు దక్షిణ ధృవం వైపు ల్యాండర్‌ను ల్యాండ్ చేసేలా మిషన్‌ను రూపొందించారు. ప్రపంచ వ్యాప్తంగా అతి తక్కువ ఖర్చుతో అలాగే అతి తక్కువ ఇందనంతో చంద్రునిపైకి ల్యాండర్‌ను పంపడం విజయవంతమైతే భారత్‌కు అంతరిక్షంపై పట్టు సాధించే అవకాశాలు ఏర్పడనున్నాయి. చంద్రయాన్–3 సక్సస్ కావడం నిజమన్న ముందుచూపుతో ఇరోపియన్ దేశాలతో పాటు అమెరికా కూడా భారత్‌తో కలిసి అంతరిక్ష పరిశోధనలు కొనసాగించనున్నట్టు ప్రకటించడం భారత్ స్థాయిని తెలియజేస్తుంది. ఏది ఏమైనా భారత్ అంతరిక్షయానంలో దూసుకుపోతుందన్న విషయంలో తిరుగులేని ధైర్యంగా వెళ్ళడం భారత్ తన సత్తాను చాటుకుంటుంది. చంద్రయాన్–3 విజయవంతమైతే మరికొన్ని ల్యాండర్‌లను పంపేందుకు, అలాగే మనుషులను కూడా పంపేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.

**నేడు లేదా ఆగస్టు 27న.. రోవర్ ల్యాండింగ్ ..**

ప్రపంచ వ్యాప్తంగా ఎదురుచూస్తున్న చంద్రయాన్–3 భూపరిభ్రమణల అనంతరం చంద్రుని చుట్టు పరిభ్రమిస్తూ ఈనెల 23వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో చంద్రునిపై కాలుమోపనుంది. సుమారు 30 కిలోమీటర్ల దూరంలో నుంచి చంద్రుని ఉపరితల వాతావరణాన్ని పరిశీలించి ఇస్రోకు చేరిన నమూనాలు, ఛాయాచిత్రాలను పరిశీలించి ల్యాండర్‌ను చంద్రునిపై ల్యాండింగ్ చేయాలా మరికొన్ని రోజులు నిరీక్షించాలా అనేది శాస్త్రవేత్తలు నిర్ధారించే అవకాశాలున్నాయి. ఈనెల 23వ తేదీ తర్వాత మళ్లీ ఈనెల 27వ తేదీన మాత్రమే సూర్యోదయం కానున్నట్టు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. జాబిలి దక్షిణ ధృవం పూర్తిగా చీకటిగా ఉండటం, భారీ గుంతలు, పెద్ద రాళ్ళు వంటివి ఉండే అవకాశాలున్నట్టు తేలితే సేఫ్ ల్యాండింగ్ కోసం శాస్త్రవేత్తలు మరో ప్రత్యామ్నాయాన్ని చూడాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈనెల 23 లేదా 27వ తేదీన చంద్రునిపై విక్రమ్.

## కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ రోడ్ షో

7వ పేజీ తరువాయి

వ్యవహారిస్తోంది. ఈ సందర్భంగా పోర్టు చైర్‌పర్సన్ డా.ఎం అంగముత్తు మాట్లాడుతూ విశాఖపట్నం, పోర్టు ప్రభుత్వ, ప్రైవేటు ఏజెన్సీలతో దాదాపు 34వేల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడుల కోసం ప్రతిపాదనలు చేసినట్లు వెల్లడించారు. అక్టోబర్‌లో ఢిల్లీలో జరిగే సదస్సులో వాటికి సంబంధించిన ఒప్పందాలపై సంతకాలు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. విశాఖపట్నంలో బుధవారం జరగనున్న రోడ్డు షోలో కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రి శర్బానంద సోనోవాల్ వీడియో సందేశాన్ని అందించనున్నారు. ఇందులో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో మారీటైం పరిశ్రమ ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఆయన వివరించనున్నారు. సహాయ మంత్రిశంతనూ ఠాకుఆర్ తన సందేశంలో భారత దేశ పురుగతిల సముద్ర యానం ప్రాముఖ్యతను వివరించారు. విశాఖపట్నంలో జరిగే రోడ్డు షోలో కేంద్ర రాష్ట్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు ఏపీ మారీటైం విశాఖ జిల్లా ఉన్నతాధికారులు సిటవెడోర్స్ స్టేక్ హోల్డర్స్ పాల్గొంటారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



7వ పేజీ తరువాయి

బదిలీ చేయడానికి చర్యలు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. సింగిల్ విండో పతకం ద్వారా క్లియరెన్స్ కోసం ఇప్పటి వరకు 159 దరఖాస్తులు రాగా 120 దరఖాస్తులను అనుమతించడం జరిగింది, 4 దరఖాస్తులను తిరస్కరించడంతో పాటు 35 దరఖాస్తులతో పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకం (పిఎంఇజిపి) ద్వారా 2023–24 ఆర్థిక సంవత్సరంలో 110 ప్రాజెక్టులను టార్గెట్ నిర్ణయించగా 47 ప్రాజెక్టులు మంజూరుచేయడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని జాతీయస్థాయిలో నోడల్ ఏజెన్సీగా ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) వ్యవహరిస్తున్నారు. ఈ పథకం ద్వారా తయారీ రంగానికి 50 లక్షలు సేవారంగానికి 20 లక్షల గరిష్టంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పురుషులను సాధారణ వర్గంగాను, ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనార్టీ/మహిళలు, వికలాంగులు, మాజీ సైనికులు, ఈశాన్య రాష్ట్రాలు, సర్హద్, సరిహద్దు ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక వర్గంగాను పరిగణించబడతారన్నారు. సాధారణ వర్గం లబ్ధిదారులు 10 శాతం వాటా చెల్లించినట్లయితే 90 శాతం బ్యాంకులోను మంజూరు చేయబడుతుందని, పట్టణ ప్రాంతాల్లో 15 శాతం సబ్సిడీ, గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రత్యేక కేటగిరికి చెందిన లబ్ధిదారులు 5శాతం వాటాచెల్లించినట్లయితే 95 శాతం బ్యాంకు లోను మంజూరు చేయబడుతుందని, పట్టణ ప్రాంతాల్లో 25 శాతం సబ్సిడీ, గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిహెచ్.గణపతి, ఎపిఐఐసి డిప్యూటీ జెడ్‌ఎం త్రినాథ్, ఐలా కమిషనర్ కె.జయచంద్ర, ఎపిఐఐసిఐఎల్, ఆర్ అండ్‌బి, జివిఎంసి, టౌన్‌ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, పరిశ్రమల అసోసియేషన్ సభ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లోయలో పడిన బస్సును బయటకు తీసిన షుగర్ ఫ్యాక్టరీ నానిబాబు బృందం

7వ పేజీ తరువాయి



రోడ్డును కట్టి కిందకు దించడానికి జెసిబి సహకారంతో నెమ్మది నెమ్మదిగా క్రిందకు దించారు. బస్సుకు రోప్ కట్టి బస్సును అడ్డంగా ఉన్న చెట్లను నరుకుతూ రోడ్డును బస్సుకు కదుపుతూ జెసిబితో నెమ్మది నెమ్మదిగా జార్చుతూ బస్సును బయటకు తీసే ప్రయత్నాలు చేసారు. ప్రమాద ప్రదేశంలో ఉన్న బస్సు కింద భాగం అంతా లోయగా ఉండటంతో ఒక్కసారిగా జారవిడిస్తే బస్సు పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉండటంతో గ్యాప్ ఇస్తూ నెమ్మదిగా జారవిడుస్తూ మధ్యమధ్యలో ట్రాఫిక్ అప్పుడు బస్సు బయటకు తీసే ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభించిన లోయలోనుంచి బస్సును బయటకు తీసే ప్రయత్నాలు సాయంత్రం 3.30 వరకు నిర్వహించి విజయవంతంగా బస్సును కింద రోడ్డుపైకి జెసిబి సహకారంతో తీసుకువచ్చారు. బస్సు బయటకు తీసే ప్రయత్నంలో ఆర్టీసి అధికారులు, సిబ్బంది, ఆర్‌అండ్‌బి అధికారులు, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గోవాడ షుగర్ ఉద్యోగుల సమన్వయంతో ఎంతో ఛాకచక్యంగా లోయలో పడిన బస్సు తీయగలిగారు. ప్రమాదానికి గురైన బస్సు బాడీ అంతా పూర్తిగా ధ్వంసం కాగా బస్సు సాస్, స్టీరింగ్, టైర్లు, ఇంజన్ అంతా బాగానే ఉన్నాయి. బయటకు తీసిన ధ్వంసం అయిన పాడేరు డిపో బస్సును అనకాపల్లి ఆర్టీసి వర్క్‌షాపుకు తరలించారు.

ఈ సందర్భంగా ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ లోయలోపడిన బస్సును సోమవారం తీయడానికి ప్రయత్నించగా వర్షం అడ్డంకి కావడంతో మంగళవారం ఆర్టీసి, ఆర్‌అండ్‌బి, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ నానిబాబు నేతృత్వంలో అందరి సమన్వయంతో విజయవంతంగా లోయలో పడిన బస్సును బయటకు తీయడం జరిగిందన్నారు. ఇది అందరి సహకారంతో జరిగిందన్నారు. లోయలో పడిన బస్సును గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులను సంఘటనా ప్రదేశానికి పంపించాలని షుగర్ ఫ్యాక్టరీ ఎండీని కోరగా అనుభవం ఉన్న షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులను నానిబాబు నేతృత్వంలో బస్సు తీయడానికి పంపించారని వారంతా సుమారు తొమ్మిది గంటలు శ్రమించి అందరి సహకారంతో బస్సును రోడ్డుపైకి తీసుకువచ్చారని బస్సును కిందకు తీయడానికి చాకచక్యంతో వ్యవహరించి ఎటువంటి సంఘటనలు జరగకుండా బస్సును తీశారని ఆ నానిబాబు బృందానికి ఆర్టీసి అధికారులు, ఉద్యోగులు, ఆర్‌అండ్‌బి అధికారులు, ఉద్యోగులు, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సహకరించిన పాత్రికేయులకు ఈడీ రవికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బస్సును లోయలోనుంచి బయటకు తీసే వరకూ ఆర్టీసి ఈడీ రవికుమార్, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ కణితి వెంకటరావు, డి.ఎం శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఈఈ బాలసుందరబాబు, డిఈ విజయకుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ వందు సిబ్బంది, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది పర్యవేక్షణలో వారి సమన్వయంతో రోజంతా బస్సు లోయలోనుంచి రోడ్డుపైకి తీసుకురావడానికి చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సును తీసే క్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంతో ఛాకచక్యంతో బయటకు తీసిన బృందానికి ఆర్టీసి ఈడీ రవికుమార్ అభినందించారు.

## నేటి నుంచి తెలుగు భాష వారోత్సవాలు

### వాడవాడల ఘనంగా జరపాలని ప్రభుత్వ ఆదేశం -29న ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి



మాడుగుల, ఆగస్టు 22, ప్రభాతవార్త

తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు తెలుగు భాష వారోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు సంబంధించి అన్ని విద్యాసంస్థల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రాసస్త్యాన్ని చాటి చెప్పాలని కోరింది. ఈ మేరకు రాష్ట్ర అధికార భాషాభివృద్ధి సంస్థ చైర్మన్ విజయబాబు చేశారు. ఈసారి తెలుగు భాష వికాసం కోసం ఈ యాడాది వారం రోజులపాటు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ప్రభుత్వం తరపున, అధికార భాషా సంఘం తరఫున కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. గిడుగు రామ్మూర్తి శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం పర్వతాల పేట గ్రామంలో 1863 ఆగస్టు 29న వీర్రాజు వెంకమ్మ దంపతులకు జన్మించారు. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలో కి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలో భాషలో ఉన్న అందాన్ని తెలియజేప్పిన మహనీయుడు. ఆంధ్రప్రదేశ్లో వ్యవహారిక భాష ఉద్యమానికి మూల పురుషుడు బహుభాషా శాస్త్రవేత్త చరిత్రకారుడు సంఘసంస్కర్త హేతువాది అయినా రామ్మూర్తి 1880లో పర్లాకిమిడి సంస్థానంలో ఉపాధ్యాయుడిగా భృతి ప్రారంభించారు అప్పటినుంచి 1911 వరకు పర్లాకిమిడి సంస్థానంలో విద్యుత్ సంబంధించి వివిధ బాధ్యతలు చేపట్టారు. 1913లో ప్రభుత్వం ఆయనకు రావు సాహెబ్ అనే బిరుదులిచ్చి సత్కరించింది. అలాగే 1932లో కైజర్ ఏ హింద్ బిరుదుతో ప్రభుత్వం సత్కరించింది. 1938లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. 1940 జనవరి 22న ఆయన పరలోక ప్రాప్తి చెందారు. 1947లో రాధాకృష్ణన్ కమిటీ మాతృభాషలో బోధన సమర్ధించింది. 1966లో అప్పటి ప్రభుత్వం కృషి ఫలితంగా తెలుగును రాజభాషగా గుర్తించి శాసనం తీసుకొచ్చారు. అప్పుడే అధికార భాష సంఘం కూడా ఏర్పాటు అయింది ఈ సంఘానికి తొలి అధ్యక్షునిగా స్వాతంత్ర సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య నియమితులయ్యారు. మాతృభాష ప్రాధాన్యత గురించి గిడుగు వారు మాట్లాడుతూ భాష అంటే మనసులో కలిగిన భావాలను ఇతరులకు తెలియజేయడానికి ఉపకరిస్తుందని భాష వినిమయ సాధనమని చెప్పేవారు. భాష ఎప్పుడు ఎలా ఏర్పడిందన్న విషయం ఊహకు అందని భాష భగవంతుడు మానవాళికి అందించిన ఒక వరమనే చెబుతుండేవారు. అలాంటి తెలుగు భాషకు మరింత ప్రాధాన్యత కల్పించే విధంగా నిర్వహించుకుంటున్న తెలుగు భాష వారోత్సవాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని భాషాభిమానులు కోరుతున్నారు.

## నీట్ పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన కిరాణా వ్యాపారి కుమారుడు

### ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు రావడంతో ఆనందంలో కుటుంబీకులు

గూడెంకొత్తవీధి, ఆగస్టు 22, ప్రభాతవార్త



మండలంలో కిరాణా దుకాణ వ్యాపారి అబ్దుల్ మహమ్మద్ సయ్యద్ అబ్దహీర్ కుమారుడు సయ్యద్ అల్లా పిచ్చై శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసిస్తున్నాడు. వైద్యరంగం మీద మక్కువతో ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలకు హాజరై పరీక్ష రాశాడు. ఈ పరీక్ష ఫలితాలలో 507 సాధించి రాష్ట్రంలో 4243 ర్యాంకర్‌గా నిలిచాడు. దీంతో కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంది. విద్యాభ్యాసం మీదున్న మక్కువతో కష్టపడి చదివి శ్రీకాకుళం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించినందుకు తమకు చాలా సంతోషంగా కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యాభ్యాసం మీద మక్కువతో మంచి ర్యాంకు సాధించినందుకు గాను మండల వాసులు అభినందనలు తెలిపారు.

## ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మీగడ



నక్కపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

హైదరాబాదు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వద్ద జన్మ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన అభయ ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల చిరంజీవి యూత్ నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి హాజరయ్యా రు. బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రవణం స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం రక్తదాన శిబిరం వద్ద ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపేందుకు బ్లడ్ బ్యాంకు తరలివచ్చారు. అనకాపల్లి జిల్లాకు చెందిన గల్లా కొండలరావుతో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ వచ్చిన అల్లు అరవింద్‌ను సత్యనారాయణమూర్తి కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల్లో అప్రమత్తంగా ఉండండి : ఈవోపీఆర్డి

నక్కపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త



గ్రామాల్లో వాతావరణ పరిస్థితులను బట్టి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ పంచాయితీ కార్యదర్శులకు సూచిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు సీజనల్ వ్యాధులు, పారిశుధ్యం, చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాల నిర్వహణ, సచి వాలయం సిబ్బంది పని తీరుపైన సమీక్షించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు మజ్జి శ్రీనివాస రావు, పివిపి రాజశేఖర్, నర్సింగరావు, నరసింహ రాజు, కిరణ్ బాబురావు, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## ప్రతీ ఇంటి నుంచి జగనన్నకు దీవెనలు ఉండాలి

### ఇదే జగనన్న ధ్యేయం -సంక్షేమ పథకాలు ఉపయోగించుకోండి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు -ఉపమాకలో రెండో రోజు గడపగడపకు ఎమ్మెల్యే...




నక్కపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రతీ ఇంటికి మేలు జరగాలి ఆ మేలులు ప్రతి ఒక్కరు అనుభవించాలని తద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఇంటి నుంచి దీవెనలు అందజేయాలని ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, గొల్ల బాబురావు కోరారు. ఈ మేరకు రెండో రోజు అయిన మంగళవారం ఉప్మాక సచివాలయం పరిధిలో గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళినప్పుడు వారి అవసరతలను గుర్తించి పలు పథకాల ద్వారా లబ్ది చేకూరే విధంగా సంక్షేమ పథకాలను, అమలు చేసిన మీ అందరి బిడ్డ మరలా వచ్చే ఎన్నికల్లో సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపైనా వుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామస్తులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దయవలన మీలాంటి మనసున్న ఎమ్మెల్యేకు ఉండడం మా ఆంధ్ర అదృష్టమని మళ్లీ ఆయనే ముఖ్యమంత్రిగా మీరు ఎమ్మెల్యేగా రావాలంటూ పలువురు మహిళలు అనడంతో సంతోష్ వ్యక్తం చేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు ఎలమంచిలి తాతబాబు, సీరం నరసింహమూర్తి, కొప్పిశెట్టి హరిబాబు, మన బాల తాతారావు, ఎంపీటీసీ కే.బుజ్జి, కే.పార్వతి, ఎంపీటీసీ దేవుడు, సిద్ధబత్తుల నూకతాతలతోపాటు పలువురు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. లబ్ధిదారులకు ఏ పథకం ద్వారా లబ్ది చేకూరిందో తెలియజేసే పత్రాలను ఆయన వెళ్లి అందజేశారు. పథకాలు అందుతున్న విధానంపై వారితో మాట్లాడారు ఎవరైనా సొంత స్థలం వుండి, గృహాలు నిర్మించుకుంటే వెంటనే కాలనీ ఇళ్లు మంజూరు చేయిస్తానని చెప్పారు. అర్హులెవరికైనా పెన్షన్ రాకపోతే తనకు చెప్పాలన్నారు. పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించే పథకం ఎంతో మేలు చేకూర్చిందని అన్నారు. కొద్దిరోజుల్లో ప్రతి ఇంటికి నీరు ఇచ్చే బాధ్యత తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆయన వెంట ఎండిఓ శ్రీనివాసరావు, హౌసింగ్ అధికారి రాజు, ఈవో పిఓపిఆర్డి వెంకట్ నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగభూషణం, ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ, ఐసిడిఎస్ అధికారులు పంచాయితీ కార్యదర్శి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, కొల్లాటి బుజ్జి, గొర్ల బాబురావు మామిడి సత్తిబాబు, ఉప్మాక గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా చిరు అభిమానులు లంక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నక్కపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## తిమ్మాపురంలో రెండు డెంగ్యూ కేసులు



ఎస్.రాయవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం మేజర్ పంచాయితీ తిమ్మాపురంలో రెండు డెంగ్యూ కేసులు నమోదైనట్లు పెనుగొల్లు వైద్యాధికారి రాజేశ్వరి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇరువురికి డెంగ్యూ పాజిటివ్ రావడంలో జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు అప్రమత్తమైన వైద్య సిబ్బంది గ్రామంలో హుటాహుటిన స్ప్రేయింగ్ చేపట్టినట్లు తెలిపారు. ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఫీల్డ్ సిబ్బంది అందరూ కలిసి ఇంటింటి సర్వే చేయడం, యాంటీ లార్వా ఆపరేషన్ కూడా చేయడం జరిగిందన్నారు. అనంతరం వైద్యాధికారి రాజేశ్వరి మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా పడుతుండటం వలన నీరు నిల్వలేకుండా ఎప్పటికప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఇంటి పరిసరాల్లో డిస్పోజల్ గ్లాసులు త్రాగి పడేసిన కొబ్బరి బోండాలు, రుబ్బురోలు, తీసిన పాతబడిన టైర్లు, కూలర్స్‌లో ఉన్న వాటర్, ఏసి నుండి వచ్చే వేస్ట్ వాటర్, ఫ్రిడ్జ్ వెనకాల ఉన్నటువంటి వేస్ట్ వాటర్, లెట్రిన్ ట్యాంకు ఎయిర్ గొట్టాలకు మెస్ వైరు చుట్టాలని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాయుడు, హెల్త్ వెల్ నెస్ సెంటర్ పర్యవేక్షకులు దేవరాజు, ఆరోగ్య బోధకుడు శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్స్ ఆదినారాయణ, మూర్తి, సాయి, హెల్త్ సెక్రటరీ చిన్నారి, ఎంఎల్‌హెచ్‌పి భవాని, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫ్యాన్లు... స్వచ్ఛంద సంస్థకు బియ్యం, కిరణా సరుకులు పంపిణీ




నక్కపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

నక్కపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి మేడేటి శంకర్ మంగళవారం నక్కపల్లి బాలికోన్నత పాఠశాలకు చైర్మన్ అమల కంటి దేవి, అప్పారావుల ఆధ్వర్యంలో నాలుగు సీలింగ్ ఫ్యాన్స్ హెచ్‌ఎం సుందర్ రావు, టీచర్ పద్మావతిలకు అందజేశారు. ఇది ఇలా ఉండగా పాయకరావుపేట పట్టణంలో ఉన్న సమత స్వచ్ఛంద సంస్థలో ఉన్న అనాధ పిల్లలకి నిత్యావసర సరుకులు రెండు బియ్యం బస్తాలు, కిరాణా సరుకులు తన కుమారుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ విధంగా ముందుకు వచ్చిన శంకర్ కుటుంబ సభ్యులను హెచ్‌ఎం సుందర్ రావు, చైర్మన్ దేవి, అప్పారావులు అభినందించారు.

## ఘనంగా నక్కపల్లిలో చిరు జన్మదిన వేడుకలు




నక్కపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను నక్కపల్లి పట్టణంలోని అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిరు ఉత్తరాంధ్ర యూత్ ప్రధాన కార్యదర్శి లంక శ్రీని వాసరావు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగు లకు పాలు రోట్లు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడేటి శంకర్, తూము కామేశ్వరరావు, దేవరపు బాలాజీ కొప్పిశెట్టి వీరబాబు, దేవరపు వెంకట సత్తయ్య, ముద్దా త్రినాధరావు, డాక్టర్ రఘు, తూము దుర్గాప్రసాద్, దేవవరపు సత్యనారాయణ, దేశెట్టి గంగ నాగేశ్వరరావు, గొల్లపల్లి పీటర్, పాల్, సకురు దుర్గ, అడ్డూరి చిన్న, కొత్త శ్రీనివాసరావు, పాము గణేష్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సభ్యులు ఉన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

యలమంచిలి, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 2:30కు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కే అప్పల నాయుడు తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ మోదుపు గోవింద్ దక్షిణ నిర్వహిస్తున్నట్లు కావున సర్వసభ్య సమావేశమునకు సర్పంచులు ఎంపీటీసీలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## టిడ్కో ఇల్లు పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

టిడ్కో ఇల్లు నిర్మాణాలు పూర్తయినందున మిగిలిన సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి) పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇల్లులను అందించాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పరవాడలోని గొర్లగానిపాలెంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇక్కడ నిర్మించిన 512 టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, వీటిలో 500 ఇళ్లకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని, 300 ఎస్.ఎఫ్.టి. కలిగిన 320 ఇల్లు, 365 ఎస్.ఎఫ్.టి. కలిగిన 32 ఇల్లు, 430 ఎస్.ఎఫ్.టి. 160 ఇల్లు లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. తాగునీటి రిజర్వాయర్ పనులు, రోడ్ల నిర్మాణం, విద్యుత్ సదుపాయం మొదలైనవి పూర్తయ్యాయని, మిగిలిన సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసి సెప్టెంబర్ 10వ తేదీ నాటికి లబ్ధిదారులకి అందించాలని టిడ్కో హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ సింహాచలం, ఎ.పి.డి.రాము, సి.ఎల్.టి.సి. దేముడు బాబు, హౌసింగ్ ఉపకార్య నిర్వాహక ఇంజనీర్, సహాయం ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారిగా సందర్శించిన భారత ప్రభుత్వ కార్యదర్శి మంత్రి నాగేంద్రనాధ్ సిన్హా

### యావత్ రినైల్ సిబ్బంది కృషిని ప్రశంసించిన ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

రినైల్‌కి తన తొలి పర్యటనలో నాగేంద్ర నాధ్ సిన్హా కోక్ ఓవెన్ బ్యాటరీ 5, బ్లాస్ట్ ఫర్నేస్ 2 అండ 3 ఎస్ఎంఎస్–2 కొత్త ఎయిర్ సెపరేషన్ యూనిట్ వైర్ మిల్ 2 వంటి వివిధ ఉత్పత్తి యూనిట్లను సందర్శించారు. సిన్హా మోడల్ రూమ్‌ను, అవార్డుల గ్యాలరీ కూడా సందర్శించారు అతుల్ భట్ సిఎండి రినైల్ డికె మహంతి డైరెక్టర్ (ప్రాజెక్ట్) అదనపు ఛార్జ్ డైరెక్టర్ (పర్సనల్) మరియు అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్), పలువురు సీనియర్ అధికారులతో సిన్హా సమీక్షించారు. ఆర్ఐఎన్ఎల్ చాలా స్వచ్ఛమైన ప్లాంట్ అని రినైల్ ఉద్యోగులకు రినైల్ కూడా అంతే ఇష్టం అని సిన్హా ప్రశంసించారు. రినైల్ దేశంలోనే అద్భువించేలా దాని ఉత్పాదకతను ఆప్టిమైజ్ చేయగలదని సిన్హా ఆకాంక్షించారు స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ వివిధ ట్రేడ్ యూనియన్లు ఓబిసి అసోసియేషన్ ఎస్‌సి ఎస్టీ సంఘాలతో తన ఇంటరాక్షన్ సందర్భంగా నాగేంద్ర నాధ్ సిన్హా ప్లాంట్‌ను చాలా శుభ్రంగా చక్కగా నిర్వహించడంలో రినైల్ సమిష్టి కృషిని అభినందించారు వారు వ్యక్తం చేసిన పలు అంశాలను పరిశీలిస్తానని నాగేంద్రనాధ్ సిన్హా ప్లాంట్‌ను చాలా శుభ్రంగా చక్కగా నిర్వహించడంలో రినైల్ సమిష్టి కృషిని అభినందించారు. వారు వ్యక్తం చేసిన పలు అంశాలను పరిశీలిస్తానని నాగేంద్రనాధ్ సిన్హా హామీ ఇచ్చారు. డాక్టర్ ఎస్ కరుణరాజు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ రినైల్ కూడా నాగేంద్ర నాధ్ సిన్హాతో సంభాషించారు.

## అప్రిలియా ఎస్ ఆర్ స్టార్మ్ 125 విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఇటాలియన్ పియాజియో గ్రూప్ 100శాతం అనుబంధ సంస్థ ఐకానిక్ వెస్పా స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్ల తయారీదారు అయిన పియాజియో వెహికల్స్ ప్రైవేటు లిమిటెడ్ దాని పనీతీరు లగ్జరీ పోర్ట్‌ఫోలియోకు ఆసక్తికరమైన జోడింపు చేస్తూ అప్రిలియా ఎస్ ఆర్ స్టార్మ్ 125ను విడుదల చేసింది 4 రంగులు మాట్ బ్లాక్ మ్యాట్‌రెడ్ మ్యాట్ ఎల్లో గ్లోసీ వైట్‌లో లభిస్తుంది. అద్భుతమైన ఐ–గెట్ ఇంజన్‌ను కలిగిన కొత్త అప్రియియా ఎస్ఆర్ స్టార్మ్ 125సీ సీ 3–వాల్వ్ 4–స్ట్రోక్ ఇంజన్‌తో వస్తుంది. ఆర్‌స్టార్మ్ 125 ఆకర్షణీయమైన ధరలో లభిస్తుంది. భారతదేశంలోని 250కు పైగా ప్రత్యేక వెస్ప అప్రిలియా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది

## 5 సంవత్సరాల కాంప్లిమెంటరీ రోడ్‌సైడ్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ అందిస్తున్న టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మెటర్ నూతన పథకాన్ని అందుబటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. దీనిలో భాగంగా కొత్త వాహనం కొనగోలు చేసిన తేదీ నుంచి 5 సంవత్సరాల పాటు కాంప్లిమెంటరీ రోడ్‌సైడ్ అసిస్టెన్స అందిచనున్నారు. ఈ మార్గదర్శక కార్యక్రమం తమ విలువైన కస్టమర్లకు సౌకర్యవంతమైన యాజమాన్య అనుభావాన్ని అందించడంలో టయోటా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఈ ఆర్ ఎస్ ఏ ప్యాకేజీ బ్రేక్ డౌన్ మద్దతు గురించి మాత్రమే కాదనీ ఇది ప్రతి టయోటా యాజమానికి భరోసా భద్రతా భావాన్ని అందిస్తుంది. కస్టమర్‌లు ఉత్పత్తులను మాత్రమే కాకుండా టయోటా ప్రపంచ స్థాయి నాణ్యత, మన్నిక, విశ్వసనీయత సేవలను సకాలంలో సాటిలేని రోడ్ సైడ్ సహాయాన్ని కవర్‌చేస్తున్నామని చెప్పారు.

23-08Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:19 AM Page 1



# బిఆర్ఎస్‌లో మహిళల సీట్ల కోసం కవిత పోరాటం చేయాలి

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏడుగురు మహిళలకు మాత్రమే అవకాశం కల్పించినదని ఎమ్మెల్సీ కవితకు నిజంగా చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యంపై చిత్తశుద్ధి వుంటే ముందు ఆమె ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేయాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ లో ఏడుగురు మహిళలకు మాత్రమే టికెట్లు ఇచ్చారని ఈ విషయం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తెలియదా అని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. మహిళ కోసం ప్రగతిభవన్ వద్ద ధర్నాచేద్దాం వస్తావా అని కవితను సవాల్ చేశారు సునీతారావు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డిపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే జాగ్రత అని కవితను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అత్యంత అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి ఎఐసిసి అధ్యక్షురాలు వంటి గొప్పపదవులు మహి ళలకు ఇచ్చింది అని కవిత చరిత్ర తెలుసుకోవాలని ఆమెతెలిపారు.



రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి 154వ జయంతి వేడుకల సందర్భంగా వైఎం సిఎ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేస్తున్న సిటీ కొత్వాల్ ఆనంద్

# ఘనంగా రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి 154వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నిజాంల ఏలుబడిలో పోలీసు కమిషనర్ (కొత్వాల్)గా 14 ఏళ్ల పాటు సేవలందించి పోలీసు శాఖకు వన్నె తెచ్చిన రాజ్ బహదూ ర్ వెంకట రామిరెడ్డి 154వ జయంతి వేడుకలు హైదరాబాద్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి ఎడ్యు కేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా నారా యణగూడలోని వైఎంసిఎ చౌరస్తా వద్దనున్న ఆయన విగ్రహానికి సిటీ కొత్వాల్ ఆనంద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ రాజ్ బహదూర్ వెంకట రాంరెడ్డి అప్పట్లోనే పోలీసు శాఖకు ఎంతో ఘనకీర్తిని అందించారని కొనియాడారు. నిజాంల ఏలు బడిలో 1920 నుంచి ఆయన 14యేళ్లపాటు కొత్వాల్‌గా పనిచేసి సామాన్య ప్రజలకు పోలీసు శాఖను చేరువచేశారని ఆయన తెలిపారు. నేటితరం పోలీసులకు రాజ్ బహదూర్ వెంకట రాంరెడ్డి ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. బాలి కల విద్యకోసం ఆయన అప్పట్లోనే ఎంతో కృషిచేశారని, ఆయన హ యాంలో ప్రారంభమైన మంచిపనులు నేడు రాజ్‌బహదూర్ వెంకట రాంరెడ్డి ఎడ్యు కేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మరింత ముందుకు వెళుతుండడం శుభపరి ణామనని ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా సిటీపోలీసు విభాగంలో ఉత్తమ సేవలు అందించిన ఇన్‌స్పెక్టర్లు రాఘవేంద్ర (ఐటి సెల్), రవీందర్ (సోషల్ మీడియా సెల్)లకు తలా ఐదు వేల రూపాయలతోపాటు జ్ఞాపికలను కొత్వాల్ ఆనంద్ అందజేశారు. కార్యక్రమంలో రాజ్‌బహదూర్ వెంకట రాంరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు కోదండ లక్ష్మీకాంత్ రెడ్డి, సభ్యులు వెంకట రంగారెడ్డి, మట్టారెడ్డి, దామోదర్‌రెడ్డి మోహన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగలను గెలిపించొద్దు

### బిసిలను వంచించిన కెసిఆర్

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ దోపిడి దొంగలను గెలిపించ వద్దని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు నిచ్చారు. బిఆర్ ఎస్ నేతల బాగోతం హరీష్‌రావు రబ్బర్ చెప్పుల కథ ఇపుడు లక్షల కోట్లు ఎలా వచ్చాయో వాళ్ళ నేత మైనంపల్లి హన్మంతరావు చెప్పారని ఆయన అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాలు డబ్బు చుట్టే తిరగడానికి కారణం కెసిఆర్ అని నిందించారు. బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక విషయంలో వెనుకబడిన తరగతుల నాయకులను తీవ్రంగా వచించారుని 54,55శాతం వున్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే కేటాయించారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ ఆరోపించారు. రెండు టర్మ్‌లు ఎమ్మెల్యే లుగా ఉన్న బిఆర్ఎస్ నేతలు అరాచకంగా సంపాదించారు. వందల కోట్లు ఖర్చుచేయడానికి సిద్దంగా వున్నారు. అందుకే వారికే తిరిగి టికెట్లు ఇచ్చారని మహేష్ గౌడ్ వివరించారు. బిఆర్ఎస్ నాయకులకు భూమి వున్న చోట్లనే కలెక్టరేట్లు, ఎస్‌పి కార్యాలయాలు స్టేడియంలు కట్టారని ఆయన ఆరోపించారు. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు.



# థాయ్‌లాండ్ వర్క్‌షాప్‌లో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

**నల్లగొండటౌన్ ఆగస్టు 22, ప్రభాతవార్త:** అంతర్జాతీయ కో ఆపరేటివ్ బ్యాంక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘాల కోసం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డిజిఎస్) ఫైనాన్సింగ్ సాధించడంపై మంగళవారం నుండి ఈనెల 25వరకు థాయిలాండ్‌లో ఎన్ఈడిఏసి ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పర్యావరణ స్పృహతో కూడిన వ్యవసాయ పద్ధ తులను రూపొం దించడానికి శిక్షణ, సహకార రైతులను శక్తివంతం చేసే లక్ష్యంతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థిరమైన ఫైనాన్సింగ్ పద్ధతులపై, వ్యవసాయ సహకారాలలో ఎస్‌డిజిఎస్ లను సాధించడానికి, వ్యూహాలను నేర్చుకోవడానికి పరిశ్రమ నిపుణులు థాయ్‌లాండ్‌లోని తోటి సహకార రైతులతో నెట్‌వర్క్, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడానికి, ఆచరణాత్మక నైపుణ్యాలను సంపాదించడానికి అనువైన అవకాశం అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల కోసం స్థిరమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అన్వేషించడం, సహకార వ్యాపార నమూనాలలో డిఓలను సమగ్రపరచడం వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆర్థిక అక్షరాస్యత, నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడం, సహకార నెట్‌వర్క్‌లు, సహకార సంఘాలను బలోపేతం చేయడమే అని తెలిపారు. విజయవంతమైన స్థిరమైన వ్యవసాయ సహకార సంఘాల కేస్ స్టడీస్, వర్క్‌షాప్ కార్యకలాపాలలో ఇంటరాక్టివ్ సెషన్‌లు, గ్రూప్ డిస్కషన్‌లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఐసిబిఏ బీమా చైర్మన్ సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, కొండూరు రవీంద్రరావు, నిజామాబాద్, ఆదిలాబాద్, హైద్రాబాద్, వరంగల్, ఖమ్మం చైర్మన్లు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుల రక్తపుకూడు తింటున్న కెసిఆర్

- ధరణి భూమాఫియాపై సిబిఐ విచారణ జరిపించాలి
- ఓటమి అంగీకరించిన కెసిఆర్: మాజీమంత్రి జూపల్లి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల రక్తపు కూడు కెసిఆర్ కుటుంబం తింటుందని మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకుడు జూపల్లి కృష్ణారావు విమ ర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని వ్యాఖానించే కెసిఆర్ గతంలో మేనిఫెస్టోను ఎందుకు ఆచరించలేదని నిలదీశారు. అక్టోబర్ 16న విడుదల చేసే మేనిఫెస్టోలో సింఎం కెసిఆర్ మాటలు కోటలు దాటుతాయని చేతలు మాత్రం గడపదాటవని జూపల్లి నిందించారు. రాష్ట్రప్రజలకు ముందుగా కెసిఆర్ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ధరణి,భూమాఫియాపై సిబిఐతో విచారణ జరింపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప ఎన్నికలలో మీరు ఖర్చుపెట్టినంతగా ప్రపంచంలో ఎవరూ ఖర్చుపెట్టరని ఇదీ మీ ఆదర్శం అని ఆయన అన్నారు. రైతుకు తెలంగాణ ప్రభుత్వం చేసింది రుణమాఫి కాదని కేవలం వడ్డీ మాత్రమే 9 ఏళ్ళలో చేశారని ఆయన ఎద్దేవా చేశారు. మీరు కాంగ్రెస్ ట్రైలర్ చూశారని కారును గుద్దుగుద్దితే అప్పడం కావాలి ఈనెల 26న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే వస్తున్నారు ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేస్తారు అని ఆయన అన్నారు. కొల్లాపూర్ నుంచి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నానని ఆయన తెలిపారు. కల్వకుర్తి భీమా నెట్టంపాడు కాంగ్రెస్ పూర్తి చేసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వెంటనే పూర్తిచేయాలి. సిఎం కెసిఆర్ 115 సీట్లకు అభ్యర్థులు ప్రకటించి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా వుందని అన్నారు. గతంలో పోటీ చేసినవాళ్లు ఎలాంటి వారో యావత్ రాష్ట్రం చూసిందని ఆయన అన్నారు. మైనంపల్లి హన్మంతరావు వెంకన్న సాక్షిగా డబ్బాపెట్టే స్లిప్పర్ చెప్పులతో వచ్చిన హరీష్‌రావు వేల కోట్లు ఎలా వచ్చాయో వివరించారు. ఆయన కెసిఆర్‌కు ఆత్మగౌరవం రోషం పౌరుషం రుచి చూపారని అన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి పౌరుషం చూపాలన కెసిఆర్‌కు దిమ్మతిరిగేలా చేయాలని కోరారు. మంత్రులు ఎమ్మెల్యేలను ప్రగతి భవన్ వచ్చినా గేట్లు తెరుచుకోవడంలేదని ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని ఆయన అన్నారు. గాంధీ, నెహ్రూ కుటుంబంకంటే మీరు గొప్పనా అని ప్రశ్నించారు. కెసిఆర్ గజ్వేల్ కాదని కామారెడ్డికి పారిపోవడం ఆయన ఓటమిని అంగీకరించడమే అని జూపల్లి భాష్యం చెప్పారు.

### ప్రజల మానప్రాణాలను గాలికొదిలేసిన

# ప్రభుత్వాన్ని తరిమికొడదాం

### 'ఎక్స్' వేదికగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రజల మానప్రాణాలను గాలికి వదిలేసిన బిఆర్ఎస్ పాలనపై తిరుగబడుదాం తరిమికొడుదాం అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో ట్వీట్ చేస్తూ ధ్వజమెత్తారు. విశ్వనగరం చేశామని కెసిఆర్ గప్పాలు కొట్టే మన హైదరాబాద్ బిఆర్ఎస్ పాలనలో గంజాయికి, మత్తు పదార్థాలకు అడ్డాగా మారింది. నిన్న సింగరేణి కాలనీలో నేడు మీర్‌పేటలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు కలచివేస్తున్నాయి, పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుని ప్రజల మాన ప్రాణాలను గాలికి వదిలేశారు. ఇలాంటి పాలనపై తిరగబడదాం-తరిమికొడుదాం అని రేవంత్ ట్వీట్ చేశారు. మీర్‌పేటలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. కొందరు యువకులు ఇంట్లోకి దౌర్జన్యంగా వెళ్ళి బాలికను ఎత్తుకెళ్ళి అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు, మరోవైపు నిందితులకు కఠినంగా శిక్షించాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతల ఆందోళనలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# జంతర్‌మంతర్ వద్ద కాదు ప్రగతిభవన్‌లో పోరాటం చెయ్

- కవితకు హితవు పలికిన టిపిసిసి అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి



మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ కోసం భూటకపు పోరాటం జంతర్‌మంతర్ వద్ద చేయడం కాదు సందర్భం వచ్చింది ఇపుడు ప్రగతి భవన్‌లో మహిళా ప్రాతినిధ్యం పెంచుమని పోరాటం ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చేయాలని టిపిసిసి ఉపా ధ్యక్షురాలు శోభరాణి, అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, కల్వల సుజాతలు హితవు చెప్పారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మీ అయ్య మహిళల పట్ల చూపిన వివక్షపై పోరాటానికి కవిత నీవు సిద్దమా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తున్న కవిత మీ నాయన కూడా కాంగ్రెస్‌లోనే రాజకీయాల ఓనమాలు దిద్ది రాజకీయాలు చేశారు ఆసంగతి ముందు తెలుసుకో అని వారు హితవు చెప్పారు. మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే. మహిళలకు రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్‌దే అని వారు అన్నారు. లిక్కర్ కుంభకోణంలో పరువు కోల్పోకుండా జంతర్‌మంత్ వద్ద భూటకపు ధర్నా చేశావ్ అని మహిళా నాయకురాళ్ళు ఆరోపించారు. ఎంపిగా ఏనాడైనా మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడావా అని వారు నిలదీశారు. మోడీతో అంటకాగడమే మీకు తెలిసిన విద్య అని అన్నారు. సిగ్గువుంటే మోడి కెసిఆర్‌పై పోరాటంకు రా లేదంటే మూసుకొని వుండు అని కవితకు హెచ్చరిక చేశారు. హైదరాబాద్‌లో బాలికలపై మహిళలపై తాగుబోతులు అత్యాచారాలు చేస్తూ వుంటే కవిత ఏం చేస్తుందని ప్రశ్నించారు. మహిళా స్వావలంభపై ఆసక్తి వుంటే కాంగ్రెస్‌పై కాదు బిఆర్ఎస్‌పై పోరాటం చేయాలని వారు కోరారు. బిఆర్ఎస్ మహిళలకు కేటాయించిన ఏడు సీట్లపై నిరసన తెలపడానికి నిరసన వేదిక ఫామ్‌హౌజా, ప్రగతిభవనా ముందు తేల్చుకో. మహిళలకు అత్యున్నత పదవులు ఇచ్చింది కాంగ్రెస్ మాత్రమే. కాంగ్రెస్‌ను ప్రశ్నించే నైతికత బిఆర్ఎస్ కు కవితకు లేదని వారు

# కులవృత్తులను ప్రోత్సహిస్తున్న సిఎం కెసిఆర్

### ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్



**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసిఆర్ కులవృత్తులను ప్రోత్స హిస్తూ సామాన్యులను సైతం ఆదుకుంటున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో 14 కులాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా కులవృత్తుల వారు ఎన్నో ఇంబ్బందులు పడ్డారని, కులవృత్తులను ప్రోత్స హించకపోవడంతో అవి కనుమరుగయ్యాయని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం వచ్చాక కులవృత్తులను ప్రోత్స హించేందుకు ఒక్కో లబ్దిదారుడికి రూ. 1 లక్ష చొప్పున ఇస్తున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కారణంగా ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని అన్నారు. కేసిఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ వచ్చినట్లేనని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రూపొందించి పేద ప్రజలను ఆదుకుంటారని ఆమె తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వంలో కులవృత్తుల మీద ఆధారపడి జీవించే వివిధ కులాల వారికి ప్రోత్స హకంగా లక్ష రూపాయలు బ్యాంకు లింకేజీతో సంబంధం లేకుండా రుణాలు అందిస్తున్నారని వివరించారు. గౌడ కులస్తుల కోసం ఈత, తాటి వనాలు నాటి, చెట్టు పన్ను మాఫీ చేయడం, చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి పెన్షన్ ఇవ్వడం, 50 శాతం సబ్సిడీపై నూలు అందజేయడం, బ్రతుకమ్మ పండుగ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు చీరలు నేయడం వల్ల ఉపాధి కల్పించి ఆదుకోవడం జరుగుతుందని ఎంపీపీ తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని ఎంపీపీ అన్నారు.

**104 మంది దివ్యాంగులకు 177 ఉపకరణాలు**

దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసిఆర్ కృషిచేస్తున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో విద్యాశాఖ తరపున 104 మంది దివ్యాంగులకు రూ. 9,25,000 లు ఖర్చుతో 177 ఉపకరణాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఇదే వేదిక పైన ఎంపీపీ 107 మంది వంట కార్మికులకు తన స్వంత ఖర్చులతో ఏకరూప రంగు కలిగిన చీరలు ఇస్తానని ప్రకటించగా మహిళలందరు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో పాఠశాల భవనాలు, మరమ్మతులు, మరుగు దొడ్లు, వంటశాలలు నిర్మిస్తున్నారని తెలిపారు.

# బాలిక అత్యాచార ఘటనపై రోడ్డెక్కిన కాంగ్రెస్, బిజెపి

- రోడ్డుపై బైఠాయింపు.. పోలీసుల అరెస్టు



నందనవనం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** బాలికపై సామూహిక అత్యాచార సంఘటన నేపథ్యంలో మంగళవారం ప్రతిపక్షాల ఆందోళనలతో నందనవనం అట్టుడికింది. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలనీ, డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, బెల్టు షాపుల నిర్మూలన విషయంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డెక్కారు. ఈ మేరకు మహేశ్వరం, ఎల్‌బినగర్ నియోజక వర్గాల నుండి పెద్ద సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్త లతో కలిసి నందనవనం రోడ్డుపై బైఠాయించి ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, ఎల్‌బినగర్ నియోజకవర్గం నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి బిజెపి అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డిలతో పాటు టిపిపిసి అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి నందనవనం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో వారు మాట్లాడుతూ బాధిత బాలికకు న్యాయం చేయాలనీ, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే భారీ సంఖ్యలో ఉన్న పోలీసు బలగాలు వారిని బలవంతంగా అరెస్టు చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పిఎస్‌కు తరలించారు. వారితో పాటు బడంగ్‌పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతానాయుడు, పెద్దబావి మౌనిక సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా అరెస్టులను కాంగ్రెస్, బిజెపి నాయకులు ఖండించి బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.



గ్రామానికి చేరుకున్న వీరజవాన్ చంద్రశేఖర్ ముదిరాజ్ పార్థివదేహం

# అధికార లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

### హాజరైన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులు

**కొందుర్గు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** జమ్ముకాశ్మీర్ సమీపంలోని లద్దాఖ్‌లో ట్రక్ బోల్తాపడిన ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ నీరటి చంద్రశేఖర్ (30) అంత్యక్రియలు సోమ వారం రాత్రి అధికార లంచనాలతో తిర్మన్ దేవునిపల్లిలో నిర్వహించారు. సోమవారం రాత్రి 9 గంటలకు మండల కేంద్రానికి స్వర్గీయ చంద్రశేఖర్ పార్థివదేహాన్ని ప్రత్యేక ఆర్మీ వాహనంలో చేరుకున్నది. స్థానిక రైస్ మిల్ వద్దకు వాహనం రాగానే యువకులు, మండల ప్రజలు జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. ఆ వాహనంపై పూలు చల్లుచకుంటూ ఊరేగింపు తీశారు. దాంతో మండల కేంద్రంలో అమర్‌హై చంద్రశేఖర్, భారతమాతాకి జై అంటూ నినాదాలతో మారుమ్రోగిపోయింది. అనంతరం యువకులు ఆర్మీ వాహనం ముందు ర్యాలీగా తిర్మన్‌దేవునిపల్లి వరకు వెళ్లారు. చంద్రశేఖర్ భౌతికదేహం గ్రామానికి చేరుకోవడంతో కుటుంబసభ్యులతోపాటు బంధుమిత్రుల రోదనాలు మిన్నం టాయి. సంప్రదాయం ప్రకారం అన్ని కార్యక్రమాలు జరిపిన గ్రామస్థులు అనంతరం చంద్రశేఖర్ వ్యవసాయ పొలంలోనే ఆర్మీ సిబ్బంది స్థానిక అధికారులు కలిసి అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**తండోపతండాలుగా జనం..**

చివరి సారిగా చంద్రశేఖర్ మృతదేహాన్నిచూడానికి చుట్టు పక్కల మండలాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, యువకులు సోమవారం ఉదయం నుంచే తిర్మన్‌దేవునిపల్లికి చేరుకొని రాత్రి అంత్యక్రియాలు పూర్తయ్యే వరేకు ఉన్నారు. ఎవ్వరిని చూసిన కంట తడి కన్పించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తహసీల్దార్ రమేష్‌కుమార్, పోలీస్ ఉన్నతాధికారులు, స్థానిక ఎస్సై కృష్ణయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, బీజేపీ నాయకులు మిథున్‌రెడ్డి, అందెబాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, జడ్పీటీసీ ఎదిరా రాగమ్మతో పాటు వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 50 యేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో సిఎం కెసిఆర్‌కు తెలియదా?

### కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్న

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** 50 యేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో సిఎం కెసిఆర్‌కు తెలియదా అని భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. సూర్యాపేట సభలో సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలతో పాటు భారస మొదటి విడుత అభ్యర్థుల జాబితా పై వెంకటరెడ్డి స్పందించారు. కెసిఆర్ రాజకీయ జీవితం మొదలైంది కాంగ్రెస్ పార్టీ నుంచేనని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించింది. కాంగ్రెస్ హయాంలోనే అని కెసిఆర్‌కు తెలియదా అని ఎద్దేవా చేశారు.కర్నాటకలో కూర్గ్ లో జరుగుతున్న బొగ్గుగనుల ఉక్కు ఆధారిత పరిశోధన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ స్టడీ టూర్‌లో కోమటిరెడ్డి మాట్లాడినారు. గత 50 యేళ్లలో కాంగ్రెస్ చేసి అభివృద్ధిని వివరించారు. కెసిఆర్ ప్రకటించిన 115 మంది అభ్యర్థుల ఆస్తులు ఎమ్మెల్యేలు కాకముందు ఎంత? పదవి పొందాక ఎంత పెరిగింది వివరాలు సేకరించి సోషల్ మీడియాలో షేర్ చేయాలని కార్యకర్తలను ఉద్యమకారులను నిరుద్యోగులను కోరారు.

# అత్యాచార ఘటనపై పోలీసు శాఖ సీరియస్

### నిందితుల వేటలో పోలీసు బృందాలు



మీడియాతో మాట్లాడుతున్న ఎల్‌బినగర్ డిసిసి సాయిశ్రీ

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** నందనవనంలో మైనర్ బాలికపై సామూహిక అత్యా చారం ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకున్న దని ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ వెల్లడించారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విలేకరులతో మాట్లా డుతూ బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని అన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు అత్యాచారానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశామనీ వారిని అరెస్టు చేయడానికి కమీషనర్ ఆదేశాల మేరకు ఏడు బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు. అత్యాచార ఘటను అన్ని కోణాల నుండి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అత్యాచారానికి పాల్పడింది ముగ్గురని బాలిక పేర్కొన్నదనీ అయితే ఈ ఘటనలో ఎనిమిది ఉన్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎంక్వైరీ చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతుందని డిసిపి స్పష్టం చేశారు.



# నాగజ్యోతికి ఎన్నికల ఖర్చు కోసం రూ.1.50 లక్షలు

### నెల జీతాన్ని అందించిన రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం కేసిఆర్ బడే నాగజ్యోతి పేరు ప్రకటించడంతో తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పేదిం టి బిడ్డ అయినందున ఆమె ఎన్నికల ఖర్చుకు తనవంతు సాయంగా నెల జీతం రూ. 1 లక్ష 50 వేల చెక్కును రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ప్రజల ఆశీర్వాదంతో నాగజ్యోతి ఎమ్మెల్యే అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. నాగజ్యోతి నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిందని, కటిక పేదరికాన్ని చూసిన ఆమె ప్రభుత్వ స్కూల్లో, హాస్టళ్లలో ఉండి ఉన్నతచదువులు చదివారని తెలిపారు. అమ్మ నాన్న కూడా లేని ఆమెకు నియోజకవర్గ ప్రజలే అమ్మానాన్నలై, అన్నాదమ్ములై, అక్కాచెల్లెళ్లయి అండగా నిలిచారని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఓ పేదింటి బిడ్డ, అందులోను మహిళ రాజకీయాల్లోకి రావడం చాలాఅరుదు. కానీ బడే నాగజ్యోతి సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో కష్టపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం జడ్పీ చైర్మన్‌గా ప్రజలకు సేవచేస్తున్నారని సతీష్‌రెడ్డి వివరించారు. సిఎం ఆశీస్సులతో సర్పంచ్ నుండి జడ్పీ చైర్ పర్సన్‌గా ఎదిగిన నాగజ్యోతి ములుగు నియోజకవర్గ ప్రజలంతా అండగా ఉండి, తమ ఇంటి బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు.

# చంద్రయాన్ -3లో విజయనగర వాసి



**విజయనగరం టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

చంద్రయాన్ -3 ల్యాండింగ్‌పై దేశం మొత్తం ఉత్సుకతతో ఉండగా, విజయనగరానికి చెందిన డాక్టర్ కరణం దుర్గాప్రసాద్ ఈ ముఖ్యమైన మిషన్‌లో బాగం కావడంతో విజయనగరం ప్రజలు మరింత ఉత్సాహంగా ఉన్నారు. డాక్టర్ కరణం దుర్గాప్రసాద్ ఆహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ (పిఆర్ఎల్) (అంతరిక్షం ఇస్రో విభాగం)లో ప్లానెటరీ శాస్త్రవేత్త. అతను మొదట నుంచి చంద్రయాన్ -2,3 మిషన్‌లతో సంబంధం ఉంది. అదేవిధంగా చంద్రయాన్ 3 స్టాప్ ల్యాండింగ్ చేయబోతున్న ప్రదేశాలపై సవివిరంగా సర్వస్ సైన్స్ అధ్యాయాన్ని కూడా నిర్వహించారు. ఏదిఏమైనా విజయనగరం ప్రజలకు దుర్గా ప్రసాద్ ఉండటం ఎంతో ఆనందాన్ని కల్పించింది.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

## అధికారులకు ఉప ముఖ్యమంత్రి విజ్ఞప్తి



**విజయనగరం ఆగస్టు 22 (ప్రభాతవార్త ప్రతినిధి)**

జిల్లాలోని మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసే నిమిత్తం ఈ నెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, కేంద్ర విద్యాశాఖ మంత్రి దరే ్మంద్ర ప్రదాన్ వస్తున్న నేపథ్యంలో, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఒకవైపు మెంటాడ మండలం చినమేడపల్లి శంకుస్థాపన కార్యక్రమానికి అనువుగా మొక్కలను, పొదలను తొలగించి నేలను చదును చేసి కార్యక్రమాన్ని రోడ్లు భవనాల శాఖ రెండు జెసిబిలతో చదును చేసి యంత్రాలను ఉపయోగించి చేపడుతోంది. మరోవైపు జాతీయ రహదారి నుంచి కుంటినవలస మీదుగా చినమేడపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డును విస్తరణ చేయడం, పటిష్టపరచడం వంటి పనులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ నాలుగు కిలోమీటర్ల మార్గంలో ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి ప్రయాణించడంతో వారిని ప్రజలు చూసేందుకు వీలుగా మార్గమధ్యంలో పలు చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రముఖులు వారికి అబివాదం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలలక్ష్మి రోడ్లు భవనాల శాఖ ఇఇ వెంకటరమణను ఆదేశించారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుంచి కుంటినవలస వరకు రోడ్డు మార్గంలో చేరుకోనున్నందున ఈ మార్గంలో చేయాల్సిన భద్రత ఏర్పాట్లపై జిల్లా కలెక్టర నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లు పోలీసు, ఆర్అండ్‌బి అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం సభకు విజయనగరం జిల్లాలోని దత్తిరాజేరు, మెంటాడ, గజపతినగరం, బాడంగి, రామభద్రపురం, మండలాల నుంచి, పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు, పాచిపెంట మండలాల నుంచి ప్రజానీకం హాజరయ్యేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరం జిల్లాలోని మండలాల నుంచి ప్రజలను తరలించేందుకు 200 ఆర్టీసీ బస్సులతో పాటు మరో 150 ప్రైవేటు వాహనాలను సమకూరుస్తున్నారు. మన్యం జిల్లాలోని రెండు మండలాల నుంచి ప్రజల కోసం వంద బస్సులను ఏర్పాటు చేయనున్నారు.

### వాహనాలకు నాలుగు పార్కింగ్ ప్రదేశాలు

మరడాంలో జరిగే బహిరంగసభకు హాజరయ్యే ప్రజానీకం, ప్రముఖుల కోసం పలు చోట్ల పార్కింగ్ ఏర్పాట్లను పోలీసు యంత్రాంగం చేస్తోంది. మరడాడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బస్సులు పార్కింగ్ కోసం, గ్రామ సచివాలయం రోడ్డులో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ కోసం స్థలాలను గుర్తించారు. గజపతినగరం, దత్తిరాజేరు ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు, కార్ల పార్కింగ్ కోసం వేదిక సమీపంలోని తాడెన్నదొరవలస రోడ్డులో పార్కింగ్ ప్రదేశాల నుంచి ఎలాంటి ప్రయాసలు లేకుండా వేదిక వద్దకు చేరేందుకు వీలుగా పార్కింగ్ స్థలాన్నింటినీ జాతీయ రమదారికి సమీపంలో ఏర్పాటు చేశారు.

### సీఎం పర్యటనను విజయవంతం చేయండి : ఉపముఖ్యమంత్రి

ఈ ప్రాంతంలో ప్రతష్టాత్మకంగా ఏర్పాటవుతున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్, కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రదాన్ వస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర కోరారు. సీఎం కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి 25వ తేదీన సీఎం పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో మరడాంలో సభావేదిక వద్ద సమీక్షించారు. గిరిజనులకు ఉన్న విద్యాశాఖలను కల్పించే ఈ విద్యాసంస్థ శంకుస్థాపన కార్యమ్రంలో తన సాలూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పలువురు గిరిజనులు తమ సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో గిరిజనులంతా ఎంతో ప్రతష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతున్నట్లు తెలిపారు.

# కోటికి పెంట గ్రామంలో ఘనంగా జరుపుకున్న నూకాలమ్మ వారాలు




**పాచిపెంట, ఆగస్టు 22 ప్రభాతవార్త**

తరతరాలుగా వస్తున్న ఆనవాయితీలో భాగంగా ప్రతి పల్లె పట్టణంలో ఏడాదికి ఒకసారి ఆ గ్రామ దేవతలను ఆరాదించి పూజలు జరిపించి ఆ గ్రామంలో గల ప్రజలను సుఖసంతోషాలతో పాటు ఆయురోగ్యాలు సంకల్పంచమని గ్రామ దేవతలను పూజిస్తారు. మండలంలో కోటికిపెంట గ్రామంలో మంగళవారం నూకాలమ్మ వారాలను ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం ఉదయం నుంచి మహిళలు భక్తిశ్రద్దలతో ఉపవాసాలు చేసి నూకాలమ్మకు తమ మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా గ్రామంలో తప్పెటగుళ్ళు ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇజ్రాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే మండలంలో కేసలి గ్రామంలో వసంతలమ్మ వారాలు ఘనంగా జరుపుకొన్నారు.గ్రామాల్లో ప్రతియేటా నిర్వహించే ఈ వారాలకు మహిళలు విధిగా హాజరవుతారు.


# కొట్టక్కి రోడ్డు పనులను పరిశీలించిన బేబినాయన

**రామభద్రపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



కొట్టక్కి రోడ్డు పనులను పరిశీలించి ఆగ్రహించిన నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బేబినాయన రోడ్డు పనులు మంగళవారం పరిశీలించారు. ఇది ప్రజల ప్రాణాలు తీసే రోడ్డు పనులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా చెరువు మట్టి పోసిన కారణంగా రెండువైపులా గట్టు ఒరిగిపోయింది. వాహనాలు నడిపే వారికి ప్రాణ భయం ఉంటుందన్నారు. టీడీపీ రాష్ట్ర క్యానిర్వాహక కార్యదర్శి చింతల రామకష్ణ మాట్లాడుతూ అధికార పార్టీ అధికారం దుర్వినియోగం చేస్తున్నారన్నారు.పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కరణం విజయ బాస్కరరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరయ్యారు.

# మారుమూల ప్రాంతాల్లో వైద్యసేవలు



**కురుపాం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మారుమూల ప్రాంతాలలో 104ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రవికుమార్ అన్నారు. మంగళవారం కురుపాం మండలం వలసబల్లేరు పంచాయతీ లంకజోడు గ్రామంలో 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిసియన్ కాన్సెప్ట్ నిర్వహించారు. డాక్టర్ 76 మందికి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శారీరక, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.వర్షకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోజు వేడి నీళ్ళు మరగపెట్టుకుని చల్లార్చిన నీరు తాగాలని గర్భినీల పట్ల బాలింతల పట్ల ఫీల్డ్‌స్టాప్ తగు జాగ్రత్తలుతీసుకోవాలన్నారు.అనంతరం లంకజోడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న పిల్లలకు తీసుకోవాల్సిన ఆహారం, శారీరక శుభ్రత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది హెల్త్ విజిటర్ పెంటమ్మ,ఎం.ఎల్.హెచ్‌ఒ లలిత, గౌరీలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కన్నారావు, స్కూల్ సిబ్బంది హెచ్.ఎం ఎ.శ్రీదేవి, వార్డెన్ జి.సునీత, స్కూల్ ఎ.తఎన్.ఎం రమాదేవి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సీతారాముల విగ్రహ ప్రతిష్ట

**శృంగవరపుకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త**



మండలంలోని లచ్చందొరపాలెం గ్రామంలో కొత్తగా నిర్మాణం చేపట్టిన శ్రీ కోదమండరాముల ఆలయంలో ఈ నెల 26వతేదీన సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వతేదీ నుంచి 26వ తేదీ వరకు ముందుగా పలు కార్యక్రమాలు జరుగుతాయని అనంతరం 26వతేదీన సీతారాముల విగ్రహ ప్రతిష్ట,శిఖర ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే మద్యాహ్నం ఆలయం ద్ద అన్న సమారాధన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సిసి రహదారులు నిర్మాణానికి శ్రీకారం

**గరివిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీ పరిధిలో 7,8 తరగతుల్లో సీసీ రహదారులు నిర్మాణానికి నాయకులు శ్రీకారం చుట్టారు. కొండపాలెం సర్పంచ్ ప్రమీల,జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, వార్డు సభ్యులు సంతోష్, వైకాపా నాయకులు నీలాద్రి సూర్యనారాయణ, పి.కుమార్‌లు రహదారి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కొండపాలెం అభివృద్ధే ధ్యేయంగా పురోగమిస్తున్నట్లు వాకాడ, ప్రమీలలు స్పష్టం చేశారు.

# గురుకుల కళాశాలలో కిచెన్‌లో పని చేసేందుకు మల్టిపర్పస్ వర్కర్ కావాలి



**శృంగవరపుకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండలంలోని తాటిపూడి గురకుల బాలికల కళాశాల కిచెన్‌లో పని చేసేందుకు అర్హత గల మహిళా అభ్యర్థులను కావాలని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ సి.శారదాబాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత పదోతరగతి పాసై ఉండాలని అర్హత గల మహిళలు దరఖాస్తులు ఈ నెల 24వతేదీ సాయంత్రం లోపు కళాశాలలో అందజేయాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు. ఎటువంటి సమాచారం కావాలన్న కళాశాల ప్రిన్సిపాల్ నెంబర్‌కి 8712625071 సంప్రదించాలని ప్రిన్సిపల్ శారదాబాయి తెలిపారు.

# అనుమతి లేకుండా స్కానింగ్ సెంటర్స్ నడపకూడదు

**విజయనగరం, ఆగస్టు 22 (ప్రభాతవార్త ప్రతినిధి)**



ప్రైవేటుగా నడుపుతున్న స్కానింగ్ కేంద్రాలను పిసిపిఎన్డిటి కమిటీ సభ్యులు తరుచుగా తనిఖీలు చేయాలని, నిబంధన మేరకు నడపని స్కానింగ్ కేంద్రాలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిసిపిఎన్డీటీ జిల్లాస్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఐదు దరఖాస్తులు, రెన్యూవల్ కోసం నాలుగు దరఖాస్తులు అందినట్లు డిఎంఅండ్‌హెచ ఒ డాక్టర్ బాస్కరరావు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించడమే కాకుండా కమిటీ సభ్యులతో కూడా తనిఖీ చేయించి అనుమతిచ్చారు.స్కానింగ్ కేంద్రాల్లో ఫారం ఎఫ్ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని, ఈ రికార్డులను కమిటీ సభ్యులు, సంబందిత వైద్యులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని సూచించారు. ఇద్దరు పిల్లల తరువాత కుటుంబ నియంత్రణ పాటించేలా చూడాలని అన్నారు.ప్రైవేటు ఆసుపత్రుల్లో జరిగే తర్బ ప్రసవాలను సమీక్షించాలన్నారు. సఖీ గ్రూప్‌లకు గర్భస్రావాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఐఒ డాక్టర్ అచ్యుతకుమారి, దిశ ఎస్.ఐ పద్మావతి, పి విజయలక్ష్మి, నేచర్ సంస్థ ప్రతినిధి దుర్గ, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 104 వాహనాల రికార్డులు, పరికరాలు, మందులు తనిఖీ




**పార్వతీపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

జిల్లా ఆసుపత్రి సమీపంలో ఉన్న 104 వాహనాలు రికార్డులు పరికరాలు, మందులు తనిఖీలు చేసి వాటిని పరిశీలించి వాటి వివరాలను 104 ఆపరేషణ ఎగ్జిక్యూటివ్ మురళీకృష్ణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడైనా ఏమీ లేక పోయినముందుగా తన దృష్టికి తీసుకురావాలని తెచ్చిన వెంటనే సమకూరుస్తామని వారు చెప్పారు.వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందది లేకుండా అన్ని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా ఈ వాహనంలో ఈసిజి, సుగర్,హిమోగ్లోఇన్ టెస్టులు చేసిన పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నవ ఆరు చెప్పారు. అదేవిదంగా ప్రజలు ఈ 104 సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 104సిబ్బంది దుర్గాప్రసాద్, అనిల్, ఉదయ, దుర్గారావు పాల్గొన్నారు.

# వైసిపి ఆరాచక పాలనకు చరమగీతం పాడాలి

## టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున



**గరివిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

వైసిపి ఆరాచక పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపలిల పట్టణంలో శివాలయం వీధి, డైలీ మార్కెట్లో మహాశక్తి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎన్నికల మ్యానోఫెస్టోలో నారా చంద్రబాబునాయుడు పొందుపరిచన అంశాలను ఇంటింటికి వెళ్ళి నాగార్జున, పార్టీ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు ప్రజలు చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. వైసిపి విధానాలతో నిరుద్యోగులు, రైతులు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా...వైసిసి ప్రభుత్వాన్ని ఎంత వేగంగా బంగాళాఖాతంలో కలిపేద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని ఎమ్మెల్యేలు, ఎంపి స్థానంను తెలుగుదేశం పార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, రౌతు కాంతమ్మ, అరతి సాహూ, రామచంద్ర సాహూ, లెంక రాధ, పిళ్ళా కృష్ణవేణి, ముల్లు రమణ, దన్నాన సూరవ నాయుడు, శనపతి శ్రీనివాసరావు, గవిడి నాగరాజు, రెడ్డి లక్ష్మణరావు, సబి సోనియా, లెంక లక్ష్మణరావు, మీసాల కాశీ, వెంపడాపు లక్ష్మునాయుడు, శ్రీధర్‌నాయుడు, కోరాడ కోటేశ్వరరావు, మోపాడ తేజేశ్వరరావు,సప్ప సూరప్పడు, గడే సన్యాసప్పలనాయుడు,గంట్యాడ సత్యనారాయణ, బుంగ మహేస్, పైల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవం

**విజయనగరం, ఆగస్టు 22 ప్రభాతవార్త**



2023-24 సంవత్సరానికి జిల్లా వాసవీ పౌండేషన్ అధ్యక్షునిగా మండవిల్లి వెంకటరాజు, కార్యదర్శిగా ఒబ్బిలిశెట్టి ఏడుకొండలు,కోశాధికారిగా ఆకి సూర్యప్రకాశరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలయిజేస్తూ మంగళవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు, మండవిల్లి మాట్లాడుతూ పౌండేషన్ ద్వారా చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలను అందజేస్తామని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, గుడ్డ సంచులు వాడకం పట్ల అవగాహన కల్పిస్తామని చెప్పారు. కార్యదర్శి ఏడుకొండలు మాట్లాడుతూ సమాజ సేవ కోసం పౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వరరావు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణ మూర్తి, మాచర్ల చంద్రశేఖర్‌గుప్తా, రాంజీ,కోటేశ్వరరావు,పి.రామారావు, వజ్రపు కృష్ణారావు, ఎ.వి.ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు పొడిగింపు

**పార్వతీపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ, ప్రదానోపాధ్యాయ అవార్డు దరఖాస్తుకు గడువు పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పేమ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తుననట్లు తెలిపారు.దరఖాస్తు నమూనాను సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో పొందవచ్చునని తెలిపారు. ఉపాధ్యాయ ప్రదానోపాధ్యాయు సర్వీసు 15 సంవత్సరాలు కలిగి, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొంది, ఎటువటి క్రమశిక్షణ చర్యలు లేవని ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు అర్హులని తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంబందిత మండల విద్యాశాఖాదికారి, ఉపవిద్యాశాఖాధికారి వారి ద్వారా ఆగస్టు 24తేదీలోగా దరఖాస్తులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాల్సిందిగా ఆయన పేర్కొన్నారు.

# 24న విద్యాశాఖ మంత్రి రాక

**పార్వతీపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ నెల 24వ తేదీన జిల్లాకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 24వ తేదీ మద్యాహ్నా గంటలకు పార్వతీపురం చేరుకుని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సమావేశంలో పాల్గొంటారు. అనంతరం బయలుదేరి విజయనగరం వెళతారని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# సార్వత్రిక ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



**మక్కువ, ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండలంలో మునక్కాయవలస ఆదర్శ పాఠశాల, కళాశాల యందు పాఠశాల విద్యార్థులకు మాదిరి సార్వత్రిక ఎన్నికలకపై అవగాహన కల్పించారు.ఓటు తాలూకా వినియోగం ఎన్నికల నిబంధనలు తెలియని చాలా మంది ఉన్నారని ఓటు తాలూకా వినియోగపై విద్యార్థులకు అద్యాపకులు వివరించారు. పాఠశాలలో ఎస్‌పిఎల్ డిప్యూటీ ఎస్‌పిఎల్‌ని నియమించేందుకు వినూత్నంగా ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు తీరుగా కళ్లకు కట్టేటట్లు పాఠశాల ప్రిన్సిపల్, అద్యాపకులు చూపించారు. ఓటర్ల జాబితా బ్యాలెట్ చీటీలు ఎన్నికల సిబ్బంది ఏజెంట్లను నియమించి ఎన్నికలను నిర్వహించారు. ఆరోతరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు చదివే 26 మంది విద్యార్థులు నామినేషన్లు వేశారు. వీరిలో ఎస్‌పిఎల్‌గా 14 మంది డిప్యూటీ ఎస్‌పిల్‌గా 14 మంది బరిలో పాల్గొన్నారు.మొత్తం పాఠశాలలో చదివే 504 మంది విద్యార్థులను ఓటరుగా గుర్తించి ఓట్ల చీటీలను అందించారు. పాఠశాల గదిలో వేర్వేరుగా నాలుగు బూతుల్లో ఓట్లు వేసే వీలు కల్పించారు. మొత్తం ఓటర్ల ప్రక్రియ ముగించుకుని అనంతరం లెక్కించి విజయం సాధించిన కార్తీక్ మాధురిలను ఎస్‌పిఎల్‌గాను ప్రజాన్ కుమార్‌మౌనికను డిప్యూటీ ఎస్పీఎల్‌ప్రమాణ స్వీకారం చేయించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# ఖాళీగా ఉన్న ఎండియు ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**లక్కవరపుకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త**



మండలంలో పలు గ్రామాలలో ఖాళీ అయిన పౌరసరఫరాల శాఖ ఎం.డి.యు ఆపరేటర్ పోస్టులకు అర్హులైన బి.సి కమ్యూమనిటీ చెందిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీనలో దరఖాస్తు చేసుకోవాలని ఎల్.కోట ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు కోరారు. మంగళవారం దీనికి సంబంధించిన నొటిఫకేషన్ విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెల్లిగైరమ్మపేట,తామరాపల్లి, గంగుబూడి,శ్రీరాంపురం గ్రామాలకు చెందిన రేషన్‌షాప్ ద్వారా ప్రజలకు బియ్యం సరఫరా చేసి వ్యాన్‌లను ఆపరేట్ చేసేందుకు పదోతరగతి చదవి లైట్ మోటారు వెహికల్ లైసెన్స్ కలిగిన స్థానిక అభ్యర్థులకు 28వతేదీన ఎల్.కోట ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటరూ ్యలు నిర్వహిస్తామని ఎంపిడిఒ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సోమవారం ఉదయం 11 గంటలకు టెన్త్ నెటివిటి డ్రైవింగ్ లైసెన్స్ ఆధార్ కార్డులతో ఇంటర్వ్యూకి హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థి ఆదాయం పది వేల లోపు ఉండాలని దరఖాస్తుదారుని ఇంట్లో ప్రుత్వ ఉద్యోగిగాని, రిటైర్డ్ సెన్సెస్ హోల్డర్‌గాని ఉండకూడదని అటువంటి వారు అర్హులు కాదని తెలిపారు.

# వాలంటీర్లు అంకిత భావంతో విధులు నిర్వహించాలి నియామక పత్రాలను అందజేసిన ఎంపిపి



**గరగుబిల్లి, ఆగస్టు 22 ప్రభాతవార:**

వాలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వహించాలని మండల పరిషత అధ్యక్షుడు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం చినగుడబ, గరుగుబిల్లి, పల్లి.రావివలస, దళాయివలస, నాగూరు,తదితర గ్రామాల పరిధిలోని సచివాలయాల నూతనంఅ ఎంపికైన వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రామారావు మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన వాలంటీర్లు సక్రమంగా విధులు నిర్వహిసు_ ప్రజల మన్ననలను పొందాలని కోరారు. అదేవిధంగా నూతనంగా జాయిన్ అయిన వాలంటీర్లు తమ పరిధిలో యాభై ఇళ్లకు మంచి సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను మంజూరుకి సంంధించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడ్ల అప్పారావు, గులిపల్లి శ్రీనివాసనాయుఉ, చందక వెంకటేష్, జూనియర్ సహాయకులు నూకరెడ్డి కులశేఖర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేఖర్లు సమాజాభివృద్ధికి తోడ్పడాలి

## ఎంఎల్ఎ బడ్డుకొండ



**నెల్లిమర్ల,ఆగస్టు 22 ప్రభాతవార్త**

పత్రికా విలేఖర్లు విలువలతో వృత్తి ధర్మాన్ని పాటించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికయిన సీనియర్ జర్నలిస్టు, దిక్సూచి పత్రిక ఎడిటర్ కాళ్ల శ్రీనివాసరావుకు మంగళవారం నెల్లిమర్లలో దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నిలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. సమస్యలను వెలుగులోనికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నగరపంచాయతీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, మండల పరిషత్ వైస్ చైర్మన్ పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్, టూరిజం కార్పొరేషన్, నాగవంశం కార్పొరేషన్ ఆర్అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్‌లు జనా ప్రసాద్, రేగాన శ్రీనివాసరావు, మద్దిల వాసు, నౌపడ శ్రీనివాసరావు, ప్రెస్‌క్లబ్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వైసిపితోనే సంక్షేమ పాలన సాధ్యం



## ఎంఎల్ఎ బడ్డుకొండ

**నెల్లిమర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త**

వైసిపితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్ కాలనీలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎల్ఎ బడ్డుకొండ వీధుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలనుతెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలుఎంఎల్ఎ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు.తమకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినా ఇంత వరకు స్థలాలు అప్పగించలేదని అన్నారు. అలాగే విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఇందుకు స్పందించిన ఎంఎల్ఎ మాట్లాడుతూ గతంలో పేదల ఇల్ల కాలనీకి ఎంపిక చేసిన 30 ఎకరాల స్థలం పై లబ్దిదారులు అయిష్టత ప్రకటించడం వల్లనే ప్రత్యామ్నాయ స్థలం కోసం చర్యలుతీసుకుంటున్నామని అన్నారు.త్వరలో లబ్దిదారులకు కొత్త స్థలం చూపిసా _మని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగరపంచాయతీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, మండల పరిషత్ వైస్ చైర్మన్ పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్, టూరిజం కార్పొరేషన్, నాగవంశం కార్పొరేషన్ ఆర్అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్‌లు జనా ప్రసాద్, రేగాన శ్రీనివాసరావు, మద్దిల వాసు, నౌపడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మహంతి అప్పలనాయుడు, మైపాడ ప్రసాద్, బూర సత్తిబాబు, చిక్కాల సంతోష్‌కుమార్, గంటా సతీష్,ఇడదీసి శ్రీనివాసరావు,జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్; మహంతి లక్ష్మి,కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్,తహసీల్దార్ డి.శైలజ, మేనేజర్ విశే ్వశ్వరరావు, ఆర్ఐ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అవయవదానానికి ముందుకు రావాలి

## సెంచూరియన్ ఛాన్సలర్ ఆచార్య రాజు

**నెల్లిమర్ల, ఆగస్టు 22 ప్రభాతవార్త**




ప్రతి ఒక్కరు అవయవ దానం చేసి మరికొందరికి పునర్జన్మను ప్రసాదించాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం చాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు అన్నారు. సెంచూరియన్‌లో మంగళవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, స్టెప్ ఇన్ ఫర్ హెల్ప్ సంస్థల సహకారంతో అవయవ దానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చాన్సలర్ రాజు మాట్లాడుతూ మనిషి మరనించిన తరువాత కూడా మరికొందరికి ఉపయోగపడడం గొప్ప విషయమని అన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ కెఆర్‌డి ప్రసాద్ మాట్లాడుతూ మనిషి లాగానే చెట్లకు ప్రాణం ఉందని, వాటిని చూసైనా మనుషులు ప్రేరణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ బంగారు పాప తాను అవయవ దానం చేసేందుకు అంగీకారం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎస్ఎస్ఎస్ఎస్ రాజు, డాక్టర ఎఆర్‌కె నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణరావు,రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఎ.సత్యం, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ వర్మ, డీన్‌లు పిఎస్‌వి రమణారావు, ఎంఎల్ఎన్ ఆచార్యులు, సన్నిడియోల్, ప్రొఫెసర్ శాంతమ్మ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని సెంచూరియన్ అసోసియేట్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రతి ఒక్కరి ఆరోగ ్యం బాగుంటుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ , డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, హౌస్ కీపింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్లజోడుతో మచ్చలు పడుతున్నాయా?



ఇష్టమున్నా లేకున్నా కొంతమందికి కళ్లద్దాలు వాడక తప్పదు. అయితే అదే పనిగా కళ్లజోడు పెట్టుకోవడం వల్ల కొంతమందికి ముక్కుమీద మచ్చలు పడుతుంటాయి. మరి వీటిని ఎలా తగ్గించుకోవాలి? తెలుసుకుందాం..

**కలబందతో...** అందరికీ ఎక్కువగా అందుబాటులో ఉండే



సహజమైన పదార్థాల్లో కలబంద కూడా ఒకటి. కళ్లద్దాల వల్ల ముక్కుమీద ఏర్పడే మచ్చలను తగ్గించడానికి కూడా ఇది బాగాఉపయోగపడుతుంది. కలబంద రసం లేదా అందులో ఉండే జిగురు లాంటి పదార్థాన్ని (జెల్) తీసుకుని మచ్చలు ఉన్న చోట అప్లై చేయాలి. ఇది సమస్య నుంచి తొందరగా ఉపశమనాన్ని ఇస్తుంది.

**కీరాదోసతో..** ఫేషియల్స్ వేసుకున్నప్పుడు కళ్లు విశ్రాంతి పొందడానికి, చల్లగా ఉండటానికి కళ్లపైన కీరాదోస ముక్కలు పెడతాం. అయితే ఇదే కీరా వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలు కూడా తగ్గుతాయి. ఎలాగంటే, కీరాదోస ముక్కతో మచ్చలు ఉన్న చోట రుద్దుకోవచ్చు లేదా కీరా రసానికి బంగాళాదుపం, టమాటా రసం కలిపి ఈ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట రాయాలి. బాగా ఆరనిచ్చి తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**ఇవి కూడా...**

- నారింజ తొక్కల పొడి, పాలు, పెరుగు బంగాళాదుంప, టమాటా.. ఇలాంటి పదార్థాలను ఉపయోగించి మచ్చలు తగ్గించుకోవడానికి ప్రయత్నించవచ్చు.
- అలాగే సబ్బు, గోరు వెచ్చటినీరు ఉపయోగించి కళ్ళద్దాలను శుభ్రపరచాలి. లేదంటే కళ్లద్దాలపై ఏర్పడే బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రగా అయిపోవడం, కంటి చుట్టూ చర్మం నల్లగా మారిపోవడం, మచ్చలు ఏర్పడటం జరుగుతుంది.



- అలాగే రోజూ తగినన్ని నీళ్లుతాగుతుంటే రక్తప్రసరణ ఉంటుంది.
- కల్లద్దాలతో ఎక్కువగా అవసరం లేనప్పుడు వాటిని తీసేస్తూ ఉండాలి.



# ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్త దానం..

మూడు దశాబ్దాల కిందటే ఎండి చదివారామె. కానీ వైద్యాన్ని ఆదాయ మార్గంలా చూడలేదు. ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్తం అందించడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారు విశాఖపట్నానికి చెందిన డా.ఎ.సుగంధి. ఆ లక్ష్యానికి కట్టుబడి ఇంత వరకూ వేలమందికి ప్రాణదానం చేశారామె. ఆ మహాయజ్ఞం అంత సులభంగా సాగలేదు అంటూ ఈ క్రమంలో ఎదురైన సవాళ్లను తెలుసుకుందాం..



నేను ఎంబిబిఎస్ చదవా. మావారు శివప్రసాద్ ఉదరకోశ నిపుణులు. ఢిల్లీ ఎయిమ్స్‌లో చదివారు. ఇద్దరూ డాక్టర్లే కదాని ఇంట్లో పెద్దవాళ్లు విశాఖలో ఓ పెద్ద ఆసుపత్రి నిర్మించి ఇచ్చారు. కానీ మా లక్ష్యం సేవ. దానికి మా మామగారు ఎఎస్ రాజా మంచి మనసు కూడా తోడయ్యింది. ఆయనకు వ్యాపారవేత్తగా మంచి పేరుంది. ఈ నేపథ్యంలోనే విశాఖ ప్రజలకు మేలు చేయాలని కుటుంబం నుంచి ఒకరు పూర్తిగా ప్రజాసేవకే అంకితమవ్వాలని ఆయన కోరుకున్నారు. ఆ ఆశయం కోసం నేను ముందు కొచ్చాను. సమయానికి రక్తం అందక అప్పట్లో ఎంతోమంది మృతి చెందే వారు. అందుకే బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలనుకున్నా. ఇందుకోసం ఆంధ్ర వైద్య కళాశాల నుంచి ఎండి పాథాలజీ చదివా. రక్తనిధి కేంద్రం నిర్వహణకు ఆ కోర్సు పెద్దగా ఉపయోగపడలేదు. అందుకే ఏడాది పాటు వెల్లూరులోని ఓ కేంద్రంలో శిక్షణ తీసుకున్నా. ఆ అనుభవంతో 1995లో ఎఎస్ రాజా స్వచ్ఛంద రక్త నిధి కేంద్రాన్ని ప్రారంభించాం. అప్పట్నుంచీ దాని నిర్వహణ నేనే చూసుకుంటున్నా.

**మొదటి రోజే నిరాశ....**

బ్లడ్ బ్యాంక్ ప్రారంభించాం సరే.. మరి దానికి రక్తదానం చేసేవాళ్లు ఉండాలిగా! కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులని అడిగితే ఆ రోజు ముందుకొచ్చింది 15 మంది మాత్రమే. అప్పట్లో రక్తదానంపై అనేక అపోహలు ఉండేవి. దీంతో దాతలు దొరికేవారు కాదు. మాకు రోటరీ, రెడ్‌క్రాస్, లయన్స్, ఎన్‌జీవోలు, ఇతర సంస్థలతో స్నేహ సంబంధాలు ఉన్నాయి కదా ఈ పని తేలిక అనుకున్నా. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. మూడు నెలలు గడిచాక. ఇక నడపలేం అనే స్థాయికి వచ్చేశా. 50 మందికి రక్త కావాల్సొస్తే.. రక్తం ఇచ్చేవారు పదిమందే ఉండేవారు. నా స్నేహితురాలి 1 ఏళ్ల పాప సమయానికి రక్తం అందక చనిపోయింది. ఆ సంఘటన నన్ను చాలా బాధపెట్టింది. మా దృష్టికి రానివి ఇంకెన్నో. అప్పటి నుంచి దీన్ని ఒక సవాలుగా తీసుకున్నా. రక్తదానం అవగాహన కోసం ప్రత్యేక బృందాలు నియమించా. పదేళ్లు నిర్విరామంగా పనిచేశా. కావాల్సిన వాళ్ల ఇళ్లల్లో పెళ్లిళ్లకూ వెళ్లలేని పరిస్థితి. అంతలా శ్రమించాల్సి వచ్చింది. మొదటి ఏడాది 7వేల యూనిట్లు మాత్రమే సేకరించాం. ఆ తర్వాత ఏడాది పది వేల యూనిట్లు 2011లో గరిష్ఠంగా 21 వేల యూనిట్లు.. ప్రస్తుతం ఏటా 15 వేల యూనిట్లు సేకరిస్తున్నాం.



**ఖర్చుకు వెనకాడలేదు....** ఈ బ్లడ్ బ్యాంకు నిర్వహణ కోసం ఎప్పుడూ వెనకాడలేదు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా రూ.కోట్ల విలువైన పరికరాలు కొనుగోలు చేశాం. ముఖ్యంగా కొవిడ్ సమయంలో టెస్టింగ్ పరికరాలను విదేశాల నుంచి తెప్పించాం. డెంగీ వస్తే రోజుల తరబడి ప్లేట్‌లెట్స్ కోసం క్యూలు కట్టేవారు. కొవిడ్‌లోనూ ఇదే పరిస్థితి. అందుకే ప్లాస్మా వేరు చేసే ఆధునిక పరికరాలూ కొనుగోలు చేశాం. రక్తం డోనర్ దగ్గర నుంచి సేకరించినప్పటి నుంచీ బ్లడ్ గ్రూపింగ్, టెస్టింగ్, నిల్వ వరకు అత్యున్నత ప్రమాణాలు పాటిస్తాం. ఓపెన్ హార్ట్, కాలేయం, ఇతర అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సల్లో ఎక్కువమంది మా వద్ద నుంచే రక్తం తీసుకెళ్తారు. ఇప్పటివరకు 500 ఓపెన్‌హార్ట్ శస్త్రచికిత్సలకు రక్తం అందించాం.

**వినియోగం పెరిగినా...** గతంతో పోలిస్తే వినియోగం పది రెట్లు పెరిగింది. కానీ రక్తదానం చేసేవారు మాత్రం పెరగలేదు. గతంలో విద్యాలయాలు, పరిశ్రమలు, సంస్థలు ఏటా శిబిరాలు నిర్వహించి రక్తం అందించేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. విద్యార్థులకు సమయం లేదు. పరీక్షలున్నాయి. ల్యాబ్ అంటూ దాటవేస్తున్నారు. ఇదే కొనసాగితే మళ్లీ రక్తం కొరత ఏర్పడే పరిస్థితులున్నాయి. దీనికి ప్రాంతీయ రక్త నిధి కేంద్రం ఏర్పాటు చక్కని పరిష్కారం. రీజనల్ బ్లడ్ బ్యాంకుని ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నాం. ❑

# పోషకాలు పడేస్తున్నారా ?

మట్టి పేరుకొని ఉంటుంది. నమలడానికి ఇబ్బంది..ఇలా రకరకాల కారణాలు చెప్పి కొన్ని రకాల పండ్లు, కూరగాయల తొక్క తీసేస్తుంటాం. దాని ద్వారా బోలెడు పోషకాలను వృథా చేస్తున్నామని తెలుసా?



**దుంపలు..** ఉడికించాక బంగాళదుంప, చిలగడ దుంపల పొట్టు తీసేస్తుంటాం. కానీ వాటిల్లో ఫైబర్, బి,సి విటమిన్లు, పొటాషియం, క్యాల్షియం, ఐరన్ మెండుగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారికి రక్తహీనత ఉన్నవారికి ఇవి చాలా మంచిది. క్యారెట్‌పై మట్టి త్వరగా వదలదని పీల్ చేస్తుంటాం. నిజానికి లోపలి గుజ్జులో కంటే పొట్టులోనే రెట్టింపు పోషకాలుంటాయట. దీని నుంచి సి, బి3 విటమిన్లతోపాటు ఫైటో న్యూట్రియంట్లు అందుతాయి. బ్రష్‌తో శుభ్రం చేసి వాడుకుంటే మట్టివదలిపోతుంది. పోషకాలు పోతాయన్న భయం ఉండదు.

**యాపిల్...** ఏ రుచీ ఉండదు. ఈ కారణంతో యాపిల్‌పై పొట్టు తీసేస్తుంటారు చాలామంది. కానీ లోపలి గుజ్జులో కంటే దీని తొక్కలోనే విటమిన్లు ఫైబర్ ఎక్కువ మోతాదులో ఉంటాయి. ఈ గుణాలు రక్తనాళల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడతాయి. దీనిలో ఉండే క్వెర్‌సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ మెదడు, ఊపిరితిత్తులు మెరుగ్గా పనిచేయడంలో సాయపడతాయి.

**కీర...** గట్టిగా ఉంటుంది. రుచిగా ఉండదన్న కారణాలతో కీర చెక్కు తీసేస్తుంటారు చాలామంది. కొందరికి మైనపు పూత వేస్తారన్న భయం ఉంటుంది. అలాంటప్పుడు మందపాటి వస్త్రం లేదా టిష్యూతో రుద్ది, ఆపై ముక్కలుగా కోసుకొని తినడం మేలు. ఈ చెక్కు ద్వారా గాయాలను త్వరగా మాన్చే విటమిన్ కె లభిస్తుంది. తల్లయ్యాక క్యాల్షియం తగ్గడం మనకు మామూలే. దీనిలోని పోషకాలు ఎముకల బలానికీ సాయపడతాయి.

**నారింజ...** నారింజ తొక్కలో బి విటమిన్‌తోపాటు క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. అందుకే సన్నగా తురిమి, స్వీట్లు, సలాడ్లలో చేర్చుకోండి. కొత్త రుచికి ఆరోగ్యం అదనం. ❑

## చెలి చిట్కా

పావు కప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑



# తప్పుల లెక్క ఎప్పటిదప్పుడే ..

దాంపత్య జీవితం సజావుగా సాగిపోవాలంటే.. ఆడవాళ్లు కొన్ని విషయాల్ని చూసిచూడనట్లు వదిలేయాలంటూ సలహాలు చాలానే అందుతాయి. ఎంత సర్దుకుపోయే మనస్తత్వం ఉన్నవారికైనా కొన్నిసార్లు కోపం కట్టలు తెంచుకుంటుంది. అప్పుడు ఒకేసారి చిట్టా మొత్తం చదివేస్తుంటారు. దాంతో మరిన్ని వాదనలకూ, అసంతృప్తులకూ ఆజ్యం పోసిన వారవుతారు. అలా కాకూడదంటే..



- రోజంతా ఆఫీసులో మగాళ్లకి సరిసమానంగా కష్టపడుతుంటారు కొందరు ఆడవాళ్లు. అదనంగా ఇంటి బాధ్యతలు మోస్తుంటారు. ఇంటా, బయటా సమన్వయం చేసుకుంటూ రోజులు గడుపు తున్న వారికి ఇంట్లో ఏ చిన్న పని అస్తవ్యస్తంగా జరిగినా చిర్రు బుర్రులాడుతుంటారు. ఉదాహరణకు తడితువాళ్లు, సాక్సులు, షూలు, వస్తువులు లాంటివి మగవారు ఎక్కడ పడితే అక్కడ పడేస్తుంటారు. ఓపికతో ఇవన్నీ సరిద్దినా.. ఏదో కోపంలో ఉన్న రోజు మాత్రం అరిచేస్తుంటారు. అలా కాకుండా వారికి ముందే అర్థమయ్యేట్టు చెబితే సరి. ముందంతా చెప్పకుండా గొడవల్లోనో, వాదన జరిగేటప్పుడో దీన్ని ప్రస్తావించడం వల్ల అవతలి వాళ్లు ఆత్మన్యూనతకు లోనవుతారని గుర్తుంచుకోండి.
- ఎంత కలిసిపోయినా అత్త, తోడికోడళ్లు, ఆడపడుచులు ఏదో మాట అంటూనే ఉంటారు. దాన్ని మొదటి నుంచి భరించి గొడవ రాగానే మీరూ మీ ఫిర్యాదులు మొదలు పెడతారు. మీ అమ్మ ఇలా, మీ అక్క ఇలా అంటూ, అవి భాగస్వామిని నొచ్చుకునేలా చేస్తాయి సమస్య ఉంటే పరిష్కరించుకోవడానికి అతడి సాయం తీసుకోండి. లేదంటే సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల భవిష్యత్తులో ఏమైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే అతడు మీ తరఫున మాట్లాడే అవకాశం ఉంటుంది.
- కోపం, పని ఒత్తిడి లాంటి భావోద్వేగాలను కొంతమంది ఆడవాళ్లు నియంత్రించుకోగలరు. మగాళ్లు అలా కాదు. ఆఫీసులో ఏదైనా జరిగితే ఇంట్లోవాళ్ల మీద ప్రతాపం చూపిస్తుంటారు. మొదట్లో అవన్నీ అర్థం చేసుకున్నా.. అన్ని సార్లు అది సాధ్యం కాదు. కోపం తగ్గాక వాళ్లచేసిన తప్పును చెబితే సరి.

ఇలా నచ్చని వాటిని ఎప్పటికప్పుడు చెప్పడం వల్ల మీ భావాలు ఎదుటివారికి అర్థమవుతాయి. చెప్పకుండా భరించి, ఒకేసారి తప్పుల చిట్టా విప్పడం వల్ల మీ బంధానికే ప్రమాదం వాటిల్లుతుందని మరచి పోకండి. ❑

# టొమాటో రింగ్స్




కావల్సినవి : .... టొమాటోలు- 5 (గుండ్రంగా కట్ చేసుకుని మధ్యలో గుజ్జు తీసేసి చక్రాల్లా చేసుకోవాలి), ఓట్స్ పౌడర్-అర కప్పు, శనగపిండి-1 కప్పు, బియ్యప్పిండి, కారం-1 టేబుల్ స్పూన్ చొప్పున, బేకింగ్ సోడా-పావు టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, నీళ్లు-సరిపడా, బ్రెడ్ పౌడర్-పావుకప్పు (అభిరుచిని బట్టి ), నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ విధానమిలా...**

ముందుగా ఒక బౌల్ తీసుకుని.. అందులో శనగపిండి, ఓట్స్, పౌడర్, బియ్యప్పిండి, కారం, తగినంత ఉప్పు.. బేకింగ్ సోడా.. వేసుకుని బాగా కలిపి.. కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ పలచగా చేసుకోవాలి. అందులో టొమాటో ముక్కల్ని బాగా ముంచి.. బ్రెడ్ పౌడర్ పట్టించి, కాగుతున్న నూనెలో దోరగా వేయించుకోవాలి. ఇంకాస్త లావుగా కావాలంటే వెంటనే మళ్లీ ఓట్స్ మిశ్రమంలో ముంచి, బ్రెడ్ పౌడర్ పట్టించి వేయించు కోవచ్చు. వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకుంటే.. ఈ రింగ్స్ భలే రుచిగా ఉంటాయి. ❑

# భయపడితే ఎలా?



మనలో కొందరు చిన్న నిర్ణయం తీసుకోవడానికీ తడబడుతుంటారు. ఈ తీరే మంచిది కాదు. కఠిన పరిస్థితుల్లోనూ సానుకూల నిర్ణయాలు తసుకునే తత్వం అలవరచుకుంటేనే నిలదొక్కుకోవడం సాధ్యం అందుకు సాయపడే అంశాలను నిపుణులు సూచిస్తున్నారిలా..

**ఒత్తిడికి గురికావొద్దు..** కఠినమైన పరిస్థితుల్లో ఆతృత, ఆందోళన మామూలే. తొందరపడో, ఆలోచించకుండానో, ఒత్తిడితోనో నిర్ణయాలు తీసుకుంటే వాటి పర్యవసానాలు మరిన్ని సమస్యలను తెచ్చిపెడతాయి. వీటన్నిటికీ అతీతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకుని కష్టనష్టాలను బేరీజు వేసుకుని మీ అభిప్రాయం చెప్పండి.

**సమయం తీసుకోండి...** ఇష్టమైనా, కష్టమైనా నిర్ణయం చెప్పడానికి ముందు సమయం తీసుకోండి. దీర్ఘకాలిక లాభనష్టాలను ఆలోచించండి. ప్రస్తుతాన్ని చూసి భయపడి మంచి అవకాశాలను వదులుకోవద్దు.

**లక్ష్యాలు, విలువలు..** కొన్ని నిర్ణయాలు మన లక్ష్యాల్ని, విలువల్ని దెబ్బతీసేలా ఉంటాయి. అలాంటి వాటికి వీలైనంత మరకు నో చెప్పడానికి ప్రయత్నించండి. ఒత్తిడితోనో, ఎవరో చెప్పారనో మీరు వేసే ఒక్క అడుగు, మీ వ్యక్తిగత, వృత్తి జీవితాల్ని తారుమారు చేస్తుందని మరచిపోవద్దు. ❑

# త్యాగజీవనమే అమృతయోగం



లోకంలో సంతృప్తిగా జీవించాలంటే మనం సుఖంగా, సౌఖ్యంగా ఉంటే సరిపోదు. నలుగురికీ సాయం చేయాలి. త్యాగబుద్ధితోనే అమృతసిద్ధి కలుగుతుంది. సత్యానికి హరిశ్చంద్రుడు, ధర్మానికి ధర్మరాజు, తపోబలానికి మహర్షి విశ్వామిత్రుడు, దానానికి కర్ణుడు ప్రతీకలు. త్యాగజీవుల కోసం అమృతయోగం ఎదురు చూస్తుంటుంది. అది సిద్ధిస్తే భూలోకం స్వర్గమవుతుంది. శివుడు విషం తాను సేవించి దేవతలకు అమృతమిచ్చాడు. బలిచక్రవర్తి వామనమూర్తికి సర్వస్వం దానం చేశాడు. శిబి తన మాంసాన్ని డేగకు సమర్పించి పావురాన్ని రక్షించాడు. దేవ, దానవ, మానవ గణాలకు వాళ్లు ఆదర్శ ప్రాయులు, అమృత మూర్తులు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ దేని మీదా అనురక్తి, అయిష్టత లేకుండా తామరాకు మీద నీటి బిందువులా జీవించడమే జీవన్ముక్తి. అదే జీవిత పరమార్థం. నిష్కామకర్మ మార్గమే గమ్యానికి గమకం. భోగ జీవితం నుంచి యోగ జీవితం వైపు దృష్టి సారించమని రుగ్వేదంలోని ప్రథమ మండలం 164వది. అయిన 'సుపర్ణ సూక్తం' సూచిస్తోంది. సృష్టి రహస్యాలు అందులో ఉన్నాయి. సుపర్ణుడంటే గరుత్మంతుడు. సూక్తం అంటే మంచి మాట. శబ్దం నుంచి వాక్కు, వాక్కు ద్వారా కాంతి వచ్చాయన్నారు పెద్దలు. కాంతి జ్ఞానానికి సంకేతం కదా. ❑

ఆధ్యాత్మికం

# కూరలో ఉప్పెక్కువైందా?



టైం అయిపోతోందనే కంగారు వల్లో లేక మతిమరుపు వల్లో కొందరు కూరల్లో ఉప్పు ఎక్కువగా వేసేస్తూ ఉంటారు. సాధారణంగా కూరలో ఉప్పు తక్కువైతే వేసుకోవచ్చు. కానీ ఎక్కువైన ఉప్పుని తగ్గించడం ఎలాగో మీకు తెలుసా? అదెలాగో చూద్దాం రండి..

- కూరలో ఉప్పు ఎక్కువైనప్పుడు దానికి కొద్దిగా కొబ్బరిపాలు జత చేయాలి. ఇలా చేయడం వల్ల కూరలో ఉప్పదనం తగ్గి రుచిగా ఉంటుంది.
- ఒకవేళ ఒవెన్ లేకపోతే పచ్చి బంగాళదుపనే తొక్క చెక్కేసి, నాలుగు ముక్కలుగా కోసి కూరలో వేయాలి. వీటిని దాదాపు 10 నిమిషాల పాటు అందులో ఉడకనిస్తే సరి.
- ఒక బంగాళాదుంప తీసుకుని ఒవెన్‌ల 5 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. తర్వాత తొక్క తీసేసి, నాలుగు ముక్కలుగా కోసికూరలో వేయాలి. 4 నుంచి 5 నిమిషాల పాటు వాటిని అందులో ఉంచడం వల్ల ఎక్కువైన ఉప్పుని ఇవి గ్రహించేస్తాయి.



అయితే వడ్డించే ముందు మాత్రం వీటిని కూరలోంచి బయటకు తీసేయడం మరచిపోవద్దు.



- 2 లేదా 3 చెంచా పెరుగు కూరలో కలపడం వల్ల ఉప్పు తగ్గడమే కాదు.. రుచి కూడా పెరుగుతుంది.
- పెరుగు వేయడం ఇష్టం లేనివారు దానికి బదులుగా కొద్దిగా మీగడని కూడా ఉపయోగించవచ్చు.
- మీరు వండుతున్న కూరలో ఉల్లిపాయ, టొమాటో.. రెండూకలిపి ముద్దగా చేసి ఆ కూరకు జత చేయచ్చు. ఇలా చేయడం వల్ల కూరలో ఉన్న ఉప్పు తగ్గడమే కాకుండా రుచికరంగా ఉంటుంది. అలాగే గ్రేవీ కూడా ఎక్కువగా వస్తుంది. ❑

# మేజర్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త



పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం సుమారు 7 కోట్ల రూపాయల ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం నిధులతో పాతపట్నం మండలంలో కొరసవాడ నుంచి రోమదల వరకు నిర్మించిన మేజర్ బ్రిడ్జిని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కొరసవాడ, కాగువాడ, రొమదల వంతెన ప్రారంభమైనందున పాతపట్నం మండలంలోని కాగువాడ, రొమదల గ్రామాలకు సమీపంలోని 27 గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా రాకపోకలు సాగించడానికి ఎదురవుతున్న ఇబ్బందులకు నేటితో శాశ్వత పరిష్కారం లభించింది. 2013 నాటి పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి శత్రుచర్ల విజయ రామరాజు హాయంలో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. 2019లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి భర్త కీర్తిశేషులు రెడ్డి నాగభూషణరావు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రయత్నాలు చేసినప్పటికీ కరోనా సమయంలో ఈవంతెన నిర్మాణానికి కొంత జాప్యం జరిగింది. తర్వాత ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రజలు, రైతన్నలు, విద్యార్థులు పడుతున్న బాధలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకు వెళ్లారు. తక్షణమే ఈవంతెన నిర్మాణంకు ప్రతిపాదనలు పంపించమని సంబంధిత అధికారులను ఆదేశించగా, సంబం ధిత అధికారులు ఈ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించిన వెంటనే 7 కోట్ల రూపాయలు మంజూరు చేయించడమే కాకుండా ప్రత్యేకంగా ఇంజనీర్లును పంపించి కాగువాడ–రొమదల గ్రామాల మధ్య మహేంద్రతనయ నదిపై వంతెన నిర్మాణం పనులు ప్రారంభించిన ఏడు నెలల్లోనే వంతెన పూర్తిచేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి గర్వంగా తెలిపారు. వంతెన నిర్మాణం ప్రారంభించి అనతి కాలంలోనే పూర్తిచేయడంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాత్ర అమోఘమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాగువాడ–రొమదల వంతెన ఆవశ్యకతను కాగువాడ సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు, ఉపసర్పంచ్ గణపతి మధుబాబు, ఎంపీటీసీ సభ్యురాలు అమర ఉషా, అమర రమణ, కీర్తిశేషులు గణపతి గోపినాయుడు విశేష కృషి వల్ల ఆయా గ్రామాల ప్రజలు నాయకులు ఎమ్మెల్యే శాంతి దృష్టికి తీసుకు వెళ్లారు. వారి ఆవేదనకు స్పందించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే వంతెన నిర్మాణం పూర్తి చేయడమే కాదు వంతెనతో పాటు 1.58కోట్లతో సుమారు రెండు కిలోమీటర్ల మేర బీటీ రహదారి సైతం నిర్మాణం చేపట్టారు. దీని కోసం రైతుల నుంచి భూములు సేకరించి 2022 నవంబర్‌లో పనులు ప్రారంభించారు. ప్రస్తుతం వంతెన, బీటీ రోడ్డు పనులు పూర్తి కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుకు పాడి అవసరం

గార, ఆగస్టు 22 ప్రభాతవార్త



రైతులకు పాడిఎంతో అవసరమని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగ్లవత్సవలస పంచాయతీలో ఏర్పాటు చేసిన లేగదూడల ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ రైతకు వ్యవసాయంతో పాటు పశుపోషణ కూడా అవసరమని దీన్ని ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని దానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని విధాలా సహాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురాం, డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ముంజెటి కృష్ణమూర్తి, సర్పంచ్ లక్ష్మీ అప్పారావు, ఎ.డి. రాజశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ జె.రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార బ్యాంకుల అభివృద్ధికి కృషి

గార, ఆగస్టు 22 ప్రభాతవార్త

జిల్లాలోని కేంద్ర సహకార బ్యాంకుకు కృషి చేస్తానని చైర్మన్ కరిమి రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం గారలో ఎటిఎంను ఆయన ప్రారంభించారు. ఈ ఎటిఎంతో ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, సిబ్బంది, పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎర్రముక్కాంలో రాష్ట్రస్థాయి క్విజ్‌పోటీలు

మందస, ఆగస్టు 22 ప్రభాతవార్త



వేటు సక్సెస్ గ్రూప్స్ 6వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్రస్థాయి ఓపెన్‌క్విజ్ పోటీలు అక్టోబర్ 22వ తేదీన ఎర్రముక్కాం ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వేటు సక్సెస్ గ్రూప్ వ్యవస్థాపకులు చిడిపల్లి దామోదరరావు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు చతుర్థ నగదు బహుమతులతో పాటు విజేతలకు షీల్డ్‌లను అందజేయబడునని తెలిపారు.

**బహుమతుల దాతలు..**

ప్రథమ బహుమతి దాత జగన్‌కోచింగ్ సెంటర్, పలాస కాశీబుగ్గ రూ.10వేలు, షీల్డ్, ద్వితీయ బహుమతి దాత వంక సురేష్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, కాగ్, విజయవాడ రూ.5వేలు షీల్డ్, తృతీయ బహుమతి దాత విజేత ఐఐటి ఫౌండేషన్ స్కూల్ హరిపురం రూ.3వేలు, షీల్డ్, చతుర్థ బహుమతి దాత గంట శ్యామసుందరరావు, అసిస్టెంట్ మేనేజర్, గాంధర్ గ్రూప్ విశాఖపట్నం, రూ.2వేలు షీల్డ్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. దాతలుగా ముందుకు వచ్చిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఉత్తరాంధ్రలో ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించి ఎయిమ్స్ అకాడమీ (విజయనగరం) కరస్పాండెంట్ నాయుడు తల్లి జ్ఞాపకార్థంగా ఈ క్విజ్‌పోటీలలో మొదటి పది స్థానాల్లో నిలిచిన వారికి కాంపిటీటివ్ పుస్తకాల కిట్ ఉచితంగా పంపిణీ చేయడానికి ముందుకు వచ్చారు. అతనికి కూడా వేటు సక్సెస్ గ్రూప్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు నాయుడుకు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ సిబ్బంది నిరసన

కొత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ కొత్తూరు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఈ నెల 21, 21 తేదీల్లో అన్ని మండల కేంద్రాల కార్యాలయాల్లో స్కూల్ కేజీబీవి పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటనలో స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో చేసిన వాగ్దానాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని అమలు చేసి అర్హత ప్రకారం రెగ్యులర్ చేసి ముఖ్యమంత్రి మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కొత్తూరు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది రాజేష్, స్వప్న, అప్పలనాయుడు, సిఆర్‌పిలు గోవింద్, వెంకటరావు, బిందు, సంతోషి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందివ్వండి

కోటబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలోని కురుడు తారకరామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందివ్వాలని ఆ ప్రాంత రైతాంగం కోరారు. ఎత్తిపోతల పథకం నిలుపుదల చేయడం సరి కాదన్నారు. సుమారు 2వేల మంది రైతులు 1650 ఎకరాల ఆయకట్టుకు ఇబ్బందులు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. పలాస వరకు నీరు అందివ్వాలని అధికారులు చెబుతున్నారని అందరికీ సమ న్యాయం జరగాలని వారు కోరారు. ఇప్పటికే రైతులు చాలా వరకు వ్యవసాయ వ్యయాన్ని పెట్టారని సాగునీరు అందివ్వకపోతే మరింత ఇబ్బందులు పడే అవకాశముందని అన్నారు. వారంతా ర్యాలీగా సబ్‌స్టేషన్‌వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.


**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు శ్రీకాకుళం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఉత్సాహ యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

పలాస

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 28-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో జరిగే పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకావాలెను.

**'వార్త' కార్యాలయము**

బైపాస్ జంక్షన్, ఆంజనేయస్వామి గుడి ఎదురుగా... శ్రీకాకుళం

సెల్ నెంబర్లు: 9848306312, 8523837259, 8500297996


# రసాయన వ్యవసాయం కన్నా.. ప్రకృతి వ్యవసాయం ఎంతో మిన్న : మాస్టర్ శిక్షకులు

కొత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త



ప్రస్తుత కాలంలో రసాయన వ్యవసాయం కన్న ప్రకృతి వ్యవసాయం ఎంతో మిన్న అని ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది కొత్తూరు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ అన్నారు. మంగళవారం కొత్తూరులోని స్థానిక రామాలయం ఆవరణలో ఎంటి సూర్య నారాయణ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఎంపీపీ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పనితీరుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న రైతులుఇటీవల తన వద్ద ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు. దీంతోపాటు సిబ్బంది ఈ నెలలో చేపడుతున్న కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రసాయన వ్యవసాయానికి అలవాటు పడిన రైతన్నకు చాలీ చాలని దిగుబడులు గిట్టుబాటు లేని ధరలు పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు పెట్టుబడులు వంటి ఎన్నో ఇబ్బందులున్నాయన్నారు. ఇవన్నీ అధిగమించాలంటే రైతులంతా మళ్లీ పూర్వపు అలవాట్లు పాటించాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలు ఎక్కువ మంది రైతుల్ని భాగస్వాములు చేయాలంటే సిబ్బంది రైతులకు ప్రకృతి సాగు పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఎస్టుఎస్ కిట్లు జిగురు పూసిన పసుపు పల్లేలు, లింగాకర్షక బుట్టలు, బంతినారు, కూరగాయల విత్తనాలు ఎంపీపీ ప్రతినిధి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రమేష్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఎంసిఆర్‌పి జనార్ధనరావు, ఎంఎ జగన్, ఐసిఆర్‌పిలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం కార్యదర్శిగా పారశెల్లి రామరాజు ఎంపిక

పాతపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త



అరసవల్లిలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం అధ్యక్షులు చౌదరి రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం వార్షిక సమావేశంలో పాతపట్నంకు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం జాతీయ (ఆలిండియా) కార్యవర్గంలో కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా చౌదరి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా దూసి ఆంధ్ర స్టాలిన్, ప్రధాన కార్యదర్శిగా కొమ్మన పురుషోత్తం, కార్యదర్శిగా పారశెల్లి రామరాజు, కోశాధికారిగా కొప్పల సూర్యనారాయణలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ సంఘ పటిష్టతకు, సంఘ పురోగతికి కృషి చేస్తానని హామీ ఇస్తూ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. రామరాజు ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సిహెచ్ రాధాకృష్ణ,డిఎ స్టాలిన్, కె.పురుషోత్తం, కె.సూర్యనారాయణ, వి.మల్లయ్య, ఎ.దూళికేశ్వరరావు, పి.గణపతిరావు, ఎ.మధుబాబు, ఎం.నాగేశ్వర రావు, యు.సూర్యనారాయణ, కె.త్రినాధరావు, వివిఎస్.ప్రసాద్, కె.తిరుమలరావు పాల్గొన్నారు.

# 15వ వార్డులో కాలువల ఆక్రమణలను తొలగించండి

ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 15వ వార్డు టూరిజం పార్కునకు ఇరువైపులా జాతీయ రహదారిపై ఉన్న కాలువలపై ఆక్రమణలు తొలగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జు జగన్నాథరెడ్డి కోరారు. ఈ మేరకు కమిషనర్ ఎన్.రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. రహదారికి ఇరువైపులా ఉన్న కాలువల్లో దురాక్రమణ చేసి మట్టి, రాళ్లతో పూడ్చడం వల్ల మురుగునీరు పారకుండా ఇబ్బందులకు గురౌతున్నామని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. వెంటనే పూడిక తీసి మురుగునీరు పారేవిధంగా ఆక్రమణలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పిలక సంతు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త



సినీనటులు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటారు. అనంతరం రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్‌నర్తు శేషగిరిరావు, ఆలీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్‌పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరరావు చెప్పారు. అరకభద్ర, భిర్లంగి, బొడ్డబడ, ఈదుపురం, మండపల్లి, హరిపురం, కొళిగాం, లొద్దపుట్టి, పాయితారిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు ఈ నెల 25లోగా ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 28 నుంచి 31వరకు ఎంపికలు ఉంటాయని చెప్పారు.

# అంబరాన్నంటిన శ్రావణమాసపు పూజలు

శ్రీకాకుళం, ఆగస్టు 22 ప్రభాతవార్త



శ్రీకాకుళం అరసవిల్లి మీనాక్షినగర్ కాలనీలో ప్రతి ఇంటా శ్రావణ మాసం గౌరీనోము పూజలు అంబరాన్నంటాయి. మహిళలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం. శ్రావణమాసం ప్రారంభం కావడంతో మొదటి మంగళవారం ఉదయాన్నే లేచి భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే మహిళలు గౌరీ నోము పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మహిళలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం అని హిందూ సాంప్రదాయ పద్ధతిలో దుస్తులతో కనువిందుగా కనిపిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సాత్విక, సాహితీ, శ్రావణి తదితరులు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలోని పలు పంచాయతీల్లో ఖాళీగా ఉన్న 12 వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపీడీఓ ప్రేమలీల తెలిపారు. ఆకాశలక్కవరం, అరికివలస, జగన్నాథపురం, నౌపడ, కాకరాపల్లి, ఆర్‌హెచ్‌పురం, యమాలపేట పంచాయతీలలో ఒక్కో వాలంటీర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు.అలాగే పాలతలగాం పంచాయతీలో మూడు, బోరుభద్ర పంచాయతీలో రెండు వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థులు ఈ నెల 26లోగా ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు.

# సుస్థిరాభివృద్ధి, దేశాభివృద్ధికి మూల స్తంభాలుగా నిలవాలి

## కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో సభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, ఆగస్టు 22 ప్రభాతవార్త




ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు మేలు చేకూరే విధంగా రాజ్యాంగబద్ధ సంస్థలు చిత్తశుద్ధితో పని చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఉదయపూర్‌లో జరుగుతున్న తొమ్మిదవ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓన్‌బిర్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంగళవారం సభాపతి తమ్మినేని ప్రసంగించారు. దేశాభివృద్ధిలో ప్రజాస్వామ్య సంస్థల పాత్ర వాటి తీరుతెన్నులు అనే అంశంపై సభాపతి తమ్మినేని ప్రసంగించారు. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య భావన, బాధ్యత, జవాబుదారీతనం, ఆలోచనల వైవిధ్యంతో ప్రజాస్వామ్యం మరియు ప్రణాళికలను అమలు చేయడానికి సంస్థలు చిత్తశుద్ధితో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. స్థిరమైన వృద్ధి సాధించడం కోసం సమర్థమైన నిర్మాణాత్మకమైన సంస్థలు ఉండాలన్నారు. క్లిష్టపరిస్థితుల్లో భారతదేశ ఆర్థిక, సామాజిక పరిస్థితిని మెరుగుపర్చడంలో చేదోడు వాదోడుగా నిలవాల్సి ఉందన్నారు. సహేతుకమైన విధానాలను అందించడం ద్వారా సైద్ధాంతిక, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని దేశ ప్రజలకు అందించేలా ఇవి పాటు పడాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. వర్తమాన అవసరాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు తరానికి వనరులకు హాని కలిగించకుండా స్థిరమైన, సహేతుకమైన విధానాలు తీసుకు రావడంలో ప్రజాస్వామ్య సంస్థలు కీలకపాత్ర పోషించాలన్నారు. దీర్ఘకాలిక ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకుని వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా సంపదను సృష్టించే మార్గాలను అన్వేషించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య సంస్థలపై ఉందన్నారు. సంస్థలు జవాబుదారీతనంతో పని చేయడం వలన అద్భుతమైన దేశ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years


# పోర్టు వాహనాలతో రహదారులు ఛిద్రం

## సంతబొమ్మాళిలో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి

సంతబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలో నిర్మితమవుతున్న గ్రీన్ ఫీల్డ్ పోర్టు సంబంధిత భారీ వాహనాలు రాకపోకల వలన రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. సంతబొమ్మాళి నుంచి పాలేశ్వర స్వామి గుడి మధ్యలో అడుగుకో గుంతగా ఏర్పడింది. నిత్యం రద్దీగా ఉండే సంతబొమ్మాళి రోడ్లపై నుంచి ప్రతి రోజు భారీ వాహనాలు రాకపోకలు చేయడంతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మెయిన్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న బస్టాండ్, పాఠశాల, వసతిగృహం, బ్యాంక్ సచివాలయం పరిసరాల్లో వేగ నిరోధకాలు లేకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వేగ నిరోధకాలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.వాహనాలపై పరిమితికి మించి రాళ్ల లోడు వేసుకుని రాకపోకలు కొనసాగిస్తున్నారని దీంతో రోడ్లు ఛిద్రం అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో రాళ్ల ఎక్కడ జారిపడతామోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. టిప్పర్లు అధిక బరువు కారణంగా సంతబొమ్మాళి నుంచి మూలపేటకు వెళ్లే రోడ్డు, టెక్కలి నుంచి మూలపేటకు వెళ్లేరోడ్డు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. భారీ వాహనాల వలన జగన్నాథపురం నుంచి మూలపేటకు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని సంబంధిత గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతగా రోడ్లు పాడవుతున్నా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిమితి మించిన రవాణాలపై ఆంక్షలు విధించి రోడ్డు బ్రిడ్జిలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# వార్త వార్షికోత్సవ ఎడిషన్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ

కంచిలి, ఆగస్టు 22 ప్రభాతవార్త



వార్త 27వ వార్షికోత్సవ ఎడిషన్‌ను కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం ఆయన చాంబర్‌లో వార్త వార్షికోత్సవ ఎడిషన్‌ను ఆవిష్కరిస్తూ పత్రిక రంగంలో వార్త పత్రిక నిజాయితీగా దూసుకుపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో లడ్డుకేశ్వరపాత్రో, కాళ్ల గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు ఆదుకుంటాం : జెడ్పీ చైర్‌పర్సన్

కంచిలి, ఆగస్టు 22 ప్రభాతవార్త



కంచిలి మండలం నువాగడ పంచాయతీ అగ్నిబాధితులను ఆదుకుంటామని జిల్లాపరిషత్‌చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్‌అన్నారు. గత కొద్ది రోజుల క్రితం అగ్నిప్రమాదంలో మూడు గిరిజనుల ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. చైర్‌పర్సన్ వారిని పరామర్శించి తక్షణ సహాయం కింద 15వేలరూపాయలు చెరో ఇంటికి అందజేయాలని తహశీల్దార్ హైమావతిని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గృహాలు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈమెతో పాటు ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, వైఎస్సార్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు భవిష్యత్తు టీడీపీతోనే.. మహాశక్తిలో కూన రవికుమార్

ఆముదాలవలస, ఆగస్టు 22 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మంగళవారం సర్పంచ్ నూకరాజు అధ్యక్షతన మహాశక్తి కార్యక్రమంలో భాగంగా కనుగులవలస పంచాయతీ పరిధి షేప్‌సీపాన చంద్రయ్యపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ అబద్దాలు పదే పదే ప్రచారం చేసి ప్రజలను బూటకపు మాటలతో నమ్మించి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత జగన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలతో పాటు ముఖ్యంగా మహిళలను అనగదొక్కారని విమర్శించారు. మళ్లీ ఎన్నికలు దగ్గర పడేసరికి పగటి వేషాలు వేసుకుంటూ అక్కడ బటన్, ఇక్కడ బటన్ నొక్కాం అంటూ మాయమాటలు చెబుతున్నారని ప్రజలకు వైసీపీ చేసిన నమ్మక ద్రోహాన్ని విజ్ఞతతో తిప్పి కొట్టాలన్నారు. మహిళలకు దిశా చట్టం అమలుచేస్తామని ప్రకటనలకే పరిమితమైన వైసీపీ మహిళలకు తీరని అన్యాయం చేసిందన్నారు. మహిళా శక్తిని అనగార్చిన జగన్మోహన్‌రెడ్డి మహిళల ఆగ్రహానికి గురి కాక తప్పదన్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వక పురుగు మందులు, ఎరువులు సకాలంలో అందించకపోవడంతో రైతు కుదేలవుతున్నాడని అన్నారు. మన భావితరాల బంగారు భవిష్యత్తుకు ప్రజలంతా ఆలోచించాల్సిన అవసరం ఆసన్నమైందని గుర్తు చేశారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి భవిష్యత్తు కోసం చంద్రబాబు మార్గదర్శకంలో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నామన్నారు.మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేసిన వైసీపీ వారి మాటలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మహిళలు సుజాత, గీత, సునీత, నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లేశ్వరరావు, భాస్కరరావు, విద్యాసాగర్, పాతిన రమణ, బొడ్డేపల్లి సుగుణ, కింజరాపు సుప్రియ, బొడ్డేపల్లి గౌరీపతి తదితరులు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వైసీపీ ఆరాచకాలపై ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ రూపొందించిన మినీ మేనిఫెస్టోను అందించారు.

# 'మామిడి' సమక్షంలో మాజీ తెదేపా మండల అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

కొత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త



కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులోని ఎంజీఆర్ కార్యాలయంలో మం గళవారం తెదేపా సీనియర్ నేత, నియో జకవర్గ నాయకుడు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు సమక్షంలో కర్లెమ్మకు చెందిన తెదేపా మండల మాజీ అధ్యక్షులు ఎద్దు దాసునాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకల్లో మామిడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పుట్టినరోజు సందర్భంగా ఎద్దు దాసునాయుడు కేక్ కట్ చేసి ఐదు మండలాలకు చెందిన వందలాది మంది ఎంజీఆర్ సేన కార్యకర్తల నడుమ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ మేరకు మామిడి గోవిందరావుతో పాటు నియోజకవర్గంలోని పలువురు ఎంజీఆర్ వర్గం నేతలు దాసునాయుడుకు జన్మదిన వేడుకలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీతో పాటు భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మామిడి వెంట ఐదు మండలాలకు చెందిన ఎంజీఆర్ వర్గం నేతలు వాలిపిల్లి వెంకటరమణ, యర్లంకి తిరుపతిరావు, బుద్ద చక్రధర్, బి.భాస్కరరావు, దూబ చిన్నారావు, కోడూరు రామారావు, గంధవరపు కృష్ణారావు, పాపారావు, పిండి రామారావు, కృష్ణమాచార్యులు, పోతురాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ


కోటబొమ్మాళి, ఆగస్టు 22 ప్రభాతవార్త



జగనన్న భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమంలో భాగంగా మండలం విశ్వనాథపురం పంచాయతీ ఆనందపురం గ్రామంలో రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ పంకు ప్రభావతి సింహాచలం అధ్యక్షత వహించగా టెక్కలి డివిజన్‌పంచాయతీ అధికారి ఐవి రమణ, విస్తరణాధికారి టి.రాజారావు, వైసీపీ సీనియర్‌నాయకులు నేతింటి సింహాచలం, గ్రామ కార్యదర్శి ఎన్.ఎన్.చైతన, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నవారిలో ఉన్నారు.


**NAME CHANGE**

I, **BAKI LATHA** wife of No.16035057W, Rfn/Dsr BAKI NAVEEN of unit 11 RAJ RIF C/o 56 APO, R/o **ARJUNAPURAM** Village, KESARIPADA (PO), KANCHILI Mandal, SRIKAKULAM DIST., ANDHRA PRADESH STATE, PIN: 532291 do hereby declare that my name has been wrongly written by my husband's Service record as **BUDDEPU LATHA** instead of my correct name is **BAKI LATHA** as my Aadhar Card and PAN Card carries the correct name ie., **BAKI LATHA.**



# ఉప్పల్ మ్యాచ్‌ల రీషెడ్యూలుకు బిసిసిఐ తిరస్కృతి

**హైదరాబాద్:** ఉప్పల్ వేదికగా ఐదురోజుల్లో మూడు వన్డే వరల్డ్‌క్యాప్‌మ్యాచ్‌లనిర్వహణ కష్టం అని మార్చాలని కోరిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు బిసిసిఐ వీలు కాదని స్పష్టంచేసింది. అక్టోబరు ఆరున పాకిస్థాన్‌నెదర్లాండ్స్, అక్టోబరు తొమ్మిదిన న్యూజిలాండ్ నెదర్లాండ్స్, అక్టోబరు పదిన పాకిస్థాన్ శ్రీలంక జట్లమధ్య మ్యాచ్‌లు ఉప్పల్ వేదికగా జరగనున్నాయి. దీనితో వరుస రోజుల్లో మ్యాచ్‌లు నిర్వహించాలంటే సెక్యూరిటీ సమస్యలు వస్తాయని హైదరాబాద్ పోలీసులు హెచ్‌సిఎకు తెలపడంతో అదే బిసిసిఐకి పంపించింది. అయితే హెచ్‌సిఎ విజ్ఞప్తిని బిసిసిఐ తిరస్కరించింది. ఎట్టిపరిస్థితుల్లోను వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు షెడ్యూలు మార్చే ప్రసక్తిలేదని వివరించింది. మెగా టోర్నీ ఆరంభానికి సమయం దగ్గరపడుతున్న ప్రస్తుతపరిస్థితుల్లో షెడ్యూలు మార్చడం కుదరదని తేల్చిచెప్పింది. ఎలాంటి మార్పులుచేయలేమని బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా తెలిపారు. నిజానికిముందు షెడ్యూలును మార్చాలని పలు రాష్ట్రాలుకోరాయి. తొమ్మిది మ్యాచ్‌ల షెడ్యూలును మార్చి కొత్త షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. మళ్లీ హెచ్‌సిఎ షెడ్యూలు మార్పుకోరడంతో వీలుకాదని బిసిసిఐ వెల్లడించింది. దీనితో హెచ్‌సిఎకు ఇపుడు మ్యాచ్‌ల నిర్వహణ కష్టతరంగా భావిస్తోంది. హెచ్‌సిఎ అధికారులు భద్రతా ఏర్పాట్లపై దృష్టిపెట్టారు. నగరపోలీసు కమిషనర్‌తోమాట్లాడారు. భద్రత పరంగా కమిషనర్ హామీ ఇచ్చినట్లు హెచ్‌సిఎ వర్గాలుతెలిపాయి.

### ఆ ఇద్దరినీ అలా ఎలా

# ఎంపిక చేస్తారు?

### రాహుల్, అయ్యర్ల ఎంపికపై మదన్‌లాల్ చురకలు



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకోసం పూర్తిగా ఫిట్‌నెస్‌లేని ఆటగాళ్లను ఎంపికచేయడంపై మాజీ ప్రపంచకప్ హీరోమదన్‌లాల్ మండిపడ్డాడు. ఈ ప్లేయర్ల ఫిట్‌నెస్‌పూఐ పూర్తి అవగాహన లేకుండా వాళ్లను టీమ్‌లోకి ఎలా తీసుకున్నారని ఈ ఎంపిక ఎంతమాత్రం సరైనది కాదని నిలదీశాడు. ఆసియాకప్ వంటి టోర్నీలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఏంటన్నాడు. అసలు రాహుల్‌కు ఏమైందో అయినాఅగార్కర్‌ప్రకటించి ఉండాల్సిందన్నాడు. కెఎల్‌రాహుల్ ఫిట్‌గా ఉన్నాడా లేదా అని సెలక్టర్లు, మేనేజ్‌మెంట్ కచ్చితంగాచెప్పలేనిస్థితి ఉందన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్ చేయడానికి, గ్రౌండ్‌లోకి దిగి ఆడటానికి చాలా తేడా ఉందన్నాడు. కనీసం మ్యాచ్‌ఫిట్‌నెస్‌ప్రూవ్‌చేసుకున్న తర్వాత వాళ్లను టీమ్‌కు సెలక్ట్‌చేయాల్సింది అని మదన్‌లాల్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ను కూడా తీసుకున్నారని, ఆతడి ఫిట్‌నెస్‌గురించి కూడా కచ్చితంగా ఏమీ తెలియదని అన్నాడు. వాళ్లిద్దరూ కూడా ఎలాంటి పోటీ క్రికెట్ ఆడలేదు. అలాంటి వాళ్లను ఎలా తీసుకుంటారని మదన్‌లాల్ ప్రశ్నలతో సెలక్షన్‌టీమ్‌ను ఏకిపారేశాడు.



### గిల్‌పేరును మిస్‌చేసిన

# స్టార్‌స్పోర్ట్స్

### క్రీడాఛానల్‌పై ఫ్యాన్స్ ఫైర్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ జట్టులో గిల్‌పేరులేకుండా అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ జట్టును ప్రసారంచేయడంపై ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. 17 మందితో ఆసియా కప్‌టోర్నీకి బిసిసిఐ జట్టునుప్రకటించిన సంగతి తెలిసిందే. పాల్గొనబోయే జట్టు ఇదే అంటూ తొలుత ఛానల్ విడుదలచేసిన జాబితాలో టీమిండియా యువ బ్యాటర్‌శుభ్‌మన్‌గిల్ పేరు కనిపించలేదు.

దీనితో ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆసియా కప్‌లో చోటులేకపోతే వన్డే వరల్డ్‌కప్‌కు సైతం గిల్ లేనట్లేనా అలాంటప్పుడు ఏసియన్‌గేమ్స్‌కోసంఎ ంపికచేసిన జట్టులోనైనా చోటు ఇవ్వాలి కదా అని ప్రశ్నలు లేవనెత్తారు. అభిమానులంతా షాక్‌లో ఉండగానే చీఫ్‌సెలక్టర్ అజిత్ అగార్కర్‌మాత్రం శుభ్‌మన్‌గిల్‌జట్టులో ఉన్నాడనిప్రకటించాడు. టీమిండియా ప్రధాన ఓపెనర్ గిల్ అని అగార్కర్ స్పష్టంచేసాడు. రోహిత్‌శర్మతో కలిసి ఓపెనింగ్‌చేస్తాడని వెల్లడించాడు. దీనితో ఫ్యాన్స్‌లో నెలకొన్న అయోమయానికి తెరపడింది. ఇక స్టార్‌స్పోర్ట్స్‌పై నెట్టింట మీమ్స్ పేలాయి. శుభ్‌మన్‌గిల్‌పేరుప్రకటించకపోవడంమళ్లీ ఎందుకు ఎంపికచేసారన్న విషయమై నెట్టింట కుప్పలు తెప్పలుగా మీమ్స్ పేల్చారు.

# బెన్‌స్టోక్స్‌ను వదిలేస్తున్న సీఎస్కే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024 సీజన్ కోసం చెన్నై సూపర్‌కింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. మినివేలంలో 16.25 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసిన ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను వదులుకునేందుకు సిఎస్కే సిద్ధం అయింది. కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన స్టోక్స్ ఘోరంగా విఫలం అయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 15పరుగులే చేసాడు. బౌలింగ్‌లోనూ ఒకే ఒక్క ఓవర్ బౌలింగ్‌వేసాడు. తర్వాత గాయంతో జట్టుకు దూరం కాగా ఆతనిస్థానంలో బరిలోకి దిగిన అజింక్యారహానే అద్భుతప్రదర్శన చేసాడు. దాంతోస్టోక్స్‌కు మళ్లీ ఛాన్స్‌రాలేదు. గాయం కారణంగా ఆతడు చాలారోజులుగా బ్యాటింగ్‌కు మాత్రమేపరిమితం అయ్యాడు. ఆల్‌రౌండర్‌గా జట్టుకు కీలకసేవలందించడంతోపాటు ధోనీ అనంతరం జట్టును నడిపించగలడనే నమ్మకంతోసిఎస్కే కోట్లు కుమ్మరించింది. ఆతడు మాత్రం దారుణంగా విఫలం అయ్యాడు. వన్డే ప్రపంచకప్‌కోసం తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న బెన్‌స్టోక్స్ వచ్చే ఏడాది భారత్‌పర్యటించే ఇంగ్లండ్‌జట్టులోకూడా ఉంటుంది. ఆతర్వాత మూడు టెస్ట్‌ల సిరీస్ ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలని స్టోక్స్‌కూడా నిర్ణయించుకున్నాడని సమాచారం. అయితే ఆతడి స్థానంలో ప్యాట్‌కమిన్స్‌ను తీసుకునేందుకు వ్యూహాలువేస్తోంది. తీరికలేని షెడ్యూలుకారణంగా ఆతడు గత ఏడాది ఐపిఎల్ ఆడలేదు. గతంలో కెకెఆర్‌కు ఆడిన ఆతడు అసాధారణ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు.



# ముగ్గురు లెఫ్టాండర్లన్నది చెత్త ఆలోచన!

### రవిశాస్త్రికి గౌతమ్ గంభీర్ కౌంటర్

**న్యూఢిల్లీ:** మెగా టోర్నీల్లో భారత్ తుదిజట్టులోముగ్గురు లెఫ్టాండర్లు ఉండాలన్న ఆలోచనను టీమిండియా మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ కొట్టిపారేసాడు. ఇంతకంటే చెత్తసలహా మరోటి లేదంటూ ఘాటు వ్యాఖ్యలుచేసాడు. బ్యాటర్‌ది ఏడమచేతి వాటమా, కుడిచేతి వాటమా అన్న తీరుతో సంబంధంలేదని, మంచి ఫామ్‌లో ఉన్న వారినే ఎంపికచేస్తే బాగుంటుందని సూచించాడు. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి జట్టుకూర్పు గురించి తమ అభిప్రాయాలు పంచుకున్నాడు. తుదిజట్టులోకనీసం ముగ్గురు లెఫ్టాండర్లు ఉంటే బావుంటుందన్నాడు.గత ఎనిమిది నెలలుగా ఇషాన్ ఆటతీరు గమనించండి బ్యాటింగ్‌తోఓపాటు ఆతడు వికెట్‌కీపింగ్‌కూడా చేస్తున్నాడని చెప్పాడు. ఆతడితోపాటు మరో ఇద్దరు జడ్డూను కూడా కలిపితే టాప్-7లో మొత్తం ముగ్గురు ఎడమచేతి వాటం బ్యాటర్లు అవుతారన్నాడు. జట్టుకు ఇది ఎంతో ఉపయోగమని అన్నాడు. అయితే రవిశాస్త్రి ఐడియాపై గంభీర్ స్పందించాడు. ఆటగాడు లెఫ్టాండరా, రైట్ హ్యాండరా అన్నది పనిలేదని జట్టులోముగ్గురు ఎడమచేతివాటం బ్యాటర్లు ఉండాలన్నది చెత్త ఆలోచన అన్నాడు.ప్లేయర్లు ఫామ్ లో ఉన్నారా లేదా అన్నదే ముఖ్యమని అంతేకానీ సరిగ్గా ఆడకపోయినాసరే లెఫ్టాండర్లకు చోటివ్వాలి కాబట్టి సెలక్ట్‌చేయాలనడం తప్పు అన్నాడు. దీనితో రవిశాస్త్రికి దిమ్మతిరిగేలా గంభీర్ కౌంటర్ ఇచ్చినట్లయింది.

# ప్రపంచనంబర్‌వన్‌తో ప్రజ్ఞానంద ఢీ



**బాకు(అజర్‌బైజాన్):** ప్రపంచ చెస్‌టోర్నీ ఓపెన్ విభాగంలో 18 ఏళ్ల పిన్నవయస్కుడు ప్రజ్ఞానంద ఫైనల్‌కు చేరుకున్నాడు. ప్రపంచ నంబర్3నిఓడించి ఫైనల్‌పోరులో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న మాగ్నస్ కార్లసన్‌మధ్య పోటీ జరుగుతోంది. అంతకుముందు ప్రపంచ మూడోర్యాంకర్ ఫాబియానో కరువానాతో జరిగిన సెమీఫైనల్‌లో ప్రజ్ఞానంద 3.5-2.5తో విజయం సాధించాడు. దీనితో ఫైనల్‌చేరి వచ్చే ఏడాదిజరిగే క్యాండిడేట్ టోర్నీకి అధికారికంగా అర్హత సాధించాడు. ఇక భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌తర్వాతప్రపంచకప్‌టోర్నీలో ఫైనల్‌చేరిన రెండో భారతీయ ప్లేయర్‌గా 18 ఏళ్లప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. క్యాండిడేట్‌టోర్నీలో చోటు దక్కించుకున్న బాబి ఫిషర్, కార్లసన్‌తర్వాత మూడో పిన్న వయసు ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా 2005లో ప్రపంచకప్‌లో నాకౌట్‌ఫార్మాట్‌ప్రవేశపెట్టిన తర్వాత ఫైనల్‌చేరిన భారత తొలిఆటగాడు ఆతడే. అంతకుముందు లీగ్‌కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన ప్రపంచకప్‌లో ఆనంద్ 2000, 2002లో టైటిల్‌నెగ్గాడు. ప్రజ్ఞానంద ఫైనల్‌చేరి ఇపుడు చెస్ క్రీడాభిమానులకు ఉత్సాహం రేకెత్తించాడు. చెస్‌ఛాంపియన్ ఆనంద్‌విశ్వనాథన్‌కూడా ప్రజ్ఞానంద ప్రతిభను కొనియాడాడు.

# జిఎస్‌టిపై కస్టమర్లకు లాటరీ.. రూ.కోటి ప్రైజ్ మనీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** వస్తు, సేవల పన్ను ఎగవేతను నిరోధించేందుకు కేంద్రం వ్యాపారులకు పలు నిబంధనలను అమలు చేస్తోంది. ఈ ప్రక్రియలో ఇప్పుడు కస్టమర్లను కూడా భాగస్వాములను చేస్తోంది. త్వరలోనే 'మేరా బిల్ మేరా అధికార్' పేరుతో సరికొత్త ఇన్‌వాయిస్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించనుంది. ఈ రివార్డు స్కీమ్‌తో కస్టమర్లు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి పొందొచ్చు. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు విక్రయ దారుల నుంచి బిల్లు అడిగేలా వారిని ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెడుతోంది. సెప్టెంబరు 1 నుంచి మూడు రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సిబిఐసి) మంగళవారం వెల్లడిం చింది. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన వస్తువుల జిఎస్‌టి ఇన్‌వాయిస్‌లను చూపించి రివార్డులు గెలుచుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం 'మేరా బిల్ మేరా అధికార్' పేరుతో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. కస్టమర్లు తాము కొనుగోలుచేసిన వస్తువులకు సంబంధించిన ఇన్‌వాయిస్‌లను ఇందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఇన్ వాయిస్‌లపై విక్రేతల జిఎస్‌టిఐఎన్ నంబరు, ఇన్‌వాయిస్ నంబరు, చెల్లించిన మొత్తం, టాక్స్ అమౌంట్ కచ్చితంగా ఉండాలి. కేవలం జిఎస్‌టి నమోదిత సప్లయర్లు విక్రయించిన వస్తువులు, సేవలకు సంబంధించినబిల్లులకు మాత్రమే ఈరివార్డు వర్తిస్తుంది. ఈ స్కీమ్ కింద నెలా వారీ, లేదా మూడు నెలలకోసారి లక్కీడ్రా తీసి విక్రేత లను ప్రకటిస్తారు. డ్రాలో గెలిచిన వారు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి గెలుచుకునే అవకాశముంటుంద ని సిబిఐసి ఎక్స్(ట్విట్టర్)లో వెల్లడించింది. కనీసం రూ. 200 అంతకంటే ఎక్కువ మొత్తం వెచ్చించిన ఇన్ వాయిస్‌లను లక్కీ డ్రాకు పరిగణిస్తారు. ఒక కస్టమర్ నెలకు గరిష్టంగా 25 ఇన్‌వాయిస్ లను అప్‌లోడ్ చేసుకునే వీలుంటుంది. ఈ మొబైల్ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్ల లో అందుబాటులో ఉండనుంది. సెప్టెంబర్ 1న అస్సోం, గుజరాత్, హర్యానా, పుదుచ్చేరీ, దమన్ దయ్యూ, దాద్రా నగర్ హవేలీ ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నారు. త్వరలోనే దేశవ్యాప్తంగా దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. వినియోగదారులు తాము కొన్ని వస్తువులకు విక్రేతల నుంచి వాస్తవమైన ఇన్‌వాయిస్‌లను అడిగే విధంగా వారిని ప్రోత్సహించేలా ఈ రివార్డు స్కీమ్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు.

వాణిజ్యం






SIVA SANKAR MOTORS: Srikakulam, Rajam: 8291173006; Vizianagaram: 8879197133
Service: 100 Ft Ring Road, Vizianagaram

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.